
భారతి-సప్తమసంపుటము-భా. ౨.

వ్యాసకర్తల అకారాదిసూచి

సంచిక

	సంచిక	పుట
నారాయణస్వామి తి. వ.—రేఫ—అకారములు	౪	
నిత్యకల్యాణమ్మ, ఓలేటి—కాంత (ప)...	౧౨	
పాపయ్యశాస్త్రి, బులుసు—గుంటూరుపాపయ్యగారు	౧౦	
,, ,, బౌద్ధవీతులు (ప)	౧౨	
బాపిరాజు, బొడ్డు—క్రొత్తఅల్లుడు (ప)	౯	
భట్టరు, యస్. కె. ౫—లేలు	౧౦	
భరద్వాజ, వి. ఆర్.—'జాను'జననము (ప)	[illegible]	
,, ,, కవి—కర్షకుడు (ప)	౧౨	
,, ,, ప్రభుసంభవము ౨ (ప) ...	౮	
,, ,, నగబోధ (ప)	౯	
భావనాచార్యులు, యం—అంజలి (ప)	౮	
'మారుతి'—డబ్బు, డబ్బు, డబ్బు	౪	
ముద్దుకృష్ణ—సాముద్రికం—అరచేయి	౧౧	
'ముసలమ్మ'—తాబేటిబావ (పిట్టకథ)	౧౨	
యజ్ఞన్న, దర్భా—కీ. శే. అరుండివ్యాసమూర్తిగారు	౧౨	
యజ్ఞేశ్వర సోమయాజి, దర్భా—వేదములు	[illegible]	
రంగనాథన్, యస్, ఆర్.—లైబ్రరీఉద్యోగులు—వారిపాండిత్యము ...	౧౧	
రంగాచార్యులు, కిళాంబి—సోనదండమార్తము	౮	
,, ప్రతివాదిభయంకరం—శ్రీకృష్ణతులాభారప్రదర్శనము (నాట్యకళ)	౯	
,, ,, ,, స్మృతి (ప) ...	౧[illegible]	
రంగారావు, అ. వెం.—అనుభోగము (ప)	౧[illegible]	
రాఘవరావు,జి. వి.—సర్ హమ్ఫ్రీ డేవీ	౧[illegible]	
,, ,, ఆర్కిమెడీస్ చరిత్రము	౧[illegible]	
,, బెల్లంకొండ—దూతికోపాలంభము (ప) ...	౧[illegible]	
రామకృష్ణయ్య, కోరాడ—నన్నయకుఁబూర్వమాంధ్రవాఙ్మయస్థితి ...	౧[illegible]	
రామకృష్ణశాస్త్రి, మల్లాది—చింతభావాలు (క)	[illegible]	
రామచంద్రరావు, లేపమళ్ల—పిశాచారాధన మెచ్చటనుండివచ్చెను ౩. ...	[illegible]	
,, ధరణి—కర్నూలునవాబులు	౧[illegible]	
రామనరసింగరావు, మారెళ్ల—విహంగము—స్వేచ్ఛ (ప) ...	[illegible]	
రామబ్రహ్మానందం, ప్రభల—లీలాకమల (ప)	[illegible]	
రామమూర్తిశాస్త్రి, డి—తద్భావభావన (ప)	[illegible]	
రామమోహనశాస్త్రి, కవుతా—'భాగ్'గుహలయందలి కళావైఖరి(చిత్రకళ) ...	[illegible]	
రామాబాయమ్మ, జ—త్రిమూర్తులపరీక్ష (క)	౧[illegible]	
రామారావు, తలిసెట్టి—సనాతనహైందవచిత్రరచన మనకుఆదర్శకముకాగలదా (చిత్రకళ)	[illegible]	
,, ,, సింహళమునందలి సనాతనచిత్రములు (చిత్రకళ)	[illegible]	
,, ,, చిత్రములు—చిత్రఖండము (చిత్రకళ) ...	[illegible]	

సంచిక

అమృతాంజనం డిపోవారి సుప్రసిద్ధౌషధములు

అమృతాంజనము

...వి డబ్బితో సహా సీసా 1-కి రు. 0 10 0

దంతచూర్ణము

...వెల రు. 0 2 0; 12కి రు. 1 4 0

...దంతచూర్ణముతో పండ్లు తోముట ...ను గట్టి...ను. చిగుళ్లనుండి రక్తము ...వ. నోట దుర్గంధము లేక యుండు ...త్యములవలె తెల్లగా నుండును. ...ర్యముగా వాడుటకు దగియున్నది.

...మర తైలము

... 0 8 0. 12కి 3 8 0.

...విధమైన పురుగులవలన చర్మ... వెండ్రుకలలోగాని, లోచర్మ... ...ళ్లలోగాని పుట్టవచ్చును. పురు...లబట్టి తామరలోను రెండు ...లు గలవు.

...తురద, ఉంగరముల వంటి ...న్నిరసి కాళులు, వెండ్రుకలు ...పలగునవి కొంచెముగా లేచి ...వ్యాపించి నిద్రపట్టని జిల ...టి ...

...నీ తైలము

... సీసా 1కి రూ. 0 12 0

...వాడుటకు సౌభాగ్యమైనది.

...వ జేయును, కండ్లకు చలువ ...లు పెరుగును, వెండ్రుకలు ...వెండ్రుకలు నునుపుదేరును. ...నుండును, సువాసన గలిగి ...ందు మందును పోగొట్టును,

...లన లక్ష్యముగా నుండును. ముఖమునకు తేజస్సు నిచ్చును, వెండ్రుకలను చెట్లనియ్యదు. అనేక సీసాలు విక్రయము.

గజ్జికి తైలము

డబ్బి 1-కి వెల రు. 0 4 0. వి. పి. 0 9 0

గజ్జి, చీడ శరీరమంతట వ్యాపించి ముఖ్యముగ చిన్న పిల్లలకు విశేష బాధను గలిగించుచున్నవి. ఈ తైలమును నాలుగుపూటలు రాచిన గజ్జి, చీడ, చిలుము, జిల మొదలగునవి నశించును. తప్పక పనిజేయును.

తేలుమందు

సీసా 1కి వెల రూ. 0 8 0 వి. పి. 0 13 0

కుట్టినచోట కొంచెము మందు పోసిన, బాధ మాయమగును. మరణము గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

రోమహారి


డబ్బి 1కి రు. 0 8 0 వి. పి. తో 0 12 0

ఈ భస్మమును నీటితో కలిపి పట్టించిన రోమములు రెండునిమిషములలో మొదలంట రాలిపోవును. దీనివలన చర్మము నలుపెక్కుట మంట యుండదు. రోమములు రాలిపోవును.

పగుళ్లకు తైలము


డబ్బి 1-కి వెల రు. 0 6 0. వి. పి. 0 11 0

అరికాళ్లు, అరచేతులు, చర్మము కారకమువలన శీతగాలివలన పగిలి నీరుకారుటయు, జిలపుట్టుటయు సంభవించును. ఈ తైలమును రాచిన,పగుళ్లుమాని జిల పోయి మంచి చర్మము రాగలదు.పగుళ్ల నొప్పియు నయమగును. విస్తృత విక్రయము.



౧

చిత్రములు



శ్రీ

చి త్ర ము లు

ఆకస్మిక ఛాయాచిత్రములు

కు పంపబడు ఆకస్మిక ఛాయాచిత్రములలో కొన్ని పరిమాణమున చాల చిన్న అధమము అవి పోస్టుకార్డుసైజునైన నున్న నేకాని యంగీకరింపబడవు. దిమ్మలు ులు స్ఫుటముగను, తీర్చిచెక్కినట్లుగను నుండవలెను. —భా. సం.

విషయసూచిక

చిత్రములు

...ర్ణచిత్రములు—పుట్టింటికి, వసంతరాగిణి.

...రణచిత్రములు—౧. దామర్ల వేంకటాద్రి నాయకుడు—యఫ్. డే వోరగారు, ...సురమర్దని; ౩. సాంచీస్తూపము ఉత్తరతోరణము(లోపైపు), ౪. అజంటా గుహ ...నున్న ఒకచిత్రము; ౫. జామిమస్జిదు, గ్వాలియరు, ౬, ౭. విశాఖపట్టణమున ...త్తడివిగ్రహములు, ౮. ఒరిస్సాలోని శిల్పచిత్రములు, వ్యంగ్యచిత్రములు, ఇతర

చిత్రములు

...తములు:—బ్రహ్మనాయుడు, బొమ్మ పెండ్లికూతురు,
...చిత్రములు:—రంగుల పింగాణీబిళ్లల చిత్రములు, ఆకస్మికఛాయాచిత్రము
...ర్ణచిత్రములు మొదలయినవి.
...రణచిత్రవ
...పరమర్దని,
...మున్న. ౨
...తడివిగ.



చిత్రములు

[illegible] త్రివర్ణచిత్రములు—సాటిలేని చిలుకనవ్వు, విశ్రాంతిభంగము, యమునాతీరవిహారము.

సాధారణ చిత్రములు—అజంతాచిత్రములు ౨; ఆకస్మిక ఛాయాచిత్రములు; ప్రాచీన [illegible] చిత్రములు; వ్యంగ్యచిత్రములు; ఇతరచిత్రములును.

భారతి

వేలాల సుబ్బరావు గారు, బి. ఏ.

కాదు కా దిది త్రిలింగక్ష్మాతలము శీత
లాంబుసంభృతమానసంబు గాని
కాదు కా దిది బాలికాబాలకౌఘంబు
కమనీయకల్హారగణము గాని
కాదు కా దిది మందగామినీవ్యూహంబు
విహరించు కలహంసవితతి గాని
కాదు కా దిది వీరకాండప్రకాండంబు
మత్తసారంగసంపత్తి గాని
కాదు కా దిది నాగేశకన్యకామ
తల్లి భారతి, రజత భూధరవిహార
మగ్న గంగాధరోత్తుంగ మస్తకావ
రూఢ శీతాంశుఖండప్రరోచి గాని.



చెన్నపట్టణము, జూలై ౧౯౩౦

సంపుటము ౨ ప్రమోదూత సంవత్సరము ఆషాఢమాసము సంఖ్య ౨

హంపీక్షేత్రము

కొడాలి వెంకటసుబ్బారావు, బి. ఏ., కామరాజుగడ్డ శివయోగానందరావు గ

తల్లికోట యుద్ధము

అది మహాకృష్ణవేణీతటాంతరంబు-నిఖిలభువనావృతాంధ్రావనీయశస్సు ారు
పూర్ణరూపంబు గన్నట్టి పుణ్యభూమి-ఆంధ్రస్వాతంత్ర్యలక్ష్మీవిహారసదన
మాహావాగ్నుల భరియింపనగు తలంబు.

తురకలసైన్యముల్ విజయదుందుభులన్ పలికించుచుండె ఆం
ధ్రరమ నశించు సూచనములన్ పరికించిరి జోస్యులెల్ల నం
గరమున తెల్గుకత్తుల ధగద్ధగలంతమునొంద, నాడు గె
ల్పురణమునందు మున్కరవిరోధియదృష్టము తల్లికోటలోన్.

అదివరకు రాయచూరు శిలాంకుశముసలములు, నిబద్ధసత్యా తైనారు గ్రహాము
లష్టతి ... తైదుగురును ... నోన్యరోషమత్సరులు నేడు.

... తంబులు, అంగ్రక్రాంతపురస్త్రీజన
... పరిపంథిపిరపర ... కార్యాముల్, బహ్మనీ
... ఫక్రమ తాగ్ని దీపులును, ... రాగ్యదీ
... బులు, తెల్గుభ... ను ... దేవిసించారముల్.

... రాజనివ... మా... గనహ్న ప
న్నగముల ... తవాళి ఒకనా ... గనా
..., నాడు ప్రళయంబున లేదు, భయంబు లేదుపో
జగమువడంకె తత్కవిషంబులు రేగు నవాబుకూటమిన్.

అది ఐకమత్యసాధ్యంబైన దే గెల్పు ఒప్పుకోరా నిజ మన్నమాట
అది రామరాద్దుర్నయాభివర్ధిత మగ్ని అననితో అభిమాన మన్నమాట
అదిమతావేశమం దంకురించిన వాంఛ లేకున్న చరితమే లేనిమాట
అదిపురాతనముగా నవతరించినయార్ష్య కాదందురా చేతకానిమాట
ఇవి భ్రమలెయైన, పాదుషా లేవు రోకట-కూడు టదియేల ? తెల్గుశక్తులకు జాలి
తూలుటేల? కుట్ర లొనర్చుజోలి యేల?-పూత మదియేల తురకలు పొందుటయును?

ఊర పెదరొడ్డి ముందునకు నూపిన బావుల నట్టనిల్పు ఫో
టరివలె తెల్గుసైన్యము హుటాహుటి తీర్చెను మూడు బారులన్
తురకలు నట్టులే నలుపు తొందరనుండిరి మూలసైన్యమై
యురగబలంబు నిల్పినది దూరముగా నిరువాగులందునన్.

... సైనికాభ్యంతరమున,-నిజకిరీటద్యుతులు తీవినెరప, రామ
రాజు బంగారుగద్దెపై రణమునందె-కొలువుకుదిరె మాయాంధ్రులకొంప కాల్ప.

... వేరంగిణి స్తబ్ధమైపోయి కదలమానినజాడ గాంచలేదు
... రుంగని యంకుశపుపోటునకు నోచ్చి వెనుకాడి గజరాజు వెంటరాదు
... చు పంచకళ్యాణిగుర్రము నకిలించి మోరనెత్తి కనలేదు
... కంఠనవనకర్తృత్వము భరియించు అసి చేత బట్టలేదు

కథనముల్లో, [illegible] స[illegible]తప్పదము[illegible] తెలియ జింతయునుగూడ
రామరాయలు, సైనవరా[illegible]ముసలి మధన్న [illegible] తెలుపడ.

కల నది, రక్తముల్ ఝురులు కట్టెడి [illegible]టు, [illegible]
క్కుల మణిరాసులన్ [illegible] చిన్నినవంపులు చర్చి గెల్చునా
రల కవి పంచియిచ్చుటకు [illegible] కొలుకు ముప్పతిల్ల సే
నల గనుచుండె యుద్ధ[illegible]బున [illegible] [illegible].

కల[illegible] సైన్యముల్ [illegible] అంబర[illegible] అంతల
ట్టులు నటియించుచుండెను శరీరముత్రె కబుభాన్యలంబులై
ప్రళయనముద్ర ఘోష[illegible] ధ్వనింపె శతఘ్నికల్ మహా
నల మొక్కదుంచు మూర్ధగ కనంబడె సైనికపాలి కప్పుడున్.

బాకుల పోటులో నినగభస్తి మహోజ్జ్వల [illegible]
ధాకలనంబు మ్లేచ్ఛ భరితంబయిపోయెను చంద్రవంకలో
శీకరముల్ సుధాజలని షేచనముల్ క్షతగాత్ర వీరర
త్నాకరణం బొనర్చుటకు చాలవు తల్ క్షణమందదేలనో.

తెలుగుపదాతి సైన్యములు దిద్దిన మధ్యమపంక్తి శత్రునే
కలనదుమర్చ వారించెను వనస్థలి [illegible] కారుచిచ్చుమం
టలవలె పార్శ్వపంక్తుల నడంచెను ఆంధ్రుల పార్శ్వసైన్యముల్
కలను సమాప్తమైనటుల గాంచెను, పొంగెను రామరాయలున్.

పొంగులో రాసిపోసిన పూర్ణనిధుల, -చిమ్మ మొదలిడె సంగ్రామ[illegible]
భటుల గెల్పును తెచ్చిన పారితోషికముల, సైన్యము [illegible] కలిగె[illegible]

తురకపదాతి లోడుట, నిధుల్ విరజిమ్ముట, తెల్గుసైనికో
త్కర మతిలుబ్ధమై ధనరతంబయియుండుట గాంచి, శత్రువుల్
తురగబలంబు నొక్కపరి దూకగజేసిరి కాలమూర్తికిం
కరులటు చిక్కుచుండ్రి తురకల్ వలనాంధ్రపదాతివర్గమున్.

కలిగిన సైన్యముల్ విలయకాలసమార్త [illegible]
[illegible] రక్తముల్, [illegible], [illegible]

కలుషితముల్, రిపుప్రకరకార్యసమితులనశక్తముల్, నిబం
ధలవవిహీనముల్, రిపువిదారణ కర్షము లంతకంతకున్.

ఈగల్లంతున కేమికారణమొ యూహింపంగలే కాంధ్రదు
ర్భాగ్యప్రోద్బల హేతుభూతము, రణప్రాధాన్య ఘోటీదళ
త్యాగంబున్ లపియించె సైన్యపతి సాహాయ్యంబు వమ్మయ్యె నే
నాగర్వంబున శత్రువుల్ పెరిగి రున్నట్లుండి దుస్సాధ్యులై.

ఎనుబది యేండ్లవృద్ధు, డసినేనియు దాల్చి గర్వి, ఆహవం
బున కొలువున్న సాహసుడు, పూజ్యుడు పూర్వము, అంత్యవర్తనం
బున మతిలేనివాడయి, విమూఢుడునై, సతతంబు గెల్వ న
మ్మిన స్థిరచిత్తు డిప్పుడుసుమీ గ్రహియించె స్వకీయదోషమున్.

ఆరిపోవు దీపము గప్పుమనెడిరీతి-గద్దెపైనుండి దగ్గరగా నిలచిన
అశ్వమునకయి లంఘించునంతలోన-శిరముద్రెంచిరి తెగియించి తురకబంట్లు.

కేనిశిరంబు భూమిని వరించెడునంతటిలోన తత్ ధ్వజం
బూనినబంటు కృత్తశిరమున్ పడిపోయెను హాహారవ
ధ్వానములో లయించిన దయత్నముగా మహాదాంధ్రరాజ్య స
న్మానము మానముల్ కథలుమాత్రము నిల్చిన వల్లిబిల్లిగన్.


వినుకొండ వల్లభరాయుడు - క్రీడాభిరామము

టేకుమళ్ల అచ్యుతరావుగారు, ఎమ్. ఏ., యల్. టి.

ఈ కవి కడపజిల్లా పులివెందల తాలూకాలోనున్న మోపూరు గ్రామమునకు అధిపతిగా నుండెను. ఇతనితండ్రి గుంటూరుజిల్లాలోనున్న వినుకొండ[illegible] ప్రభువుగానుండి విజయనగరరాజైన రెండవ హరిహరరాయలయొద్ద రత్నభాండాగారాధిపతిగా నుండెను * వీరి పూర్వులును విజయనగరాధీశులయొద్ద గొప్ప యుద్యోగములు చేసినవారే. ఈ వంశములో మొదటివాడగు చంద్రన్న ప్రథమబుక్కరాయలయొద్ద మంత్రిగా నుండెను. ఈ కవియొక్క పెదతండ్రి లింగన్న రెండవ హరిహరరాయలయొద్ద సేనాధిపతిగా నుండెను. ఈ రెండవ హరిహరరాయలు క్రీ. శ. 1877 నుండి 1404 వఱకును రాజ్యము చేసెను. గాన అతని కుమారుడగు మొదటి దే[వ]రాయలకును (క్రీ. శ. 1404-1422), అతని పౌత్రుడ[గు] రెండవ దేవరాయలకును (1428-1446) సమకాలికుడై[illegible] వినుకొండ వల్లభామాత్యుడు దేవరాయలచే కనకా[illegible]షేక గౌరవమును బొందిన శ్రీనాథునికిగూడ స[illegible]కాలమువాడని నిర్ణయింపవచ్చును.

వల్లభామాత్యుని తండ్రియగు తిప్పన్ననుగూర్చిం[illegible] యీ విధముగ చెప్పబడినది:

ఉ. గంధవతీప్రతీరపుర[illegible]పాద [illegible]ప్రసూన పు
వృంధయచక్రవర్తి [illegible] మహాప్రధాన [illegible]



[illegible] బంబు తిప్పన యశోంచిత [illegible] నిధిగాం జెబు [illegible]
[illegible] కల్పవృక్షములకై చన మల్లన తిప్పమంత్రులన్.

[illegible] ఈ తిప్పయ్య వినుకొండదుర్గమునకు [illegible] ప్రధానియనియు, గంధవతీతీరమున నున్న త్రిపురారి [illegible] భక్తుడనియు చెప్పబడియున్నది. గంధవతీతీరమున [illegible] క్షేత్రమునకు త్రిపురాంతకమందురు. కాబట్టి [illegible] జిల్లాలోనున్న త్రిపురాంతక మందలి త్రిపు[illegible] పరభక్తుడని తెలుచున్నది. ఈ విషయము [illegible] చూడగా వల్లభామాత్యుని వంశస్థులందరు [illegible], కర్నూలు, కడపజిల్లాలలో వారని స్పష్టమగు[illegible].

[illegible] వల్లభామాత్యుడు కామకాయనప [illegible] గోత్రమువాడు; మోపూరు గ్రామాధికారి; [illegible] మోపూరి భైరవస్వామి భక్తుడు.

[illegible] గ్రాసములకో [illegible]
[illegible]
[illegible] బుగ్వేదంబు
[illegible] బఠించె
[illegible] భైరవస్వామిచే,
[illegible]
[illegible] విశ్వామిత్రగోత్రంబు
వంశగోత్రంబు [illegible]
[illegible] త్రిపురాంతకేశ్వరు [illegible]
రాయనవరత్న భండారకు [illegible]
[illegible] చందమాంబికకు సుతుండు
మనుజమాత్రుండె వల్లభామాత్యవరుడు.

ఈ మోపూరు* కడపజిల్లా పులివెందుల [illegible] లోనున్న గొప్ప క్షేత్రము. ఇచ్చటి క్షేత్రపాలకుడు శ్రీ భైరవస్వామి. మోపూరు గ్రామము నెల్లూరుజిల్లాలో గూడనున్నది గాని వల్లభామాత్యు డచ్చటివాడు గాడు.

వల్లభామాత్యుడు క్రీడా[illegible]మను వీథినాటకము నాంధ్రమున రచించెను. [illegible] గ్రంథమందలి ప్రస్తావన పద్యములవలన దక్కని గొప్పతండితుడనియు జక్కని కవిత్వము చెప్ప గలవాడనియు తెలియవచ్చుచున్నది. ఇంతియె కాక ఋగ్వేదము [illegible]గా, పఠించి భైరవస్వామి కృపచే [illegible] సిద్ధి, యనగా గ్రంథకర్తృత్వ సంపత్తి బొందెను.

క్రీడాభిరామము

* క్రీడాభిరామ మొక వీథినాటకము. వీథియనగా దశరూపకములలో నొకటియైన చిన్న నాటక ప్రభేదము. దానియందు నొకరుగాని, యిద్దరుగాని విలాస పురుషులను నాయకులు శృంగారవిహారపరులై [illegible] నొక పట్టణమందుగాని, దత్పరిసరమందుగాని, దిరిగి [illegible]

---

* మోపూరు: ఈ క్రిందివృత్తాంతము మహారాజశ్రీ [illegible] రాజా వెంకట కృష్ణారావు గారిచే నియ్యబడినది. [illegible] మందలి గొప్ప ప్రాచీనస్థలములలో నొక్కటియగు మోపూరు అనేక శతాబ్దములనుండియు పేరుగాంచి[illegible]. [illegible] ములికినాటి సీమకు ముఖ్యస్థానమని యూహింపవచ్చును. ఇచ్చట ప్రథమమున తెలుగుచో[illegible] [illegible] విజయనగర రాజ్యములో చేరినది. ఈ చరిత్ర కింకయు ననేకమైన శిలా[illegible] కృటికిని గాన్పించుచున్నది. ప్రౌఢదేవరాయల శాసనములుగూడ నిందుగొన్ని యున్నవి. ఈపురమందున్న [illegible] గొన్ని గుహాలు గాన్పించుచున్నవి. ఈ గుహాలను గుర్తించియే క్రీడాభిరామమందలి [illegible] [illegible]పబడినది:

చ. [illegible] ములికినాటి పుర మోహనశైల సువర్ణకందరా
[illegible] కాలభైరవుడు శంభునిపట్టి సముగ్రవైభవా
భ్యుదయపరంపరాపథవముల్ గృపసేయుc గవీంద్ర కాంక్షిత
[illegible] మహాభుజంబునకు దిప్పయ వల్లభరాయమంత్రికిన్,

బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవి, (ఎం. ఏ.) గారు తొలుదొల్త నీ గ్రంథమును ముద్రించి దానికొఱకు వారు వ్రాసిన పీఠికయం దుభయపక్షములు జెప్పదగిన హేతు వులను వారికి సహజమగు నిష్పాక్షికబుద్ధితో నివేదించిరి. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తమ "శృంగార శ్రీనాథము"న నీ గ్రంథము గుఱించి వ్రాయుచు ననే కములగు నుపపత్తులను సేకరించి యేతద్గ్రంథమును శ్రీ నాథుడే గాని యొరులెవ్వరును రచించియుండరని తమ [illegible]తాభిప్రాయమును విశదపఱచిరి.

ఇట్లుండ బ్రహ్మశ్రీ వేమూరి విశ్వనాథశర్మ (ఎం. ఏ.) గారు 'భారతి' పత్రికలో (1927 సం. ఏప్రిల్) వీరి యుభయుల యభిప్రాయముల ఖండించుచూ కొన్ని [illegible]తన విశేషములను గనబఱచి వల్లభామాత్యుడే యీ గ్రంథమును రచించెనని కంఠోక్తిగా నుడివిరి.

ఈ విధముగా నిశితబుద్ధులగు పండితులచే గలత [illegible] యీ సారస్వతసమస్య కొంతవఱకైనను నాచే [illegible]శేషముగా [illegible] సమంజసముగా నుండు యుభయపక్ష వాదప్రతివాదముల నిట సంక్షేప [illegible] నిరూపించి తుదకు నా యభిప్రాయమును [illegible]దను.

1. [illegible] లాక్షణికులగు చిత్రకవి పెద్దన, [illegible], శ్రీధరుడు, గణపవరపు వేంకటకవి, [illegible] జగన్నాథకవి మొదలగువారు క్రీడాభిరామము [illegible] గ్రంథములలో నుదాహరించిన పద్యములు [illegible]యనివే యని చెప్పినట్లు శ్రీ మానవల్లి రామకృష్ణ [illegible] వ్రాసినారు. కాని అప్పకవి, లింగమగుంట [illegible] నివా రీ పద్యములను శ్రీనాథునివని [illegible]

క్రీడాభిరామములో నున్న యీ రెండు రెండు [illegible]ముఖ్యముగ [illegible]ద్ధాంత మత [illegible] [illegible] యది బృహస్పతి మతము [illegible] [illegible] [illegible]

అనువది శ్రీనాథుని గ్రంథములలో నున్నది. మఱియు క్రీడాభిరామములో [illegible] కొన్ని వాక్యము లను, వర్ణనలను శ్రీనాథుని వాక్యములను వర్ణనలను యథాతథముగా ననుకరించుచున్నవనియు, కావున శ్రీనా థుడే యేతద్గ్రంథకర్త యని సిద్ధాంతీకరింప బడవచ్చు ననియు ఋజువుచేయుటకు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు చాలవఱకు శ్రీనాథాదికవుల గ్రంథములనుండి సామ్య శబ్దసామగ్రిని సేకరించి విపులముగ విశదపరచి నారు.

3. క్రీడాభిరామ ప్రస్తావనయందున్న కృతిపతి స్తుతియు, గ్రంథాంతమునందున్న భరతవాక్యమును వల్లభ రాయని గుణగణములగుఱించి స్తోత్రపాఠము లగుటచే వల్లభరాయుడే తన్ను తాను బొగడుకొనునా యని సందేహింప దగియున్నదని శ్రీ ప్రభాకరశాస్త్రిగారి వాదము. ఈ పద్యములన్నియు సూత్రధారుడు పల్కి నవి గాన ననౌచిత్య దోషము లేదని శ్రీ శర్మగారి ప్రతి వాదము.

ఉభయపక్షముల వాదప్రతివాదముల సారాంశ మిదియే యని నా యభిప్రాయము.

పైన జెప్పిన వాదప్రతివాదములలో నీ గ్రంథ మునుగుఱించి యీ రెండు విషయములకు ప్రాముఖ్య మివ్వకపోవుటచే నీ యభిప్రాయభేదమున కవకాశము గలిగెనని నే నూహించుచున్నాను.

1. ఈ గ్రంథము రూపకముగాని కేవలము ప్రబంధము గాదు. రూపకలక్షణములు సంపూర్ణముగా దీనియందు గాన్పించక పోయినను యిది వీథినాటకముగా గ్రంథకర్తచే బరిగణింపబడినది.

2. ఇది హాస్యరస ప్రధానమైన క్షుద్రకావ్యము గాని యున్నతాదర్శములు గల యుత్తమకావ్యము గాదు.

హాస్యరస ప్రధానమైన క్షుద్రనాటకముగా దీని నుపలక్షించినయెడల మహాకవి శ్రీనాథుడు గాక శ్రీ నాథుని [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

కవి రచించియుండునని మనకుఁ దోఁచును. శ్రీ ప్రభాకరశాస్త్రిగారి వాదములో ముఖ్యాంశ మేదన: శ్రీనాథుడును వల్లభరాయుడును సమకాలికులగుటయు, శ్రీనాథుని వాక్యచయ మెంతయేని నీ గ్రంథమందు గాన్పించుటయు నీ రెండుకారణములచేత నేతద్గ్రంథము శ్రీనాథుడే రచించియుండెనని తలంపు. మహాకవి శ్రీనాథుడు సమయస్ఫూర్తిగాను, సమయానుకూలముగాను కొన్ని యశ్లీలములగు పద్యములను చెప్పినను చెప్పియుండును. ఆకాలపు శృంగారరస లాలసత్వ సంప్రదాయముల బట్టియు శ్రీనాథుడు కవిసార్వభౌముడైనను శృంగార రస విషయములలో వాఙ్మయ మర్యాదలను దఱుమగ నతిక్రమించినవాడే. అట్లయినను యీ క్రీడాప్రధానమై నీతిబాహ్యమైన గ్రంథమును తాను ప్రత్యేకముగ రచించియుండునా యను సందేహము నిస్తుతత్వమునఁ బరిశీలించిన బోధమగుచున్నది. నీతిబాహ్యము గావుననే తాను రచించి మఱియొకరి పేరుబెట్టెనని శ్రీ శాస్త్రిగారి వాదము. కాబట్టి నీతిబాహ్యతకారణమున శ్రీనాథుని కర్తృత్వము దప్పించుటకు వలనుపడదు.

ఇంక గ్రంథమందున్న సాక్ష్యమును బరీక్షించెదను. ఇది రెండువిధములుగా నున్నది.

1. గ్రంథకర్తను గుఱించియు, 2. గ్రంథశైలిని గుఱించియు.

1. గ్రంథకర్త:—కృత్యాదినున్న యవతారిక పద్యములలో గ్రంథకర్తయగు వల్లభామాత్యుని గుఱించి యత్యధికముగా వర్ణనము గావింపబడినది. ఆ వర్ణనములో వల్లభామాత్యుని వాగ్వైభవములును, చాటుధారాఘణితులును, వాగ్డంబరములును యిత్యాది కవితాస్వారస్య సౌరభములే ముఖ్యముగఁ జెప్పబడినవి. కృతికర్త స్తవమగు నెనిమిదిపద్యములలో నారుపద్యము లాతని కవితాశక్తిని గుఱించి ప్రశంసించుచున్నవి. తక్కిన రెండు నాతని వితరణగుణముల గుఱించియై యున్నవి.

వల్లభామాత్యుడే యీ గ్రంథమును వ్రాసిన యెడల నిట్లు తన్నుఁదా బొగడికొని యుండునా యని యాక్షేపింపబడినది. ఈ యాక్షేపణకు రెండుసమాధానములు. 1. ఈ గ్రంథము వీథినాటకముగా నుండునట్లు వ్రాయబడినది. క్రియాఫలితములో ప్రత్యేక నాటకముగాక, ప్రత్యేక ప్రబంధముగాక యుభయలక్షణ మిశ్రితమైన యొక సంకరగ్రంథమైనను ఆంధ్రభాషయందలి నాటకరచనములో నిదియే కేవలము ప్రథమ ప్రయత్నముగాన యందలి నాటకలక్షణ లోపములు తద్వస్తు నిర్దేశమునకుఁ గొఱంత కలిగింపగూడదు గాన కృతికర్త స్తవము నాటక ప్రస్తావనయందు సూత్రధారుడు జెప్పినటులుగా యూహింపవలసి యున్నది. సూత్రధారునిద్వారా యెంతెంత విపులముగాను, విపరీతముగాను నాటకకర్తలు తమ్ముదాము గొండాడుకొనియుండిరో మన సంస్కృతనాటకములఁ జదివినఁ దెల్లమగును. ఈ వల్లభరాయని కాలములోనే యోగానంద ప్రహసనకర్తయగు అరుణగిరినాథుడు తన్నుదా నెంత పొగడుకొనెనో చూడుడు. కాబట్టి యాత్మస్తవ మనుచితమని కర్తృత్వము వల్లభామాత్యునినుండి తప్పించుట యసంగతము.

వల్లభామాత్యుడే యీ గ్రంథమును రచించియుం డనియెడల సూత్రధారు డతని కవితాస్వారస్యమున భాషావైదుష్యమును గుఱించి కడుంగడు నుత్ప్రేక్షిం సంస్తవించుట యసందర్భముగాను నసమంజసమ నుండును. ఈ గ్రంథమును. వల్లభామాత్యుడే ప్రత ముగా రచించెనని విస్పష్టముగా సూత్రధారుడు కులకు చెప్పుచున్నాడు. గనుక యాతని కవిత్వ గుఱించియు వాక్ప్రౌఢిమనుగుఱించియు నవిశేష నుగ్గడింపవలసి వచ్చినది. ఇట్టి ముఖ్యవిషయమున ప్రభాకరశాస్త్రిగారు నిరసించిరని తెల్పుటకు ముగా నున్నది. న్యాయముగ వారివాదముల యగ్రస్థానముఁ బొందఁదగి యున్నది.

2. గ్రంథశైలి:—క్రీడాభిరామమం శ్రీనాథుని శైలివలె నున్నదనియు, శ్రీనాథుని లందలి పద్యము లొండురెండును, భావములును ములు ననేకములు దీనియందు గానంబడుచున్న ఆకారణములచే గూడ నీ గ్రంథము శ్రీనాథగ కొంద రూహించుచున్నారు. శైలిసామ్యతే

ముఖ్యవాదము గాన నీ గ్రంథమందలి శైలి గొంతనిదా
నముగాఁ బరిశీలింపవలసి యున్నది.

ఏ గ్రంథముయొక్కయు శైలి ఆ గ్రంథస్వభావ
మును బట్టియు, ఆ గ్రంథకర్త ప్రతిభను బట్టియు నిర్ణ
యమగునని సర్వవిదితమే. ఈ క్రీడాభిరామము క్రీడా
విషయములు గల యొక హాస్యగ్రంథము. కావున హాస్య
రసప్రతిపాదనకొఱకు హాస్యవిషయములే గాక హాస్య
రస జనకమగు పరిభాషగూడ వాడుక చేయవలసి యుం
డును. లేనియెడల హాస్యరసము జనింపదు.

హాస్యరసమును (The comic or the ludi-
crous sentiment) పుట్టించెడు శైలీవిశేష మేదనిన
యుత్కృష్ట భావములను, ఉత్కృష్ట వాక్యములను నీచ
సందర్భములయందును, అవినీతివిషయములయందును
నిరంకుశముగఁ బ్రయోగించుటయుఁ దత్సంబంధమైన
పరిభాషాది పరికరములను యథేచ్ఛగా నుపయోగపరచు
టయునై యున్నది. ఈ విధముగా భావములకును
వానిని వ్యక్తపరచెడు భాషకును గలిగిన వ్యత్యాసమే
హాస్యరససిద్ధి కొకముఖ్యసాధనము. ఇట్టి వికృతశైలి
గ్రంథమందు బహుచమత్కారముగ నుపయోగింపఁ బడి
. దీనికొక యుదాహరణము:


గీ. గార్గ్య సిద్ధాంతమత మహఃకాల కలన
. శకున మూనుట యది బృహస్పతి మతంబు
వ్యాస మతము మనఃప్రసాదాతిశయము
విప్రజనమత మరయంగ విఘ్నమతము.

కునసంబంధమైన శాస్త్రప్రసంగము శ్రీనాథుని
శ్వర పురాణములో అగస్త్యమహర్షియు, లోపా
యు, వ్యాసమహర్షియు, శిష్యులును, వీరందరును
గామ పురోపాంతమున గూర్చొని తత్పురీప్రవేశ
శుభముహూర్తమును గుఱించి యాలోచించుచుం
నా సమయమున మైత్రావరుణుండను మునిపుంగ
పైఁ బేర్కొనిన పద్యమును నుడివెను. అట్లు
మర్షులు మహాపవిత్ర సందర్భమున చేసిన శకునశాస్త్ర
గము నీక్రీడాభిరామమున వేడుక చెలికాండ్రిద్దరు
శర్మయు, టిట్టిభసెట్టియు ప్రభాతకాలమున
క్రీడాపరిభ్రమణోన్ముఖులై చేసిరి. వారిద్దరు చేయబోవు
ఘనకార్య మేదనగా పట్టణములోనున్న వినోదములన్ను
చిత్రవిచిత్రములను, ఆటపాటలనుఁ జూచుచు నుల్లాసముగ
విహరించుట. ఈ మహాకార్యము చెడిపోవునేమో యని
వారు మంచిశకునము జూడవలసి వచ్చినది. అట్టి శకున
మును నిర్ణయించుటకు ప్రాచీన శకునశాస్త్రముల నన్ని
టినిఁ ద్రిప్పి తిరుగవేసి వానిలోని సారముగా బ్రహ్మర్షి
ముఖమున శ్రీనాథమహాకవి నుడివిన పద్యమునే చెప్పి
కొనిరి. ఈ శకునప్రసంగమును, ఈ సంవిధానమంతయును
హాస్యరసోత్పత్తికొఱకు కాదా? కావున శకునశాస్త్రము
లలోనున్నట్టియు, శ్రీనాథుని కవితాప్రసిద్ధిచే బ్రకటిత
మైనట్టియు నీపద్యము సందర్భవశమునఁ జేర్చబడినది.
ఇట్టిహాస్యప్రయోగము శ్రీనాథుడే తనపూర్వగ్రంథము
నుండి వినియోగించుకొనెనని చెప్పుటయా లేక మరియొ
కకవి యా సుప్రసిద్ధకవివరుని పద్యమును హాస్యసందర్భ
మున నుపయోగించెనని యూహించుటయా యెక్కుడు
సమంజసము?

ఈ వీథినాటకమునకు భరతవాక్యమని చెప్పదగిన
కృత్యంతపద్యములో మోపూరి భైరవస్వామి యా 'కవీం
ద్రకాంక్షితత్రిదశ మహీరుహమైన' వల్లభరాయనిఁ బ్రో
చుగాతయని చెప్పబడినది ఈపద్యమును వల్లభరాయడే
వ్రాసినయెడల తమ్ముకొని తానే తనయు ననుకొన్న
ట్లుండునని శ్రీ ప్రభాకరశాస్త్రిగా రాక్షేపించిరి.
అయితే వల్లభరాయ డాపద్యమును వ్రాయనియెడల శ్రీ
నాథుడు వ్రాసెనని చెప్పుటకు దగిన హేతు వున్నదా
యని విచారింపదగినది. ఏనాటకమందైనను భరతవాక్య
మందు కృతిభర్తనుగుఱించి వ్రాయుట శాస్త్రసమ్మత
ముగాని సంప్రదాయ ప్రసిద్ధముగాని యైయుండెనా
యను విషయమునుగుఱించి యాలోచించుటకు శ్రీ శాస్త్రు
లవారే ముఖ్యార్హులు. ఈవిషయమునుగుఱించి నే ననేక
పండితుల యభిప్రాయములను గనుగొంటిని. ఎవ్వరైనను
యిది శాస్త్రసమ్మతము గాదనియు, ఆచరణలోనైనను
లేదనియుఁ జెప్పినవారే. అట్లయినచో మహాపండితు
డగు శ్రీనాథుం డీయశాస్త్రీయమైన వ్రాత వ్రాసియుం
డునా యని సంశయింపవలసియున్నది. అశాస్త్రీయమైన


ఆవడి ఆరోగ్యాశ్రమము

ణమునకు సమీపమున ఆరోగ్యపద్ధతులననుసరించి చికిత్సచేయుటకు చక్కని ఆశ్రమము



రడుగుల యెత్తును, చక్కని నీడలును, పచ్చని బయళ్లును, నిర్మలమైన నీరును, ఇసుక నేలయును గల్గి వనప్రదేశ
వాసయోగ్యమై ఋష్యాశ్రమముబోలు నీప్రదేశము మిక్కిలి ఆరోగ్యవంతమైయున్నదని డాక్టరు ముత్తు
ప్రకృతిశాస్త్రవేత్తలు హెచ్చుగా కొనియాడియున్నారు.

క్టరు ఆ. లక్ష్మీపతి, బి.ఏ., ఎం.బి., సి.ఎం. భిషగ్రత్న, మేనేజింగ్ డైరెక్టరు,
43, హారిస్ రోడ్డు, మదరాసు అని వ్రాయవలెను.



శ్రీ లక్ష్మీ జ్యూయలరి కంపెనీ

మాన్యుఫాక్చరింగు జ్యూయలర్సు

అండు డైమండు వర్తకము, బెజవాడ.

నవరసు బంగారమునకు చాది వెండికి మేలైనమణులకు సుప్రసిద్ధము.

ప్రొప్రైటరు:—ఎర్నేని లక్ష్మీనారాయణ చౌదరి.

అమృతాంజనము

వాతనొప్పులకు వజ్రాయుధము

చక్కని డబ్బీతో సహా సీసా 1-కి అణాలు 10 మాత్రమే

అమృతాంజనం డిపో., మదరాసు

చేయుటకు శ్రీనాథుడు తగియుండెనా వల్లభరాయుడు తగియుండెనాయనువిషయము పండితులచే చర్చనీయము.

ఈగ్రంథమందలి శైలి యనేకస్థలముల నతిమాత్రము సంస్కృతశబ్దభూయిష్ఠమై బహుక్లిష్టముగా నున్నది. ఇట్టి పదకాఠిన్యమును, పాండితీవిజృంభణమును కేళీవినోదములగుఱించియు నీచసందర్భములగుఱించియు వినియోగింపబడినది. ఈగ్రంథశైలియందలి యీతద్వైపరీత్యమునకు రెండు హేతువు లుండవచ్చును. ౧. ప్రప్రథమమున రావిపాటి త్రిపురాంతకుడు తన ప్రేమాభిరామమును సంస్కృతమున వ్రాసెను గాన నాపద్యములను దెనిగించినకవి సంస్కృత సమాసముల నట్లే దిగవిడిచియుండవచ్చును. ౨. లేదా, ఎవరో యొకకవి కీర్తికాముడగు సామాన్యుడు తనభాషావైదగ్ధ్యమును ప్రకటించుటకు నౌచిత్యపరిజ్ఞానము లేకుండ పదబంధము క్లిష్టతమముగఁ జేసియుండవచ్చును. తన వాగ్వైభవములను వాగ్డంబరములగుఱించి మహాతిశయముగఁ జెప్పికొనిన వల్లభామాత్యుడే యీ యప్రసక్తమైనట్టియు, అప్రశస్తమైనట్టియు శైలీదోషమునకుఁ గారణభూతుడయ్యెను గాని యుచితజ్ఞుడగు మహాకవి శ్రీనాథుడుగాడని యూహించుట యెక్కువ న్యాయముగాదా?

శ్రీనాథుని భాషాప్రయోగము లీగ్రంథమునఁ బుష్కలముగా గాన్పించుచున్నవిగాన నీగ్రంథము శ్రీనాథకృతమని కొందఱిచే దలంపబడుచున్నది. శ్రీనాథుని వాక్యములును వర్ణనలు నచ్చటచ్చట గాసంబడుచున్నవనుట వాస్తవము. కొన్నిపద్యములలో శ్రీనాథుని శైలిధోరణియు ద్యోతకమే. అయినను నా కారణమున శ్రీనాథుడే యీగ్రంథమును వ్రాసెనని చెప్పటమాత్రము సాహసము. శ్రీనాథుని 'బహుముఖ ప్రఖ్యాత మహిత శయ్యావిశేషములు' పండితకవులను పండితంమన్యమానకవులను నేకరీతిగా ననుకరణోత్సాహపూరితుల జేసెననుటకు పినవీరన, పెద్దనాది సుప్రసిద్ధమహాకవులే ప్రబలసాక్షులు. అట్లుండ సమకాలికుడు, బహుశః సహచరుడునగు వల్లభామాత్యుడు కవియశోవాంఛితుడు గాన శ్రీనాథుని వాగ్లహరీ తరంగముల మధుర మధురసమును గడుపార గ్రోలి తనకావ్యమున నచ్చటచ్చట తదుసీధువును వెలిగ్రక్కుట యసంభవమా? బహుళః నొందిన శ్రీనాథుని 'జాతివార్తారసస్ఫూర్తి' యచ్చట నీగ్రంథము నలంకరించుటచేతనే యీకాలపు కప్రేక్షకులను మోహ్యరస నిమగ్నులనుగా జేయయుండెనని యూహించుట యథార్థమునకు దగాదు.

పై యంశములను సావధానముగా నరసిన మాత్యుని కర్తృత్వము స్థాపించుటకు ప్రబల సాగాన్పించుచున్నది. లాక్షణికుల యుదాహృతి మాత్యునికిఁగూడ సాయ మిచ్చుచున్నది. శైలిమలు శ్రీనాథుని కర్తృత్వమునకు న్యూనతఁ గలిగివిధముగఁ దోపించుచున్నవి. గ్రంథమందు విస్పష్టవల్లభునికర్తృత్వ ముద్ఘోషితమై యున్నది. కావగ్రంథము వల్లభరాయని కృతమనియే యంగీకరియెక్కువ న్యాయమని యూహించుచున్నాను. రాయడీగ్రంథమునఁ దెనిగించి తనస్నేహితుడుసార్వభౌముడు నగు శ్రీనాథునిచేఁ గొంతసాబొందియుండవచ్చును గాని, శ్రీనాథుడే యీగ్రనామూలాగ్రముగా రచించెనని చెప్పుట మాకేవల మతిశయోక్తి యనియు, నన్యాయమనియుఁసాహసించుచున్నాను.

కథాసారము

కాసల్నాటి గోవింద మంచనశర్మ యనుత్రియబ్రాహ్మణుడును, ఆతని చిన్నతనపు చెలిటిట్టిభసెట్టి యను వైశ్యుడును ఆంధ్రనగర మనువహించిన యోరుగంటిపురవీథులలో విలాసార్థసంచరించి యచ్చట గోచరించెడు క్రీడావినోదములను, పాటలను సావకాశముగ దిలకించి యానందించవనుద్దేశముతో నొకనాడు శుభముహూర్తము కొని ప్రభాతమున బయలుదేరిరి.

మున్ముందుగ నోరుగంటిపుర పరిసరమున వెలిపాళెము ప్రవేశించి యచ్చటనున్న యో

ానిని, దర్వాత నొక చండాలాంగనను, యటుపైని
ొక కర్నాటస్త్రీని వారు చూచి శృంగారవివశులై
ాహావిభ్రమము జెందిరి. అటుతర్వాత మరికొంతదూర
ం బోవ నొక 'కాపు'కులాంగనయు, కర్ణాటవేశ్యయును
ారిదృష్టిని నరికట్టిరి. వీరినిజూచి సంతసించుచుండగ
ంపెగనూనె నమ్ముచున్న తేలియువతి వారి కన్నుల
ుపడెను. ఆమె సొబగును వీక్షించి యిట్టి మోహనాం
ి తేలియువతిగా సృజించిన కట్టిడి విధిని దూరి మోహరి
ండలోనికి బ్రవేశించుటకై చుట్టునున్న యగడ్తను
ాటి పైడితలుపులు బిగించిన వంకదారిగుండ రాజమా
ము జేరిరి. ఆరాజమార్గము 'వారణఘటాఘోటకశక
కాభటకోటిసంకులంబు' గాన నందు బోవవలదు.
క్రంత్రోవల కలకలంబులు లేక సుఖవినోదములు గలు
ను గాన' సందుచాయల బోవుట సుఖమని వారు నిశ్చ
ించి యాదారిని బట్టిరి. అటు బోవంబోవ వారియెదుట
ల్నాటవీరపురుషుల కథనమును పాడుచున్న పాటగాం
ను గొంతసే పుపలక్షించి కొనియాడి ముందుకు
ంగ నేకవీరాదేవి దేవళమును, మాహురమ్మగుడియు
ాన్పించినవి. ఈ దేవతలసేవలను జూచియు, జక్కుల
ంత్రమును, మైలారభటులును జేయుచున్న జాతరలను
క్షించియు, చాముండేశ్వరీయాలయమును, బౌద్ధవిహారము
, ముద్దరాలు ముసానమ్మ నివాసమును, కుమారస్వామి
వళమును, పాండవులగుడిని, కర్తారునిమసీదును మున్న
వివిధదేవాయతనములను దిలకించి యెదుటనున్న
్వయంభూకేశవస్వాములను గేలొగ్గి మహాభైరవేశ్వ
వకు నమస్కరించి నిరీక్షించుచుండ నాంధ్రేశ్వరుని
సాలపైనున్న గడియారము పదునారు ఘడియలు
ఁ. ఆ ఘంటానినాదము విని మధ్యాహ్నమగుటచే
్నవారై పూటకూటింటికిఁ బోఁ ద్వరపడి
మ్మణవీథి కేగి లక్ష్మమ్మ యొజ్జలయింట నొక్కొక
నిచ్చి మృష్టాన్నము భుజించిరి. ఆ యింట నున్న
హ్మణవితంతు పరిచయము జేసికొని తిరిగి పురవీథు
మొగము ద్రిప్పిరి.

పూలయంగడికి బోయి పుష్పలావికల ప్రౌఢవచో
వాకర్ణించి వేశ్యావాటికం బ్రవేశింప నచట

కేదో యొక యుత్సవంపు కలకలము వీక్షించి యదేమి
యని యడుగ బ్రతాపరుద్రమహారాజుగారి యుంపుడు
కత్తె యగు మాచలదేవి వారాంగన చిత్రశాలాప్రవేశము
జేయుచున్న యదిగాన పుణ్యాహవచన సమయ మిదియని
తెలిసికొనిరి. అచ్చట కొంతకాలము నిలచి యారారాజ
మన్నించు విన్నెలాడిని సందర్శించి కొంతతడవు సంభా
షించి వెండియు బోవంబోవ మంచనశర్మయొక్క పూ
ర్వంపు గారాబు వెలవెలంది యగు గాంధారి యగపడెను.
ఆమెయొద్ద గొంతసేపు వారు సేదదీర్చికొని తిరిగి
బయలువెడలి నాగస్వరమున బాడుచున్న నాగులవానిని
యటుతర్వాత గొఱ్ఱెపందెములను కోడిపందెములను
జూచి యుత్సాహమునుబొంది మంచనశర్మప్రియురాలగు
కామమంజరిగృహము బ్రవేశించిరి. అచ్చట నారేయి
యంతయు సుఖనిద్రను గడపి తరువాత తమదారిని
దా బోయిరి.

గ్రంథవిమర్శనము

ఈగ్రంథము క్రీడావిషయములతో నిండియున్న చిన్ననాటకము. జనసామాన్యమందలి సంఘజీవితము ప్రాయికముగా గొప్పపట్టణములలో విశాలముగా గాన్పించును. నానావిధజాతులు, మతములు, వర్ణములు, నిమ్నోన్నతావస్థలు, బీదసాదలు, సుగుణదుర్గుణములు యిట్లనేకరూపభేదములు, శీలభేదములు, అవస్థాభేదములును మహాపట్టణములలో నొకేస్థలమున, నొకేసమయమున జూడ నవకాశ ముండును. ఈ నానారూప మానవప్రకృతిని జూచిన ప్రతిమనుజునకు గొంత సంతసము గలుగక మానదు. గోవిందమంచనశర్మయు, టిట్టిభసెట్టియు, అదేప్రకార మాంధ్రదేశమునకు గేంద్రస్థానమైన ఆంధ్రనగరమునందలి బహుముఖ ప్రసరిత ప్రజాజీవితమును జూడ సమకట్టిరి. కాని, వారు చూడదలచినది యామహాపట్టణమందలి యున్నతజీవితమును, యుత్కృష్టప్రకాశమును గాక ఆదర్శవిహీనమైన జఘన్యజీవితమును, విషయలోలత్వమును దిలకింప నుద్దేశించుకొనిరి. కావుననే బయలుదేరునపుడు టిట్టిభసెట్టి తన

యనుసంగుచెలికానితో 'మంచన వింటివో వినవో' యనుచు నోరుగంటిపురమునందలి మన్మథుని విజయచిహ్నములను బ్రస్ఫుటముగ వర్ణించెను. కావున నోరుగల్లు నగరములో వారు చూడదలచినది ముఖ్యముగ కాముక వ్యాపారములును, 'విశృంఖల స్త్రీపురుష కేళీవ్యాసక్త క్రీడావిలాసములును నైయున్నవి. ఈవిధమైన నికృష్ట సంఘజీవితమును తనివిదీర జూచుచు పోవుచున్నను మధ్య మధ్యను మరికొన్ని సాంఘికస్వరూపములు వారి దృష్టికి పొడసూపినవి. మన యదృష్టవశమున వారి క్రీడాపరాయణత్వము ఇట్టి దృశ్యములపైనకూడ బ్రసరించినది. లేనియెడల నా యమూల్యములైన పల్నాటివీరుల వర్ణనము, మైలారభటుల వర్ణనము, ఏకవీరాదేవి సేవాప్రసంగము నిత్యాది యద్భుత, చారిత్రక, మతవిషయము లిందు జేర్పబడియుండవుగదా! అట్టి యుత్కృష్టదృశ్యములు లేకయే కేవలము మాల మేదరులు మున్నగు వర్ణములలో నున్న జారిణుల లీలావిలాసవర్తనములును, వెలనాటికోడె విధవలును, ఆంధ్రేశ్వరుని వారాంగనయగు మాచలదేవి చిత్రశాలానేపథ్యశృంగారమును ఇత్యాది విటవిట శృంగారప్రసంగములు మాత్రమే యుండియుండును. ఎటిగియో యెఱుగకయో వల్లభామాత్యుడు తన చిన్ననాటకమును కేవలము హాస్యశృంగారరసప్రేరితముగ జేయక యప్పటప్పటు నుదారభావస్ఫురితముగగూడ జేయగల్గెను. మొత్తముమీద గ్రంథ మామూలాగ్రముగ స్త్రీలును, బాలురును జదువదగినది కాకపోయినను కొన్ని పట్టులు చరిత్ర, మతసంబంధమైనవి యగుటచే పఠనయోగ్యములుగానున్నవి. ఇవి తమోవృతమైన నభమున నక్షత్రముల వలె విరాజిల్లుచున్నవి. వానిలో మేటియనదగు పల్నాటి వీరప్రసంగ ముత్కృష్టకావ్యరసభావములకు రత్నఖని యని చెప్పవచ్చును.

ఈ వీథియందలి శృంగారరసము నీచమై, యశ్లీలమై, నీతిబాహ్యమై యుండుటచేత సామాన్యముగ యువతీయువపఠనీయము కాకపోయినను ఈగ్రంథ మాంధ్రుల ప్రాచీన సాంఘిక చరిత్రమునకు గొంత విలువయైన సామగ్రి నొసగుచున్నది. పదునేనవశతాబ్దిలో హి సంఘస్థితి యెట్లుండెనో యాదృశ్యము మనకండ్లకు ముగా నగపడునట్లు కావ్యరూపముగ దీనియందు పబడినది. హిందూసంఘమునందలి వివిధవర్ణములు, లు, కులములు, వారివారి యాచారములు, క్రీడా ములు మొదలయినవి ప్రాసంగికముగా నభివర్ణింపబ మేదరవాండ్రు, మాలవాండ్రు, తెలికులవాండ్రు, లు మున్నగువారి ప్రశంసలు కలవు. అప్పుడైనను టకూళ్ల భోజనములు బ్రాహ్మణులే పెట్టుచుండిరి కాలమందున్నట్లే యాకాలమందును బూటకూళ్ల లో దుష్టప్రవర్తనముగల స్త్రీలుండి, పాంథజనులన ములవలె నాకర్షించుచుండిరి.

శిష్టాచార సంపత్తిలో నగ్రస్థానమలంకరిం కొందరు బ్రాహ్మణులు నీతిబాహ్యమగు కామ పారములందుగూడ నగ్రస్థానము నలంకరించి యు గోవిందమంచనశర్మ వేశ్యాలంపటుడై యెదురైన నందఱిని విటదృష్టితోనే చూచుచుండెను. ఐనను వద్ద నిత్యాగ్నిహోత్రము, త్రికాలసంధ్యావస్థానశ దర్భాంకురాలంకృత హస్తుడై పురవీథులందిరిగెను. పరుద్ర మహీపతి వారాంగనయైన మాచలదేవిత టాడుచు సంధ్యావస్థానమునకు వేళయగుటచే చ్చెను. ఇట్లు వైదికాచార సంపత్తిలో నైంద్రి గానురక్తి మేళవించి పణ్యయువతీలోలుడై నరి మతమునకును, శీలమునకును నైరుధ్యము నేటికా దుండినట్లే యాకాలమునందుసహితముండెను. మందు కందుకూరి వీరేశలింగముగారు వేశ్యాభు విద్యాధికుల గుఱించి తమ ప్రహసనములలో పరిహసించిరి. సుమా రేనూరుసంవత్సరముల క్రిం కొండ వల్లభామాత్యుడు నట్లే విద్యాధికుడగు నాటి గోవిందమంచనశర్మను గుఱించి భావగర్భి వర్ణించి గేలియొనర్చె. ఈ గ్రంథమందలి కవితధా ప్రౌఢమై రసపుష్టికలిగియున్నది. శృంగారవిష వత్యుత్కృష్టముగ స్ఫురింపకపోయినయెడల జనాదరణీయముగు గ్రంథములలో జేర

ని శైలి యెంత మనోజ్ఞముగానున్నను విషయములు ంకుశములై రసభావములు చాలవరకు వ్రీడావిహీన లై యుండుటచే గొంతరోసగింపు గలిగించుచున్నది. కారణమున నీగ్రంథమున కున్నతస్థాన మిచ్చుటకు వల నుపడదు. ఐనను మేలైన యాంధ్రచరిత్రకవిషయముల నెక్కుడుగ నిచ్చుటచే నీగ్రంథ మాంధ్రుల కనూనమగు సాయ మొనరించుచున్నది. కాన దీనిని నమూల్యాంధ్ర గ్రంథములలో నొకటిగఁ బరిగణింపదగినది.*

---

* ఇదివరలో నాచన సోమనాథుని గురించి నే వ్రాసినప్పు డాతడు నియోగియా వైదికియా యని నిర్ణయిం టకు జరిగిన వాదప్రతివాదముల గురించి ప్రాసంగికముగా సూచింపవలసివచ్చినది. ఆసందర్భమున వ్రాయుచూ కాలమందలి బ్రాహ్మణులలో వైదికనియోగిభేదము గగనకుసుమువలె నుండెనని చెప్పితిని. కీ. శే. నంగూరి బ్బారావుగారును, కం. వీరేశలింగం పంతులుగారును నాకాలపు కవులలో గొందరు నియోగులనియు గొందరు దికు లనియు భేదముగా నున్నట్లు వ్రాసిరి. సుబ్బారావుగారు నాచన సోమనాథుడు నియోగియని చెప్పుట సించెను. సోమనాథుడు నాచిరాజు కొడుకని యొకానొకకవి చెప్పుటచేతను 'రాజ' శబ్దము నియోగులకే గాని కుల కుండదన్న విశ్వాసముచేతను ఆయన యట్లభిప్రాయపడెను.

ప్రస్తుత మీ 'క్రీడాభిరామ' మాకాలపు గ్రంథమగుట స్పష్టమే కదా! ఇది సాంఘికప్రబంధ మగుటచే హ్మణుల వ్యవస్థనుగురించికూడ గొంత తెలియవచ్చుచున్నది.

నాయకుడగు కాసల్నాటి గోవిందమంచనశర్మ మీసాల అప్పయ్యద్వివేదికి మేనల్లుడు కాబట్టి యితను కాస టి వైదికబ్రాహ్మణుడని స్పష్టము. అయినను యితనిగురించి పేర్కొనిన స్థలములలోఁ గొన్నిటియందు 'శర్మ' , గొన్నిటియందు 'రాజ' యని యు భేదములేకుండ వాడబడినవి.

1. "గోవిందమంచనశర్మ" (పు. 5) 2. 'గోవిందశర్మ మాధవునిపట్టి' (పు. 6) 3. 'మాయలేడివైరి మంచి (పు. 5) 4. 'మిండడాటద్దంబు చూపరా మంచిరాజ' (పు. 23) గనుక 'రాజ' శబ్ద మాకాలమున నియోగిభేద కము గాదని మనవిచేయుచున్నాను.

ఇంక నిట్టి సాంఘికచిత్రము లెన్నియో కాన్పించుచున్నవి. 'పిళ్ల' యనునది బ్రాహ్మణపరముగా వాడఁ బడినది.

అముద్రితాంధ్ర ప్రబంధ కవితా విశేషములు

బుర్రా శేషగిరిరావు గారు "భారతీతీర్థ ప్రధాని"

"కావ్యం యశసేఽర్థకృతే శివేతరక్షతయే" యని కృతిరచనాఫలనిర్వచనము లక్షణగ్రంథములలో కలదు. కావ్యము "శ్రేయోభివృద్ధి"కై రచించునట్లు కనుపర్తి అబ్బయామాత్యుని "అనిరుద్ధ చరిత్రము"లో కలదు. ఎట్లనగా:—

క. అనిరుద్ధ చరిత్రము చ
క్కని ముచ్చట విస్తరించి కణగి ప్రబంధం
బొనరింపుము శ్రేయోవ
ర్ధనమగు మాపేర నంకితము సేయు తగన్.

* * *

ఈ అనిరుద్ధచరిత్రము నబ్బయామాత్యుడు తన "సారస్వతపారిజాతతరువునకు సత్ఫలము"గా రచించినట్లు వర్ణించినాడు. ఇట్టి వర్ణన మరుదైనది గనుక ఉదాహరణీయము.

శ్రీమంగళాద్రి లక్ష్మీనృసింహుల కటా
క్షాంచలామృతవృష్టి నంకురించి
సంగీత సాహిత్యసరస సౌష్ఠవయుక్తి
శాఖోపశాఖల చాలఁ బ్రబలి
రసికరాజన్య ముఖ్యసమాజ బహుమాన
సతత వసంతాభిరతిఁ జిగిర్చి
దైవ నామాంకిత స్తవ మనోహరభావ
పదవాక్యసుమముల బరిమళించి
యభినవస్థితిఁ బెంపొందు నస్మదీయ
భాగధేయ సారస్వత పారిజాత
తరువునకుఁ దగు సత్ఫలోదయము గాఁగ
సముచితంబగు నొక ప్రబంధము రచింతు.

* * *

౨. "వాగర్థ ప్రతిపత్తి" కొరకు కాళిదాసకవి "పార్వతీపరమేశ్వరుల" స్తుతించు మంగళాచరణము గావించెనుగదా! దీని కనుకరణమో యనునట్లు "అహల్యాసంక్రందన విలాసము" లో వేమనారాధ్యుల సంగమేశ్వరారాధ్యులు "ఇష్టదేవతాస్తుతి" గావించెను. ఈకృతి శ్రీ వాసిరెడ్డి చంద్రమౌళిభూపతి కంకితము. ఇష్టదేవతాస్తుతి యెట్లనగా:

శ్రీగౌరీకుచకుంభ శుంభదురుకా
శ్మీరాంగరాగారుణా
భోగానంగ మురంబునం బెరయఁ దె
ల్పార రక్తశుక్లప్రభా
యోగబ్రహ్మగతిన్ జగజ్జనులకే
యుల్లాసి యద్దేవు నా
త్మాగారంబున నెంతు మత్కవిత శ
బ్దార్థోభయవ్యక్తికిన్.

౩. నన్నయ వాగనుశాసనత్వము: ప్రబంధకవు లెవరికి తోచినరీతిని వారు కవిసలలో సమర్థించియున్నారు. ఇట్టిసమగ్ర-

ధ్యమును అముద్రితప్రబంధములనుండి యుదాహరించవచ్చును. ఎట్లనగా:—

ఎ. ఆంధ్రశబ్దచింతామణియను వ్యాకరణము చేయుటచేత నన్నయకు వాగనుశాసనత్వము సిద్ధించుచున్నదని చాలామంది పండితులు తలంతురు. పూర్వకవు లందరు నట్లు తలంచియుండలేదు. సంస్కృతవ్యాకరణమును మథించుటచేత వాగనుశాసనత్వము నన్నయకు సిద్ధించినట్లు నడిమింటి వేంకటపతి "అభిషిక్తరాఘవము"లో సూచించెను. ఎట్లనగా:

ధరణిం బెంపు వహింప వ్యాకరణమం
థానంబు సాధించి ని
ర్జరభాషాంబుధిఁ ద్రచ్చి యాంధ్రసముదం
చద్వాక్సుధాలక్ష్మి చే
నరుదారన్ విబుధాంతరంగముల క
త్యానందము ల్గూర్చు నే
ర్పరుల న్నన్నయ తిక్కయజ్వముఖులన్
భావింతు వాక్సిద్ధికిన్.

బి. నన్నయకు భారతరచనవల్ల వాగనుశాసనత్వము కలిగినట్లు "ఆదిలక్ష్మీవిలాసము"లో అక్కినపల్లినరసింహకవి వర్ణించెను. ఇట్లు:

ఎన్నిక భారతంబు ముద
మేర్పడ నేర్పున నంధ్రభాష సం
పన్నతచే రచించి మహి
వాగనుశాసనసోమయాజికా
ఖ్యన్నతిగాంచి లోకముల
భూరియశోధనులైనయట్టి మా
నన్నయభట్టు తిక్కకవి
నాథుల సాధుమతిన్ నుతించెదన్.

ర. ఆంధ్రప్రబంధము లోకే ఫక్కిగా నుండుననియు, వర్ణనలు చర్విత చర్వణముగా నుండుననియు కథా సంవిధానములో నూతనత్వముండదనియు, నేహోకొన్నితప్ప మిగిలిన వన్నియు "త్రోయ్యనిపదగిన వ"నియు కొందరాంధ్రప్రసిద్ధ విద్యాధికవిమర్శకు లందురు. ప్రబంధకల్పనలో నూతనత్వము కల్పించుటకు కవులెంతప్రయత్నపడిరో వీరు విచారణచేసియుండినయెడల నిట్టి విపరీతాభిప్రాయములు ప్రకటించియుండరు. ఈ యంశమును గూర్చి కొన్ని యుదాహరణములు:

(శ్రీ) దామెర్ల అంకభూపాలుడు రచించిన "ఉషాపరిణయము" లో మంచి ఉదాహరణము కలదు. ఈదామెర్లవారు వెలమలు. అంకభూపాలుని సోదరుడు వెంకట భూపాలుడు చెంజిరాజును జయించి తమతండ్రిపేర "చెన్నసముద్రము" అనుగ్రామమును కట్టించెను. ఈతని మరియొక సోదరుడు అయ్యప్పపతి ప్రళయకావేరి (పులికాట్టు) కిన్ని మైలాపురమునకున్ను మధ్య తమ తండ్రిపేరనే "చెన్నపట్టణము" కట్టించెను. "ఉషాపరిణయము"లో అంకభూపాలు డిట్లు రచించియున్నాడు:

మును గృతులేనేసిన ఘనుల రీతులకన్న
వింతయై నేర్పుచే వెలయుచుండ

లలితము గూఢము లక్షణయుక్తంబు
చిత్రవైఖరియునై చెన్ను మెరయ
ధారాళగతియును దగు జాతివార్తయు
శృంగార విధమును చెలగుచుండ
శబ్దగాంభీర్యంబు చతురోపమోత్ప్రేక్ష
లును దగు-చోటుల దనరుచుండఁ
సమ్మదంబున బుధులెల్ల సంస్తుతింప
నొక మహాకృతి యతులకౌతుకముతోడ
నొనర రచియింపగా బూని యున్న వేళ
నధికతరమైన నాదుభాగ్యంబుకతన

* * *

(బి) ప్రౌఢ ప్రబంధకవులు తమకృతుల కాభిముఖ్యము కల్పించుటకునై తమ కవితా పాండిత్య విశేషముల నొకించుక వర్ణించు కొనుట యాంధ్ర కవిసమ్మతమై యున్నది. పైనుదాహరించిన "ఉషాపరిణయము"లో కవి పాండిత్యాదికము లిట్లు వర్ణింపబడినవి:

సీ. అలరజేయగ నేర్తు వసహాయశూరత
ఘటికాశతగ్రంథకల్పనంబు
సవరింపనేర్తువు సర్వతోభద్రకం
కణబంధముఖ చిత్ర కావ్యరచన
ప్రకటింపనేర్తువు వికచపంకజ బృంద
మకరంద నిష్యంద మధురఫణితి
ఘటియింపనేర్తువు కమనీయపదబంధ
సంధాన సరస విస్తరణసరణి
పదమైత్రిరసజాతిపద్యశబ్దశ్లేష
దురవగాహార్థ ప్రస్తరనిగూఢ
ఘటికాప్రబంధ హృద్గత సమస్యాగీత
ఠాయనావీననాటకవిభేద

భరతకళాశాస్త్రపాదార్థగుప్త్యను
లోమవిలోమాచలోష్ఠజిహ్వా
సదుపమాలంకృతి కవిత్వ సాంఖ్యయో
మంత్రపట్టంత్ర తత్తంత్రయంత్రపార
గంతృవిజ్ఞాననిధి విజ్జగమున కవులు
నీ సరెవ్వరు వేంకటదాస సుకృతి.

(సి) ఇట్టిపాండిత్య ప్రకర్షాకీర్తనమే ఘ ప్రభువు "కుచేలోపాఖ్యానము"లోకూడా బడుచున్నది. ఎట్లనగా:

సీ. భ్రమరాంబికావరప్రభవదివ్య కవిత్వ
విద్యాప్రవీణత వెలసినాడ
ఘటికాశతగ్రంథ ఘటనాసమంచిత
చాతుర్యమహిమకుఁ జాలినాడ
ప్రౌఢిమ నేకైకపక్షమాసమహా ప్ర
బంధకల్పనశక్తిఁ బ్రబలినాడ
మరియు నాశువిచిత్ర మాధుర్యవాక్య
కల్పనంబున నుతులగాంచినాడ
శ్రీకుధరమల్లికార్జునశ్రీపదాబ్జ
మత్తభృంగాయమాణ సన్మానసుఁడ
సత్కవీశ్వరకరుణాప్రసాదవశుడ
ఘట్టుప్రభునామధేయవిఖ్యాత యశుడ

౫. (ఎ) ఆంగ్లకవులనేకులు శైశవవ కవిత్వము చెప్పినట్లు నిదర్శనములు క కలవు. అట్లే ఆంధ్రకవులును లేబ్రాయమ కవిత చెప్ప నేర్చినట్లు చెప్పకొనియున్నారు కూచి బాలసరస్వతీ మహోపాధ్యాయ చితమగు "చంద్రికాపరిణయము"లో గలదు:—

బాల్యమున బల్కు ప్రవిముగ్ధ భాషణముల
తోడనె కవిత్వపద్యసూక్తులును బల్కు
నేర్చి విఖ్యాతిమెరసి పండితవరుండ
నైతి నిది శారదయనుగ్రహంబు గాదె."

(బి) ఇట్లే మరికొందరు చిన్ననాటనే కవిత్వము చెప్పినట్లును ఏయేవయసునం దాయా హావభావముల కనుగుణముగా కవితలు సాగించినట్లును శ్రీనాథకవి "నూనూగు మీసాల" యనుపద్యములో సూచించినట్లు చెప్పియున్నారు. ఎట్లనగా:

కొలకనూరి వీరన్న రచించిన "భల్లాణ చరిత్రము" లో

సీ. పదునాలు గగునేట మొదల కృష్ణార్జున
సంవాదము ప్రబంధ సరణినయ్యె
పదునెన్మిదగునేట బంచకావ్యము లాంధ్ర
పద్యకావ్యములుగా పరిఢవిల్లె
ఇరువదిరెండగునేట విభూతిమా
హాత్మ్యంబు ద్విపదకావ్యముగ నొప్పె
ఇరువదియారగునేట మార్కండేయ
చరితంబు రచితమై సంఘటిల్లె
ముప్పదగునేట మనువంశ ముఖ్యనృప పు
రాణములు ప్రకల్పితమయి ప్రకటమయ్యె
ముప్పదారగునేట శ్రీముక్తదేవు
కథ కథితమయ్యె నాచేత గౌశలమున.
సంస్కృతంబైన శంకరాచార్య విరచి
తంబు లానందలహరి సౌందర్యలహరి
భర్తృహరి కృతమైన సుభాషితమును
శతకములుగాగ మత్ప్రకల్పితములయ్యె.

ఇట్లే "ప్రబంధరాజీయము"లో గణపవరపు వేంకటకవియు చెప్పుకొనినాడు.

సీ. శ్రీకరంబుగ బదిరెండవయేట దా
రావళుల్ ఘటియించి ప్రౌఢిగన్న
మునుమునిమీసంబు మొనయునేట యమక
శతక మ్మొనర్చి కౌశలముగన్న
యిరువదియేటను శృంగారమంజరి
యు నుదాహరణజేసి ఘనతగన్న
యిరు॥ దేనవయేట గృష్ణ మల్లకథ చ
తుర్భద్ర జెప్పి సంతుష్టిగన్న
మరియును బాలరామాయణ ద్విపద పా
సంగించి బహువిధచాటుకవిత
నతిశయముగన్న నాదు జిహ్వాంచలంబు
తనివినొందదు కులదేవతావతంస
వేంకటేశ్వరచరణారవిందమహిమ
నవనవోన్మేష వేళ వర్ణనలగాక.

ఈ వేంకటకవి "ప్రబంధ రాజీయము" ఆంధ్రమం దపూర్వకావ్యము. ఇది యాంధ్ర లక్షణవిశేషముల కన్నిటికి నేకలక్ష్యముగావిరచింపబడియుండుట దీని "సంకల్పగద్య"లో బేర్కొనబడినది. ఎట్లనగా:—

"అంకితంబుగా............గావ్యాలంకార చూడామణికిఁ గావ్యాలంకారసంగ్రహంబును, సకలాలంకారంబులకు నలంకారంబును, సర్వలక్షణసారసంగ్రహ సరస్వతీవిలాస సాహిత్య చింతామణి సత్కవిజన సంజీవని భీమానంత ఛందోముఖ్యాష్టాదశలక్షణంబులకు లక్ష్యంబును,........నమరామర శేషవిశ్వశాశ్వత శబ్దా

ఒకే ధరగలిగిన పురాతనవజ్రపు దుకాణము



మా ఒకేధరపద్ధతి, పూచీవలన మీ యభిరుచులు పూర్తిగ సంరక్షింపబడ గలవు. ఇవన్నియు న్యాయప్రవర్తనపై నాధారపడియున్నవి. వీనివలన మీ అమూల్యమగు కాలమును, ధనమునుగూడ గాపాడును. వీటివలన మీకు నచ్చని నగలను మాకు పంపివేసి వానికిమారుగ నూతననగలనుగాని లేక వాని విలువనుగాని వాపసు తీసుకొను సౌకర్యము గలదు.

మాకు గల 36 సంవత్సరముల యనుభవమును మీ పనులయం దుంచుటకు సంసిద్ధముగ నుండుటచే దీనివలన గలుగు లాభములను యనుభవించుడు.

సురాజ్‌మల్ లల్లూభాయి అండు కో.,

ఇండియా, బర్మా, మద్రాసులందు జగద్విఖ్యాతిగాంచిన వజ్రములు, నగలవర్తకులు.

313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

ర్ణవ యాదవవైజయంతీకార నానార్థ రత్న మాలికాహలాయుధ వాగురికా కేశవ కామ పాల ధరణీ ధన్వంతరి ధనంజయ రభస విశ్వ ప్రకాశ మాధవ చింతామణి జయ ప్రతాప శుభాంగజయపాలక్షీరస్వామి ప్రణీత చతుర్వింశ తి విధ నిఘంటు పదమ్ముల కాస్పదమ్మును, షష్టవిధ యతిచమత్కారమ్ముల కాధార మ్మును, జతుర్విధప్రాసమ్ముల కావాసమ్మును, ప్రౌఢికిఁ బ్రౌఢియు, తేటకుఁ దేటయు, జిరంత నాంధ్రప్రబంధప్రయోగజాలమ్ముల కాలవాల మ్మును, సనాతన విద్వత్కవివితానరచనా విధానమ్మునకు ఘంటాపథమ్మును, నిదానింతన సత్కవి నికాయమ్మునకు సహాయమ్మును, భవితవ్యకవికలాపంబున కాచార్యరూపంబును, నిఖిలభాషావిశేషంబుల కున్మేషంబును, మూఢ జాతులకు బోధహేతువును, బ్రౌఢతతికి సమ్మ తియును, సర్వజననికరమ్మున కాశ్చర్యకరమ్మ ను, బహువిధాచుంబిత కవితా చమత్కృతికి వసతియు, నగరార్ణవశైలర్తు సూర్యోదయో ద్యాన సలిలకేళీమధుపాన సురతవియోగవివా హ కుమారోదయ మంత్రదూత ప్రయాణ నాయకాభ్యుదయ వర్ణనాతిశయంబున కాశ్ర యంబును, నన్యానధీనసుధీనవనవస్తవ్య సర్వా వధీన పాండితీమండిత చమత్కారంబునుంగా నా రచియింపంబూనిన రసికహృదయోల్లాసం బైన ప్రబంధరాజ "వేంకటేశ్వర విలాసంబు నకుఁ గథావిధానం బెట్టిదనిన."

భాషాపాండిత్యవిశేషములు చాలా సన్న గిల్లిపోయిన యాక్రిస్తవ్దపింశతిశతాబ్దిలో నీ గద్యలో నుదాహరించినట్టి పాండిత్య విశేష ములకు మన మచ్చెరువందవలసిన దేగాని యట్టి వాటితారతమ్యము లెంచజాలము.

౬. సంగీత సాహిత్యములు సరస్వతీ స్తన ద్వయములనియు, నట్టిస్తన్యపానముననే కవి కుమారులకుఁ గావ్యసిద్ధి లభించె ననియు చెప్పుట సుప్రసిద్ధము. ఇట్టి సంగీత సాహిత్యా నుకూల్యమును, పాండిత్యమును ఆంధ్రకవులు వర్ణించియున్నారు. ఉదాహరణములు:

(ఎ) కనుపర్తి అబ్బయామాత్యుడు "కవిరాజ మనోరంజనములో—

క. శ్రీమంగళగిరి నరసిం
హామేయ కృపావిజృంభి తాద్భుతకవితా
శ్రీమంతుడ గానకళా
ధీమంతుడ దేవతాస్తుతివ్రతపరుడన్.

(బి) వల్లూరి నరసింహకవి "నాగ్నజితీ పరిణయములో—

తే. తదనుసంభవుడైన మజ్జనకునకు స
హోదరుండైన వెంకన్న యుసుకవిత్వ
తత్వ సంగీత విద్యానిధానమగుచు
రాజవిద్వత్సభలలోనఁ దేజరిల్లె.

(సి) చంద్రికాపరిణయములో బాలసర స్వతి పండితులు జూపల్లివారి వంశమున వర్ణించుచు వెంకటాద్రినాయనింగా రిట్లు చె నట్లు వర్ణించియున్నాడు.

క. పరమేశ్వరియగు భారతి
కరుణ వడసి వివిధశాస్త్ర కవితా సం

తరహస్య తజ్ఞులై పర
గిరి కీర్తుల మత్కులమునఁ గీర్తితులెల్లన్.

౭. నన్నయతో సమకాలీనుడని యధర్వణాచార్యుడను నొక వైయాకరణికి ప్రతీతి గలదు. అతడు చేసిన భారతములోని వని కొన్నిపద్యము లుదాహరింపబడి లక్షణగ్రంథములలో కనబడుచున్నవి. ఈతనిని కవిస్తుతులలో పూర్వులలో నెవ్వరోగాని చేర్చియుండలేదు. అట్టిస్తుతు లుదాహరింపదగియున్నవి.

(ఎ) "నాగరఖండము"లో—

నన్నపను దిక్కమఖిఁ బ్రబంధ పరమేశు
సాధు నాధర్వణాచార్యుఁ జంద్రమౌళి
భాస్కరు ననంతు శ్రీనాథభట్టు భీము
సోము నమరేంద్రుఁ దలతు నుత్సుకతనాత్మ!

(బి) కొప్పర్తి నరసన్నకవి "రుక్మిణీపరిణయము"లో

సీ. (కవిత్రయవర్ణన తరువాత)
వికృతివివేకకృద్విబుధత గను తప
శ్చరుని నథర్వణాచార్యవరుని,
ఆంధ్రకవితాపితామహత్వాంకధారి
బెండెరముగన్న యలసాని పెద్దసూరి
నభినుతించెద వైకృతఖ్యాతి కవుల
నఖిలలక్షణకవుల నే నహరహంబు."

ఈకృతికర్త మతమున నాంధ్ర లాక్షణికులందరును "వైకృతకవులు" అనగా ఆంధ్రభాష వైకృతిభాషావిశేషమని యీతని యభిప్రాయము: అనగా సంస్కృతప్రాకృతిజన్యమూవా.

౮. పై ౭ వ పేరాలో అల్లసాని పెద్దనకవికి "ఆంధ్రకవితాపితామహ" బిరుదముచెల్లి యుండినట్లున్నది. ఇట్టి బిరుదము శ్రీకృష్ణదేవరాయలవారి కర్ణాటకరాజ్యములో వారికాలములోనే ప్రసిద్ధమైనది కాదు. ఆ ప్రాంతమందు కాకతీయరాజుల యేలుబడిలో ప్రతాపరుద్ర మహారాజువారి కాలములో కూడా చెల్లియుండెను. ఇందుకు నిదర్శనము:—

తాళ్లూరి శరభరాజకవి "శరభ రాజీయము"లో—

చ. అతడు ప్రతాపరుద్ర వసు
ధాధిపుచేత నవాగ్రహారముల్
హితమతి నంది నిత్యసచి
వేశ్వర సంతతికెల్ల మేటియై
యతులిత సంస్కృతాంధ్రకవి
తావలికెల్లఁ బితామహుండనన్
సతతము పన్నె కెక్కు బుధ
సంఘములోన మహాప్రసిద్ధుడై.

౯. ఆంధ్రకవిత్వచరిత్రమందు పూర్వోత్తరవిభాగకల్పనము బ్ర. శ్రీ వీరేశలింగము గారు గత శతాబ్దములో కల్పించినదే కాదనుటకు ఒక్క నిదర్శనము:—

కంచర్ల శరభన్నకవి "అధ్యాత్మరామాయణము"లో

సీ. కాళిదాసుని........
....
.........నన్నయభట్టును సన్నుతించి

సొంపుగా దిక్కనసోమయాజిని వేడి
భాస్కరు కవివరు భక్తి గొల్చి
నవకవీంద్రుల శ్రీనాథకవిని బోత
రాజుఁ బింగళిసూరపరాజు నల్ల
సాని పెద్దన్నఁ దిమ్మన సరస రామ
లింగకవి రామభద్రుల లీల దలతు.

౧౦. కవనము "ముక్తికొరకని" యేల తుణ కర్తయు చెప్పియుండలేదు. "శ్వేతరతు తమే" యన్న కారికలో నిది చేరదు యాంధ్రకవులుమాత్ర మీ పురుషార్థమ మరువలేదు. నిదర్శనము: పైపేరాలో న హరించిన "అధ్యాత్మ రామాయణము"ల

క. భవబంధముక్తికొరకై
కవనము రచియింపఁబూని కనుమూసిన
నవకంజనేత్రుఁ డొక్కఁడు
చెవిలో నాకిట్లు పలికెఁ జిత్తంబారఁగ.

తుంగభద్రాతటము

కె. అన్నమరాజశర్మ గా

౧

అంబరశ్యామ కుటిలనీలాలకముల
నాఁజవిడిచినలీల దిగంతరముల
నీలకాదంబినీతతుల్ నెఱయ, చంచ
లాలతల్ మొయిలుఁదెరల లాస్యమాడ,
ఎడఁద కలగుండువడ చెవుల్ గడెలువడఁగ
ఫెళఫెళార్భటి పటుతరాభీలచటుల
వజ్రనిర్ఘోషములు నిండె, ప్రకృతిముఖము
శోకము వెలార్చె యామినీ క్షుభితకళల.

౨

హోరుమని వీచువాయువుల్ దారివిడువ
తుంపురులు రాలఁదొడఁగె ఖద్యోతగణము
భువికి జాఱిన తారల పోలుపుదోఁప
తళుక్కుతళుక్కున నందందఁ దనరుచుండె,
నూతనాంభఃకణంబుల నూలుకొనెడు
తుంగభంగాకులంబైన తుంగభద్ర
కనులకుం దోఁచె తన్నిశాకాలమందు
దరుల నొఱయుచు గర్భిణీతరుణికరణి.

౩

ప్రమదమునఁ బొంగు తుంగభద్రాస్రవంతి
కవలితీరంబునందుండి యాతురమున
దక్షిణావారముం జేర ధైర్యవంతుఁ
డొకఁడు కల్లోలడోలికాప్రకరములను
ద్రోసికొనివచ్చుచుండెను తుహినకిరణుఁ
బరిహసింపఁగఁజాలు సుందరియొకర్తు
కుటిలకుంతల హరిణాక్షి కోమలాంగి
అనతిదూరాన నాతని ననుకరించె.

౪

మాయురే! స్వర్గముననుండి మహికి దిగిన
అప్సరఃకన్యయో—కాదు యవనజాతి
బాలికామణి భవ్యలావణ్యసీమ
పదియునాఱేండ్లుదాఁటని పసిడిబొమ్మ,

ఆ విజాపుర రాజ్యేందిరాధినేత్రి
తనయ గుల్బహారుకుమారి వినుతచరిత
ప్రియునిఁ జేర నీఁదుచు రాఁగ వృష్టి యంత
కంతకుంగూడ నధికమై యావరించె.

౫

చంద్రకాంతశిలా సుప్రసన్న సౌధ
రాజముల సంచరించిన రాకుమారి
తనకు సరివచ్చు సుందరు ధన్యశీలు
హైందవకుమారు నొక్కని నాత్మమెచ్చి
గాఢతిమిరావృతక్షపా కాలమందు
తరఁగలం బడి పోవఁగా దయదలంచి
అమరకాంతలు దీవించి యక్షతలను
జల్లిరో యన వడగండ్లు జాలువారె.

౬

చెలువ వేవేగ కూలంబుఁ జేరఁదలఁచి
ప్రాఁకఁదొడఁగెను కెరటాల పాముమాడ్కి,
అంతకంతకు నిశ్వాస మధికమొంద
గళితవారిదనవచంద్రఖండమటుల
ముక్తకైశికమై జగన్మోహనముగ
తేలుచుండిన యా రహో దృశ్యమెల్ల
తరళసౌదామనీవల్లి తళుకు లీన
కన్నులకు లేతవెన్నెల గాఁగఁ దోఁచె.

౭

పలుకఁగారాని దురవస్థఁ పాలఁబడియె,
...ందుముం దీఁదుచుండిన సుందరుండు
...క్కసుడిగుండమందున నొఱఁగిపడియె—
...మల విచ్చినఁ గానని కాళరాత్రి
...ంచవయ్యెను తదవస్థ కన్నెమిన్న
...ందె యీఁదుచునుండె నకా మోసమునకు

దక్కనే కాని లేకున్న తత్క్షణమున
గుండియలు ప్రీలి నట్టేటఁ గూలకున్నె?

౮

ప్రణయమకరందతుందిల భావమైన
గుల్బహారు మనోజ్ఞాంగి కుందరదన
అల వియద్గంగఁ జెరలాడు హంసినో లె
ఎంత సేపో తరంగాళి నీఁది యీఁది
గట్టుజేరఁగ కొన్ని యేక్షణములుండె
కాని, దైవోపహతులైన మానవులకు
కల్గునే స్వప్రయత్నాన కార్యసిద్ధి
పెదవి కందిన గిన్నెయుం బ్రిదలిపడదొ!

౯

అకట! ఆశాంకురము లడుగంటిపోయె
నయ్యలేఖ్యతనూవిలాసాతిరేక
మామనోహర శరదిందు హాసముఖము
స్మరణమాత్రావశిష్టవిచారదంబు
లయ్యెనని చెప్ప నెటులు నోరాడు నింక,
సకల జగదేక మోహిని జలసమాధి
ప్రియుని యాత్మతో నద్వైతవృత్తి దనర
మునిఁగిపోయెను దుఃఖాన ముంచి సఖుల.

౧౦

ప్రణయ జీవిత శేషంబు స్వర్గవాటి
పారిజాత ప్రసూన తల్పంబులందు
గడపఁ దలపోసి యరిగెనో పడుచు జంట
మఱపునకురాని యాముఖమండలములు
కాలవీధి నెన్నటికిని గానఁబడవు!
గుల్బహారు లేక జగంబె కొఱతవడఁగ
శిల్పులు కవులు సౌందర్యసిద్ధికొఱకు
వెదకుచున్నారు, వెట్టులై వివిధగతుల.

రాయప్రోలు సుబ్బారావు కృతులు

శ్రీ కాళహస్తీశ్వరరావు, ఓలేటి సీతారామమూర్తిగార్లు

యేనామ కేచి దిహ నః ప్రథయం త్యవజ్ఞాం
జానంతి తే కిమపి, తాన్ప్రతి నైష యత్నః;
ఉత్పత్స్యతేఽస్తి మమ కోఽపిసమానధర్మా
కాలోహ్యయం నిరవధి, ర్విపులాచ పృథ్వీ.

—భవభూతి.

ఆధునికాంధ్రలోకమునకు "కొత్త పాతల ... బేర్కొ ...నఁబడిన ఐదుపుస్తకము
మేలుకలయిక క్రొమ్మెఱుంగు ... శిక్షావిధానము ననుస
రచియించిన గురజాడ అప్పా ... నిరూపించు రచనల
ఎన్నుకొనఁదగినవాఁడు ... అభినవకవితామండ
రావు. ... మండలి ఈకవిగ్రంథ

సుబ్బారావు ... ను యాశయము
భావవికాసము ... గను, సరళమ
తము తగ్గిన ... శద మొనరించి
స్వప్నావస్థలో ... య్మనఁ గమ్మ
కుమారుని ... మఱపురా
కృతులయ ... క్షణము
చవులూ ... నూష
కెక్కిన ... ఇం

క మల

స్వా

లను

ప్రకృత

ున్నాఁడు. పరిశుద్ధమగు ప్రేమస్వరూపంబును
ుదర్శించుచు బద్ధానురాగ పరిణామపోషక
ములైన "సరసములైన వావివరుసల్ దెలుపంగ
భేదరాగముల్ తిరముగఁ బాదుకో ప్రణయ
నులు" ఐనవృత్తమును "వియోగమం దమృత
ుఁ విసముఁ సమవృత్తులే" అను సిద్ధాంత
మును వెలిబుచ్చినాఁడు తృణకంకణములో.

"కడుపు అంపపుఁగోతల ఘటించు కష్ట
జీవమునుగూర్చి విలపించు ప్రేమశీలి యగు
ాకముగ్ధబాలిక విషాదగాథ కష్టకమలలో
ృజియింపఁబడినది. ప్రేరణధర్మమే...
ర్షణమునకు దారిచూ
గు సోదరులకు ది
ాత్స్నేహహార మొనరి
తాదేవి'. య్యాత్ర
త్తె వెకలు బాలి
ోఁట. కుమార
ాత్ర దేవి ద
విధరసభూ
ు అమృత
డకుచ్చు

పల్లెపదాల జీవము నిల్పికొన్న ప
ల్నాటివీరుల రక్తనాళఁటిమ
కడలేకయేడ్చు తుంగాభద్ర కెరటాల
మణగిన ప్రాజ్యసామ్రాజ్యభరము
హృదయములు విన పలుకక చదువుచెప్పు
పుస్తకతపస్విని తెలుంగుపూలపాదల
నిలిచి సేవాశుకమ్ములఁ బిలిచి పిలిచి
స్థిరత పాడించుగాత జాతీయగీతి!"

—జడకుచ్చులు ౧౧-పు.

ఆంధ్రత్వము, ఆంధ్రగౌరవము, ఆంధ్ర
పౌరుషము, ఈకవి

ా నీజాతి నిండుగర్వమ్ము—
ావంటి ధీరు లిం కెందు"
ంఠముతోఁ బాగడుచు,
ు పాఠకులనుగా
ఁగువాణి
ంబులకు సహిం
ఁగుకత్తి
ల కభిరుచివా
రేఖ
శ్యామ
గుభూమి
లేదు
చరిత్ర
దయు
ర!"
ం. ౯.
ాఁడు.

"కృష్ణాతరంగపంక్తిఁ ద్రొక్కిత్రుళ్లింత
నాంధ్రనౌకలు నాట్యమాడునాఁడు
ఇంటింట దేశి సాహిత్యదీపములతో
నాంధ్రతేజస్సు రాపాడునాఁడు
సుకుమార శిల్పవస్తుప్రపంచమునందు
నాంధ్రనైపుణి పంతమాడునాఁడు
సమదసేనావ్యూహ జయపతాకలక్రింద
నాంధ్రపౌరుషము చెండాడునాఁడు
చూచి, సంతోషమున తలలూఁచి, గర్వ
మూచి, ఆంధ్రపుత్రీపుత్రు లందగలరు
శాంతి, సందాక లేదు విశ్రాంతి మనకు
కంకణవిసర్జనుల కిది కాలమగునె?"

—జడ. ౧౦.

అని దేశీయులను రణరంగమునకుఁ బిల్చుచున్నాఁడు. మాతృసేవాతత్పరుఁడై

"విపినబంధుర వృక్షవాటిక
ఉపనిషన్మధు వొల్కనిచ్చట
విపులతత్త్వము విస్తరించిన
విశ్వమణియిదె........."

అని చెప్పి పూర్వభూములకు తనతోఁ గూడ పాఠకులను దోడుకొనిపోవుచున్నాఁడు.

"రణరక్తబంధురారుణమైన ఖడ్గతి
క్కున కత్తి కడిగిన కదనభూమి
అమృతాంకుర వికాసమయిన యాసుకవిపో
తన లేఖిని ప్రశాంతిఁ గనినచోటు
భాషాకుమారి కబ్బపుఁ బెండ్లియైన
కృష్ణరాజ్యము వెలింగినతలమ్ము
నానావిదేశ నౌకానీకవిపులాశ్ర
యంబైన రేవు రూపటిన తావు
పాడయి శిలావశిష్టమై ప్రాప్తకాల
మనుభవించుచు, నుండియు నక్కటకట!
బ్రతికిచెడ్డ యాంధ్రుల పూర్వవైభవంబు
చాటెడిని నాలకింపుడు శాంతిమతులు!"

—జడ. ౭.

దేశముకన్నను ఇతనిప్రేమకుఁ బాత్రమైనది ప్రకృతి. ప్రకృతిమాతృవిలోకనములలో నీతఁడు దివ్యసౌధములను సృష్టించినాఁడు.

"పిలపిలమంచు మంచు
గురిపించెడు వేగున లేచి చిన్నిగం
టలు మెడలందు ఘల్లని స్ఫు
టంబుగ మ్రోయగ మేయు గొఱ్ఱెమం
దల సరికాచు గొల్లని యు
దారపుటీలలలోఁ బ్రతిధ్వనుల్
మొలవఁగఁజేసి మైమరపు
ముంపుల..............."

ముంచెడు కోయిలనుగూర్చి,

"నిండుకౌగిండ్ల కెడబడి మండువిరహ
మున దపించెడి యేప్రవాసినిఁ గాంచి
మెత్తనగుగుండె జాలిరేకెత్తవచ్చి
తెలుతువో నాయికాదేశములను పికమ!

అనియును,

"ముత్తెపుటశ్రువుల్ నయన
ముల్ డిగజాఱఁగ మూటరాని శ

గ్గుత్తికతోడ నంపకపు
గూతుం గవుంగిటం బాయలేని యే
మె త్తనితల్లికన్న చెలిమిన్
మధురంబుగం గీరితింతువో
క్రొ త్తయిగుల్లమేపరి! యె
ఱుంగముగా! భవదీయబోధలన్."
—జడ. ౭౦.

అనియును,
"ప్రణయగాథయొ? దారుణరణకథాక
థనమెు? లేక సందేశగాయనకళాక
లాపమో? తేంట బడదు నీలలిత గీతి
చంచలత నూగు మర్త్యప్రపంచమగుట"
—జడ. ౭౦.

అనియు నివ్వెరవోవుచున్నాండు. మేఘోదయ మునుగూర్చి,
"ఎండిన బీళ్లయందు నుద
యించిన పచ్చిక కండ్లపండువై
యుండగ చూడియూలు తల
లూపుచుం బోయెడి, క్రొత్తనీటిచే
నిండెం దటాకగర్భములు
నిష్కుటముల్ కడుశ్యామలంబులై
మెుండుకొనెన్ వనిన్, మొగిలు
మేసెం బ్రభాతములందు గొండలన్."
—జడ. ౫౧.

ని వివరించుచున్నాండు. ఒకచోం బ్రకృతి గ్రాజారతుండై
"చెరగిపోని చక్కనిలిపిన్ జెక్కినారు
గాల భాగ్యభారతి శాసనాల ఋషులు
వానదెబ్బల త్రుప్పుపు వాసె, చదివి
త్రేలవే, తల్లి మెడను పూజాలలంతి!"
—జడ. ౩౮.

"తెలుంగునెత్తుట వెలిగిన దీపకళలు
తెలుంగుపాలం బేరిన మీగడల తరకలు
తెలుంగుతేనె తీయందనమ్ములను దనిపి
త్రేలవే, తల్లి మెడను పూజా లలంతి!"
—జడ. ౩౮.

అని యూకొనుచున్నాండు. ప్రకృతి విశేషము లనుగూర్చి యీతండు వచించిన పల్కులు మృదుహృదయుల మన్ననలకుం బాత్రమయి నవి. అపుడు ప్రేమతత్త్వనిరూపణ మొనరించుచు నీకవి—

"దప్పిగొని చేరిన మిళిందతనయులకును
బూలపాలిచ్చి చీకట్లం బోవకుండ
కడుపులో దాచుకొనదె శ్రీకమలదేవి
చేరందీసిన మమకార మేరికెఱుక."
—స్వప్న. ౨౬.

"ఎండలోమాడిపోవు లేయిగురు లరసి
యేడ్చునదుల ప్రేమోదంతమెవ్వం డెఱుంగు?
నీటితరగలరేల్పవల్ నృత్యమాడు
చంద్రసూర్యులుగూడ నాజాడం గనరు."
—స్వప్న. ౨౭.

"నష్టమైనట్టి ప్రేమఖండముల కొర్కు
సుకవియంతుర జీవగీతికయ చాలు,
సఖియ విశ్వాసబాష్పముల్ చాలునాకు,
లేదు వేఱొక ప్రణయవల్లిమతల్లి!"
—తృణకంక. ౨౮.

భారతి
సచిత్ర మాసపత్రిక

సంవత్సర చందా	రు. 6	0
అర్ధసంవత్సర చందా	3	0
విడిపత్రిక	0	10

విడిపత్రికల నుచితముగ బంపుటకు వీలు లేదు. మాదిరిపత్రికలు వలయువారు తపాలు బిళ్లలు పంపవలెను.

ప్రకటనలు

ఒకనెలకు సాధారణపుట	1-కి	రు.25
సాధారణపుట	½-కి	15
సాధారణపుట	¼-కి	8
కంట్రాక్టుపుచ్చుకొనిన నెల	1-కి	20
,, ,,	½-కి	13
,, ,,	¼-కి	7
వ్యాసముల మధ్యపుట	1-కి	30


'భారతి' కార్యాలయము, నెం. 7, తంబుశెట్టివీధి, మదరాసు.

ఆశ్చర్యములేదు! ఊహాగాదు!!

264 నిజముగా బహుమతులు!!!


శాస్త్రరీత్యా తయారుగాబడి, మనోహరమైన సువాసనగల జగద్విఖ్యాతిగాంచిన మా

షా హేమంత కల్యాణ తలనూనె




తలనొప్పులకు, కండ్లమంటలకు మొదలైన సర్వ నేత్రరోగములకు పనిచేయ గలదు. దీనిని ఒకేపర్యాయము 6 సీసాలు రు. 6 లకు కొనువారికి బొమ్మలో తెలుపబడిన 19 వస్తువులు అనగా సేఫ్టిరేజరు, వ్రేలిఉంగరము, కత్తెర, చేతిగుడ్డ, కత్తి, చీట్లపేకలు, చొక్కాలకు పెట్టుకొను కఫ్ గుండీలు, ముక్కుపొడక, దువ్వెన, అద్దము, షర్టు గుండీలు, తమలపాకుల పొందా, నోటితో ఊదు హార్మోనీ, అత్తరు, బ్రష్, పిస్తోలు, కండ్లజోడు, బడిసెల, ఫౌన్‌టెన్ కలము, యివిగాక నిజమైన జేబుగడియారము గొలుసుతోసహా 5 సం॥ పూచీ నివ్వబడినది, 144 నీటిబొమ్మలు, 100 కార్టసులు మొత్తం 264 వస్తువులు ఉచితము! 3 సీసాలు రు. 3 లకు కొనువారికి మొదటి 19 వస్తువులుమాత్రమే గలవు. ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము. 6 సీసాలకు ఎఫ్. ఎమ్. యస్. నుండి వచ్చు ఆర్డర్లకు రు. 8-14-0 డ్వాన్సుగ పంపవలయును. వస్తువులన్ని బొమ్మలో చిత్రింపబడినమాదిరిగనే యుండి, గట్టివియై, చాలకాలము పనిచేయును. క్రిందివారికి ఇంగ్లీషులో వ్రాయవలయును.

AMRIT BOND KARYALAYA,
(Dept 52.) 121, Gray Street, Calcutta.



గొప్ప విడుదల అమ్మకము



పాతసరకులను పూర్తిచేసి క్రొత్తసరకుల తెప్పించుటకుగాను, మా ఖాతాదార్లు 6 సీసాల "ఓటో మోత్య" సుగంధమును ఒకేపర్యాయము తెప్పించినవారికి దిగువ తెలుపబడిన యుచితబహుమతు లొసంగబడును. ఏవనగా, బంగారుగిల్టువేయబడిన మ్మల చేతిగడియారము పట్టాతో సహా, దుస్తులు, అందమైన చేతిగుడ్డ, ఒక అద్దము, ఒక దువ్వెన, సుగంధముగల ల్ప, ఒకబంగారుగిల్టు రాళ్లఉంగరము, చక్కనికత్తెర, ఒక నల్లని జాబ్ పౌన్ పెన్‌కలము, సిరాపోయుగొట్టము, , బంగారముగిల్టు వేయబడిన కండ్లజోడు జత, రబ్బరుతో చేయబడి ఎగురవేయబడు విమానము ఊదుటకు గలది, ఒక డజన్ సేఫ్టీ పిన్నులు, ఒక పెనసలు, 144 సిరాబిళ్లలు, ఒక కలము, ఒక డజన్ పాలీలు, ఒక జన్ నీటిబొమ్మలు, 6 తలలో పెట్టుకొను పిన్నులు, ఒక జత బంగారముగిల్టువేయజడిన అంటుజోళ్లు, ఒక గోల్డు నోస్ పిన్ను, ఒక జత గోల్డుగిల్టు పారసీ ముక్కి, ఒక జత జీన్ షూస్, పై బహుమతు లన్నిటితో సహా 3-0-0. పోస్టేజి రు. 0-10-0. పాదముయొక్క కొలత ఆర్డరుతో పంపవలెను.

ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు ఇంగ్లీషులో జరుపవలెను.

INDIAN STORES,
47, Beniatola Street, - O. Hatkhola, Calcutta.

"ప్రియముతోఁ బెంచుకొన్న తీవియలుకొన్ని
విపలతలటంచుఁ దోఁచినఁ బెరికివైతొ ?
పూలుపూయవా? పరిమళంబులనువిడవా?
చూడ సుందరములు కావా సొగసులాడి?"
—కష్ట. ౨౭.

"లేఁదమలపాకుఁ బాత్ర బాలిక రచింప
నాకునాకునఁ గాయు ముత్యాల నొకఁడు
నింపుచున్నాఁడు దానిఁ,కన్నియరో! త్రాఁగు
దఁరో!తుది నొలుకఁబోసికొందురో వనాన!
—కష్ట. ౨౮.

వలుద జడపాయల మునుంగువడిన పువ్వు
పగిది, పలుకనికోకిలబాలభాతి,
భావ మిాయని యెలగువ్వపడఁతి నేమి
సేయఁగలవాఁడొ? యాబిడ చెలిమికాఁడు!
—కష్ట. ౨౮.

అని ప్రకృతిరహస్యములను వెలువరించినాఁడు. లప్పుడే

"పడకటిలుఁజూచి యేడ్చు జవ్వని యొకర్తు,
చనిన దెసఁజూచి యేడ్చు జననియొకర్తు,
తనసొగసుఁ జూచి యేడ్చు సుందరియొకర్తు,
ఏడుపుఁ బ్రియమ్ముగా వచియింపరేమొ?"
—స్వప్న. ౨౭.

"సరససాంగత్య సుఖవికాసములకన్న
దుస్సహావియోగభరమె మధురముసఖియ!
బాధలేక వ్యసనరుచి బోధపడదు
చీఁకటులురానిదీపిక చెలఁగనట్లు."
—తృణ. ౨౪.

అని వియోగదుఃఖమును గూర్చియు మనుష్య
తత్త్వమునుగూర్చియుఁ జెప్పినాఁడు.

ఈతని కవితలో నొకవిశేషము మెచ్చు
కొనఁదగినది. వివరింప వీలులేని వృత్తాంత
ములను ఉపమలతో నింపి హృదయముల
లింపగలశక్తి ఈకవికి మెండు. ఉ.—

"నాటకై శ్రుతియయిన వీణాసజీవ
తంత్రము లానందభైరవిఁ దనుపఁగలవె ?
జీర్ణకుసుమసన్నిధి రుచించిన విదగ్ధు
నకుఁ, బ్రసూతశోభన మేమిటికిఁ దలంప.
—స్వప్న. ౧౭

"పూలబిడ్డలఁ బ్రీతి నుయ్యాలలూపు
పవనుఁడెఱుఁగఁడు తొడిమలు వదలుననుచు
తలపులకు విరుద్ధములైన ఫలితములకు
బాధ్యులెవ్వరొ? పుణ్యపాపమ్ము లేవొ ?
—స్వప్న. ౧

"నవకము క్రుంగిపోఁ బ్రియము
నం బ్రసవించుభరమ్ముమాత్రమే
లవలికవంతుగాక, యవల
తదనూనసుమమ్ము లాస్తబాం
ధవి జడ సందగించునొ?
వృధాపడిపోవునొ! దేవపూజపా
లవునొ? మెఱుంగఁజాలదు,
రహస్యము లిట్టివెసుమ్మి సృష్టిలో
—స్వప్న. ౧

ప్రకృతిలోఁ గల్గు విశేషములలో ప్రస
పరిణామములను గూర్చి ప్రస్తుత పరిస్థిత

గూర్చి యీతఁడు పాడిన పాటలు మధురములు.

"ప్రేమనృత్తికిఁ జండాలభేదమేల?
బ్రాహ్మణాగ్రహారమునందుఁ బవలు రేలు
విసరుపవనుఁడు కడజాతిపేటయందు
కాఁకలేక వీచునె పక్షతంత్రజడిమ?
అచ్ఛపుఁబతివ్రతను శిరసావహించి
మ్యతయశస్వినిపయి నల్కఁ జూపఁగలవె?
సువిమలములైన భానుభానువులు తల్లి!"
—తెనుఁగు. ౨౮.

అని అస్పృశ్యతను నిరాకరించుచున్నాఁడు.

"పెద్దపురాణాల విననోచుకొనక యూరికి దూరులగు. దురదృష్టజనుల, అక్షర పంక్తులే అరయరాదనుచు, దుర్గతులఁ ద్రోసిన చెప్పరాని నాంధ్ర" గూర్చి విచారించుచు,

"నాజనము నాదు దేశ మనంగఁజాలు
నింత జ్ఞానభిక్షౌదాన మిమ్ము తల్లి!"
అని యెల్గెత్తి పల్కుచున్నాఁడు.

వర్ణనసేయుటయం దీకవికున్న నేర్పెన్నఁదగినది.

"తేనెఁ దిని నర్తనాసక్తిఁ దిరుగునళులు
పాయలైపాయలై కానఁబడియెఁ గడల,
స్నానగంధవాసనలు సాంద్రముగఁ బెరయ
నాఱువిడచిన మధులక్ష్మి యలక లనఁగ!"
—జడ. ౨౫.

"నిగనిగలెగయు కన్నె చిగుళ్ల గుంపుల
నీడలాడెడు చిన్ని నిమ్మచెట్లు
పుటివిచ్చినట్లు నిమ్మలఁ గొమ్మపందిళ్లు
సాఁచు కుమార రసాలతరులు
చువ్వల ల్లెదిగి చూచుక గుచ్ఛములఁ వ్రేలు
మొలకప్రాయపుఁ బాలపోకచాళ్లు
కడలెల్ల వాసనల్ సుడిగొట్ట విదితెడి
పూఁగొమ్మ బాఁగు పున్నాగ మొక్క-
లందునందును బెరిఁగి, యాయందమైన
బ్రాహ్మణుల యింటితోఁటకు వన్నెఁ బెట్టు
వెదురులును గున్నగోరంట పొదలు బలసి
చౌఅనలవిగాని కంచెగాఁ బెరసియుండె."
—కష్ట. ౮.

"సరసిజ మనువిద్ధం శైవలేనాపిరమ్యం మలినమపిహిమాంశోర్లక్ష్మలక్ష్మీం తనోతి, ఇయ మధికమనోజ్ఞా వల్కలేనాపి తన్వీ" అని సహజ సౌందర్యమునకు భూషణవికాస మక్కరలేద న్న మహాకవిసూక్తులవలె నీతని పల్కులు ముద్దులొల్కుచున్నవి.

"చెవులకమ్మలు పెట్టని చెలువుకొంత
ముక్కుపుడకలు తీసిన బోసికొంత
చిన్నఁబోయిన యాకన్నెచిన్నెకొంత
జాఱుముడితోడ వింతసింగార మొలికె."
—కష్ట. ౬.

"గంగకద్దరిమేలు నిద్దరి కీడునుం గలదె?" అని వర్ణింపఁబడిన గంగానది యీకవిచే నిట్లు వర్ణింపఁబడినది.

"ప్రకృతిసారళ్య పారుష్య భరితమేని
గంగనైర్మల్యకాలుష్య కలిత నిజము,

సామగాన మాధుర్యవాసనయె కాదు
కలదు కౌరవ రక్తకశ్మలము నిందు."

—స్నేహలత ౧౬.

ఆర్యకన్యకల పవిత్రజీవితములు ఆర్షకన్యకల తపోజీవితములు ఈతని వర్ణనలయందు వన్నె దేఱినవి.

"రేకుల్ రేకులుగా నుషఃప్రణయినీ
ప్రేమానురాగమ్ము ప్రా
చీకల్యాణ కుటీరభాగములఁ బు
ష్పింపన్ ప్రబోధోత్సవ
శ్లోకమ్ముల్ రచియించుచుం గడపఁ బో
లున్, నెచ్చెలీ! నిత్యక
న్యాకౌలీనపవిత్రజీవితము లా
ర్యావర్త బాలామణుల్."

—స్నేహలత ౧౩.

"సుప్రశాంతములగు నుషస్సులను వేచి
చలి నెఱుఁగక మాఘస్నానములను సలిపి
తపసి కన్నెలు వల్కలధారణమున
పసుపుముగ్గులు తీర్చి రీభవ్యతటిని."

—స్నేహలత ౧౨.

శ్రీసుబ్బారావు ప్రకృతిరమణిని మనుష్యనారితోఁ బోల్చి వర్ణించిన పద్యము రసవత్తరము.

"పచ్చగిలిన వసుంధరా భాగ్యసీమ
నెల్లయెడలఁ గస్విందుగా నుల్లసిలుచు
పసుపుబూసిన ముత్తైదువల మొగాల
ననుకరించి గుమ్మడిపూవు లందమయ్యె.

ఇట్టిపద్యములు భాషకు భూషల వంటివి. ఇట్టిదే మఱియొకరు వ్రాసినపద్యము.

"లేఁతనునుమబ్బులోఁ గళల్ చిందులాడఁ
జలి వెలుఁగు వింతలీలగా వలపుగొలిపెఁ
జెలియ నునుముంగురులలోనఁ జెలువు నింపు
మొలకనవ్వుల ముద్దు నెమ్మోము రీతి."

సాధారణముగ నర్థాంతరన్యాసము వలన సిద్ధాంతీకరించుట యీకవి కలవాటు.

"వలపుమొగ్గలు దొడఁగిన వయసు టనఁటి
యధికమోహాన మగుట సత్యంబు కాని
యచిర శిథిలంబగుట నిర్ణయంబు సుమ్మి
కలదె నైమిత్తికముల కస్ఖలనమెందు."

—తృణకంకణము ౨౬.

"పెండ్లియాడైన యాపది యేండ్ల పడుచు
అవయవవికాసశోభల నంతకంటెఁ
గొంచె మెదిగినయట్లు కాన్పించునౌర!
యీడులేని బిడ్డలయంద మెంతవింత!"

—కష్టకమల ౧.

"వలపులు మించగాఁ బొడుపు
వాగులలోని జలంబువోసి, మి
త్రులగతిఁ బెంచికొన్న చివు
రుంబువుఁగొమ్మల నెల్ల డాసి యో
చెలువల చందమామలరో! వ
చింపుము నాప్రణయంపుటొప్పగిం
తలను, ప్రవాసవాసములు
దారుణ దైవికపాత్రముల్ గదా!"

—కష్టకమల ౧౨

స్నేహాలతా ప్రియుంవదలు చిన్న
 తనంబున నుండియుఁ సుహృ
న్మోహానిబద్ధలై కలసిపోయి
 రెడాటలు లేని కూరిమిఁ
దేహములందుఁ దక్క విడఁ
 దీయఁడు వారల బ్రహ్మ, యీమెజో
డై హృదయంగమంబగు ప్రి
 య ప్రణయమ్మున కేది పారమో."
—స్నేహ. ౧౦.

"ఆటపాటలయందుఁ బ్రియానులాప
ముల వలపునందు,నొండొరుఁబిలచుకొనరు
పూర్ణనామమ్ములను నా సువర్ణగాత్ర
లెంత మధురంబులో స్నేహవృత్తులౌర!"
—స్నేహ. ౧౦.

"మాధవుఁ డింటఁబుట్టెన కు
 మారుఁడువోలెఁ జరించుచుంటచే
సోదరియట్లు లాకమలయుఁ
 మెలఁగుఁ జిరకాల మిట్టులే
భేదము లేకయుండ నడీ
 పెఁ విధి వారలమైత్రిఁ, బూర్వపు
ణ్యోదయముల్ సుమీ! ప్రణయ
 యోగ్యములౌ నను మిత్రబంధముల్."
—కష్టకమల ౧౦.

"ఏమియును బల్క కంత నాలేమ నగను
దీయఁగాఁబోయి కుతుకానఁ దీయలేక,
మాధవునిమోముఁ గని బతిమాలుకొనియె
తెలియవొక్కొక్కతఱితీపు తెరఁగు లిలను!"
—కష్ట. ౧౩.

"హృదయము పరిశుతంబయినది లతాంగి!
భావ మపరిశుతముగఁ గాపాడికొంటి,
దైవమును బ్రసన్నునిఁ జేయఁ దగునుగాక
దోషమతుల నమ్మించుట దుర్లభంబు."
—స్వప్నకుమారము ౧౧.

"కడుపునిండఁ గమ్మని యన్నకబళములకు
నోచుకొనని యాకన్నె కే నోము లిచ్చె,
రాలు గరగించు గంధర్వలాలనమ్ము
జన్మవాసన లెంతో నైజములు జగతి!"
—జడకుచ్చులు ౭౧.

"అపుడు వినవయ్యె మేల్కనినట్టి యిరుగు
పొరుగు తద్దెపేరంటాండ్ర ముదురు లేఁత
లనెడు గోరంటముచ్చటల్లె యన్నియెడల
లేవు లేవు బాల్యమునాఁటి లీలలేఁదు!"
—కష్ట. ౨౯.

పూర్వానుకరణము నెన్నండును జేయని ఈకవి రసఘుటికయైన మనుచరిత్రమునందలి భావము తీసికొనినాఁడు.

"ఈతరంగిణి యొడ్డుల నిసుకమీద
సంజచాయ పూతలు వడ్డసమయములను
ఆరఁబఱచిన నీర్కావి చీరలనుచు
మోసపోయియుండ రె? మునిముగుద లక్క!"
—స్నేహ. ౧౩.

అనుపద్యము "ఆశ్రమాంత భూరుహాగ్రముల్ మునికోటి బద్ధకాషాయ విభ్రాంతిఁజూడ" అను మనుచరితమందలి పాదమును బోలుచున్నది.

ఈకవి పాత్రపోషణమునందును శీలప్రదర్శనమునందును చక్కని ప్రజ్ఞకలవాఁడు.

"వేదములు పుట్టినట్టిపవిత్రసీమ!
శుద్ధకన్యాకులీనత శుల్కమునకు
పాలగునవస్థ యిసిరో! సంప్రాప్త మయ్యె
తీర్పలేనె నాప్రాణసమర్పణమున!"

—స్నేహ. ౨౨.

అని పూర్వసౌభాగ్యమును జ్ఞప్తి కెలయించు కొనెడి స్నేహలత తన సోదరులను

"అధమ పౌరుష మనక కన్యలవరింప
శుల్కముల కాశచేసెడి శూరులైరె
కన్నియను పెండ్లియాడునో? కన్నెతండ్రి,
అర్పణము సేయు శుల్కదివ్యాప్సరసను
పెండ్లియాడునో అకట!యీ పెండ్లికొడుకు!"

అని విచారించుచు,

"సుంకమీయక మంగళసూత్రమునకు
యోగ్యురాలు కాదేని నిర్భాగ్యమైన
కన్య యాజీవితము నేల కాల్పరాదు"?

అను నిశ్చయమునకు వచ్చినది.

"పదియునాల్గు వసంతముల్ వదలనట్టి" యొకబాలిక "ఆజననబద్ధ బాంధవమైన రక్తి" వీడి "అస్ఖలితప్రణయానురక్తి చిరతపఃశుద్ధిచేఁ గాని దొరకబోదు" అని

"చైత్రుతో వచ్చు పల్లవసంచయంబు
హిమనదాగమమున నశియించునట్లె
పడుచుఁదనముతో నుదయించు వలపులెల్ల
కళలు కెడలి కృశియించును జరాక్రాంతదశను"

"మనసుచే వాక్కుచేత కర్మంబుచేత,
లీలఁ గైవల్య మందఁజాలినది ప్రేమ",

"ప్రేమగలుగఁ బిడఁదీయ నిమిత్త సాధ్యమే"
"కొసరి యేమోయి అని పిల్చుకొనుటకన్న
చెలుల కిలమీఁద నేమికావలయు"

అని నిర్మలప్రేమసూత్రము వ్యక్తీకరించినది అప్పుడు ప్రేయసుఁడు

"నవకమెడవోని తృణకంకణంబు కేల
నందికొని! ప్రేమమధురలాంఛనం బిదియ
సుమ్మి

అనుచు నామె హస్తములఁ దొడిగి

"ఈతృణకంకణమ్ము ధరి
యింపుము నీమణిబంధమందు సం
ప్రీతిని నప్పుడప్పు వల
పింపుల నెయ్యము జ్ఞప్తిగొన్న ప్రా
భాతికవేళ నీ ప్రణయ
బాష్పకణాంజలి నింత యిచ్చి
యేరీతిని వాడకుండ నల
రింపు మిదే తుదివాంఛ సోదరీ!"

—తృణ. ౩౦

అని ప్రేమతృప్తి చూపించినాఁడు.

కష్టకమలలో పాత్రపోషణమునకుఁ గ యవకాశము చిక్కించుకొనలేదు. కాని పూర్ణమ్మకుఁ గమలకుఁగల ప్రేమయుఁ గమల! గుమారునకుఁ గల ప్రేమయు మోహనముగ వర్ణించినాఁడు. పూర్ణమ్మను "కాంతా కలాపాశములు ముద్దుముచ్చటల్ వలపఁజూపి" కనది కమల. కుమారుడుమాత్రము

"లేఁ దమలపాకు పాత్ర బాలికరచింప
నాకు నాకునఁ గాయు ముత్యాలనో"

నింపుచున్నాఁడు; దాని కన్నియరో! ద్రాగు
దురో! తుది నొలుకఁబోసికొందురో వనాన!"
—కష్టకమల ౨౬.

అని భయపడుచున్నాఁడు. ఈ కృతియందు మాధుర్యము సున్నితముగా నిమిడియున్నది.

ఇఁకఁ దెన్గుతోఁట. మూగనోము పట్టిన యొకముగ్ధబాలికను "ప్రొద్దుపొడుపు నోములు నోమఁబూనినావా? ఎచటి కేగెదు? నోముపే రేమి? చెపుము" అని "సంశయాశ్రయమైన తెనుఁగునుడుల "పలుకరించిన యాంధ్రయావ మనకు విన్పించిన కోయిలపాటలు. ఈ పాట లన్నియు భావభరితములు రస మంజులములు" తల్లిపాల్దాఁపికుండ బందాలఁబడిన వత్సములు రాగులాడెడు పాలకొఱకు" అనియు, "వదలు బంగారుబాణాలు బాలభానుఁ డడరి ఆశావృత ములైన యెడలనెల్ల" "పూచియున్నవి పూవు పూర్వగతిని" అనియును, "వీనులకు ముద్దు గొలుపు నవీనమధుర సుస్వరమ్ములు పాడెడు వానలు నేఁడు" అనియును సొగసైనవర్ణనలుచేసి ఋతువిహితధర్మముల్ స్ఖలత్గతులఁ జెడిన డుపుగోతల పాపముల్ కట్టికుడుపు, మహిత సారశుచి కసుమాలమైన; జీవనం బేమిటికి" ని ప్రళయభీతి సూచించినాఁడు.

తరువాత స్వప్నకుమారము. ఇదియొక స్వప్నవృత్తాంతము. అందులకై కొంచె మగ మ్యముగ నున్నట్లున్నది.

"దోసెడుమల్లెమొగ్గల న
  దోసమిడి కొనితెచ్చి తేల? బా
లా! సుమనోనురక్తల న
  యం బిటులుండునె? తెచ్చినావు పో!
వాసనచూడుమంచు బల
  వంతము సేయఁగనేల నన్ను? ఆ
యాసకరమ్ము లయ్యెడి సు
  మా! భవదీయవిచిత్రవర్తనల్."
—స్వప్న. ౧.

అని ఒక కుమారప్రణయశీలి ఆశ్చర్యచకితుడై "జాఱుముసుఁగు కీలించిన చనువులాడి"తో సరసము లాడెను. ఆమె కన్యయో, కళత్రమో యెఱుంగని యాతఁడు,"

"పూలుగ్రుచ్చిన సంపూర్ణపుణ్యశీల
వేని ననుఁజూచి ప్రేమింపు మిందువదన!
మాలికలు త్రెంచిన యభాగ్యురాలవేని
రమ్ము ఖేదము హతమనోరథుల మగుచు!"
—స్వప్న. ౭.

అని ఆమెను ప్రేమ భిక్ష వేడును. కడకు,

"కడుపునఁ గన్నతల్లి తమ
  కమ్ము శమించునుగాక కొంతయె
క్కుడయిన దత్తకాంక్ష కొడు
  కో! కొడుకో! యని ప్రాణమంతయుఁ
విడిచిన మోహపుంజనని
  ప్రేమయు లేబరమౌనుగాక, క
ట్టడిప్రియురాలిరాగ మక
  టా! విసమౌనె కుమారుపాలికిఁ."
—స్వప్న. ౧౧.

అని చిరాకువడును. కాని యామె
"పూలబిడ్డలఁభీతి నయ్యాలలూపు

పవనుఁడెఱుఁగఁడుతోడిమలు వదలుసనుచు
తలఁపులకు విరుద్ధములయిన ఫలితములకు
బాధ్యులెవ్వరో? పుణ్యపాపంబులేవొ?

—స్వప్న. ౧౭.

అనిపల్కుచు నతనిని నిరాశచేఁ గాల్చెను. అపుడు స్వప్నము తెగిపోయినది. మరల నిద్రావస్థలో అతని ప్రణయమ్లానాశ్రు నేత్రాళికి "చిరమాంగల్యములై సదాపరిచయ స్నేహ ప్రబోధంబులై" ఆమె యిదివఱకుఁ గన్పడిన వనము చెట్లు తోఁచును. ఆ వనము "అనుంగు చెల్లి శారదవలె పుణ్యగీతముల" విముక్త కంఠముతోఁ బఠించుచుండగా దన "పిన్నియుం గదలక నాలకించెడువగల్" తలపోఁతకు దెచ్చినది. అతఁ డామెనే తలపోయుచు "సౌందర్యార్చనల్ దోసమో" అనుకొనుచు నన్వేషణము మొదలిడెను. అంత నాతని కొక యుద్బోధ విన్పించెను. ఆయుద్బోధయందే యొకకాంతిఁ గని కొంత తెలివి గల్గి "శిరసు దువ్వి జాఱెడి మాతృకరముమాడ్కి, నేదియొ చల్లనిస్పృహ" యుదయమాట తెలిసినది. ఇంతటితో స్వప్నమున కాశ్వాసాంతము. ఇందు రచించిన పద్యములు భావగర్భితములు. కథారచనమును గప్పగల్గినది.

సుబ్బారావు రచనములో భావగాంభీర్యము రవీంద్రునకువలె నెక్కుడు. ఏతత్కవి గ్రంథప్రకాశకులు రచించినట్లు "లోకపరిణామ హేతువులు, నవీన భావములు, నూతనాదర్శములు, జీవకళలు, వీనిం బరిగ్రహింపని జాతి జలపరంపరలచే పరిశుద్ధ నీరంబుల గనలేక శుష్కించు జలాశయంబువోలె రసహీనం బగు ననుటనిత్యంబు" కావున ఆంధ్రవాఙ్మయంబున పురాతనాగమ పక్కి ననుసరించి వ్రాయఁబడు రచనలు తగ్గినకొలంది భాషకు సౌభాగ్యమే. ఇయ్యది ముఖ్యముగా మనమునం దుంచుకొని పనిచేసినవాఁడు రాయప్రోలు సుబ్బారావు. ఈతఁడు రమారమి ఐదుసంవత్సరముల నుండి ఏమియు బ్రచురింపకుండుటకు (రెండు మూడు మార్లు భారతిలో దప్ప) హేతువు కానరాదు. మొత్తముపై నీతనిరచనము మందము. వీని రచనవలెనే వ్రాయువాఁడు అబ్బూరి రామకృష్ణారావు.

మున్ముందు ఈతనిలేఖినినుండి వెలువడు అమృతధారా పరంపరలకు ఆంధ్ర బుధోత్తములు వేచియున్నారు.

కల్లనవ్వు

'ఐహికం క్షణభంగురమ్'

అచ్యుతుని వెంకటాచలపతిరావుగారు

ధ్రువపదము

౧

నన్నుఁజూచి నవ్వనేలనే
ఓ! వెఱ్ఱిదాన!
నీ, వైభవంబు
లెన్నినాళ్లు సాగఁబోవునే!!

౨

పంకజాకరముల కేగి
పాటకచేరీలఁ జేసి
నన్నుఁజూచి నవ్వనేల?
నాపసాని!
తేఁటిచాన!
అచట జుమ్ము పాటఁబాడి
యిచటఁ దేనెఁ జల్లులాడి
ప్రొద్దుగ్రుంకెనేని తమ్మి
పూలబోను బందిఖాన
నన్నుఁజూచి నవ్వనేలనే
ఓ! తేటిచాన!
నీ, వైభవంబు
లెన్నినాళ్లు సాగఁబోవునే?

౩

అంచవన్నె చీరఁ గట్టి
అలలఁ దూగుటూయె లెక్కి
నన్నుఁజూచి నవ్వ నేల
నాటపాప!
కలువబోఁటి!
చల్లనీటి తరగపాట
జాబిలితో జలకమాట
ప్రొద్దుపొడువఁ జూచుకొమ్మ
మూతిముడుఁగు సేఁత లుడుఁగు
నన్నుఁజూచి నవ్వనేలనే!
ఓ! కలువబోఁటి
నీ, వైభవంబు
లెన్నినాళ్లు సాగఁబోవునే?

౪

మెఱుపువన్నె మేనితేట
గరిమయలల జాలువాఱ
నన్నుఁజూచి నవ్వ నేల
వన్నెలాడి!
మీనుకూన!
అపుడు మున్కలాడు తీరు
యిపుడు తేలియాడు పోరు
నిన్నుగాల మిపుడె చంపు
చిన్నెలన్ని దుంపఁ దెంపు
నన్నుఁజూచి నవ్వనేలనే
ఓ! మీనుకూన!
నీ, వైభవంబు
లెన్నినాళ్లు సాగఁబోవునే?

కతియవారు ట్రేడింగు కంపెనీ

జగత్ప్రసిద్ధిగల సర్వజనాదరణీయమైన తలనూనెలు, అత్తరులు

మీరు కోరిన సువాసనలు మీకు లభించగలవు



మనోహరపరిమళము గల తలనూనెలు

కుసుమాల్ హెయిరాయిలు (రిజిష్టర్డు):— తలనూనెలలో సాటిలేనిది. సంపన్నులు మెచ్చినది.
వెల సీసా 1 కి రు. 1-0-0

వైట్‌రోజ్ హెయిరాయిలు నెం. 777 (రిజిష్టర్డు):—గులాబీపువ్వులనిజసౌరభ మిందుగలదు. రోజాపూవుల కాసక్తి గలవారి కామోద మొసగును.
వెల సీసా 1 కి రు. 0-14-0

కోకోనట్ హెయిరాయిలు నెం. 777 (రిజిష్టర్డు):—టెంకాయనూనె తలనూనె కుపయోగించునని ప్రతివానికిని తెలియును. కాని ఎట్లు సిద్ధముచేసినచో నది ప్రశస్తమో తెలియదు. ఈ 777 నెం॥ రులో (రిజిష్టర్డు) చేసిన ఈ టెంకాయనూనె శుద్ధిచేయబడి దుర్వాసనారహితముగా చేయబడి సూక్ష్మసువాసనాసంకలితముగా జేయబడినది. అందుచే అందరిచే మెప్పునొందినది. వెల సీసా 0-14-0

పుష్పమాలతీ హెయిరాయిలు (రిజిష్టర్డు):—మాలతీ పుష్పసువాసనతో అతిమనోహరమై హృదయరంజకమై యొప్పు తలనూనె యిది.
వెల సీసా 1 కి రు. 0-14-0

సువర్ణమాలా హెయిరాయిలు (రిజిష్టర్డు):—యిది సర్వజనాదరణీయమైన సుకుమార సువాసనగల తలనూనె.
వెల సీసా 1 కి రు. 0-9-0

సర్వజనాదరణీయమైన పుష్పముల అత్తరులు

ఆటో మధుకర్ నెం. 777:—ఈ అత్తరునందుగల సొగసైన పూలవాసనచే మోహితులై అనేకమంది యీ అత్తరును తమ యభిమానసౌరభముగా భావించుచున్నారు. ఒకసారి యుపయోగించినచో సర్వదా వరించివట్లగును. వెల ½ ఔ. సీసా 1 కి 1-12-0 ¼ ఔ. సీసా 1 కి 1-0-0

ఓటో కుసుమాల్ (రిజిష్టర్డు) పరిమళములం దపూర్వచిత్రములు:—అప్పుడు కోసిన పూవులవాసన యీ అత్తరునందు కలదని సౌరభప్రియు లందరును అంగీకరించిరి. సారా అరఖులతో చేర్చిన యితర అత్తరులను జూచి విసుగుచెందినవారి మనోభీష్టమునకు తగిన అత్తరు. నిది) సుకుమారమైన సూక్ష్మసౌరభముగు వెదజల్లును.
వెల ½ ఔన్సు సీసా రు. 2-0-0 ¼ ఔన్సు సీసా రు. 1-0-0

నెం. 777 ఓటో జాస్మిన్, ఓటో హీనా, ఓటో రోజ్, ఓటో లిలీబ్లాజం, ఓటో మస్క్, ఓటో నీరోలీ, ఓటో బకూల్, ఓటో సురంగి ప్రతిది వెల ½ ఔన్సు సీసా 1 కి రు. 1-12-0 ¼ ఔ. సీసా 1 కి రు. 1-0-0

పాకింగు పోస్టేజీ ప్రత్యేకము. రెండణాలుచీట్లు పంపినవారికి కోరిన అత్తరులలో ఒకమాదిరి సీసా లేక కోరిన తలనూనెలు వీ రెంటినైనను మాదిరిసీసాలు ఉచితముగా పంపబడును.

నేడే వ్రాయుడు. దొంగమాదిరులను చూచి మోసపోకుడు. వీనికిబదులుగా వేనినైనను అంగీకరించకుడు. ఘరానాగల ఔషధముల దుకాణములన్నింటియందును దొరకును. లేదా,

కతియవారు ట్రేడింగు కంపెనీ, బొంబాయి (నెం. 4)

మధురలో ఏజంట్లు:—కాదర్ సాహెబు అండు సన్స్

కామినియా నూనె

వేనకు వేల కుటుంబములయందు ఉపయోగించబడుచున్నది

ఎందుకు?



కామినియా నూనె

వెంట్రుకలు ఊడిపోకుండా నాటంకపరచును.

కామినియా నూనె

చుండును పోగొట్టును.

కామినియా నూనె

తలకు చల్లదనమును గలిగించును.

కామినియా నూనె

తలకు సంబంధించిన వ్యాధు లన్నిటిని కుదుర్చును. ఉష్ణముగా నున్న పుర్రెకు చల్లదనమును గలిగించును.

కామినియా నూనె

యందు వెంట్రుకలు పెరుగుట కవసరమైన వస్తువులు, మెదడుకు కావలసిన అమూల్యవస్తువులు గలవు.

కామినియా నూనె మనోహరమైనట్టియు ఆహ్లాదకరమైన సువాసనగలది.

కామినియా నూనె శిరోజములకు ప్రాణము. ఇట్టి సుగుణము లుండుటవలననే వేలకొలది కుటుంబము లందు కామినియా నూనె ఎక్కువగా వాడబడుచున్నది.

కామినియా నూనెను ఉపయోగించునట్టివారు గనుకనే దీనిని "శిరోజములకు ప్రాణ మని" దీని యందు గల లాభకారియైన సుగుణములను బట్టి తెలుపుచున్నారు.

బుడ్డి 1 కి ధర రు. 1. వి. పి. ఖర్చులు అ. 6. ప్రత్యేకము.

బుడ్లు 3 కి ధర రు. 2-10-0. వి. పి. ఖర్చులు 0-12-0. ప్రత్యేకము.

అత్తరులకు రాజైన

ఓటో దిల్ బహార్ (రిజిస్టర్డు)

హిందూదేశమం దంతటను యిది విరివిగా అమ్మబడుటనుబట్టియే దీనికి గల అసాధారణమైన శ్రేష్ఠత్వమును రుజువుచేయుచున్నది. కొన్ని బొట్లు చేతి రుమాలపైన చల్లిన సీమపుష్పములు, మల్లెపుష్పముల వాసనవలె మనోహరమైన దీర్ఘ సువాసనను గలిగించుచున్నది.



$\frac{1}{2}$ ఔ. బుడ్డి 1 కి రు. 2. $\frac{1}{4}$ ఔ. రు. 1-4-0. 1 డ్రా. 0-12-0.

వి. పి. ఖర్చులు అణాలు 6 ప్రత్యేకము.

2 అణాలు తపాలబిళ్ళలు పంపిన శాంపిల్ బుడ్డి పంపబడును.

కామినియానూనె ఓటోదిల్ బహారు సుప్రసిద్ధమైన స్టోరులన్నిటియందును దొరకును.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ.

తపాలపెట్టె నెం. 2132. బొంబాయి నెం. 2.

రేఫ—ఱకారములు

శ్రీ తి. వ. నారాయణస్వామిగారు

"ఏకశబ్దస్సుప్రయుక్త స్సమ్యగ్జ్ఞాతః స్వర్గేలోకే కామధుగ్భవతి"
"అపశబ్ద ప్రయోగం జానో రౌరవం నరకం వ్రజేత్"

అని నియమించిన మనపెద్దల నియమాలననుసరించి మాతృభాషాసేవనొనర్చే ప్రతీ ఆంధ్రుడున్నూ సాహిత్యగ్రంథాలతోపాటు, సుశబ్దాపశబ్ద పరిజ్ఞానంకొఱకు వ్యాకరణం, ఛందోగ్రంథాలు చదవవలసి ఉంది :—

అయితే, వ్యాకరణం చదవనుద్దేశించే ప్రతీవిద్యార్థిన్నీ ఆంధ్రవ్యాకరణం పట్టుకోవడంతోటే 'ప్రథమకబళే మక్షికాపాతః' అన్నట్టు "ఆంధ్రభాషకు వర్ణములెన్ని?" అన్న సందర్భంలోనే సందేహించవలసిన అవసరం తటస్థిస్తోంది. ఎందువల్లనంటే? మన ఆంధ్రభాషను నియమిస్తూ పూర్వంనుంచీ మనపూర్వులైతేనేమి, ఆధునికులైతేనేమి చాలావ్యాకరణగ్రంథాలు రచించేరు. కాని వారు వర్ణసమామ్నాయము లెక్కించడంలో ర-ఱ లు రెండనికొందరు, కాదు ధ్వనిలోకొంచెము భేదం కనపడ్డప్పటికి అది ఒకటే అక్షరమని కొందరున్నూ భిన్నాభిప్రాయాలు కలిగి ఉండుటవల్ల.

మన ఆంధ్రభాషకు ప్రథమాచార్యుడని పేరు పొందిన నన్నయభట్టారకుడు తన ఆంధ్రశబ్దచింతామణిలో ఆంధ్రమునకు వర్ణములెన్ని, అని చెప్పే సందర్భంలో "ఆద్యాయాః పఞ్చాశ ద్వర్ణాః ప్రకృతేస్తు తే దశోనాస్యుః" "షట్త్రింశ దత్ర తే, అన్యే చానుప్రవిశన్తి శబ్దయోగవశాత్" అని ౧౬, ౧౭ సూత్రాలు వ్రాసి, వీట్లను వివరించడానికి ౧౮ వ సూత్రం ప్రారంభించి "ద్వివిధాబిందు దేతోచోవక్రతమావనుస్వారౌ, క గ చ జ యా గ ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళంతు హల్వర్గః" అని వ్రాసినాడు. వీట్లనుబట్టి తేలిన అంశమేమంటే హ్రస్వదీర్ఘ భేదంవల్ల రెండువిధాలైన అ, ఇ, ఉ, ఎ, ఒ, లున్నూ ఐ, ఔ లున్నూ, ఖండబిందు పూర్ణబిందువులు, క, గ, చ, చ, జ, జ, ట, డ, ణ, త, ద, న, ప, బ, మ, య, ర, ల, వ, స, హ, ళ లు వీటి మొత్తం 36 అనిన్నీ, వీట్లలో "అన్యే చానుప్రవిశన్తి శబ్దయోగవశాత్" అన్నందువల్ల ఋ, ౠ, ఌ, ౡ, ః, ఖ, ఛ, ఠ, థ, ఫ, ఘ, ఝ, ఢ, ధ, భ, ఙ, ఞ, శ, ష, లు 19 న్నీ తత్సమాన్యదేశ్యగ్రామ్యాలలో కలుస్తాయి కనుక ఆంధ్రభాషకు మొత్తం 36+19=55 అక్షరములని నిర్ణయించేడు. ఈపద్ధతినే బాలవ్యాకరణ, ప్రౌఢవ్యాకరణకర్తలు అనుసరించేరు. వీరు "లఘువోఽలఘువశ్చేతి ద్వేధాంత స్థాన్యాన్తిశాస్త్రాః" "అన్యేఽన్యవ్యాకరణస్పష్టార స్త్వత్ర గృహ్యన్తే ద్వివిధః" అన్నసూత్రాలలో చెప్పినప్రకారం తక్కిన యవలలవలెనే ప్రయత్నమాత్రభిన్నమై ఉన్న యీ "ఱ"ను వేరువర్ణముగా లెక్కించవలసిన అవసరం లేదని కాబోలు ర, ఱ, లను రెండుగా లెక్కించి యుండరని నేననుకుంటాను.

మరికొంద రేమన్నారంటే? స్థానసామ్యమున్నూ ప్రయత్నభేదమున్నూ కలిగిన ల. ళ. లను రెండుగా లెక్కించేరా లేదా? అట్లే స్థానసామ్యమున్నూ ప్రయత్నభేదమున్నూ కల ర. ఱ. లను రెండుగా నేల లెక్కించరాదు అని కాబోలు ర. ఱ. లను రెండుగా లెక్కించినారు. అప్పకవి తన అప్పకవీయంలో పైసందర్భములోనే చర్చిస్తూ "సప్తత్రింశ దిహాన్యే" "అన్యే చానుప్రవిశన్తి శబ్దయోగవశాత్" అని సవరించి అన్ని అక్షరాలను పైరీతిగానే లెక్కించి ర. ఱ. లనుమాత్రం రెండుగా లెక్కించి ఆంధ్రమునకు వర్ణములు ౩౭ + ౧౯ = ౫౬ అని సిద్ధాంతీకరించేడు. ఈయభిప్రాయాన్నే కం. వీరేశలింగం పంతులవారు వారి సంగ్రహ వ్యాకరణంలోను, వా. సుబ్బారావు పంతులుగారు వారి "సులభవ్యాకరణం" లోను, కల్లూరి వెంకట రామశాస్త్రులవారు వారి బాలవ్యాకరణ గుప్తార్థ ప్రకాశికలోను వ్యక్తపరిచేరు.

నే నుద్దేశించిన పైసంగతి యెంతవఱకు సమంజసమో పాఠకసత్తములు వ్యక్తపరతురుగాక.

తరువాత "శబ్దసిద్ధి లోకమువలన దెలిసికొనదగినది" అనే అర్థంగల "సిద్ధి ర్లోకా చ్ఛబ్దశ్యా" ఆం.శ.చిం."యవలు లఘ్వలఘువులు మైత్రింబొరయు", "రేఫంబులు బొరయవు" బా. ప్రకీర్ణక. ౨౮. "రేఫంబులు లఘ్వలఘువులుం దక్కంగల విశేషంబులు నార్యవ్యవహారంబుల దెలియుట శ్రేయంబు." ౨౫. అని యీరేఫ అకారములు కవిశ్రేష్ఠుల సద్గ్రంథములనుండి తెలిసికోవలసినదిగా తెలియచేసి నన్నయ చిన్నయసూరిగార్లు తమ వ్యాకరణగ్రంథాలు ముగించేరు. అప్పకవికూడా:—

తే. రేఫము రకారమనునవి, రెండు తెలుఁగు
లగుచు వికృతిపదంబుల నమరియుండు
వాని సంస్కార పూర్వకావ్యప్రయోగ
సరణుల నెఱుంగవలయు సజ్జనవిధేయ.

సంస్కార మనగా "లక్షణవంతులైన" అని యర్థము వ్రాసెను.

తే. ప్రకృతి శబ్దానుశాసన నోభయకవిసఖ
శంభుసేవక సోమభాస్కరులచేత
భారతాదుల నిభజింపఁబడియె తొల్లి
కరివరద రేఫములును అకారములును.

అని వ్రాసి తాను భారతాదిగ్రంథాలలో చూచినరేఫ అకారములున్న శబ్దాలు వ్రాసి తుదకు తానుకూడా వ్రారిపలెనే:—

క. తెలిపితి నన్నయభట్టా
దుల కావ్యములందు నాకు దొరకిన రేఫం
బులు ఱాలు మఱియు నందుల
గలిగిన తగ వనక యవియు గైకొను టొప్పున్.

అని సత్కవిప్రయోగాలవల్ల యింకా రేఫఅకారములను తెలుసుకోమన్నాడు.

ఈ రేఫ అకారాలవిషయంలో వ్యాకరణకర్తల అభిప్రాయా లిట్లుండగా ఛందశ్శాస్త్రకర్తలురెండుగానే వీటిని లెక్కించినట్లు కనిపిస్తుంది.

తే. జ్ఞాతివైరంబు నొంది ప్రాసంబులందు
విశ్రమములందు దమలోన వేఱుగ్గలిగి
దేవదానవులట్లన తెలుఁగులందు
మించి రేఫ అకారముల్ మెలగు కృష్ణ!

తే. మహిని రేఫాక్షరంబును, మఱి శకటాంగ
నామక అకారమును సవర్ణంబు లయ్యు
గావ్యములయందు నొకటి కొక్కటి గలయక
తమకు దామయె యగు నేకతరయతు లన.

క. ప్రథమయుక రేఫములకు రే
ఫములును ఱాలకును ఱాలు ప్రాసములను వి
శ్రమములను జెప్పఁదగు నీ
క్రమ మెఱుఁగక రెండునుంగుకవి కూర్చు కృతిన్. అప్ప.

కూచిమంచి తిమ్మకవి తన సర్వలక్షణ సారసంగ్రహంలో:

ఆ. వె. ఎన్నిలక్షణంబు లెఱిఁగిన రేఫలు
బండి ఱాలు నెఱుఁగ కుండునట్టి
కవి కవిత్వమెల్ల గవ్వకు గొఱగాక
కొఱత జెందు రజతకుధరనిలయ.

అథర్వణాచార్యులుకూడా యీ విషయాన్నే చర్చిస్తూ: ర ఱ ల మైత్రిని కేచిన్మతంగా అంగీకరించి 'కశ్చిద్వదతి సాంగత్యం యతావేవానయో స్తథా; అవదచ్చాత్రసాంగత్యం ప్రాసే వ్యపిచ కశ్చన.' అనిచెప్పి,

క. పురసతుల విలోకనములు
సరసాలాపములు నర్మసంభోగంబుల్
మఱిగి హరి మనల నొల్లడు
నరవరు లొగ్గమ్మనూతనప్రియులు గదే. భాగ(ప్రాస)

"గక్కునజని వ్రాలునో — ఱెక్కలుగట్టుకొని దివిజ రిపుమేడపయిన్" ప్రభా. (యతిమైత్రి)
అని యీ రెండింటినిచూపించేరు. చూపించి తుదకు తన కవి యిష్టంలేనట్టు:—

అనయో స్సంగతిం యస్తు కరోతి కవితా కృతౌ
అస్యా అశ్ర్యన్తనోమత్వా ద్దుమ్మ విస్పహి కథ్యతే. అని

సిద్ధాన్తీకరించేరు. సులక్షణసారకర్త అయిన లింగంగుంట తిమ్మకవికూడా ఎవరో "రావడి" అని ర-ఱలకు యతి మైత్రి నంగీకరించినట్లును, చాలా మంది అంగీకరించ

వట్టున్న భారతంలో ప్రయోగం ఉండుటచేత వ్రాస్తున్నానని

క. ధారుణి రావడి యనదగు
తా రేఫకు రేఫ తాకు రహి వడి దనరుక్
నీరమ్యకీర్తి వగు దా
రారాజున్నలువ బలుగుతాల ననంగన్.

క. తెంపును జెంపును గదుర ని
లింపులు వెఱగంది చూడ రిపుసైన్యములుం
గంపింప దమబలంబులు
నంపిలి బిట్టార్వ సింధురాజుం దాకెన్.

అని భారతంలో ప్రయోగమున్నట్లు చూపించేను. కాని తనకు సమ్మతిలేదన్నాడు. కాగా ఛందశ్శాస్త్రకర్తలు కూడా రేఫ అకారములను రెండుగా లెక్కించినట్టే తోస్తుంది:—

ఈ పైని వ్రాసిన సంగతులనుపట్టి రేఫ అకారములు రెండు అనే లెక్కించవలసియున్నదేమో అనిన్ని ఆంధ్రశబ్దచిన్తామణి బాలవ్యాకరణ ప్రౌఢవ్యాకరణ కర్తలేకారణంచేత ర-అ ల నొకటిగా లెక్కించేరో వారి అభిప్రాయం యేమో అనిన్ని నా సందేహం:

ఇక వరాక సంగతి:'అనయోస్సంగతిం యస్తు....
....................దుష్కవిస్సహి కథ్యతే.'

అన్న అథర్వణాచార్యుని వాక్యముల ననుసరించి ఆలోచిస్తే యించుమించుగా నూటికిరువదియైదుగురును దుష్కవి బిరుదమున కర్హులే అనుకొంటాను. సర్వలక్షణసారసంగ్రహంలో రేఫ అకార మైత్రి నంగీకరించిన వారిని

క. అలసాని పెద్దకవి పిం
గళిసూరన రామభద్రకవివర్యుడు, పి
ల్లలమర్రి వీరభద్రుడు
గలపెరిగద కృతుల తాలు గడు రేఫములున్

అని వీరిని లెక్కించేను. ఉదాహరణలు చూపినాను. గ్రంథవిస్తరభీతిచేత వ్రాయలేదు. వీరిగ్రంథాలనే అప్పకవి లక్ష్యగ్రంథాలుగా తీసికొన్నాడుకదా. రేఫ అకార మైత్రినే దోషంగా నిర్ణయించి బమ్మెర పోతన తనగ్రంథంలో ర-అ లకు మైత్రి నంగీకరించేడని అతని భాగవతము లక్ష్యగ్రంథంగా అంగీకరించకుండుట చూడగా అప్పకవి అసూయకలవాడని నిశ్చయించవలసి వస్తుంది. సర్వలక్షణసారసంగ్రహకర్త బమ్మెర పోతన రచించిన భాగవతభాగంలో ర-అ ల కుమైత్రి లేనేలేదనిన్ని యితరులు పూర్తిచేసిన భాగంలో ర అ ల కుమైత్రి కలదని చాలాఉదాహరణములు చూపినాడు (చూ: స. సార సంగ్రహం: ౧౮౫, ౧౮౬, ౧౮౭ పుటలు)

ఇదిగాక కవిశ్రేష్ఠులని ప్రఖ్యాతికలవారు చాలామంది యీ ర-అ లకు యతిప్రాసలలో మైత్రి అంగీకరించినట్లు యీక్రింది గ్రంథాలలోనున్న పద్యాలవల్ల మనం గ్రహిస్తాము. వీరి నందరిని దుష్కవు లంటామా? వారి ప్రయోగాలలో ర అ లు తప్పుగా పడినవి అంటామా? కవిశిరోభూషణమనే పేరుతో ఆంధ్రశబ్దచిన్తామణికి వ్యాఖ్యానముచేసిన అహోబలపతి తాను రచించిన "కాళిందీకన్యాపరిణయం"లో ర అ ల ను ప్రాసస్థానములో వాడెను.

ఉ. ఏఱులమిన్న నయ్యమున
నేరున భేదము మాపరించె దా
నేరదు దున్ని భూమి ఫలి
యింపగ జేయగ సీరపాణియు
న్నేర దటంచు గేలికొని
నేర్పలరం గృషిచేసి ధాన్యము
ల్మేరకు మించగా ధర ఫ
లింప నొనర్తురు శూద్రు లప్పురిన్.

తెఱవకు గెంపుగంట నెడ
త్రెవ్వని బామ్మకణంబు లత్తటిన్
ముఱువగు లొత్తగాలి తెలి
ముత్యము లై మటివెండి యాఱ్పబె
క్కుటిమిన గందు మోవిపయి
నాని వెసం గయిపెక్కు గెంపులై
నెటి జనుగట్టులం దొరగసి
నీటగు రాగినపాత్రజంబులై. ౨. ఆ ౧౮౬ ప

ఘోరతపంబుచే ననుగు
కోమలవల్లి యనంగు జుట్టమా
నీరుచిరాంగయష్టి గడు
నేచ మనంబు దయావిహీనమై
మీఱగ జూచుచుండెదు సు
మీ, హరియానసుమీ సెలంత చె
న్నారగ గన్నవారి పయి
నానసుమీ పరికించి చూడుమీ. ౩ ఆ.౧౯౬ ప.

"ఏఱు" "మీఱుట" లను అప్పకవి "ఱా"లలో పఠించేడు. సర్వలక్షణసారసంగ్రహంలో రేఫ ఱకారము లను యతిప్రాసలను యతిప్రాసమైత్రిని పాటించిన ట్లు దహరించిన కవుల గ్రంథాల్లో నేకాక యితరుల గ్రంథాల లోను యీ రేఫఱకారాలను ప్రాసస్థానాల్లోను యతి స్థానాల్లోను నియమం లేకుండా వాడినారు. చూడండి.

సీ. ఱేకులన్నియు విచ్చి రేయెండజిగి నిండి
కరమొప్పు తెల్లదామరలకంటె
"భాస్కర" ఆరణ్య ౧. అ, ౧౩౫. ప.

మ. హరివీరావయవంబులో విరథర
థ్యాపార్శ్వ భాగంబులన్
దఱచై యుండగ
—భా. రా. యుద్ధ ౭౫౦ ప.

ఈ రెండు పద్యభాగములున్ను భాస్కరుడు రచించిన భాగంలోనివే.

ఉ. భూరిజటల్ ప్రవాళముల
పోల్పుగనన్ ఘనబాహుశాఖలన్
మీఱి యపర్ణపర్ణరుచి మించ
ఉ త్త. రా, ౨ ఆ. ౩౧౬ ప.

చ. చరణములందు పొన లొ్క
జ్వాని పూనుప చామరంబు లి
ద్దఱు నిరుచక్కటారులు
—చంపూరామాయణము, ఋగ్వేదకవి వేంకటాచలపతి
౨. ఆ ౫౫ ప.

చ. కరువలి వారి మేనులును......
తఱులును.........
శరశతము............డ
గ్గఱుటయు....................౨. ఆ. ౯౯.

ఉ. పేరిన కోరవెంట్రుకలు
పేటలువాటిన దీర్ఘకాయముల్
మీఱిన కోఱదౌడలును
మీసల నూనిన రక్తపంకముల్
వీఱిడిచూపునుం గుఱుచ
వీపునుగల్గిన బ్రహ్మరాక్షసుం
డీరములోన నన్ను గని
యిట్లని పల్కె గఠోరవాక్యుడై.
కేతన. దశ ౧౦ ఆ. ౬౩ ప.

ఈరము లఘురేఫములలో లెక్కించినదే:—

"అనురక్తి ఱేఁచు నూతనరసాటోపము"
హ. న. ౨-౦.

ఇందులో ఱేఁచువన శునకమనే అర్థంలో ఱకారమనిన్ని రేఁచు=రేగజేయు అన్న అర్థంలో రేఫ అనిన్ని యిందువల్ల రామరాజభూషణుడు కూడా ర ఱ లమైత్రినంగీకరించినట్లును, ర ఱ ల మైత్రిదుష్టముకాదని బ్ర. శ్రీ ఐర్గుల చినసీతారామస్వామిశాస్త్రిలుగారు వ్రాయుచున్నారు (చూ హ. న. పీఠిక ౧౧౨-౧౧౩ పు). ఈ రీతిగా యీ ర ఱ. ల మైత్రి విషయంలోను భేద బుద్ధి కలిగింది.

గ్రంథాలలో యీ ర ఱ లున్న పదాలలో సమా నమైన పదాలకు ర. ఉన్నప్పు డొకఅర్థమున్ను ఱ. తో నున్నప్పు డొకఅర్థమున్ను నబడుతుంది చూడండి:— ఇందువల్ల ర ఱ. ల భేదం తెలిసి నట ఆత్యావశ్య కమై ఉంది.

౧ అరవరలు=సంకటము. విరహాగ్నిజలన దేహ ము లరవరలై హస్తభూషణాంళు ల్లన్
—వి. పు. ౭ ఆ.

అతివఱులు: ఖండములు

అఱవఱలైన రథంబులు, సెఱి దప్పంబడిన యశ్వ నికరంబులు —భారతము.

౨. అరి: మార్వి: అరి సెవికొనక లాగి —అచ్చ తెలుగు రామాయణం.

అఱి: రూపాదులపైని నాశనార్థములో వచ్చే ప్రత్యయము.

దుస్ససేను తను వింతలింతలు తునియలై చెదరి రూపఱియున్నదని యుడుకాలుగాక. —భా. ఉద్యో.

3. ఊరట: విశ్రాన్తి.

ఊఱట: సహాయము "మందడీల కెల్ల నూఱట యగుచు వర్తిల్ల నేర్తు" —భా. విరా. ౧ ఆ.

౪. ఎరగుట: దిగుట "అవని కెరగి పోయి యతని వ్రేసె" భా విరా. 3 ఆ.

ఎఱగుట: నమస్కరించుట. ఎట్టి రాజులును మహీసురోత్తము లెదు,రరుగు దెంచునప్పు డధికభక్తి, నెఱగి ప్రియము వలికి తెరువిత్తురు. —భా. ఆది. ౭ ఆ.

౫. ఒర: సామ్యము. అప్పుడు మధ్యాందినమున నొప్పారిన భానుతోడ నొరవచ్చి గురుండు. భార. భీష్మ. ౨ ఆ.

ఒఱ: ఖడ్గాదికోశము: బావియొఱ.

"కుయ్య నీ్లమయంపుతల్లి యొఱదాకం దేటనీరొప్పు" ఆము.

౬. కరి: సీమాస్థలము "ఖాండీరవటముకరిగా" హరి. పూ ౭ ఆ, "ఎల్లన"

కఱి: కృష్ణవర్ణము. "కఱివేల్పు" మొ.

౭. కోర: గిన్నె, చషకము. పెద్దబం, గారపుకోర గల్పవనికాజనికొంటిములైన చీరలుఙ్, స్వా.

కోఱ: దంష్ట్ర "మీ ఱిచకోఱలుఙ్ మిగుల మీదికి బర్విన పల్లసెంగ్రకల" —భాస్కరుని రామాయణము.

౮. తోర: త్వర

తోఱ: కోఱరము.

౯. పెరుగు: తెగు. "పెరిగిన రత్న హారము పెల్లున" —పారిజాతాపహరణం

పెఱుగు: విజృంభించు. "తళుకు చుట్ముల నేదు పెఱిగిన చందంబుచేసె" భార.

౧౦. మురి: గర్వము. నడకలో సొగసు —మొ.... ములై తత్తరిలుచు మురి సడలంగఙ్ —రసిక

ముఱి: శౌర్యము. అల్పము మొ.

గ్రంథవిస్తరభయంచేత విశిచిపెట్టవలసివచ్చిం... కాని యిట్టివి ప్రయోగాల్లో అనేకంగా కలవు. ఇట్టి సందర్భాలలో అర్థం తెలిసికొనుటకు ర ఱ ల భేద స్వరూపం ప్రతిఆంధ్రుడున్ను విశదంగా గ్రహించవలసిందే:— అయితే యీరేఫ ఱకారములను తెలుసుకొనుటకు నియమంగా యేవ్యాకరణకర్తగాని యేఛందశ్శాస్త్రకర్తగాని ఒకసూత్రమైనా వ్రాయలేదు. అప్పకవి హ్రస్వములపై నున్న రేఫయుతపదములు రమారమి ౨౭౨ న్ని దీర్ఘములమీద రేఫ యుతములైనపదములు రమారమి ౧౧... టిన్ని హ్రస్వములపై ఱకారములు కలపదములు రమారమి 3౧౨ టిని దీర్ఘములపై "ఱ"లు కలవాటిని రమారమి ౮౧ ని తన గ్రంథంలో చూపించేడు. అథర్వణుడు తనకారికావళిలో .... లఘువ శ్శిఖిశైలాగ్నయో (3౭3)స్యే ఖగజబర్హిమః (3౮౧)

వేద్యాశ్చేత్ ప్రయోగేషు స్యురుచ్చారణభేదతః

కొందరు సత్కవుల ప్రయోగాల్లో నున్న లఘురేఫయుత పదములు 3౭3 గానున్ను అలఘు రేఫములగల పదములు 3౮౦ గాను లెక్కించినట్టు వ్రాసేడు అంతతో ముగింపక.

అన్యే౭నన్తరిక్షు ఖద్రుశో౭న్యేవ

యుక్తాః కదాపిన

కేచి ద్వదన్తి చ లఘూన్

బిందుబాణ శిలీము ఖాన్

తథానదన్తి కేచిత్తు హార్యంఘ్రి ఖశరాన్న్వ...

అని వ్రాసెను. శకటరేఫ పదములు ౨౦౦ గా కొ

* చెప్పెనన్ని మరికొందరు లఘురేఫపదములు

క్కపెట్టి, అలఘురేఫపదాలను ౨౦౦ గా లెక్కించి
ట్లు వ్రాసుకొన్నాడు.

ఈరేఫ అకార నిర్ణాయక సూత్రాలున్నూ చాలా
రళంగాను సందిగ్ధంగాను ఉన్నవి. చూడండి.

క్రియాన్తే చాన్య వర్ణేచ
లఘురేఫాః ప్రకీర్తితాః
ద్వివిధా దుదితశ్చస్య
స్తుటదౌచకగౌతథా
చజౌవజౌతదౌవర్ణా
లఘురావన సంయుతాః
ఏతేద్వితయసంయుక్తా
రేఫోఽన్యత్ర తు సమ్మతః
లఘుర్నాస్తి జకారస్యాలఘుస్సస్య కదాపిన

అ. కారికావళి సంజ్ఞాపరిచ్ఛేదం. ౧౪-౧౫½
ర్వలక్షణసారసంగ్రహంలో:—

. కగచజ తదనపబములు
దగవపలకదం. ఇ. ఏ. ఓల దక్కన నెందుకా
మిగిలిన వర్ణంబులపై
దనులవుగడ బండితాలు ధనపతిమిత్రా.

నివ్రాసి విడిచినాడుకాని అతడును కొన్ని ఉదాహర
ాలు చూపలేదు. అందువల్ల యీనిబంగానైనా ర. ఱల
్వరూపము మనకు సరిగా బోధపడదు.

పూర్వకవులు తమగ్రంథాల్లో ఒకరు రేఫయు
ంగా వాడిన పదాన్నే యింకొకడు అకారయుతంగా
డినట్లు (అర్థభేదం లేకుండా) ప్రాస్వములపైనున్న
దాలను ౧౩ టిని దీర్ఘములపై రేఫమున్న పదాలను ౬
అప్పకవి వ్రాసి ప్రయోగాలు కొన్నిటికి చూపిం
. ఇట్టిపదాలనే సూచిస్తుంచి తిమ్మకవి రమారమి
వరకు సర్వలక్షణ సారసంగ్రహంలో నుదహరించి
ాలు చూపించేడు. ఈమాదిరిగా అనియతం
ప్రమాణ రహితంగాను ఉన్న ర. ఱ లను పూర్వ
కవుల గ్రంథాలనుపట్టి నిర్ణయించడం చాలా చిక్కుగా
నుంటుంది.

ఇదిగాక ఈలఘ్వలఘురేఫ నిర్ణయము పూర్వ
కాలంలో సులభమేమోకాని యిప్పటిదివాల్లో మనకు
సాధ్యంకాదేమో అనుకుంటాను. ఏమంటే అచ్చుకూట
ములు వచ్చినప్పటినుంచిన్నీ అచ్చుకూర్చేవారి ప్రమాదం
వల్ల కొన్నిస్థలాల్లోను, పరిష్కర్తలైన పండితుల అశ్రద్ధ
వల్ల కొన్నిస్థలాల్లోను ర, ఱ అ., అ. ఱ ర లు దొర్లి
యచ్చుపడుటవల్ల మావంటి అసంస్కారుల కిది రేఫ,
ఇది ఱకారము అని నిర్ణయించుటకు వీలుకాక కలవర
పడవలసి వస్తోంది.

ఉదా: సీ. "ఊకులన్నియు విచ్చి రేయెండ జిగి
నిండి—అన్న భాస్కరరామాయణం సీసపాదంలో "ఊ
కులు" అనుపదమును లఘురేఫయుతంగా ౧౯౧౨ సం||
రంలో ఆనందాశ్రమ గ్రంథమాలవా రచ్చొత్తించిరి.
ఈ "ఊకులు" అను పదము సర్వలక్షణ సారసంగ్ర
హంలో "ఱ" కారాదిగా పఠింపబడెను. (చూ. మంజు
వాణీప్రెస్‌లో ౧౯౦౪ లో అచ్చొత్తింపబడిన
సర్వ సా. సం ౧౩౨. పేజి). స.సా.సం.లో "ఈఱము"
అను పదము లఘురేఫయుతముగ నుండగా 1922 ఆంధ్ర
సాహిత్య పరిషత్తువారు ముద్రించిన "చంద్రభాను
చరిత్రములో ౩ ఆ. ౪౨ పద్యములో "ఈఱము" అని
లఘురేఫము కానట్టున్నది.

" వేటకొకచాపమెత్తి యదు
వీరుడు దెబ్బది రెండు బాణముల్
మీఱిన పాండ్రభూవిభుని
మేనికలంతట నాట నల్గడం
బాఱగనేసి రేసె శల
భప్రకరంబు మహీరుహంబుపై
దారు తెఱంగుచేసి యతి
ధైర్యముచూపె నతండు సైరణన్.

౬. హరివంశము—వావిళ్ల వారి ప్రతి ౧౯౩౬ లో అచ్చయింది, 3 ఆ, ౫౫ పద్యం (సోమన). ఇందులోని తొరు లఘురేఫమే అయినయెడల సోమనకూడా రేఫ ఱకార మైత్రి నంగీకరించినట్లేకదా ? గురురేఫమైనచో ముద్రాపకులో లేక సంశోధకులో యీలోపము నొనర్చి రనుకొనుటకేమిన్ని సందేహం ఉండదుకదా. ఈమాదిరిగా అనేక భేదాలతోనున్న యీ ర. ఱ లను కనుగొనుట యిప్పటి దినాల్లో దుర్ఘటమనడం ఒకవింతా ?

ఈ పైని చూపించిన కారణాల్నిపట్టి యీ ర ఱ లను కనుక్కొని వాటిసర్వములైన స్థలాల్లో వాడుకచేయడం నేర్చుకొనవలసిన బాధ్యత ప్రతీ ఆంధ్రభాషా సేవకుడికీ ఉన్నప్పటికీ యీలఘ్వలఘు రేఫ నిర్ణాయక సూత్రాలు విరళంగానూ, సందిగ్ధంగానూ ఉండడంచే వీటిని నిర్ణయించుకోవడం బహుకష్టంగా వుంటోంది. ఆంధ్రభాషావ్యాప్తి పూర్తిగా లోకంలో నున్న యీ దినాల్లో యేవిమర్శక శ్రేష్ఠుడైనా యీరేఫఱకారములను నిర్ణయించే గ్రంథమును సవిమర్శంగా రచించి ఆంధ్రభాషామోహను లక్షణయుతముగా చేసి ఆంధ్రులకృతజ్ఞతకు పాత్రుడై చేయూత నిస్తేనే తప్ప లేకపోతే యీ ర ఱ ల విషయంలో ప్రతి ఆంధ్రుడును "గ్రుడ్డెద్దు జొన్నచేలో పడ్డట్టు" కలవరపడక తప్పదు:—

సూచన:—ఆంధ్రభాషలోనున్న యీరేఫ, ఱకారముల యొక్క నిజస్థితి తెలుసుకొనే అభిప్రాయంతో నా మనస్సులో నున్న ఉద్దేశముల నీవిధంగా వ్యక్తపరచినాను. పండితశ్రేష్ఠు లిందున్న నెరసులను పరిగణింపకుందురు గాక యని ప్రార్థించుచున్నాను.

"జాను" జననము

వి. ఆర్. భరద్వాజ

నేలసాగిలి చిఱుతరంగాల కేలు
మోడ్చి యర్థించు సెలపాట మురు వెఱింగి
పల్లవముఖాల నౌదలల్ వంచి మ్రొక్కు
తీవలు రచించు సహజభక్తిని దలంచి
కదలు కొనకొమ్మ నవనతవదన మొప్పఁ
బలుకు రాచిల్క నుడిలోనిభావ మరసి
తడవతడవకు నభయహస్తము నొసంగు
దేవదేవుఁడు నరులు ప్రార్థింప వినఁడె!
వినఁడె 'జకరియ' తొలి సేయు విన్నపమ్ము!
వ్రజముల నీను పుడమి గర్భమ్ముమాడ్కి
పూలనిండిన తీవియపొదవిధాన
దినముఖమ్మునఁ దూరుపుదిక్కువోలెఁ
జదలు విరిసిన పూర్ణిమాసంధ్యపగిది
మిలమిల చలించి సర్క్రొత్త మెఱుఁగు నించి
పాండిమముఁ జల్లి వెలుఁగుసంపదల నల్లి
వేల్పుగుడిలోనఁగల ధూపవేదిచెంతఁ
బొడమె 'జకరయ' కొక దివ్యపూరుషుండు.
తెలికనుంగవఁ దరళకాంతులు జనింప
విమలవక్షానఁ బండుగడ్డము చలింప
వెలుఁగు కెరటాల ముడుతల వ్రేళ్లు కదల
వడలు ముదుసలిమెయి గగుర్పాటుపొదఁ

జకరయ' హృదంతరాళమ్ము సంభ్రమించె
గేబ్రియలు' దర్శనము కటాక్షించునాడు.
ూచియును వస్తుతత్త్వమ్ముఁ జూడలేక
నియు శబ్దార్థసత్యమ్ము వెదకలేక
తెలిసియును దేవదేవు గుర్తింపలేక
ూఁగవోయెను 'జకరయ' ముగ్ధగళము
ాహ్యాలోకాభిరుచిఁ గట్టుపడ్డనాల్క
వ్యమహిమ లెటులింగి కీర్తింపఁగలదె?
దలునని వృక్షముల డాయ బెదరుతీవ
ూలి చిక్కులఁబడి డస్సి నేలఁ గలియు
ాడునని పుష్పములఁ జేరనోడు తేఁటి
ాలిరాపిడి రెక్కలురాలఁ గూలు
ెండునని జలాశయముల నీసడించి
త్త నోడినకృషికుఁడు రిత్తవోవు
ంటఁబడఁడని ప్రభునిమార్గమునఁ బోని
రుఁడు గాఢాంధకారాన నవసిపోవు
డవ తడవకు విన మె? పెద్దలు వచింప
సంశయాత్మా వినశ్యతి" జగతి ననుచు.
రను సుడివడ్డ బొగ్గు రత్నముగఁ జేసి
తెరలు క్రొన్నిటిఁ దరళమౌక్తికముఁ జేసి
ట్టియల పొట్టలను బానకమ్ము నించి
లితిమబ్బుల మించుతీవియలఁ బెంచుఁ
భుఁడు 'జకరయ' సంతానవంతుఁ జేయఁ
ాలఁడే దివ్యమహిమమ్ము జాలుకొనఁగ?
ంద్రబింబాన రవిరశ్మి సాగినట్లు

గాలికెరటాలఁ బూతావి గ్రమ్మినట్లు
మబ్బుముక్కల వనరాసి మలసినట్లు
'ఎలిజబెతు' గర్భకోశాన నిమిడి వెలిఁగె
'జాను'రూపాన దివ్యతేజమ్ము నాడు.
మధురమధుమాసపుష్పసంభవముఁ దెలుప
జిలుఁగులేఁగొమ్మఁ బొడము క్రొంజివురువోలె
నమృతరసమొల్కు ప్రణయోదయమ్ముఁ దెలుప
ప్రాయమునఁ దోచు లలితయౌవనమువోలె
బాలభాస్కరబింబోద్భవంబుఁ దెలుపఁ
గడలఁ బ్రాకెడు నుదయరాగమ్మువోలెఁ
బ్రభుకుమారుని మురిపెంపురాకఁ దెలుప
ము 'న్నెలిజబెతు' గర్భానఁ బొడమె 'జాను'
అతఁడు ప్రవిమలదివ్యతేజాత్ముఁ డగుచు
ననుపమానప్రశస్తవర్తనుఁడు నగుచు
సజ్జనుండయి వ్యసనసంసక్తిఁ బోక
సకలజన పాపకల్మష స్నాపకుఁడయి
వెలసె లోకాలు 'యోహాను' విబుధుఁ డనఁగ.
పృథులవిజ్ఞాన మధుపూర్ణహృదయసుమము
విమలజీవనప్రభాత హిమకణాళి
స్నానమొనరిచి నవవికాసమునఁ దనర
దెసలఁ బ్రాకెను 'యోహాను' దివ్యలతిక
చెలఁగు తదీయజలాభిషేచనమునఁ
బూతమయి దివ్యమకరందమును గ్రహించి
కరము వర్ధిల్లె మర్త్యబంభరగణమ్ము.

.వివాహచట్టము

వేమూరి విశ్వనాథ శర్మగారు, యమ్. ఏ., యల్. టి.

ఇందలి పాత్రలు

1. రామారావు
2. శర్మ
3. సోమనాథము
} సనాతన ధర్మవాదులు

4. గురుమూర్తి
5. సూరయ్య
6. శంకరరావు
} సంస్కారప్రియులు

7. అప్పారావు
8. నరసింహారావు
9. సుబ్రహ్మణ్యము
10. సోమయాజులు
} తటస్థులు–సమయోచితముగ కాలక్షేపము చేయువారు

స్థలము—శర్మగారియిల్లు

ప్రవేశము

(రాత్రి భోజనానంతరము కుడిచేతితో పొడుముపట్టి యెడమచేతితో బొజ్జతడవుకొనుచు స్వగృహమునుండి బయలుదేరి సోమనాథము స్వగతముగ)

అబ్బా! వర్షఋతువు కూడ మందువేసంగివలె మాడిపోవుచున్నది. కర్మభూమిలో జన్మమెత్తి, వైదికధర్మమును పాటించక, మ్లేచ్ఛ సంపర్కమువలన భారతీయులబుద్ధు లెట్లుమారిపోయినవో అట్లే ఋతుధర్మములు కూడ మారుచున్నవి. రాజమహేంద్రవరములో సంవత్సరమునకు పండ్రెండునెలలు పగలు ఎండ, రాత్రిగుమ్మాయింపు. నిద్రపట్టదు. పనితోచదు. శర్మగారిధర్మమా యని వక్కపొడి తమలపాకులు నములుచు కబుర్లతో కాలక్షేపము జరుగుచుండబట్టి కొంతవరకైనా కాలయాపనమగుచున్నది. అది లేనియెడల రోజులు దుర్భరము లగును. ఓర్చలేనివారు మా కూటమికి ఊకదంపుసమాజమని పేరుపెట్టిన నేమి? ఈ నడుమ శాసించిన శారదాగారి వివాహ చట్టమునుగూర్చి మేము చేసిన కూలంకష చర్చ శాసనసభ్యులకుగూడ ఆదర్శప్రాయముగనుండ గలదు. శాస్త్రప్రమాణ విచారణలో కాశీ సభకు తీసిపోదు. యుక్తివాదములో రిఫార్మర్ల నోరుమూయించితిమి. ఎంత యుద్ఘోషించిన నేమిఫలము? సంస్కారప్రియులదినాలు బాగున్నవి. గవర్నమెంటువారు వారిపాలిటి దేవుళ్లయి వెలిశారు. బ్రాహ్మణ్యము నిర్మూలము కావించెడి చట్టమును చేశారు. (ఆలోచన నటించి) ఆ! ఏమంటిని? సోమనాథం గొంతుకలో ప్రాణమున్నంతవరకు బ్రాహ్మణ్యమును నశింపనిచ్చునా? ఎంతటిమాట! నాశక్తి నాకే తెలియకున్నది! శారదాబిల్లు నిర్బంధశాసన మైనది గనుక యికమీద మహాజర్లతో పనిలేదు మందలింపులతో పనిలేదు గవర్నమెంటువారి మంచిచెడ్డలతో మన కవసరము లేదు. భా కర్తవ్యమును చక్కగా నాలోచించి తదేక దీక్షతో పోరాడి సనాతనధర్మమును నిలబెట్ట గాక! (తలుపుతట్టి) శర్మగారూ! రామారా వచ్చాడా? లేక బొజ్జ సవిరించుకుంటూ, చుట్ట తగలేస్తూ యింటిదగ్గిర కూర్చున్నాడా?

శర్మ

రావడమైతే వచ్చాడుగాని నీ వనుకున్న నులే చేస్తున్నాడు. గురుమూర్తి, సూరయ్యా, ంకరరావు మన ప్రెసిడెంటును గోలపెట్టిస్తు న్నారు. అతని కేమి తోచక బిక్కముఖము సి నా కేసి చూస్తున్నాడు. ఇప్పుడు నీవుకూడ చ్చావు గనుక మనము వారి యాక్షేపణలకు రియైన సమాధానము చెప్పి రిఫార్మర్ల నోరు యించి మన రామారావు గౌరవమును ాపాడవలెను.

సోమనాథము

సరే! వీరూ యిక్కడనే వున్నారు? అదే ుగ్రహచారమో కాని యెప్పుడు కాస్తసందు ేసుకొని మంచిచెడ్డలు ఆలోచించుకుందా నన్నా అప్పుడే మన ప్రతిపక్షులుకూడ సిద్ధ ంతారు. మీరు వాళ్లను వెళ్లిపొమ్మనలేరు. ారు మిమ్మల వదలరు. ఇదంతా చూస్తే ారు రామారావు పైకి మాతో నున్నట్లు టించి లోలోపల వాళ్లకే సహాయము చేస్తు న్నట్లు తోస్తుంది.

గురుమూర్తి

ఆసంగతి యిప్పుడా నీవుగ్రహించింది? నీ ెలివితేటలకు చాలా సంతోషించాను.

శంకరరావు

వీరిద్దరిని నమ్ముకొని నీ వ్యవహారంలోకి తే నిపని కుక్కతోకపట్టుకొని గోదావరీదన ుంది.

సూరయ్య

మొన్న జరిగిన టవునుసభలో శర్మగారు గోడమీది పిల్లివాటముగా తప్పుకున్నారు. మీ ప్రెసిడెంటు రామారావుగారు శారదా బిల్లును సంపూర్ణముగ ఆమోదించారు. ఆమోదకుల సభ కూర్చినవారిలో రామారావు గారిదే మొదటిపేరు.

నరసింహారావు

మన మిప్పు డెవరిపక్షము?

సుబ్రహ్మణ్యము, సోమయాజులు

సోమనాథం వంటరిగా డై యేటట్లున్నది, అతనిపక్షము వాదిస్తాము.

అప్పారావు

మనకప్పుడే తొందరలేదు. ఇప్పు డేపక్షములోను చేరవద్దు. వాదప్రతివాదములు కొంత వరకు జరిగినతరువాత ఆలోచిస్తాము.

సోమనాథము

నా కెవరిసహాయము అక్కరలేదు. ఆర్షేయమగు సనాతన ధర్మములో బీజమువుంటే పాతిపెట్టినా పైకివస్తుంది. వైదికధర్మఘాతకుల కుట్రలు కొండంతలైనను గోరంతలై నశించుతవి. ధర్మమే సత్యము. అధర్మమే అసత్యము.

తటస్థులు

మా సహాయము నీ కక్కరలేకపోతే రామారావు, శర్మ నీకు తగినంత సహాయము చేయడంలేదని గోలయెందుకు?

సోమనాథము

ఎందుకా? గౌరవార్థము హోదాలన్ని సంపాదించి దమ్మిడియెత్తు పనిచేయకుండా సనాతనధర్మరక్షణమంతా తమ నెత్తిమీదు గానే నడుస్తున్నదని పేపర్లలో సాటించుకుంటుంటే నాకు అరికాలిమంట నెత్తికెక్కి గోల పెట్టాను. శారదాచట్టమునకు వ్యతిరేకంగా వేనకువేలు సభలుజరిగాయి కదా! ఒక్కసభలోనైనా రామారావు నోరువిప్పిన పాపాన పోలేదుకదా! పోని సభల సమీపములోనైనా చుట్టకాల్చడము మానమని బ్రతిమాలితే మానేడా?

రామారావు

ఆగు. శర్మ కారాకిల్లీ మానేడా?

తటస్థులు

ఆలా నోరు మూయించు.

గురుమూర్తి, సూరయ్య, శంకరరావు

సోమనాథం కాఫీహోటలు మానేడా? పచ్చి రిఫార్మర్ల యిండ్లల్లో భోజనాలు మానేడా?

సోమనాథము

(వినసట్లు నటించి) ఇట్టి మహావక్త, సదాగ్నిహోత్రి అఖిలభారతబ్రాహ్మణ మహామండలికి ప్రెసిడెంటున. ఈయనకుతగిన సెక్రటరి శర్మగారు దొరికారు. కర్మంజాలక మొన్నటి టవునుహాలుసభలో ఆకు నంటకుండా పోకను పొందకుండా వకసారి మాట్లాడారు. సనాతన ధర్మము నుద్ధరించుటకు శర్మగారా మీరు దొరికారని రిఫార్మర్లు మమ్ముంచూచి నవ్వారు.ఆయన చెప్పిన ఉపన్యాసము మా కనుకూలమో రిఫార్మర్ల కనుకూలమో యెవరికి తెలియలేదు మేము సిగ్గుపడి తలవంచుకున్నాము. చేతకాకుంటె వూరుకుండాలిగాని గౌరవ పదవులకై యింత దేవులాట యెందుకు? ఈలాంటి శుష్కప్రియాలు చెప్పే వారినిచూసి వళ్లుమండిందంటే మండదూ?

రామారావు

నన్నువిను సోమనాథం. చెప్పుడుమాటలు విని చెడిపోకు. మనశత్రుకోటి పన్నినవలలోతగులకొని నామీద శర్మమీద అనుమానపడతున్నావు. మిత్రభేదమే వారి రాజనీతి. మొన్నటిసభలో నేను మాట్లాడకపోవుటకు కారణము లేకపోలేదు. అంతకు పూర్వము జరిగిన సభలో శారదాచట్టమునకు అనుకూలముగ మాట్లాడెదనని నాకు తెలియకుండా సూర్య్యా నాపేరు ప్రకటించాడు. అందుకు తలవ చేట ట్లౌనని చీవాట్లువేసి ఆసభకు వెళ్లకుండ తప్పుకున్నాను. మనసభలో నేను మాట్లాడపోతేనేమి? నాతరువాత నా అంతటివాడు— నా సెక్రటరి—శర్మ గంభీరోపన్యాసమిచ్చి శత్రుకోటికి వాగ్బంధనము చేయలేదా? ఇంత ఉపన్యాసములతో నేమి ప్రయోజనము? ప జరగాలె.

శర్మ

(రామారావును జూచి) శంకరరావు, సూర్య్య పన్నినవ్యూహములో మన సోమనా నిజంగా తగులుకున్నాడు. గురుమూర్తి

పందిస్తున్నాడు. తక్కినవారు అటో పుల్ల ఇటో పుల్ల వేసి సోమనాథంలో నంకురించిన ద్వేషాగ్నిని ప్రజ్వాలింపజేయుచున్నారు. వారు వేసిన యెత్తు పెద్దది. దానికితోడు మన సోమనాథం మెడమీదనున్నది తలకాదు; మట్టిముద్ద. అందుచేత వారి వలలోనుండి తప్పించుట కష్టసాధ్యముగ నున్నది. (సోమనాథంవైపు తిరిగి) మన ప్రెసిడెంటు రామారావువిషయమైనీఅపోహలకు కారణములేదు. నా విషయంలో నీవేమనుకున్నప్పటికి నేను నీతో వాదించతలుచుకోలేదు. కాని రామారావునుగూర్చి దురుద్దేశము గలవారు శౌరవాది సరకాన పడతారని స్పష్టముగా చెప్పగలను. ఈ వివాహ చట్టవివాదములలో అతని యవస్థ జూచినవారికి జాలి పుట్టునుగాని ద్వేషభావము జనించదు. అట్టి విషమపరిస్థితులలో నతడు చూపుచున్న ధైర్య స్థైర్యములకు మనమే కాక మన ప్రతిపక్షులు కూడ ఆశ్చర్యపడి సగౌరవముగ సానుభూతి చూపగలరు. నావిషయమై నీ వేమి వాగినా భయములేదు. శారదాబిల్లునుగూర్చి నాయభిప్రాయములను నిర్భయముగ నిదివరకే చాటించితిని. నాకు ముసుగులో గుద్దులాటలు పనికిరావు. లోపలనున్నది పైకి వెళ్లకక్కాలి. నా ఉద్దేశమును గ్రహించలేని మృత్పిండములకు నుత్తరవాదిని కాను.

సోమనాథము

రామారావును వెనకవేసుకొని నేనే దుర్మార్గుడనని తేలుస్తున్నారుగాని మన కిద్దరికిలేని ప్రతిబంధకములు ఆయనకుమాత్రం మేమి సంభవించాయో నాకు కాస్త చెప్పండి. నన్ను వెర్రివాణ్ని చేసి మసిపూసిమారేడుకాయ చేస్తారా? ఎంత ఛాందసుడైనా యింత మాత్రము గ్రహించలేకపోలేదు.

తటస్థులు

బలే సోమనాథం! కుతికపట్టుకునే ప్రశ్న వేశావు.

శర్మ

అలాగైతే తెలుగుచేసి చెపతానువినండి. మన ప్రెసిడెంటుగారియింట్లో అందరు శారదాచట్టము కావలెనంటారు. చిన్నతనములో పెండ్లి చేయుటకు వప్పుకోరు. కూతురు చిన్నదైనను ఇంగ్లీషుబడిలో చదువు ప్రారంభించిన తరువాత పెండ్లి వద్దని దెబ్బలాడుచున్నది. ఇట్టి విషమపరిస్థితులలోకూడా మన రామారావు సనాతన ధర్మము నిలబెట్టుటకై కంకణముగట్టుకొని అనహాయ శూరత్వమును జూపుచున్నాడు.

శంకరరావు

అలాగైతే మొన్న బెజవాడలోజరిగిన ఆంధ్ర మహాసభలో ఆడకూతురు దువ్వూరి సుబ్బమ్మగారు శారదాచట్టమునకు వ్యతిరేకముగా హోరాహోరీన దెబ్బలాడిందికదా! మీ ప్రెసిడెంటు ఆమెకును వోటైనా యియ్యవద్దా? తటస్థు డెందుకు కావలసివచ్చింది?

సోమనాథము

అలా సిగ్గుచెప్పండి. నోరు విప్పకపోతే చేతికేమి జబ్బు?

రామారావు

మీరు బెజవాడ రాలేదుకదా! మీ కీసంగతి యేలా తెలిసింది?

గురుమూర్తి, సూరయ్య

వారులేకపోతే ఆసభలో మేములేము? దొంగ తనం దాగుతుందా?

శర్మ

అంతమాత్రముచేత చంకలుకొట్టుకోకండి. బెజ వాడసభలో మా ప్రెసిడెంటు మూకీభావము వహించుటకు కారణము లేకపోలేదు. ఆ సభ లో నేనుంటే నేనుకూడ రామారావువలెనే యూరకుండేవాడను. ఆసభలోనుండిన వేయి మందిసభ్యులలో ముగ్గురుమాత్రము శారదా చట్టమునకు వ్యతిరేకులు. వ్యతిరేకులను సావ కాశముగా మాట్లాడనీయక గగ్గోలుపెట్టి లేవిడీ లేపుటకు ప్రారంభించిరి. మీదుమిక్కిలి వ్యతి రేకముగా చేతులెత్త నుద్యుక్తులైనవారిని స్త్రీ లందరు కన్నులెర్ర జేసుకొని బెదిరింపతొడంగిరి. ఇట్టి బీభత్సములో ఏపురుషుడు ధైర్యము చేసి బాహాటముగ చేతులెత్తగలడు? ఇంతకును కార్యగౌరవము చూపవలెను గాని వోట్లవలన పని జరుగునా? కలహమునకు కారణమగునుగాని!

రామారావు

నేను మూకీభావము వహించినది కేవలము భయముచేతనూ కాదు. బెజవాడ సభలో బ్రాహ్మణులు లెక్కకు పదిమందైనా లేరు. అందరు బ్రాహ్మణేతరులే. వివాహవిషయము లో వారికి శాస్త్ర ప్రతిబంధకములు లేవు. బ్రాహ్మణులు లేనిసభలో నా మొరాలకించువా రుండరని భీష్మించి కూర్చుంటిని. మసీదులో నా మహావిద్యపారాయణము?

గురుమూర్తి

ఈశుష్కవాదములతో నాకుపనిలేదు. (రామా రావునుజూచి) నీవు వైద్యుడవు. శారీరశాస్త్ర మును చక్కగా చదివినవాడవు. ధర్మశాస్త్ర ములమాట కట్టిపెట్టి అనుభవములో మన చేతులమీదుగా బాలింత లెందరు కర్చగుచు న్నారో గమనించితివా? దేశములో లక్షల కొలది బాలింతలకు మొదటికానుపుతో నూ రేండ్లు నిండుచున్నవి. ఒకవేళ బాలింతమర ణము తప్పినను మనస్త్రీలు పాతికసంవత్సరము లకే సర్వము ఉడిగి జీవచ్ఛవము లగుచున్నా రు. ప్రపంచములో నెక్కడలేని యీ దౌర్భా గ్యము బాల్యవివాహములవలన కాదని చెప్ప గలవా?

శంకరరావు

ఏదేశములోను చంటిపిల్లల చావులో?

సూరయ్య

బాలవితంతువులో? అతిబాల్యవివాహ మను దురాచార పిశాచమునకు మరి యే దేశము లోను తావులేక మన దేశములో స్థావర మేర్ప రుచుకొని మనజాతిని పీల్చి పిప్పిచేయుచున్నది. మన మది గ్రహించుటలేదు.

సోమనాథము

ఆగండి. ఈ ప్రశ్నలు రామారావును కాదు. నన్నడగండి. నేనూ వైద్యుడనే. కొంచెమో

గొప్పే నాకూ ఆయుర్వేదము తెలుసును. కాని ధర్మశాస్త్రములను గంగలో కలిపి యిప్పుడు యుక్తివాదములో దిగారా? యుక్తివాదానికి వస్తే మీరసలే నెగ్గలేరు. హనుమంతుని ముందరనా కుప్పిగంతులు? ఏమండీ, సూరయ్యగారూ మన దేశములో బాలవితంతువు లెక్కువగా నున్నారా? ఉంటే ప్రతి బాలవితంతువు వివాహము చేసుకొనితీరవలెనని చట్టము చేయండి! శంకరరావుగారు చంటిపిల్లలచావులకు చింతించుచున్నారు. పాపము! విచార మెందుకు? సంతాననిరోధచట్టమును చేసి పిల్లలు పుట్టకుండా చేయండి! గురుమూర్తిగారు మెత్తనిగుండె గలవాడు. అందుచేత బాలింతలచావులుచూడ లేక బాధపడుచున్నాడు. ఎందుకీ బాధ? దానికి మాత్రము విరుగుడు లేదా? మీరంతా రిఫార్మర్లు. బాలింతమరణములు మాన్పవలెనంటే ముట్లుడిగినతరువాతనే స్త్రీలు పెండ్లాడవలెనని శాసించండి. ఎక్కడ పుండుపుడితే అక్కడ చికిత్సచేయాలి కాని యీ వివాహచట్టమెందుకు? నేలవిడిచిన సాము!

తటస్థులు

బలే సోమనాథం! మంచిసంగతు లేశావు.

గురుమూర్తి

నీ తెలివితేటలకు నీవే మూర్ఛపోవాలి. నీకుయుక్తులకు మీ ప్రెసిడెంటు సిగ్గుపడుచున్నాడు. అందుచేత మేము జవాబు చెప్పనక్కరలేదు. ఇటువంటి వితండవాదమునకు దిగితే మీకు నాకు రాజీకుదరదు.

రామారావు

సోమనాథం చెప్పినది యుక్తికి ప్రతియుక్తిగాని సనాతనధర్మవాదుల సిద్ధాంతములని మీరనుకోకూడదు. నేనుకూడా అతిబాల్యవివాహము దురాచారమనేవాడనే. శాస్త్రప్రతిబంధకము లేకున్నను, బ్రాహ్మణులను జూచి తదితరజాతుల చిన్నపిల్లలకే పెండ్లి చేస్తున్నారు. ఇవి యీపుటకు వివాహచట్ట మొకటి యవసరమనియే నామతము. కాని రజస్వలాపూర్వవివాహములే శాస్త్రీయము లని విశ్వసించువారికి—బ్రాహ్మణ, వైశ్య, విశ్వబ్రాహ్మణ కులములకు—ఈచట్టము వర్తించకూడ దను వారిలో నేనొకడను. వివాహము మతసంస్కారములలో నొకటి. అందుచేత ధర్మశాస్త్రములను నమ్మి రజస్వలా పూర్వ వివాహములు చేయువారిని శిక్షించుట న్యాయవిరుద్ధ మని స్పష్టముగా చెప్పగలను.

శర్మ

లౌకికదృష్టితో చూచినప్పటికి శారదాచట్టము వలన మన సంఘమునకు మరియొక నూతనోపద్రవము రావచ్చును. ౧౪ సంవత్సరములకు లోపుగ స్త్రీకి వివాహము చేయరాదని శాసించిరి. కాని అటుతరువాత విధాయకముగ స్త్రీలకు వివాహము కావలెనను నిర్బంధము లేదు. ఇప్పుడు పాఠశాలలలో స్త్రీలకు నేర్పెడి విద్యావిధానము మారనియెడల స్త్రీలకు వివాహము ఐచ్ఛికమగునుకాని విధాయకము కాకపోవచ్చును. హిందూధర్మముల ననుసరించి

స్త్రీలకు వివాహము నిత్యము. శారదాచట్టము వలన మొదలుకే మోసము రావచ్చును.

సోమనాథము

అప్పుడు రిఫార్మర్లకు ఏనుగు నెక్కినంత సంతోషము వచ్చును.

శంకరరావు - సూరయ్య

ఇప్పుడు రజస్వలానంతరవివాహములు ఆచారములో నున్న బ్రాహ్మణేతర సంఘములలో స్త్రీలకు వివాహములు ఆగిపోయినవా? నిర్బంధముగ జరుగుట లేదా?

గురుమూర్తి

శిష్టాచారపరాయణులును అనుశ్రుతముగ వచ్చుచున్న వైదికధర్మముల వదలక శాస్త్రానుగుణ్యముగ నడుచుకొనుచున్న నంబూదరి బ్రాహ్మణులలో రజస్వలానంతరవివాహములు సామాన్యముగ జరుగుట లేదా!

సోమనాథము

నంబూదరులు బ్రాహ్మణులేనా? వానపాము పామే! వారిస్మృతులే వేరు. వారిది శంకరస్మృతి; మనవి ఋషిప్రోక్తములు. శిలాశాసనములవలె ఎన్నటికి మారనివి.

శర్మ

గురుమూర్తి చెప్పినమాట సత్యమే కాని నంబూదరిస్త్రీలకు ఇంగ్లీషువిద్య చెప్పించుటలేదు. వారు పురుషులతో సమానముగ ఉద్యోగములు సంపాదించి ఆర్థికస్వాతంత్ర్యమునకయి పెనగులాడుట లేదు. పాశ్చాత్యులలోను అమెరికాదేశములోను స్త్రీలు ఆర్థికస్వాతంత్ర్యమును సంపాదించి వివాహమన్న యేవగింపు చూపుచున్నారు. ఇష్టమువచ్చినన్నిరోజులు పురుషులతో భార్యాభర్తలవలెనుండి తరువాత విడిపోవుచున్నారు. స్త్రీలకు ఆర్థికస్వాతంత్ర్య మున్నయెడల కొలదికాలములో మన సంఘమున కీయవస్థ పట్టక తప్పదు.

సోమనాథము

సంస్కారప్రియులకు కావలసినదే యది. అమ్మగారుద్యోగముచేసి సంపాయిస్తుంటే అయ్యగారు ఇంట్లో వంటచేసి భరణాం తించుంచాడు.

గురుమూర్తి

స్త్రీవిద్యావిధానము పూర్తిగా మారవలెనను వారితో నేనుచేరుతాను. గృహిణీధర్మములను చక్కగ నెరవేర్చుకొను నేర్పుకలుగవలెను. వివాహమాడుట కిచ్చలేనివారికిని గత్యంతరములేని యనాథస్త్రీలకును ఇప్పుడు పాఠశాలలలో నేర్పెడి విద్య యుపకరించినను జనసామాన్యమున కీవిద్య పనికిరాదు. విద్యావిధానము మారినయెడల రజస్వలానంతర వివాహములు చేసినను మన సంఘమునకు శర్మచెప్పిన యవస్థ పట్టదు.

రామారావు

మనస్త్రీలకు కావలసినవిద్య చెప్పే పద్ధతిని ౧౨ సంవత్సరములకు లోపుగా పెండ్లిచేయమని సనాతన ధర్మవాదులు వాగ్దానము చేస్తారు. ఆప్రకారముగా శారదాచట్టమును మార్చవలెను.

గురుమూర్తి

౧౪ సంవత్సరములకు లోపుగా నిషేకము చేయము అని సనాతనధర్మవాదులు ప్రమాణముచేస్తే మీరు చెప్పిన రీతిని వివాహ చట్టమును మార్చుటకు మా కభ్యంతరము లేద.

శర్మ

ప్రమాణమెందుకు? నిషేకవయోనిర్ణయచట్టమును చేయండి.

గురుమూర్తి

నిషేకవయోనిర్ణయచట్టమును అమలులో పెట్టుటకు బ్రహ్మాతరము కాదు. భార్యాభర్తలు వియ్యంకులు ఏకమవుతారు. చట్టపుదారి చట్టమవుతుంద.

సోమనాథము

నీ వెవరయ్యా శాసించడానికి? నా కూతురి పెండ్లికి నాయిష్టమా? నీ యిష్టమా? చంటి పిల్లకుచేస్తాను. నీవెవరు అడ్డుపెట్టడానికి?

శంకరరావు, సూరయ్య

ఈలాటి పెంకెతనానికి దిగితే మీరు మాకు ఈజన్మలో రాజీ కుదరదు.

తటస్థులు

ముమ్మాటికి కుదరదు.

సోమనాథము

కుదరక మీరు మమ్ములచేసే దేమిటి? మీరు లక్షశాసనాలు చేసుకోండి. మేము యథాప్రకారంగా యిప్పటివలెనే పెండ్లిండ్లు చేసి తీరుతాము.

గురుమూర్తి

చేస్తే చట్టములో విధించిన శిక్షలు అనుభవించి తీరుతారు. మీరు నిర్భయముగ చట్టమును ధిక్కరించి పెండ్లిళ్లు చేయలేరు. అథవా యే కొద్దిమందో చేస్తే మేము రిపోర్టుచేయక మానము.

సోమనాథము

ఆసొంపూ చూస్తాంగా. ఏ మొగాడు ఫిర్యాదు చేస్తాడో. చేసి పల్లెటూళ్లలో ఎన్నిరోజు లుంటాడో! తినబోతూ కూరల రుచెందుకు? మా యేర్పాటులో మేమూ వున్నాము. పిల్లపెండ్లి చేయుటకు తల్లిదండ్రులు భయపడేయెడల కన్యాదాతలు సిద్ధంగా వున్నారు. గుడ్డిగవ్వ కర్చుగాకుండా పౌరోహిత్యము చేయుటకు నేను సిద్ధం. లేవండయ్యా కార్యం ముందర వీరితో వాదా లెందుకు? ఇదచాలు లేవండింక.

రామారావు

శారదాచట్ట మను పిశాచంబు మడసి

సోమనాథుడు

వేదచోదితధర్మంబె వేరుదన్ని

రామారావు

చిన్నపిల్లల పెండ్లిండ్లుచేసి మమ్ము

సోమనాథము

బొజ్జ నిండంగ విందులం బ్రోచుగాక.

(అందరు నిష్క్రమింతురు.)

ఆడె వలతేఁడు నా ప్రియురాలితోడ
జూద మొకనాడు : జూదాన నాదియండె
యోడె మున్ను సంపాదించియుంచుకొన్న
యట్టి తనకనకాదుల[1] నలరుఁబోఁడి
యొడలిమార్దవంబునకు మాఱొడ్డి యతఁడు;
ఈగతిని దనయాయమ్ము[2]లెల్లఁ జెల్ల,
నెంతయును బంతమునఁ గంతుఁడంత నింతి
తీయమోవికి మాఱుపందెంబుగాఁగ
నొడ్డి, తనచేతి చెఱకువి ల్లోడిపోయె;
వింటినారి నతం డళివేణి కురుల
కెదురుపణముగాఁ బెట్టి యయ్యదియు నోడె;
ధ్వజమునందున్న యట్టి మత్స్యముల మగువ
కనుఁగవకు నోడి, యోడె జంఘులకుఁ గేత
నేతరాంకంబుల మకరకేతనుండు;
చిలిపలుకులకుఁ జిలుకతేజీల నోడె :
ఇటు లతఁడు తనవిభవ మోడుటయె కాక,
కాక మదిహెచ్చి యాకొమ్మ కాకలీస్వ
రమ్మునకుఁ దనసఖుని పైకమ్ము[3] నోడె;
అంతతోఁ బోక, తన యన్న హంసవాహ
నము లొయ్యారియొయ్యారంపు నడలకోడె;
జనకు కరములఁగల శంఖచక్రములను
జంక కతఁ డోడె సతి గళజఘనములకుఁ;
దల్లి పుట్టింటిసంపదం దరుణిపాణి
పాదములకోడెఁ, బిదప నాజూదగాఁడు;
మేనమామకుఁ గలిగిన మిసిమి[4] నెల్ల
నాతఁ డోడెఁ జేడియమోము నందమునకు:
ఓడుటకు మఱేమియును లేకున్న తన్నుఁ
జూచి యాచెలి నవ్వఁగా సైఁచలేక,
దర్పకుఁడు దర్పమునఁ దన తనువు వెనుక
నోడినపదార్థములకు మాఱొడ్డి, యాఁచి
పాచికలువైచి, యోడె నెప్పటివిధాన :
ఆకతంబున నాతఁ డనంగుఁ డయ్యె!
హరునికంటిమంటనుబడి మరునియొడలు
భస్మమయ్యెనటన్న యాపలుకు వట్టి
పుక్కిటిపురాణమని నాకు బోధపడియె.

ఇంచువింటను విరితూపు లెక్కువెట్టి
నన్నుఁ గొట్టఁదొడంగెఁ బ్ర యన్నుమిన్న
కాళ్లపైఁ బడితిని గావు కావుమంచుఁ.

* * *

గావుకావుమం చంటేటఁ గాకులజవఁ,
దెలివిగంటిని ; గలయని తెలిసికొంటి !

1. కనకాదులు=సంపెఁగలు మొదలైనవి; బంగారు మొదలైనవి. 2. ఆయమ్ములు=ఆ+అమ్ములు; అయములు. 3. పైకమ్ము=పికసమూహము; ధనము. 4. మిసిమి=కాంతి; సంపద.

పుంజుకథ

ఝందుకథ

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ గారు

౧

శారదాచట్టం ఆరంభించబోయేముందు జరిగిన పెండ్లిండ్ల ప్రళయంలో పరమనైష్ఠికులైన పేరిశాస్త్రిగారు రానున్న కుల హానికి భయపడి కట్టుతప్పిన పిల్లకువలెనే కంగారుపడి యేడాదిపిల్లయిన కామేశ్వరిని యేడేండ్లవాడగు శేషగిరి కిచ్చి ముడివేశారు. పెండ్లికి మూగిన జనులసందడికీ పురోహితుల మంత్రపురోదకూ బాజాల చప్పుడుకూ పిల్ల అదిరిపోయి పోకపెట్టి యేడుస్తున్నా పాపం తల్లిఅయిన అన్నమ్మగారు చాలావోర్పుతో బిడ్డకు పాలిస్తూ మూడుముళ్లూ వేయించింది. ఆపెండ్లయినా ఒకరోజు పెండ్లి కాదు. అయిదురోజులూ సలక్షణంగా జరిగినది. అన్నమ్మగారికి చిన్ననాటి పెండ్లి ముచ్చటలన్నీ కూతురుమూలకంగా మళ్లీ అమరివాయి. ఈ వివాహంలో శేషగిరి కన్నం ఒకపట్టులాగూ పట్టుకోటూ; కామేశ్వరికి సొమ్ము గ్రుక్కుడు తల్లిపాలు. అది శాస్త్రీయమైన నగ్నికావివాహం కాబట్టి, పెండ్లి కూతురు తల్లికేగాని, పెండ్లికూతురుకి చీరె, రవికల, చదివింపులు అవసరం లేకపోయింది. పేరిశాస్త్రిగారు, సాలంకృతకన్యాదానం చేసి పితృదేవతల తృప్తిపజేయనెంచిన నిష్ఠాగరిష్ఠుడు కాబట్టి పిల్లకు పెట్టవలసిన నగలనుగూర్చి కాని, లిబిత్తరినవ ళ్లనుగూర్చి కాని ప్రస్తావనైనా చేయలేదు. మెడలోగట్టిన పుస్తెబొందుకూ మొగానకట్టిన బాసికపుత్రాడుకూ చీకాకుపడి కామేశ్వరి యేడ్చేది. వీటికి తోడు పూటపూటా అగ్నిహోత్రాలదగ్గిర పొగ. దీనికి భయపడి కామేశ్వరి కాకుండా శేషగిరికూడా కలిమి అరుగుదగ్గిరికి రానని యేడ్చేవాడు. బుజ్జగింపో, మందలింపో; ఎట్లాగోట్లా సమాధానపెట్టి కళ్లనీళ్లు తుడిచి తండ్రి ఔపాసనం చేయిస్తూ ఉండేవాడు. ఏమయితేనేమి పెండ్లి సలక్షణంగా అంబారీ మెజువాణీ, ఊరేగింపూనూ అప్పగింతలు దండాదింపూనైనా ...తే లోటూ లేకుండా యధావిధిగా జరిగింది. ఆ గ్రామంలోని బ్రాహ్మణులయిండ్లలో ఆఅయిదురోజులు పొయ్యి రాజెయ్యలేదు ఈ విధంగా అన్నదానం చేసి పేరిశాస్త్రిగారు ధన్యులైనారు. చేసుకొనేవాళ్ల ముచ్చ టెట్లాఉన్నా చేసేవాళ్లముచ్చటా చూచేవాళ్లముచ్చటా బాగాతీరింది. దివ్యమైన యీపుత్రికా వివాహం జరిపి రానున్న ఉపద్రవం నుండి రక్షింపబడితినిగదా అని పేరిశాస్త్రిగారు ముదితులైనారు.

౨

శేషగిరితండ్రి సుబ్బయ్య దీక్షితులు గుంటూరి స్కూలులో తెలుగుపండితుడు. వైదికవాసన పూర్తిగా పోక పిల్లవాడికి పెండ్లిచేశాడు గాని లౌకికవృత్తియంటే ఆయనకు మహామోజు. ఏనాటికైనా తనకొమారుణ్ణి బి. ఏ., బి. యల్. చదివించి వాకిట్లో బల్లకట్టించాలనని ఆయనకోరిక. కాబట్టి మడిమాన్యాలు తెగనమ్మైనా శేషగిరికి యింగ్లీషుచదువు చెప్పించడానికి పూనుకొన్నాడు. సహజంగా తెలివిగలవాడైన శేషగిరి ఒక్కక్లాసూతప్పకుండా యెక్కినచ్చి ఇరవైయేండ్లువచ్చేటప్పటికి బియ్యేప్యాసై తండ్రిని సంతోషసాగరంలో ఓలలాడించాడు. వెంటనే సుబ్బయ్య దీక్షితులుగారు మహోత్సాహం జెంది తన యీప్సితార్థమైన లాచదువు సాధించడానికి శేషగిరిని చెన్నపురి పంపించారు.

శేషగిరికి చిన్నప్పటినుండి నవనాగరికతయందు మోహమెక్కువ. దానికి తగినట్టుగా సాహితీసమితిసభ్యులతో ఆతనికి సావాసం. వారి నిరంతరజోస్తీవల్ల ప్రణయగీతా లల్లడం ప్రకృతిశోభ నాస్వాదించడం నేర్చుకొన్నాడు. కాని అతను పుట్టింది మొదలు గుంటూరులోనే ఉండి తల్లిదండ్రుల ప్రాపున చదువుకొన్నవాడు కాబట్టి అతని నవీనభావాలింకా విపులంగా విస్తరించడానికి వీలుకాలేదు.

... చెన్నపురి దర్శనం ఆతనికి క్రొత్త. కాన, అప్పటి ...విచిత్రలక్షణా, వినోదా... తనివోని చిత్తంతో

చూచినది చూడకుండా చూస్తున్నాడు. చూడంజూడ అతనికి ప్రపంచమంతా మారిపోయినట్లు తోచింది. శారదాచట్టంతో బాల్యవివాహాలు నిషేధింపబడటంచేత బాలికలు తండోపతండములుగా పాఠశాలలోజేరి బాలకులతో సమంగా చదువుతున్నారు. వాండ్ల ముఖోల్లాసమూ, చాకచక్యమూ, తెలివితేటలూ వినయవిధేయతలూ చూస్తే అద్భుతంగా జూపట్టినవి. తనసహపాఠులైన వారిలో అనేకు లట్టి వయోవిద్యారూపగుణగణ్యలైన కన్యలను వివాహమాడడం గూడా శేషగిరి కొన్నిచోట్ల చూచాడు. తన బాల్యవివాహంతో అలనాటి వివాహాలు పోల్చి చూచుకొని లోలోపల సిగ్గుపడ్డాడు. తనకు పెండ్లయినసంగతి యెవరికీ చెప్పగూడదనుకున్నాడు. అప్పటికీ జంకుతీరక తనజందెంతీసి మొలలో దోపుకోటం మొదలుపెట్టాడు. ఈవిధంగా మొదటియేడు గడచిపోయింది. శేషగిరి ఎఫ్. యల్. క్లాసులో నెగ్గి బి. యల్. క్లాసులో ప్రవేశించాడు. ఈప్రవేశించిన కొన్నాళ్లకే కామేశ్వరి రజస్వలై రెండేండ్లయింది. ఇంకా ఆపడం భావ్యంగాలేదు. కాన ఈశ్రావణశుద్ధ దశమి, నిషేకమునకు సుముహూర్తము నిర్ణయించినాము. నీవు అప్పటికి సెలవు తీసుకొని రావలసినదని తండ్రిదగ్గరనుండి శేషగిరికి ఉత్తరం వచ్చింది.

3

కామేశ్వరి రూపసి కాదు. దానికి తగినట్లుగా పెండ్లయిన ఆఱునెల్లకే వచ్చిన చిన్నబిడ్డఋణంవల్లా ఆమ ఉసలేసు వచ్చిన స్ఫోటకంవల్లా, ఆమెమొఖాన కొన్ని మచ్చలు పడ్డాయి. ఇట్టి నైమిత్తికాలవల్ల కొన్ని వికారాలు యేర్పడ్డా దైవానుగ్రహంవల్ల బాలారిష్టాలన్నీ గడిచి పెద్దదైంది. కాని సృష్టియొక్క నైజంజేత ఒక యేడుకంటె మఱొకయేటికి కామేశ్వరి ఆకృతియందు పెద్దదగుచున్నప్పటికీ అవయవస్ఫూర్తి చెందుచున్నప్పటికీ వయోభివృద్ధివల్ల నిజంగా మనిషి పొందవలసిన విద్యావివేకములూ లోకజ్ఞానమూ వగైరా లేమీ కామేశ్వరికి కలుగలేదు. నాగరికపు స్త్రీప్రపంచంలో జరుగుచున్న వేషభావల మార్పులూ, విద్యావికాసాలూ ఆమె అజ్ఞానపు హృదయంలో కించిత్తుచోటునైనా ఆక్రమించలేదు. తండ్రిఛాందసమూ తల్లి మౌఢ్యమూ ఆమెను యుగధర్మాన్ని కెడంగా జేసివైచినవి. శేషగిరిలో జరుగుచున్న విద్యాభివృద్ధి చూచైనా కొమార్తెకు కొంచెం అక్షరజ్ఞానం కలిగింతామనే తలంపు తల్లిదండ్రులకు తోచలేదు. ఎట్లాగో ఒకడికిచ్చి ముడివేశావుగదా ఇక పరవా లేదనుకొన్నారు. అంతేగాకుండా ఆడదానికి చదువు చెప్పించడంవల్లనే యీవిపరీతపు వికృతపు వింత శాసనాలు పుట్టడానికి కారణమనీ ఆడది హద్దుమీఱకుండా ఉండడానికి సాధ్యమైనంతవఱకూ ఆడదాన్ని అడగద్రొక్కి ఉంచడమే మంచిదనీ పేరిశాస్త్రిగారి అభిప్రాయం కాబట్టి యీరెండు కారణాలవల్లా కామేశ్వరి ఒకమౌఢ్యలోకంలో పెరిగింది. ఏమయితేనేమి యుక్తవయస్కురాలైంది గనుక యిక యింట్లో ఉంచుకోడం ఉచితంగాదని పేరిశాస్త్రిగారు నిశ్చయించుకొని వియ్యంకుడికి ఒకఉత్తరం వ్రాశారు. దానికి జబాబు రాకపోతే మళ్లీ వ్రాశారు. ఇక ఉపేక్షకూడదని సుబ్బయ్యదీక్షితులుగారు కొమారుడికి ఉత్తరం వ్రాశారు.

౪

ఆఉత్తరం చూచిందిమొదలు శేషగిరి "నాన్నకు ఏమి సమాధానం వ్రాస్తా"మని పెద్దయోచనలోపడ్డాడు. ఏడాదిక్రిందటనే ఒకమాఱు కామేశ్వరిని చూచాడు శేషగిరి. అతను వెళ్లేప్పటికి కామేశ్వరి తల్లితోబాటు అంట్లు తోముతూ పెనిమిటి వచ్చాడనికంగారుతో అవతలికి వెళ్లింది. ఆవెళ్లుతూనే ఒకమాటు తలెత్తి పెనిమిటివంక కామేశ్వరికూడా చూచింది. ఆసమయంలో ఎగిడీదిగిడీగా కట్టుకున్న చీరా, మోచేతులంటా తొడుక్కున్న చారల రవికా, అరవికకున్న పెద్దమెడపట్టీ, ఆ పట్టికి వ్యత్యస్తంగా పెట్టుకున్న పిన్నూ, మెడలో జిగిలేని పుదుచ్చేరినానూ, చేతులకు పొన్నులవంటి మురుగులూ, ఆమురుగులకు ముందు గుత్తంగా తొడిగించుకున్న నాలుగైదు పట్టుగాజులూ, చెవులకు పెద్దపెద్దకమ్మలూ, చెంపసరాలూ, నడిమిపాపటతీసి గట్టిగా జడల్లుకొని చుట్టుకొన్న బిళ్లచుట్టా, దానికి యెగువగా ఒకనాగరం

రేగినజుట్టు చక్క చేసుకోకపోవడంచేత దుబ్బువలె లేచిన జుట్టూ, ఈవిధముగా ఉన్న భార్యను శేషగిరి బాగాచూచాడు. ఆమెనైఖరి అతని కేమాత్రం ఆకర్షకంగా లేదు. అప్రయత్నంగా అతని మనస్సులో భార్యయెడ ఒకవిధమైన అసంతుష్టి గలిగింది. తన బాల్యవివాహం తలచి మనస్సులో కొంచెము సేపు వేదన పడ్డాడు. కాని ఆవేదన యెవరికీ తెలియబడకుండానే తిన్నగా యింటికి వచ్చేశాడు. కాని ఆవైముఖ్యం మాత్రం నానాటికి ననలు కొమ్మలు వేసుకొని వృద్ధిపొందుతూనే ఉన్నది. చెన్నపురి వచ్చినతరువాత నవనవాకారముతో నవీనశృంగారములతో చెక్కిళ్లపై అరుణదీప్తి, పెదవులపై చిరునగవుముదొంతులూ, లోలలోచనములలో స్త్రీడానమ్రతలూ తొలకరింప కదిల్చినప్పుడెల్లా కాంతులు చిమ్మేచేతిబంగారుగాజుల తళతళలతో మెదలినప్పుడెల్లా మిలమిలలాడే చెవి లోలాకులచెంగలింపులతో పృష్ఠభాగానికంతకూ శోభదెచ్చే నిడుపైన వాలుజడతో కంటికద్దములూ, కాళ్లకు స్లిప్పర్లూ, జిలుగైన చీరా, చిన్నచేతుల రవికా మొదలైన నవనాగరికాలంకారములతో తెలుగూ యింగ్లీషు భాషలతో అనర్గళంగా మాట్లాడుకుంటూ సౌందర్యదేవతలవలె సరస్వతీ అవతారములవలె కానుపించే ఆంధ్ర బాలికారత్నములను చాలమందిని చూచాడు. చూచినకొద్దీ అతనిమనస్సులో క్రమాభివృద్ధి చెందుతున్న స్వభార్యయందలి వైముఖ్యాంకురం బాగా వృద్ధిపొంది వేళ్లుతన్ని పెళ్లగింపరాని మహావృక్షంగా తయారైంది. కాబట్టి ఆతడు ఉత్తరానికి జబాబు వ్రాయగూడ దనుకున్నాడు. ఇట్లా అనుకుంటూ ఉండగా రెండుమూడురోజులు గడిచిపోయినాయి తండ్రి వద్దనుండి జబాబువ్రాసినావుకావేమి? ఆ రోజుకు నీకు రావడానికి వీలవుతుందా కాదా, అవతల వాళ్లు యత్నం చేసుకోవలసి ఉంటుందని మరల ఉత్తరం వచ్చింది.

౫

ఈమాటు సమాధాన మివ్వకతప్పదు, కాని ఏమిస్తానునుకున్నమాట తలుచుకుంటే శేషగిరి గుండె గుభేలు మన్నది. ఏడో యేట తనకు పెండ్లికావడ మనేది అతనికొక అవమానంగా ఉండడంచేత మిత్రులతో యీవిషయం యోచించడానికి ఆతనిచిత్త మంగీకరించలేదు. కాబట్టి ఒంటరిగానే యోచిస్తున్నాడు. అందునిమిత్తం ఆటపాటలూ సాయంకాలపుషికారులూ మానుకున్నాడు. తనగదిలో ఒంటరిగా కూర్చున్నాడు. 'ఏడాదిపిల్లకూ ఏడేండ్లపిల్లవాడికీ చేసిన వివాహం శాస్త్రీయ మెట్లా అవుతుంది? తలిదండ్రులు చేసిన యీ అత్యాచారపు వివాహంలో నాబాధ్యతేమున్నది? నే నెందుకు దీనిని అతిక్రమించగూడదు. పసితనంలో అనాలోచితంగా చేయబడ్డ యీవివాహానికి బద్ధుడనై ప్రపంచమెరుగని ఆమోటుమనిసితో నాజీవితమేల దుఃఖభాజనం చేసుకోవాలె? దీన్ని అతిక్రమిస్తే నాకెందుకు పాపంవస్తుంది? ఏమీ యెరుగని పసిపిల్లలమైన మమ్ము కూర్చోబెట్టి వీరి నీఅక్రమపుపెండ్లితంతు జరుపమన్నదెవరు? ఎవరి బాధ్యతతో వారిట్లా చేశారు? మైనరుఆస్తిని అమ్మడానికీ, అన్యాక్రాంతం చేయడానికీ లా వొప్పుకోదు. వారిమీద ఒకబుణం మోపడానికైనా గార్డియన్‌కు హక్కులేదు. అట్టిచో మైనరుయొక్క వివాహపుహక్కు మాత్రం అట్టిది గాదా? దానిని జాగ్రత్తగా సంరక్షించి ఒప్పగించడం సంరక్షకుల బాధ్యతగాని ఇట్టి దుర్వినియోగం న్యాయమా? సరే పోనీ యేదో వాడావిడితో చేశారే అనుకో కామేశ్వరికి, చదువెందుకు చెప్పగూడదు? నాగరిక మెందుకు నేర్పగూడదు? ఏదోవిధంగా ముడివేశాము గదా. ఇక నెక్కడికి పోతాడని ధిలాసా కాబోలు. ఈధిలాసా వదిలించడ మెంతసేపుకాని, పాపం ఆ కామేశ్వరిని తలుచుకుంటేమాత్రం కొంత జాలివేస్తున్నది. నేనంటే మగవాణ్ణి గనుక ఎట్లాగో తెగించి పెండ్లి చేసుకుంటాను కాని, అభం శుభం యెరుగని ఆ అమాయకురాలి గతి యేమికావాలె? డైవోర్సు చట్టం అమల్లో ఉన్నా ఆచాందసులు పిల్లకు పునర్వివాహం చేస్తారా? ముమ్మాటికీ చేయరు. చేయకపోతే ఆ బాలిక ఉసురు నాకు కొట్టుతుందేమోనండా. ఎట్లా నాకెందుకు కొట్టుతుంది? నేనేమెరుగుదును? అతాళిబొట్టు బొందైనా నేను కట్టానో నాకు చేతకాకపోతే ఆపురోహితుడే కట్టాడో నాకు జ్ఞాపకం లేదు. ఈ

ముశివేసిన దోషమైనా యెఱుగని నాకు ఆపిల్ల ఉసురు యెందుకు కొట్టుకుంది? ఇహజీవితంలో అనుకూలదాంపత్యంకంటె స్వర్గ మేమున్నది? అట్టి ఐహికపరమార్థం పాడుచేసుకొని నాజీవితం దుఃఖభాజనం చేసుకోనా? టట్-వల్లపడదు. కాని మాతండ్రి కేమని సమాధానం? నేనిప్పుడాపిల్లవద్దని వ్రాస్తే మానాన్న యెంత నొచ్చుకుంటాడు? నామాటతో సేశాడు, నాపరువు పోగొట్టాడని యెంత కటకట పడ్తాడోగదా, అయ్యో! స్వార్థంకోసం పూజ్యులైన మాతల్లిదండ్రుల ధిక్కరించనా? అయ్యో! నాబ్రతుకు యెటువంటి సంకటస్థితిలో పడ్డది? నాన్నా, నాకిటువంటి పెండ్లి చేసిన వాడవు నా కీచదు వెందుకు చెప్పించావు? ఈవిధమైన యోచనలు మనస్సులో తగిలినకొద్దీ శేషగిరికి కండ్లనిండా నీళ్లువచ్చినాయి. అనుకూలవతియగు భార్యలేక అల్లాడుతూ బ్రతికి ఉండడంకంటే యీజీవితపుటోడను యీలోకసాగరంనుండి తొలగిస్తే బాగుంటుందేమో అనుకున్నాడు. కాని తాను సుబ్బయ్యదీక్షితులు బుచ్చమ్మగార్ల యేకపుత్రుడు. వాళ్లు తనమీదనే ప్రాణాలు పెట్టుకొని తమ సర్వస్వం విక్రయించి తనకు చదువుచెప్పిస్తూ తానేదో గొప్ప ఉద్యోగంచేస్తే చూడాలని కొండంత ఆశతో యెదురుచూస్తున్నారు. ఇంతకోరికతో ఉన్న తల్లిదండ్రులను యీవార్ధక్యంలో నిండుదుఃఖలో ముంచిపోవడం న్యాయమా? అన్యాయం అన్యాయం, అని అతని అంతర్వాణి ఘోషించింది. శేషగిరి తనహృదయవీణలోని ప్రతితంతువునూ మ్రోగించి చూచాడు కాని యే రెండింటికీ పొంతన కుదరలేదు. తానిప్పుడు తల్లిదండ్రుల మనస్సు నొవ్వకుండా ఉండడానికి కామేశ్వరిని తెచ్చుకొనెనా తన ఆదర్శం ప్రకారం కుటుంబసౌఖ్యానికి తిలోదకం. లేదని ఆమెను వదలిపెట్టెనా ఉభయుల తల్లిదండ్రులకూ మనఃక్లేశం, ఆపిల్లకు శాశ్వతంగా దుఃఖం. ఈరెండూ నాకేలనని తాను గతించెనా కనిపెంచిన తల్లిదండ్రులకు దరిలేని శోకం. సరే అదిగాదని కామేశ్వరినీ తెచ్చుకొని తాను కోరిన భార్యనింకదాన్ని గూడా చేసుకుంటే ఒకకవరలో రెండుకత్తు లిముడవు. ఇంతకంటే అగచాట్లమారి బ్రతుకు యింకోటి లేదు. అదీ గాదని ఆవిడ నక్కడ అనాఘ్రాతకుసుమంగానే ఉం... తానిక్కడ అట్లాగే ఉంటేనో; జన్మమెందుకొచ్చిందో... యౌవనం యెందుకు ప్రసాదింపబడ్డదో, స్త్రీపురు... లెందుకు సృష్టింపబడ్డారో, జగత్తులో శృంగారమెం... కో, సౌందర్య మెందుకో, చదు వెందుకో సంపా... యెందుకో, అన్నీ వ్యర్థమేగదా భార్యలేకపోతే. ... విధంగా అంతులేని యోచనలతో తుకతుక ఉడికి... తున్నది శేషగిరి హృదయం. కాని ఒకటీ తేల్చుకో... వ్యథపడుతున్నాడు. ఆరాత్రి భోజనం మానుకున్నా... సరిగదా కూరుకన్నమాట అసలే యెఱుగడు.

౬

తెల్లవారింది మనసు మనస్సులో లేకనే హోటల... వెళ్లి నాలుగు మెతుకులు సంజివచ్చి పొతాలెక్కువ... ఉన్నాయనో పరీక్షల సమయమనో సెలవులు ... వనో వ్రాసి పారేద్దామా, ఈమాటు ఉపద్రవం త... తుం దనుకుంటూ కాలేజికి వెళ్లాడు.

అక్కడ ఉండగానే శేషగిరికి తండ్రివద్దను... టెలిగ్రామ్ వచ్చింది. "నీవు రెండు ఉత్తరములు వ్రా... నా జబా బీయలేదు. ఏమిటి నీ ఉద్దేశం? నీదగ్గరను... రేపు ఉత్తరం రాకపోతే బయలుదేరి వస్తున్నా. మామగారు తొందరపెట్టుతున్నారు" అని అందు... వుంది. ఆతంతివార్త చూచుకొనేటప్పటికి తల తిరిగి... క్రుంగిపోయినాడు. ఈ అగ్నిపరీక్షలో యెట్లా ... తానురా బాబూ అనుకున్నాడు. ఏమైనా సరే ... ఉపేక్ష కూడదు. ఎదుటికి వస్తే మరీ మొగమో... మరీ యిబ్బందీ కాబట్టి యేదో ఒకటి తేల్చి యీపు... టపాలో పారేయడం కర్తవ్యం అనుకున్నాడు, క... ఆఉత్తరం వ్రాయడానికి కొంచెపు అవకాశం చాల... కాబట్టి ఆపూటకు ప్రిన్సిపాల్ దగ్గిర సెలవు తీసుకొ... తనరూమ్ కు వచ్చాడు. కలం కాగితం చేబట్టుకుని కూ... న్నాడు. కలం విదిలిస్తే అందులో సిరా లేదు, సరే... సిరాబుడ్డీ తెచ్చి సిరా పోసుకోబోతే చెయ్యి వణికి సి... చేతిమీదా ... మీదా పడ్డది. ఆ చొక్కా వి... అవతల పారేసి చెయ్యి గట్టిగా రుద్ది కడుక్కొని ...

త్తరం వ్రాయడానికి కూర్చున్నాడు. కాని వ్రాయబోతే గుండె పటటలా కొట్టుకుంది. చేయి వణికి కాగితం కిందకు జారింది. ఆకాగితం మళ్లీ చేతికి దీసుకొని వ్రాయబోతే అదేమో చేయి చచ్చుకొని పోయినట్లయి పట్టుత్వం దప్పి వ్రాసిన అక్షరాలు అలుక్కుపోయినాయి, కాకితం చెడిపోయింది. ఛీ అని దాన్ని క్రింద పారేసి మరో లెటరు పేపరు అందుకున్నాడు. ఒకదానివెనుక ఒకటిగా యీ అవకతవకలు జరిగిన కొద్దీ "నేనేలయింత పిరికిపందనై పోతున్నాను? ఇందులో నా అక్రమం యేమున్నది? ఒకపసివాని భవిష్యం పాడుచేసినవారిని పూజ్యులైతే మాత్రం యెదిరించడానికి యేల భయపడాలి? అనుకూలవతియగు కన్యను చూచుకొని పెండ్లాడడం ప్రతివానికీ న్యాయమైన హక్కు. అట్టి నాహక్కును తాము సంక్రమింపజేసుకొని దుర్వినియోగం జేసిన తల్లిదండ్రులనూ సంఘాన్నీ ధిక్కరించడం న్యాయమే గాని యిందులో అక్రమం యేమున్నది? అని ఈవిధంగా తల్లిదండ్రుల అన్యాయం తలంచగానే శేషగిరి హృదయంలో పౌరుషం ఉద్దీపించింది. రక్తం ఉడుకెక్కింది. కోపం కొండంత బలంగదా! ఎప్పుడైతే కోపం రేకెత్తిందో అప్పుడే శేషగిరికి మనస్సులో గలిగిన జంకూ చేతుల్లో గలిగిన దౌర్బల్యమూ ఒక్కమారు హుష్‌న యెగిరిపోయినాయి. కేవలం మషీరసమును స్రవించే ఆఫూటకలం క్షణంలో తీక్ష్ణతజెంది యోధుడిచేతి ఆయుధంలాగా అయిపోయింది. ఆవుద్వేగంతో పరపరా ఒక పెద్ద ఉత్తరం వ్రాసి చప్పునవెళ్లి పోష్టులో పారేసి గదికి చేరాడు.

౭

శేషగిరి వ్రాసిన ఉత్తరం సకాలంలో సుబ్బయ్యా దీక్షితులుగారికి చేరింది. నేను బయలుదేరి వస్తున్నానని ఒక్కముక్కతో రావలసిన కొమారుని ఉత్తరం భాగమైన కవరుతో రావడంచేత దీక్షితులుగారికి మనస్సులో యెందుకో భారం అనిపించింది ఆత్రంతో విప్పగాని మే దేవ్! నీకుమారుడి దగ్గిరనుంచీ ఉత్తరం వచ్చింది. రమ్మని కేకేసి భార్యను పిలిచి ఆమెవద్ద యిట్లా చదవడం ప్రారంభించాడు.

"బ్రహ్మశ్రీ వేదమూర్తులైన చావలి సుబ్బయ్యా దీక్షితులు నాన్నగారికి, తమకుమారుడు శేషగిరి నమస్కరించి వ్రాయునది. మీరువ్రాసిన రెండుఉత్తరములును టెలిగ్రామును చేరినవి. కాని మీరునాకు అక్రమముగా చేసిన వివాహమునకు బద్ధుడను కావలయునా? వలదా? యను నాలోచనలో నుండుటచే మీకు వెంటనే ఉత్తరము వ్రాయుట కాలస్యమైనది. క్షమింప గోరెదను. నాన్నా! కామేశ్వరి నాకు వివాహము చేయబడినదని మీరుచెప్పుటే గాని నాకు గుర్తు లేదు. జ్ఞప్తియందుంచుకొనజాలని యతిబాల్యమున నన్యక్తులును, క్రీడాసక్తులును గు నిరువురు బాలబాలికలకు చేయబడిన వివాహము శాస్త్రీయ మెట్లగును? అశాస్త్రీయమగు నీవివాహమునకు యుక్తవయస్సు వచ్చిన తరువాత వధూవరులేల బద్ధులు కావలెను? వివాహము ప్రతిస్త్రీపురుషునకును జన్మహక్కు. అట్టి వైవాహికపు హక్కు తల్లిదండ్రులు దుర్వినియోగముచేసినచో దానికి వధూవరులు బాధ్యులా? సుఖమును చెఱుపుకొనుమనియు జీవితసౌఖ్యమును భగ్నముచేసికొనుమనియు తలిదండ్రులు కట్టిపెట్టినయననుకూలయగు భార్యతో కలకాల మల్లాడుమనియు సత్తమోత్తమమైన మనహిందూమతమైనను శాసించుచున్నదా? విద్యాపరిపూర్తియగువఱకు బ్రాహ్మణునకు వివాహార్హత లేదుగదా. విద్యాభ్యసనకాలమంతయు పరమపవిత్రమైన బ్రహ్మచర్యమును ప్రతియధ్యేతయు ననుష్ఠించి తీరవలెనని హిందూమతము స్పష్టముగా విశదీకరింపుచున్నది గదా. విద్యాపరిపూర్తియైన వెనుకనే సమావర్తనము అనగా నేమి? గురునికడ వివాహమునకనుజ్ఞ గొనుటగదా. ఈవిధముగా బ్రహ్మచారియొక్క విధిని హిందూమతము శాసింపుచుండ అక్షరాభ్యాసమే చేయబడని పిల్లలకు హిందూమతముపేర వివాహము జరుపుట హిందూమతము నుల్లంఘించుటయని వేఱే వక్కాణింపబనిలేదు. మన మహర్షుల వివాహవృత్తాంతములు వివాహముయొక్క కాలమును చక్కగా ప్రతిపాదించుచున్నవి. విచారించి చూడుము. వారిలోనొక్కరును అధ్యయనము పూర్తిగాక పెండ్లియాడలేదు. కాన మీరు మత్ప్రియత్వము

చేతనే మతమును ధిక్కరించితిరి. బిడ్డలయందలి వాత్సల్యముచేతనే వారి భవిష్యమును పాడుచేసితిరి. విచారించి చూచినచో దీని తాత్పర్య మేమనగా మతప్రియత్వము దురభిమానముగాను, బిడ్డలయందలి వాత్సల్యము సర్వాధికారముగాను పరిణమించినది. ఈఅతివ్యాప్తి దోషముచే ఉద్దేశము మంచిది ఆచరణ చెడ్డదియు నైనది. పరంపరాగతాచారముచేత దీనిని మీరు గమనించి యుండరు. అయితే సదుద్దేశముతో మీరుచేసిన యపకారమును సహించుట మీకుమారుడనైన నావిధియే కావచ్చును కాని ఆకామేశ్వరివిషయ మించుక విచారించి చూడుడు. ఆబాలికకు విద్యాసంస్కారము లేదు. నాగరికతయును లేదు. అతిశాంరదసమునకును మౌఢ్యమునకును నాలవాలమైన కుటుంబములో పసినాటె డ్లు పెరిగి వచ్చిన యామె నాయభిప్రాయముల నామోదించి నాకోరిన విద్యార్జనము నామోదించునని నాకు విశ్వాసము లేదు. న్యాయముగా ఆలుమగ లేకశరీరులు కాన నాశరీరములో సగభాగము కేవలము మొద్దువారి నిరుపయోగముగా నుంచుటకు నామన స్సంగీకరించుటలేదు. సర్వాంగములు సమానమైన వికాసములో నున్నప్పుడే శరీరికి నిజమైన ఆరోగ్యము, ఉల్లాసము, శోభ కాని యిట్టి దేవియు నాకు కామేశ్వరివల్ల సమకూరునట్లు గన్పించుటలేదు. కాన నేనామెను భార్యగా గైకొనజాలను. ఇక ఒక్క సంవత్సరమునకు నావిద్య పూర్తి యగును. హిందూమతవిధిప్రకారము మప్పు డనురూపగుణాఢ్యయగు కన్యను పరిణయ మాడెదను. ఇది నా దృఢ నిశ్చయము.

అయితే యీనాప్రవర్తనమువలన కామేశ్వరికిని, ఆమెతల్లిదండ్రులకును శాశ్వతదుఃఖమును, మీకు మనఃక్లేశమును గలిగించినవాడ నగుదునని నాకు దెలియును. క్షీరము పాలుత్రాగెడి పసిబిడ్డయగు కామేశ్వరిపై మోపబడిన యీవివాహబాధ్యత అక్రమమైనది. నిజమున కామె అవివాహితగా నెన్నదగినది. కాన ఆమెకిప్పుడు తగినవానిని జూచి పునర్వివాహము చేయుట ధర్మముకాదా? నా ఆర్జనలో కొంతభాగ మామెకు యావజ్జీవపర్యంతరు మిచ్చుటకు సంసిద్ధుడను.

ప్రపంచములో యేదేశీయులును నిట్టి శిశుకల్యాణములు జరుపరు. తమబిడ్డల జీవితమునుపాడుచేయరు. ఆచార దాసులు హైందవులగుతల్లిదండ్రులకే యిది చెల్లిన. ఇది పాశ్చాత్యనాగరికతాసంసర్గదోషమని మీరూహించవచ్చును. కాని యిది హిందూమతమునకే విరుద్ధమముందే విన్నవించితినిగదా. కాన యుత్తమమైన హిందూమతాభిమానినగు నేను కేవల మాచారోన్మాదము చేయబడిన యీవివాహము నుల్లంఘించుట ధర్మేతరము గాదని పూర్ణముగా విశ్వసించుచున్నాను. కాన న న్నొప్పించుటకై యనవసరముగా తంటాలు పడవద్దు. శిర్చులు దండుగ చేసికొని యిక్కడకు రావద్దు. లాభము లేదు నే నిప్పు డీవివాహధర్మము నల్లంఘించుట యన్యాయముగా నాదైన దుర్వినియోగము చేయబడిన హక్కును రాబట్టుకొనుటే గాని మతేమియుగాదు.

తండ్రీ!

చ. “కులజయు నిర్మలాంగి యను
　　కూలయు నయ్యయి విద్యలందు గా
శలమతియుఁ సుశీల గుణ
　　సన్నుతురాలును నైనయట్టి కో
మలి లభియించినంగద స
　　మంజసమౌను గృహస్థధర్మ మ
ట్లలవడకుండెనే నిఁక గృ
　　హస్థునిపాటులు చెప్పశక్యమే.”

ప్రియకుమారుడు,
శేషగిరి.

అని యీరీతిగా ఉన్న కొడుకు ఉత్తరం చూచి తల్లిదండ్రులు నిర్వెఱపోయినారు. వినయవిధేయతలు గలవాడున్నూ, విద్యాధికుడున్నూ అయిన కుమారుడు తాము చేసినపనిని యిట్లా ధిక్కరిస్తాడనీ తమచేతిలో పుల్లతోనే తమకండ్లు పొడుస్తాడనీ, వారెప్పుడూ అనుకోలేదు శేషగిరి సాహసంచూస్తే సుబ్బ య్యదీక్షితులకు చాలా కోపం వచ్చింది. వెధవమాలందువు చెప్పించిన దోషం యిది అనుకున్నాడు. కాని పాశ్చాత్య నాగరికతాఘోరణి లేకుండా హిందూధర్మానుసార

గానే శేషగిరి వాదించినవిధం కోపంలోనే కొంత పరస తను తోపింపజేసింది దీక్షితులుకు. అంత పసివానికి వివాహం చేయడానికి తనకు హక్కు లేదనుకున్నాడు. కాని తండ్రినిగదా, అష్టకష్టాలు పడి విద్యాబుద్ధులు చెప్పించినవాడినిగదా తప్పేఅనుకో నామాట కాస్త యెందుకు పాటించగూడదూ అనే శేషగిరిమీద ఆయనకొచ్చిన కోపం కాని ఏమి కోప మొచ్చినా యేమిచేస్తారు? శేషగిరిని యిక ఒప్పించడం పట్టిదీ అని వారిద్దరికీ బాగా దృఢపడిపోయింది. అయితే ఆపిల్లగతేమిటి? తానైతే యింకోదాన్ని పెండ్లాడుతాడనుకో ఆపిల్ల యేం జేస్తుంది? మతం మంటగలిసిపోతుందని యేడాది పిల్లకు పెండ్లి చేసిన ఆచాందసుడు పేరయ్యశాస్త్రి పిల్లకు మళ్లీ పెండ్లి జేస్తాడా? చేయడు. అయితే ఆపిల్ల ఊసూరుమనిపోదూ? ఏమి చేద్దామంటే యేమి చేద్దామని యిద్దరూ తలపట్లు పట్టుకున్నారు. వాడిదగ్గరికి పోయి కడుపూ గడ్డం పట్టుకొని బతిమలాడదామా అనుకున్నారు. లాభం లేదనితమరే అక్షతలు వేసుకున్నారు. దేశకాలపాత్రములు గుర్తించకుండా పెండ్లి చేయడం పొరబాటనుకున్నారు అయితే యిప్పుడు చేయవలసినపనేమిటి? వాళ్లక్కడ పనిపాటలన్నీ చేసుకొని గోడలకు సున్నమూ ద్వారములకు తోరణాలూ కట్టుకొని మనకోసం యెదురుచూస్తుంటారే! అయ్యో ఈ వర్తమానం వారికెట్లా తెలియజేస్తాము? తెలుపక చేసేదేమిటి. వాళ్లు మనలను నమ్మి ఉంటారు గదా. ఈ విధంగా ఆరోజల్లా యోచించి యోచించి శేషగిరి ఉత్తరం వారికి పంపివేద్దామని నిశ్చయించి ఒకమనిషి చేత పంపించారు.

౭

వియ్యాలవారు వస్తారనుకునే వేళకు ఉత్తరం చేరింది. పేరయ్యశాస్త్రి ఆఉత్తరం చూచుకొని కొయ్యై పోయినాడు. కలకల్లాడుతూ శుభం కోరుతూ ఉండే కొంప క్షణంలో ఆలగోడు బాలగోడైపోయింది. తల్లీదండ్రీ, వచ్చినచుట్టాలూ, అందరూ కామేశ్వరిని ముందుపెట్టుకొని యేడవడం సాగించారు. విన్నవారూ కన్నవారూ శేషగిరిని చెడదిట్టారు. దేశకాలాలు గుర్తించకుండా యేడాదిపిల్లకు పెండ్లి చేసిన పాపాత్ముడను తాననీ తన పాపానికి ప్రాయశ్చిత్తం లేదనీ పేరిశాస్త్రి పెద్దగా యేడ్చాడు. తాను చేసిన పాపానికి కామేశ్వరిని గంటిచేయడం హత్యాతుల్యమని ఆయనకు తోచింది. కాబట్టి ఆదుఃఖంలో మొఖాన విభూతి రేఖలూ ధోవతికి పింజెలూ తీర్చుండలో కుశలుడైన వాడూ, బ్రాహ్మణార్థాలకు వెనుదీయనివాడూ, శుభాశుభకర్మలు నిరాఘాటంగా జరుపగలవాడూ అయిన ఒక శ్రోత్రియ బ్రహ్మచారిని తీసుకవచ్చి వాడిమొఖాన గొట్టినట్టు కామేశ్వరి కిచ్చి పెండ్లిచేద్దామా అనుకొన్నాడు. కాని వేదవేదాంగపారంగతులూ, అగ్నిష్టోమాది నానావిధాధ్వరకర్తలూ, పరమశ్రోత్రియులూనై ఒకేవిధంగా కీర్తిగన్న తనవంశానికి నేటి కళంకం కలిగించడానికి పేరిశాస్త్రిమనస్సొప్పలేదు. పాపం, బాల్యవివాహ పాపఫలమునకు గురియై కామేశ్వరి జీవితమట్లా నిరర్థకమై పోయింది.



చేదస్తపు బ్రాహ్మణుడు

కొలచిన బెనర్జీ గారు

అనంగా అనంగా ఒకఊళ్లో ఒక బ్రాహ్మణు డున్నాడు. ఆయన యింటి ప్రక్కనే ఒక ోమటికూడ ఉన్నాడు. ఆ కోమటి లక్షాధి ారి. ఆ కోమటి ఎన్నిరోజులనుండో ఊరికి ెళ్లవలసిన పనుండియు, దారితోడు లేకపోవు చేతనూ, డబ్బుతీసికొని వెళ్లవలసిన పనియగుట ేతను, స్వతః పిరికివాడగుట చేతనూ భయ ముతో నూరకుండెను. బ్రాహ్మణుడు ఒకనా క్కడికో ప్రయాణమై వెళ్తున్నాడు. "ఎక్క కయ్యా వెళ్తున్నావు" అని కోమటి అడి డు. ఫలాన ఊరుపోతున్నా నని బ్రాహ్మ ుడు చెప్పేడు. "నేనూ అవూరే వెళ్లాలి, దారి ోడులేక ఊరకున్నాను. డబ్బుతీసుకవస్తాన"ని ప్పి యింటికి వెళ్లి వెంటనే ప్రయాణమై ాహ్మణ్ణి కలుసుకున్నాడు. ఇద్దరూ నడచీ డచీ సూర్యుడస్తమించేవేళకు ఒక ఊరి ుట చెరువుకట్టవద్దకు చేరేరు. ప్రొద్దుకూకు న్నదని కోమటి ప్రాణం పిచపిచ లాడుచు

న్నది. బ్రాహ్మణుడు చెర్లో దిగి సంధ్యావం ముచేసికొని చెరువు తూమువద్ద కూర్చున్నా "తొందరగా పోదాం రావయ్యా" అన్నా కోమటి. "మాఅమ్మ ఎక్కడ ప్రొద్దుకుం అక్కడ పండుకోమని చెప్పింది. నేను రా న్నాడు బ్రాహ్మణుడు. కోమటిచాల బ్రతిమ లేదు. పెంకెపట్టుపట్టి వెళ్లక తూములో పెట్టుకొని బిడాయించుకొని పండుకున్నా కోమటి ఊళ్లోకి వెళ్లుదామనుకొంటే ఒక్కడు పోలేడు. ఉందామంటే దగ్గర డబ్బుంది. ఏమి తోచక కొంచెము దూరంలో ఒక చెట్టుం అక్కడికి వెళ్లి కూర్చున్నాడు. ఒకరాత్రివేళ దొంగలొచ్చారు. బ్రాహ్మణుడు తూముల తలకాయపెట్టుకొని పండుకోటంనుంచి దొంగ కొక మొద్దల్లే కనపడ్డాడు. కాలితో బ్రాహ్మ అటూఇటూ కదిలించి "మొద్దురా ఇది" అ కుంటూ వెళ్తున్నారు. కొంచెముదూరము వె నిచ్చి బ్రాహ్మణుడు లేచి కూర్చొని "స్వచ్ మైన బ్రాహ ...ద్దంఫారా! మొద్దంఫ రా!" అ ...కి మొద్దుకాదురా మ పేరా"అ ...చ్చి దగ్గరున్న మూ

విప్పి రెండుధోవతులచాపులుంతే తీసికొని వెళ్తు న్నారు. పదడుగులు పోనిచ్చి బ్రాహ్మణుడు "ఓదొంగల్లారా! ఓదొంగల్లారా! నా మాట వినండి. ఈచాపులు మీరు ఉంచుకుంటారా? విక్రయించుకుంటారా? విక్రయించుకొనే పక్షా నికి నావిభూతిసంచిలో రెండు వరాలున్నవి. నేనే కొనుక్కుంచ్చాన"న్నాడు. "నక్కని తొ క్కొచ్చామురా. వరాలు కూడా ఉన్నవి. ఈయనదగ్గర" అనుకుంటూ దొంగలు వచ్చి విభూతిసంచిలో ఉన్న రెండువరాలు తీసికొని విభూతి "ఉఫ్ఉఫ్" అని దులుపుకుంటూ పోతు న్నారు. ఆదులుపుకోటం చూచి బ్రాహ్మణుడు "ఏమర్రోయీ! నావరాలు తప్ప వనుకొంచు న్నారా తాలువనుకొంటున్నారా దులుపు కుంచున్నారు. మీకు నాణెం తెలియకపోతే పదిబారల దూరంలో చెట్టుక్రింద లక్షరూపా యలుగల కోమటి కూర్చున్నాడు. చూపించు కోండి" అన్నాడు. దొంగలు చెట్టుక్రిందకు వెళ్లి కోమటిని నాలుగుదెబ్బలేసి డబ్బుతీసికొని "ఈవాళ లేచినవేళ మంచి"దనుకొంటువెళ్లేరు. "ఈచాదస్తపుబ్రాహ్మణితో రాబట్టి నాకర్మం కాలింద"నుకొంటూ అఘోరిస్తూ కోమటి ఇంటికి వెళ్లేడు.

కథ కంచికి వెళ్లింది. నేనింటికి వచ్చేను.

పులగం, నేం కథ

అనగా అనగా ఓపల్లెట ...డూ, కొస్త భూమీపుట్రానూ, ఓ ఎనుమూ ఎద్దూ నూ వుండేవి. అదేమోగానీ! కాపువాడికీ వాని పెళ్లానికీ పులగం, నేయి అంటే పంచప్రాణా లూ లేచొస్తూండేవి. అసలు వాటిపే రెత్తేటప్ప టికే వాళ్లిద్దరికీ నోట్లో నీళ్లూరుతుండేవి. అందు



"ముద్దుకు పెళ్లానికి పులగమనీ
పెళ్లాం మొగునికి నెయ్యనీ పేర్లు పెట్టుకొని"

వల్లా కాపాడు ముద్దుకి పెళ్లాన్ని 'పులగ' మనీ, పెళ్లాం ప్రేమకు మొగుణ్ణి 'నేయ'నీ పిలుచుకునే వాళ్లు. మరీ వాళ్లింట్లోవున్న ఎద్దును 'చుట్టమ' నీ, గేదెను 'కట్టె'అనీ పిలుస్తూండేవాళ్లు.

ఓనాడు తెల్లారి కాపాడు ఎప్పటిమోస్తరే దున్నడానికని పొలాని కెళ్లేడు. ఇంట్లో పెళ్లాం

చుట్టం కాపువాణ్ణి చూసేటందుకు వచ్చేడు. పొలం దున్నుతూన్న కాపాడు చూడకచూడక చాలాదినాలకు చూచిన చుట్టాన్ని చూచే వేళకు సంతోషం పట్టలేక పోయాడు. వాడి క్షేమసమాచార మంతా విచారించి ఆనక



"అన్నా, ఇంటికాడ పులగముంది పోదూ నే నానకవస్తా"

"అన్నా ఇంటికాడ పులగముంద పోదూ? నే నానక వస్తా" నన్నాడు. పాపం! చుట్టం రెండు దినాలుగా తిండీ తీర్థంలేక నడిచేటప్పటికి బలే ఆకలిగ ఉన్నాడు. కాపాడు ఇంట్లోపులగముంది పొ మ్మనగానే, చుట్టానికి పంచప్రాణాలూ లే చొచ్చినాయి. 'పోయి, బొజ్జనిండుగా పులగం తినేద్దా'మని వుసూరున ఇంటికి పరుగెత్తే డు. కాపాడిపెళ్లాం ఈ అపరూపపు చుట్టాన్ని చూచి నివ్వెరపడి వాడి బాగోగులంతా విచారించి, మళ్లీ "అన్నా! నేయి వచ్చేవరకు వుంటావా, లేక భోంచేస్తావా?" అంది. చుట్టం నేయి, పులగమంటే ఈదంపతుల మారుపేళ్లని తెలుసుకోలేక, 'కాపాడు ఇంట్లోపులగ ముందని చెప్పేడు, ఈవిడ పులగానికి వేసుకోను నేయి తెప్పించ యెవరినో పంపిందికానోసు, పులగానికి నేయివుంటేనేగాని బాగుండ'దని తలచి "అక్కయ్యా! నేయి వచ్చేవరకు నా కేమి తొందరలేదు. ఆనక నే భోంచేస్తా"నన్నాడు. కాపాడి పెళ్లాం 'తన మొగుడు వచ్చేదాక వేచి వుంటా నన్నాడుగదా? ఈచుట్టం ఎంతమంచి మని'షని సంతోషపడింది. కాస్త ప్రొద్దుకల్లా, కాపాడు మడక చేతపట్టుకొని, దున్నడానికి పట్టుకుపోయిన చుట్టాన్ని (వాళ్లు వాళ్లింటిఎద్దుకు పెట్టుకున్న మారుపేరు) తోలుకొని చక్కా ఇంటికి వచ్చేడు. భార్య అలసివచ్చిన భర్తను ఎదుర్కోడానికి బయిటి కొచ్చింది. కాపోడు పెళ్లాన్నిచూచి "ఒసే! చుట్టాన్ని తీసుకుపోయి దొడ్లో బాగాకట్టిపెట్టు" అన్నాడు. అందుకు భార్య "కాదండీ, చుట్టాన్నేమో కట్టేస్తాను గానీ, దొడ్లోవున్న కట్టె (వాళ్లు వాళ్లింటి గేదెకు పెట్టిన మారుపేరు) ఏదోలేదు. ఎక్కడ పోయిందో ఏమో" అంది. ఈఆలుమగలసంభాషణంతా వినేటప్పటికి పాపం! వారింటి కొచ్చివున్న చుట్టానికిపంచప్రాణాలూ ఒక్కేతూరి ఎగిరిపోయినట్లయింది. వీళ్లింటికివచ్చి వుండే చుట్టం తానేగదా, అందువల్ల వీళ్లిద్దరూ కలసి తన్ను



"ఓసీ చుట్టాన్ని దొడ్లో కట్టిపెట్టు"

దొడ్లో కట్టేసి కట్టెతో మోదుతారని తలచి, అక్కడ ఓక్షణమైనా నిలవకుండా ఒకే వురూకున పరుగెత్తేడు. కాపాడు నివ్వెరా పడి



"చుట్టం ఒకేవురూకున పరుగెత్తాడు"

"అయ్యో! అన్నా! ఎందుకట్లాపరుగెత్తుతావు! రా భోంచేసి పోదుగాని" అని వెనుక పరుగెత్తేడు.

—క్ర. వెం. జా.

భారతదేశమునకుఁగలదె దాస్యమోచనంబు

పంచాంగం, నివర్తి, కుమారశర్మ గారు

అనఁగరానివారు, వినరానివా రంట
రానివారుఁ, జూడరానివారుఁ
దలఁపరానివార లలరు భారతదేశ
మునకుఁ గలదె? దాస్యమోచనంబు.

జైనమత ప్రాచీన చరిత్ర

గుడిసేవ నాగమణిదేవి గారు

క్రీస్తుకు పూర్వము ఆరవశతాబ్దాంతమందు ఎన్నో క్రొత్త క్రొత్త ధర్మములు, సాంప్రదాయములు భారతవర్షమందు జన్మించెను. బుద్ధునికాలములో బ్రాహ్మణధర్మమునకు విరుద్ధములగు ౬౩ సంప్రదాయములు ప్రచారములో నున్నటుల బౌద్ధగ్రంథములవలన తెలియుచున్నది. జైనగ్రంథములబట్టి ఇంకను నెక్కువ సంప్రదాయము లున్నటుల దెలియుచున్నది. వీనియందు కొన్ని సంప్రదాయములు బుద్ధునికి పూర్వమునుండియు కూడ నుండవచ్చును. ఈ సంప్రదాయములలో మహావీరుని జైనధర్మముకూడ నున్నది. బుద్ధునివలె మహావీరుడును వేదములను, యజ్ఞములను, బ్రాహ్మణులయొక్క పవిత్రతను, శ్రేష్ఠతను ఖండించి తనధర్మమును ప్రచారము చేసెను. కాని బుద్ధునివలె మహావీరుడును భిక్షుకుల నియమములను, వారి జీవనక్రమమును బ్రాహ్మణధర్మము నుండియే గ్రహించెను. స్మృతులయందును, ధర్మశాస్త్రములయందును హిందువుల జీవితము బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాసము లను ఈనాలుగు ఆశ్రమములుగ విభజింపబడియున్నది. కౌటిల్యుని అర్థశాస్త్రమునను పరివ్రాజకుని కర్తవ్యములు చెప్పబడియున్నవి. ఇంద్రియములను అణచుట, సంసారవ్యవహారములను త్యజించుట, ధనము తనదగ్గర నుంచుకొనకుండుట, జనుల సాంగత్యము చేయకుండుట, భిక్షుఅడిగిభుజించుట, వనవాసము చేయుట, ఒకస్థానమందే ఎక్కువకాలముండకుండుట, బాహ్యాంతరంగిక పరిశుద్ధతగలిగియుండుట, జీవహింసచేయకుండుట, సత్యమును పలుకుట, ఎవరియెడ ఈర్ష్య వహింపకుండుట, అందరిపై దయగా నుండుట, క్షమించుట ఇవన్నియు సన్యాసియొక్క కర్తవ్యములై యున్నవి. జైనగ్రంథములందు కూడ భిక్షువులయొక్క ఈ కర్తవ్యములే వేలుపదములలో చెప్పబడియున్నవి. భిక్షువుల నియమములు, వారి జీవనక్రమము మహావీరుడు బ్రాహ్మణధర్మమునుండియే గ్రహించెనని ఇందువలన తెలియుచున్నది.

జైనమతముయొక్క ప్రాచీనత

చాలకాలమువరకు జనులు జైనధర్మము కేవలము బౌద్ధధర్మముయొక్క ఒకశాఖయని నమ్ముచుండెడివారు. జైనులుకూడ బౌద్ధులేయనియు, వారు బౌద్ధధర్మమును వదలి ఆధర్మముయొక్క మరియొకశాఖను నిర్మించుకొనిరనియు లేసన్, వేబర్, విలసన్ మొదలగు పాశ్చాత్య పండితు లభిప్రాయపడిరి. బౌద్ధజైనగ్రంథములందును వారిసిద్ధాంతములందును కొంత సమానత యుండుటచే జైనధర్మము బౌద్ధధర్మముయొక్క ఒకశాఖయే యని ఈవిద్వాంసులు తలచియుండవచ్చును. కాని జర్మనుదేశీయవిద్వాంసులగు డాక్టరు బూల్హర్, డాక్టరు జేకోబీ అనువారలు జైనగ్రంథములను సంపూర్ణముగ పరిశీలించి బౌద్ధబ్రాహ్మణధార్మికగ్రంథములతో వానిని విమర్శింపుచు పైవారిమతమును పూర్తిగా ఖండించిరి. జైన బౌద్ధమతములు రెండును ఏకకాలముననే పుట్టి కొన్నిశతాబ్దములవరకు సమానప్రచారమును గాంచెననియు, అందు బౌద్ధమతము భారతదేశమందు పూర్తిగా లోపించినదనియు, జైనమతముమాత్రము ఇప్పటికిని భారతవర్షమున కొన్నిభాగములందు వ్యాపకమయి యున్నదనియు విమర్శకులు నిరూపించియున్నారు. కొందరు విద్వాంసులు జైనమతము బౌద్ధమతముకంటెను పురాతనమైనదనియు చెప్పుచున్నారు.

౨౪ గురు జైనతీర్థంకరులు

సర్వసాధారణముగ మహావీరుడే జైనమతము యొక్క నిజమైన సంస్థాపకుడని లోకాభిప్రాయము. కాని జైనులు తమమతము అత్యంత ప్రాచీనమైనదని

చెప్పుచున్నారు. మహావీరునకు పూర్వము ౨౩గురు తీర్థంకరులు ఉండిరనియు, వారు అప్పుడప్పుడు పృథ్విపై నవతరించి జనులకు నిర్వాణప్రాప్తికై సత్యధర్మమును ప్రచారము చేసిరనియు వారు చెప్పుదురు. వీరిలో ప్రథమ తీర్థంకరుని పేరు ఋషభదేవుడు. ఋషభదేవుడెపుడు జన్మించెనో చెప్పుట కవకాశము లేదు. ఆయన కోట్లకొలది సంవత్సరములు జీవించియుండెనని జైనగ్రంథములు వాకొనుచున్నవి. కనుకనే ప్రాచీనతీర్థంకరుల విషయమై జైనగ్రంథములలో వ్రాసినమాటలు పూర్తిగ నమ్ముటకు వీలులేకున్నది. జైనగ్రంథములంబట్టి తరువాతి తీర్థంకరుల జీవితకాలము క్రమముగ తగ్గినటుల తెలియుచున్నది. ౨౩ వ తీర్థంకరుడైన పార్శ్వనాథుని జీవితకాలము ౧౦౦ సంవత్సరములు మాత్రమే అయియుండెను. పార్శ్వనాథుఁడు మహావీరునికి ౨౫౦ సంవత్సరములు పూర్వము నిర్వాణమును పొందినటుల చెప్పుదురు. మహావీరుడు ౨౪ వ అంతిమతీర్థంకరుఁడని తలఁచుచున్నారు.

౨౩ వ తీర్థంకరుఁడు పార్శ్వనాథుడు

పార్శ్వనాథుడు చరిత్రపురుషుడని డాక్టరు జేకోబీ మున్నగు విద్వాంసుల యభిప్రాయము. పార్శ్వనాథుడే జైనమతమునకు వాస్తవికసంస్థాపకుఁడని వీరు తలంచుచున్నారు. ఆయన మహావీరుని నిర్వాణమునకు ౨౫౦ సంవత్సరములు పూర్వముండినటుల చెప్పుదురు. గాన ఆయనకాలము క్రీ. పూ. ౮ వ శతాబ్దమని నిశ్చయింపబడినది. పార్శ్వనాథుని జీవిత వృత్తాంతములఁగూర్చియు, ఆయన ఉపదేశములఁగూర్చియు మనకు ఎక్కువ తెలియదు. భద్రబాహురచిత మగు జైనకల్పసూత్రమున ఒక అధ్యాయములో తీర్థంకరు లందరి జీవితములు వ్రాయబడియున్నవి. పార్శ్వనాథుని జీవితము గూడ అందు సంక్షిప్తముగ గలదు కాని చరిత్రదృష్టిలో ఈ గ్రంథమున వ్రాయబడిన సంగతులన్నియు విశ్వసనీయములు కావు. ఏమన తీర్థంకరు లందరి జీవితములు ఇందు దరుచు ఒక పద్ధతినే వ్రాయబడియున్నవి. ఇతర తీర్థంకరులవలె పార్శ్వనాథుడుకూడ క్షత్రియుఁడని ఈ గ్రంథమువలన తెలియుచున్నది. ఆయన కాశీరాజైన అశ్వసేనుని పుత్రుడు. ఆయన తల్లి పేరు వామ. ౩౦ సంవత్సరములవరకు సంసారసుఖభోగము లనుభవించి తుదకు తన రాజ్యమును వదలి సన్యాసమును స్వీకరించెను. ౮౪ దినములు ధ్యానమొనరించి పిదప ఆయన పూర్ణజ్ఞానమును పొందెను. అప్పటినుండి ఆయన దాదాపు ౭౦ సంవత్సరములు మహోన్నతమైన అర్హత (తీర్థంకర) పదవిలో నుండెను. తుదకు సమ్మేత పర్వత శిఖరమున నిర్వాణమును పొందెను. ఆపార్శ్వనాథుని ధార్మికసిద్ధాంతములు తరుచు తదనంతరతీర్థంకరుఁ డగు మహావీరుని సిద్ధాంతములే అయియున్నవి పార్శ్వనాథుడుతనశిష్యులకీ క్రింద వ్రాయబడిన నాలుగు నియమములు బోధించెనని చెప్పుదురు. (౧) జీవహింసచేయకుండుట. (౨) సత్యము పలుకుట, (౩) దొంగతనము చేయకుండుట, (౪) ధనము కూడ బెట్టకపోవుట. మహావీరుడు బ్రహ్మచర్యపాలనమను అయిదవ నియమముగూడ యేర్పరచెను. మఱియు పార్శ్వనాథుడు తనశిష్యులకు ఒక కట్టువస్త్రము, ఒక ఉత్తరీయము ధరించుటకు అనుమతి ఇచ్చియుండెను. కాని మహావీరుడు తనశిష్యులకు కేవలము దిగంబరులుగ నుండుటకు అనుజ్ఞ ఇచ్చియుండెను. బహుశః (జైనులలోని) శ్వేతాంబరులును "దిగంబరులును" జైనమత ప్రారంభమున క్రమముగ పార్శ్వనాథునికిని మహావీరునికిని అనుసరులైయుండురని తోచుచున్నది.

మహావీరుని జీవితము

మహావీరుని జీవిత వృత్తాంతము సంగ్రహముగ వ్రాయుట సులభము కాదు. జైనకల్పసూత్రమున మహావీరుని జీవితము అతిశయోక్తులతోడను, కల్పనలతోడను నిండియున్నది ఈగ్రంథము నిజముగ భద్రబాహువే రచించియున్నచో భద్రబాహువు క్రీ. పూ. ౩ వ శతాబ్దమునకు పూర్వపువాఁడగుచో నీగ్రంథమందలి మహావీరుని వృత్తాంతములు తప్పక చారిత్రకములని నమ్మవచ్చును. ఇదిగాక అనేక జైనగ్రంథములందు గూడ మహావీరుని భిన్నభిన్న వృత్తాంతములు పెక్కు తెలియుచున్నవి. బౌద్ధగ్రంథములవలనకూడ మహావీరుని వృత్తాంతములు కొన్ని తెలియుచున్నవి. ఈ అన్నిగ్రంథముల

ఆధారముపై మహావీరుని జీవితము సంగ్రహముగ దిగువ వ్రాయబడుచున్నది.

క్రీస్తుకు ౫౦౦ సంవత్సరములకు పూర్వము ప్రాచీన విదేహరాజవంశమునకు రాజధానియగు వైశాలీ నగరము భారతవర్షమున మహైశ్వర్యముతో తులదూగుచుండెను. ఈ నగరమున ఒకవిధముగ ప్రజాప్రాతినిధ్యముగల రాజ్యముండెను. ఈ ప్రజారాజ్యమును నడుపునది లిచ్ఛవులు. వీరినే రాజులనుచుండెడివారు. వైశాలికి సమీపముననే కుండగ్రామమను పట్టణముండెను. అక్కడ ధనాఢ్యుడును, కులీనక్షత్రియుడునగు సిద్ధార్థుడను పేరుగల ఒకరాజుండెను. ఆయన జ్ఞాతృకనామకక్షత్రియులలో ముఖ్యుడై యుండెను. వానిభార్యపేరు త్రిశల. ఆమె వైశాలిరాజైన చేటకుని సోదరి. మగధరాజైన బింబిసారుని కీచేటకుని కుమార్తెనిచ్చి వివాహము చేసిరి. ఈవిధముగ సిద్ధార్థునికి మగధరాజ్యకుటుంబముతో బంధుత్వము గలిగెను. సిద్ధార్థునికి ఒకకుమార్తెయు, ఇరువురు కుమారులును ఉండిరి. వీరిలో చిన్నవాని పేరు వర్ధమానుడు. ఆయనయే తరువాత మహావీరుడను పేరుచే ప్రసిద్ధిచెందెను. మహావీరుడు పుష్పోత్తరమను స్వర్గమునుండి అవతరించునపుడు ప్రథమమున ఋషభదత్తుడను బ్రాహ్మణుని పత్నియగు దేవానందగర్భమున ప్రవేశించెనని జైనకల్పసూత్రమున వ్రాయబడినది. ఈ బ్రాహ్మణ సతీపతు లిరువురును కుండగ్రామమందే ఉండెడివారు. కాని ఇంతకుమున్న ఏమహాపురుషుడును బ్రాహ్మణకులమున జన్మించక పోవుటచే ఇంద్రుడు దేవానంద గర్భము నుండి తొలగించి ఆమహాపురుషుని త్రిశలగర్భమున ఉంచెనట. ఈ కథను కేవలము శ్వేతాంబరులే నమ్ముచున్నారు. కాని దిగంబరులు నమ్ముటలేదు. దిగంబర శ్వేతాంబర జైనమతభేదములలో ఇదియు నొకటి.

వర్ధమానుడు జన్మించినపుడు సిద్ధార్థుడు గొప్ప ఉత్సవముచేసెను. పెద్దవాడైనపిమ్మట అన్నిశాస్త్రములు, కళలు బాగుగ నేర్పించిరి. యుక్తవయస్సురాగానే యశోద యను రాజకుమారి నాయన వివాహమాడెను. వర్ధమానున కీమెయందొక కుమార్తె జన్మించెను. తరువాత ఆమెను జమాలి యనువానికిచ్చి వివాహము చేసిరి. వర్ధమానుడు అర్హత్పదవి నధిష్ఠించి తనమతము ప్రచారము చేయునపుడు జమాలి తన మామకు శిష్యుడాయెను. అతనిమూలముననే జైనమతమున తొలుదొల్త అభిప్రాయభేదము వాటిల్లెను. వర్ధమానుడు తన తల్లిదండ్రులు గతించినపిమ్మట తన పెద్ద అన్నగారైన నందివర్ధనుని అనుజ్ఞతీసుకొని ముప్పదవయేట ఇల్లు విడిచి భిక్షువ్రతము గ్రహించెను. భిక్షుకసంప్రదాయము గ్రహించిన పిమ్మట వర్ధమానుడు కఠోరమైన తపస్సు ప్రారంభించెను. ౧౩ నెలలవఱకు కట్టువస్త్రమునుగూడ మార్చుకొనకయుండెను. అందుచే పెక్కుపురుగులుపట్టి వాని శరీరముపై ప్రాకసాగెను. అటుపిమ్మట ఆయన అన్నివస్త్రములను పారవేసి దిగంబరిగా దిరుగుచుండెను. నిరంతరధ్యానముచేతను, పవిత్రజీవనముచేతను, అన్నపానముల కఠిననియమముల చేతను, ఆయన తన ఇంద్రియములను పూర్తిగ నిగ్రహింపగలిగెను. ఆయన నీడలేని అడవులలో నివసింపుచు తఱుచు ఒకచోటనుండి మఱియొకచోటకు తిరుగుచుండెను. అప్పుడప్పుడు ఆయనకు గొప్ప సంకటములు తటస్థించుచుండెను. కాని ఆయనధైర్యమును శాంతమును ఎప్పుడును విడువలేదు. తనకు అపకారము చేయువారిపైగూడ ఆయన యెప్పుడును ద్వేషము వహింపకుండెను.

ఒకసారి ఈయన రాజగృహముదగ్గర నాలందయనుపట్టనమున గోసాల్ మంఖలిపుత్రయను భిక్షువు గలసికొనెను. వానితో మహావీరునకు ఎక్కువ గాఢమైన మైత్రి గలిగి ౬ సంవత్సరములవరకు ఇరువురు ఒకచోటనే చాలకఠిన తపస్సు చేయుచుండిరి. కాని తరువాత ఏదోఒక సాధారణ విషయమున విరోధము వచ్చుటచే గోసాల్ మహావీరుని విడిచి తాను మఱియొక సంప్రదాయమును స్థాపించి తాను మహావీరుని కంటె రెండు సంవత్సరములు పూర్వమే తీర్థంకరుడైతినని ప్రకటించెను. గోసాల్ స్థాపించిన సంప్రదాయము 'ఆజీవిక'మను పేరున ప్రసిద్ధమాయెను. గోసాలుని సిద్ధాంతములు, అభిప్రాయములు జైన, బౌద్ధగ్రంథములనుండియే తెలియుచున్నవి. గోసాల్ గాని, ఆయన శిష్యులుగాని తమసిద్ధాంతముల గ్రంథరూపమున రచి-

యుండలేదు. జైన గ్రంథములలో గోసాలుని గూర్చి ధూర్త, వంచక, దాంభిక మొదలగు కఠినశబ్దములు ప్రయోగింపబడినవి. దీనినిబట్టి జైనులకును, ఆజీవికులకును చాల మతభేద మున్నటుల తెలియుచున్నది. ఈమతభేదముచే ప్రథమమున మహావీరుని ప్రభావమునకు కొంత బాధగలిగెను. గోసాలుని ప్రధానస్థానము శ్రావస్తీనగరమున ఒక కుమ్మరి దుకాణము. దీనికి యజమానురాలు ఒక స్త్రీ గోసాలుడు శ్రావస్తిలో చాల ప్రఖ్యాతి బడసెనని తెలియుచున్నది.

మహావీరుడు ౧౨ సంవత్సరములు ఘోరతపస్సు చేసి ౧౩ వ సంవత్సరమున సుఖదుఃఖ బంధనముండి పూర్ణ మోక్షము నొసంగు సర్వోన్నతజ్ఞానపదవిని పొందెను. అప్పటినుండి మహావీరుడు తీర్థంకరుడన ప్రసిద్ధుడయ్యెను. అప్పటికి ఆయనవయస్సు ౪౨ సంవత్సరములు. అప్పటినుండి ఆయన తనమతమును ప్రచారము చేయుచు "నిర్గ్రంథ" సంప్రదాయమును స్థాపించెను. ఈనిర్గ్రంథ (బంధనరహిత) శబ్దమునకు మారుగా ఇపుడు జైనశబ్దమును వ్యవహరించుచున్నారు. మహావీరుడు నిర్గ్రంథభిక్షువు జ్ఞాతృవంశజుడు. దీనిచే ఆయన విరోధులగు బౌద్ధులు ఆయనను ఆశబ్దశ్లేషచే నూషించెడి వారు. మహావీరుడు ౩౦ సంవత్సరములవరకు తనమతమును ప్రచారము చేయుచు, ఇతరమతములవారిని తనమతములోనికి త్రిప్పికొనుచు నలుగడల సంచారముచేసెను. ఆయన విశేషముగ మగధ అంగరాజ్యములలో తిరిగెను. విశేషించి చంపా, మిథిల, శ్రావస్తి, వైశాలి, రాజగృహము అను పట్టణములందు నివసించుచుండెను. ఆయన మగధరాజులగు బింబిసార అజాతశత్రులను కలసికొనెను. ఆయన మగధలో గొప్ప కుటుంబములను తన మతములోనికి త్రిప్పెనని జైనగ్రంథములవలన తెలియుచున్నది. జైన గ్రంథములబట్టి బింబిసారుడు అజాతశత్రువు మహావీరుని శిష్యులు; కాని బౌద్ధగ్రంథములలో ఇరువురును బుద్ధుని శిష్యులని చెప్పబడినది. ఈఇరువురు రాజులును మహావీరుని బుద్ధుని సమయోపమున ఆదరించినవారని తోచుచున్నది. అదియే నిజమగుచో మహావీరుడు అజాతశత్రునకు సమకాలికుడు కాజాలడు. మహావీరుని నిర్వాణకాలము దాదాపు క్రీ. పూ. ౪౬౭ సంవత్సరమని హేమచంద్రుని గ్రంథాధారమున డాక్టరు జేకోబీ మహాశయుడు చేసిన సిద్ధాంతమే సమంజసముగ గనుపట్టుచున్నది.

జైనమత సిద్ధాంతము

బౌద్ధమతమువలెనే జైనమతముకూడ ఒకభిక్షు సంప్రదాయమై యున్నది. బౌద్ధులవలెనే జైనులుకూడ జీవహింసచేయరు. కొన్ని విషయములలో వారిని మించిరి. పశు, వృక్షములందేగాక అగ్ని, జలము, వాయువులందును, పృథ్వియందలి చిన్నచిన్న పరమాణువులందును జీవమున్నదని జైనులు నమ్ముచున్నారు. బౌద్ధులవలెనే జైనులుకూడ వేదములను ప్రమాణముగ ఒప్పుకొనరు. వారు కర్మను, నిర్వాణమును అంగీకరించుచున్నారు ఆత్మకు పునర్జన్మము గలదనియు విశ్వసించుచున్నారు. వారు ౨౪గురు తీర్థంకరులను ఒప్పుకొనుచున్నారు.

మహావీరుడు ౭౨ సంవత్సరముల వయస్సులో ఈనాశవంతమైన శరీరమును వదలి నిర్వాణమును పొందెను. పాట్నాజిల్లాలోని పావాయను ప్రాచీననగరమున రాజా హస్తిపాలుని లేఖకుని ఇంటిలో ఈయనమరణించెను. ఇప్పటికిని వేలకొలది జైనయాత్రికు లీస్థానమును సేవించుచున్నారు. మహావీరుని నిర్వాణము క్రీ. పూ. ౫౨౭ సం|| మని జైనగ్రంథములు తెలుపుచున్నవి. ఇది యొప్పుకొనినచో మహావీరుడును బుద్ధుడును సమకాలికులు కాజాలరు. గనుక బుద్ధుడును మహావీరుడును సమకాలికులని బౌద్ధగ్రంథములలో వ్రాయుట అనృతమై యుండవచ్చును. బుద్ధుని నిర్వాణము క్రీ. పూ ౪౮౦-౪౮౭ లకు మధ్యయని విద్వాంసు లెల్లరును అంగీకరించుచున్నారు. మహావీరుని నిర్వాణసమయము క్రీ.పూ. ౫౨౭ సం||మని తలచుచో వీరియిరువురి నిర్వాణకాలమునకు ౫౦ సంవత్సరములు వ్యత్యాసముగలదు. కాని మహావీరుడును బుద్ధుడును అజాతశత్రునకు సమకాలికులని బౌద్ధ జైన గ్రంథములవలన తెలియుచున్నది గాన మహావీరుని నిర్వాణకాలము క్రీ. పూ. ౫౨౭ సం|| మని యెంచుటకు వీలులేదు.

జైనుల పవిత్రగ్రంథములు అనగా ఆగమములు ౬ భాగములు. అందు అంగమనునది ప్రధానభాగము. అంగము మరల ౧౨ భాగములు. వానిలో ఆచారాంగ సూత్రమున జైనభిక్షువుల ఆచరణ సంబంధనియమములు, ఉపాసకదశాసూత్రమున జైనఉపాసకుల ఆచరణ నియమములు నున్నవి.

శ్వేతాంబర దిగంబర సంప్రదాయములు

మహావీరుని నిర్వాణమునకు ౨ శతాబ్దముల తరువాత మగధదేశములో గొప్పక్షామము కలిగెనని జైనగ్రంథములవలన తెలియుచున్నది. ఆకాలమున మగధదేశమునకు పూర్వవంశజుడగు చంద్రగుప్తుడు రాజై ఉండెను. జైనసమాజమున సుప్రసిద్ధుడును, జైనకల్పసూత్రరచయితయునగు భద్రబాహువు క్షామపీడితమగు మగధను విడిచి తనశిష్యులతోడను, మిత్రులతోడను కర్ణాటకమునకు వెళ్లెను. కాని చాలమంది జైనులు మగధలోనే యుండిరి. మగధయందున్న జైనులకు స్థూలభద్రుడు నాయకుడుగ నుండెను. కర్ణాటకమునకు వెళ్లిన జైనులు క్షామముతగ్గగనే మరల మగధకు వచ్చిరి. ఈమధ్యకాలములో కర్ణాటకమునకు వెళ్లిన వారికిని, మగధలోనున్న వారికిని ఆచారవ్యవహారములలో చాలభేదము గలిగెను. మగధలోనున్న జైనులు శ్వేతవస్త్రములు ధరింపుచుండిరి. కర్ణాటకములోనున్న జైనులు పూర్వపురీతిననుసరించి ఇప్పటివరకు నగ్నప్రాయముగనుండు అచారమునే అవలంబించియుండిరి. ఈ విధముగ వారు ఇరువురు శ్వేతాంబరులు, దిగంబరులని పిలువబడుచుండిరి. చివరకు ఈ రెండు సంప్రదాయములు క్రీ. శ. ౭౯—౮౨ సం॥ లందు విడిపోయెనని చెప్పుదురు. దిగంబరులు కర్ణాటకములో నున్నసమయమున శ్వేతాంబరులు తమ ధర్మగ్రంథములను సంగ్రహించి వానిని నిర్ణయించిరి. కాని శ్వేతాంబరులు నిర్ణయించిన ధర్మగ్రంథములను దిగంబరులు అంగీకరించలేదు. ఒకసమయమున శ్వేతాంబరుల మతగ్రంథములు లుప్తప్రాయములగునను భయము తోచెను. గాన వల్లభీయులసభలో క్రీ. శ. ౪౫౪-౪౬౩ సం॥ లందు వానిని వ్రాతరూపమున నుంచిరి. ఇప్పుడు మనము చూచు జైనమతగ్రంథములు అప్పటి సంగ్రహస్వరూపమే. ఈ సమాచారములు, కథలు కాక మధురలో చాల జైనశిలాశాసనములు కూడ దొరకినవి. వానిలో పెక్కుశాసనములు కుషాణరాజగు కనిష్కుని కాలము నాటివియు, వాని తరువాతవియునై యున్నవి. శ్వేతాంబర సంప్రదాయము క్రీస్తు ప్రథమశతాబ్దములో ఉన్నటుల ఈశాసనములవలన తెలియుచున్నది.

గర్భస్థశిశునిర్వేదము

(గర్భోపనిషత్తునుండి)

అల్లంశెట్టి అప్పయ్యగారు

ఏను వీక్షించియుంటి ననేకమైన
గర్భగోళంబులం జాలకాల మయ్యొ
బహువిధాహారములు గొంటి బహువిధములఁ
దనరు స్తనముల నేఁ బాలు ద్రావినాఁడ.
సర్వభూమియు నాదగు జన్మభూమి
నాకు నిదియెల్ల తొలి శ్మశానమ్ము నిజము
నేఁ జతురశీతి లక్షయోనిప్రభేద
ములను జన్మించియుంటిని పుడమియందు.
జన్మమందితిఁ బలుమఱుఁ జచ్చియుంటి
నట్లె పలుమాఱు సంసారినై మెలఁగితి
పుట్టుటయుఁ జచ్చుటయు మఱేఁ బుట్టుటయును
గలిగి నాకాలమెల్లను గడిచిపోయె.

గర్భవాసంబునందు దుఃఖంబు నిట్లు
జన్మమెత్తుటయుంగూడ చాలదుఃఖ
మకట! బాల్యంబు నల్లె దుఃఖకరమాట
శోకపరవశతాజ్ఞతల్ నాకుఁ గలిగె.

మంచిపనుల నొనర్పక మసలుటయును
సోమరిగనుండి చెడుగులఁ జొచ్చుటయును
ప్రబలి, యౌవనమందు తాపత్రయములఁ
దవిలి బహుపీడ లందుట తప్పదయ్యె.

కలుగు వార్ధక్యమందు రోగములు, మరణ
మన్న భయ, మాశయును నభిమానములును
నధికతరముగఁ దవిలి దుఃఖార్జితమయి
జీవితాంతంబు బాధలఁ జిక్కఁగలుగు.

దుఃఖబీజంబు జన్మంబు దుఃఖరూప
మట్లుగావున సహియింప నలవికాదు
వేఱుధర్మంబు దీని నివృత్తికొఱకుఁ
జేయ, యోగాదిసాధనల్ చేయలేదు.

అకట! దుఃఖాబ్ధి మునిఁగి యిట్లయితినేను
దీని మాన్పు తెఱుంగను జ్ఞాని నగుచు
కామసంజాతబహుళసంకటము లెల్ల
భస్మమొనరింపవలయు నబ్బంబుగాఁగ.

జగతి జన్మించుతోడనే జననమరణ
రూప సంసారశృంఖలఁ బాపుకొందు
సాంఖ్యయోగసమాశ్రయానక్తిపొందె
తత్క్షణంబ గుఱూత్తముదరికిఁ జనుదు.

అశుభములనెల్లఁ బోఁగొట్టి యధికకృపను
మోక్షమొసఁగు మహేశు నామోదినగుచు
నరగునం జని మున్ముందు శరణుజొత్తు
తల్లియును నేను వేత్రైన తత్క్షణంబ.

అఖిలశుభముల నొడగూర్చునట్టివాఁడు
ప్రథితపురుషార్థదాయియై పరగువాఁడు
నైన పరమేశ్వరుని హృదయమునఁ దలఁతుఁ
దల్లియును నేను వేత్రైనతత్క్షణంబ.

సర్వశక్తులుగలవాని జ్ఞానమయుని
సర్వకారణకారణు జగదధీశు
భర్గుఁ బశుపతి రుద్రునిఁ బ్రస్తుతింతు
తల్లియును నేను వేత్రైన తత్క్షణంబ.

మోక్షమిడువాఁడు నానందమూర్తియును, ని
రామయుండును నాదినారాయణుండు
నైన భగవంతుఁగూర్చి మహాతపం బొ
నర్చి భజియింతు నాదు మానసమునందు
తల్లియును నేనువేత్రైన తత్క్షణంబ.

కట్టువడియుంటి నాతల్లిగర్భమందుఁ
గాని నే దీని వీడుట కలిగెనేని
వాసుదేవుని భక్తిమై ప్రార్థనం బొ
నర్తు సంతోషముండఁగ నామనంబు.

ఏ నొనర్చితిఁ బరులకై యెన్నియేని
సుకృతదుష్కృతములు తొల్లి; చూడఁ దత్ఫ
లంబు లందినవారెల్ల రరిగి రెటకొ
నే నొకండనె యిపుడు దహింపఁబడితి.

ఆదియం దేను నాస్తికుఁడగు చనేక
పాపకర్మ లొనర్చితి భయము దక్కి
యకట! తత్పాపఫల మిప్పు డనుభవించు
చుంటి నిఁక యాస్తికుండనై యుంట లెస్స.

వసుచరిత్ర రచనాకాలము-స్థలము

కుందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

వసుచరిత్రను రామరాజభూషణుఁ డెప్పుడు విరచించె ననువిషయము ఆంధ్రసారస్వత పరిశోధకుల కంతఁగా విశదమైనట్లు గన్పట్టదు. ఆంధ్రకవులచరిత్రను వ్రాసిన కీర్తిశేషులగు శ్రీ వీరేశలింగము పంతులవారు, వసుచరిత్రకు వ్యాఖ్యానము వ్రాసి పీఠికను వ్రాసిన శ్రీ శేషాద్రిరమణ కవులు, 'వసుచరిత్ర విమర్శన' మను గ్రంథము వ్రాసిన సుప్రసిద్ధాంధ్రపండితు లును, విమర్శకులు నగు శ్రీ సీతారామ శాస్త్రిలవారు వేర్వేఱువిధముల వసుచరిత్ర రచనాకాలమునుగూర్చి ప్రశంసించియున్నారు.

వసుచరిత్ర రచనాకాలము, స్థలము, ఆంధ్రసారస్వతమునకు, ఆంధ్రచరిత్రకు ముఖ్యమైనవిషయములు. ఎట్లు? క్రీ.శ. ౧౩౩౬ సంవత్సరము మొదలుకొని, క్రీ. శ. ౧౫౬౫ సంవత్సరము వఱకు హరిహరరాయ, ప్రౌఢదేవరాయ, శ్రీకృష్ణరాయ, రామరాయాది నృపాగ్రేసరుల భుజాస్కంధముల నాశ్రయించి సకలవిజయోపేతమై, సకలైశ్వర్యసమన్వితమై వెలసిన విజయనగరరాజ్యలక్ష్మి రమణీలలామ దురదృష్టవశమున ముష్కరులగు తురుష్క వైరివీరుల హస్తగతమై, పెంపుదక్కిన తరువాత తజ్జీర్ణకర్ణాటలక్ష్మీపునరుద్ధరణమునకుఁ గడంగిన యొక రాజన్యునకుఁ గృతిగా నొసంగఁబడిన కావ్యము వసుచరిత్ర. ఇక కర్ణాటాంధ్రసామ్రాజ్యలక్ష్మి భాగ్యహీనమైనను, ఆంధ్రకవితాకన్యకు భాగ్యోదయమై, సాహిత్య రసపోషణుఁడగు రామరాజభూషణుని యాదరణమున సర్వకళాపూర్ణమై, మనోజ్ఞశబ్దాలంకార సమన్వితమై, జాతిరత్నమై ప్రకాశింపఁ గాఁ దత్కవితాకన్యకు నూతనాలంకారమైనది వసుచరిత్ర.

సుప్రసిద్ధపండితులు వ్రాసినవ్రాతలు విమర్శించుటకు అల్పజ్ఞులగు నాబోంట్లకు తగని కార్యము. అట్టి పండితభూధరములఁ దాఁకినచో శృంగభంగమా నేమో యను సంశయము ను, భయమును గలదు. అయినను ప్రయత్నింతును గాక. కీర్తిశేషులైన శ్రీవీరేశలింగము పంతులవారు తమకవులచరిత్రమున వసుచరిత్ర రచనాకాలమునుగూర్చి యిట్లు ప్రశంసించి యున్నారు.*

'ఈవసుచరిత్రము క్రీ. శ. 1570 వ సంవత్సరమునకుఁదరువాతనే రచింపఁబడినది. వసుచరిత్ర కృతిపతియైన తిరుమల దేవరాయఁడు ౧౫౬౭ వ సంవత్సరమునందు తన రాజధానిని పెనుగొండకు మార్చెను. ఈతఁడు పెనుగొండను రాజధానిగాఁ జేసికొన్నతరువాత మహమ్మదీయులతో జరిగిన యుద్ధవార్త

* ఆంధ్రకవులచరిత్రము, ద్వితీయభాగము, పుటలు 266-267

సుచరిత్రములోని యీపద్యమునందుఁ జెప్పఁ
డినది.

చ. తిరుమలరాయశేఖరుని
ధీరచమూభటరాజి, యాజిభీ
కర యవనేశ్వర ప్రహిత
ఖానబలంబులఁ జక్కు సేయ ని
ద్ధరఁ బెనుగొండకొండలు మ
దద్విపచర్మ కపాలమాలికా
పరికర భూషితంబులయి
బల్విడిఁ గాంచె గిరీశభావముల్."

"తిరుమలదేవరాయఁడవసానదశలో తన
రాజ్యభారమునంతను కొడుకులమీఁద వదలి
వేసినతర్వాత మూఁడవ కొడుకయిన వేంకట
పతిరాజు ఆలీ అదిల్‌షాహాతో యుద్ధముచేసి
పరాజితుఁడయి ౧౫౭౭ వ సంవత్సరమునందు
రాజధానిని పెనుగొండనుండి చంద్రగిరికి మరల
మార్చెను.

"వేంకటపతిరా జోడిపోయిన సంగతిని
జెప్పకపోయినను, కవి వసుచరిత్రములోని యీ
క్రిందిపద్యములో వేంకటపతి రాజధానిని చంద్ర
గిరికి మార్చిన సంగతి సూచించియున్నాఁడు.

మ. హారఁ డాతారకశైల దుర్గమున న
ధ్యాసీనుఁడై రాజశే
ఖర విఖ్యాతి వహించుఁ జంద్రగిరి దు
ర్గంబందు శ్రీవేంకటే
శ్వరుఁ డొప్పెన్ బహురాజశేఖరసదా
సంసేవ్యుఁడై యారయి
ద్ధర బంటేలికవాసి తద్గిరులకున్
దద్వల్లభ శ్రీలకున్."

"ఈపద్యముల నన్నిటినిబట్టి చూడఁగా
వసుచరిత్రము ౧౫౭౭ వ సంవత్సరమునకుఁ
దరువాతనే ముగింపఁ బడినట్లు స్పష్టమగు
చున్నది." శ్రీ వీరేశలింగము పంతులవారి
యభిప్రాయమున వసుచరిత్రము ౧౫౭౭ వ
సంవత్సరమునకుఁ తరువాతనే ముగింపఁబడి
నది. వీరి యభిప్రాయముప్రకారము వసుచరిత్ర
తిరుమలదేవరాయనికి పెనుగొండలోగాని, చం
ద్రగిరిలోఁగాని రామరాజభూషణుఁడు కృతి
నొసంగి యుండునని శ్రీ శేషాద్రిరమణకవులు
తమ వసుచరిత్ర పీఠికలో(వావిళ్లవారి ప్రతి)వసు
చరిత్రకావ్యరచనా కాలమునుగూర్చి యిట్లు
నిర్ణయించినారు. వీరును శ్రీవీరేశలింగము పం
తులవారి వాదనయే యంగీకరించినట్లు తోఁచె
డిని: "తిరుమలదేవరాయలు పెనుగొండలోఁ
గొంతకాలము జీర్ణ కర్ణాటరాజ్యము నుద్ధ
రించి పాలించుచున్న క్రీ శ. ౧౫౭౭ సంవ
త్సర ప్రాంతముననుు, దరువాత చంద్రగిరికి
రాజకుటుంబము పోయిన కాలముననుు కవి
యీరాజకుటుంబము నాశ్రయించి యుండె
ననియు క్రీ. శ. ౧౫౭౭ పైనను ౧౫౮౦కి గొం
చెము పూర్వముననుు వసుచరిత్రము తిరుమల
దేవరాయల కంకితము గావించెననియు విశ్వ
సింపవచ్చును.[1]"

*1. వసుచరిత్ర, పీఠిక పుట ౫ వావిళ్లవారి ప్రతి.

తిరుమలదేవరాయలు వసుచరిత్రను గృతి నందెననఁగా, రామరాజ భూషణుఁడు, తిరుమలదేవరాయలు బ్రతికియుండఁగనేగదా యది సంభవించును? తిరుమలదేవరాయలు క్రీ. శ. ౧౫౭౧ సంవత్సరాంతమునఁ గాని, ౧౫౭౨ సంవత్సరారంభమునఁగాని స్వర్గస్థుఁడు కాఁగా, శ్రీరంగరాయలు క్రీ. శ. ౧౫౭౨ సంవత్సరారంభమున శ్రీ రాజాధిరాజ రాజపరమేశ్వరాది బిరుదావళితో సామ్రాజ్యమును బాలించుచుండెనని శాసనములవల్లఁ దెలియుచున్నది.[2] కావున వసుచరిత్ర క్రీ. శ. ౧౫౭౧ సంవత్సర పూర్వమునను, తల్లికోట యుద్ధానంతరము అనఁగా ౧౫౬౫ వ సంవత్సరము తర్వాతను రచింపఁబడియుండుననుటకు సందేహము లేదు కదా. స్యూయల్ పండితుఁడు తిరుమల దేవరాయల పరిపాలనకాలమును క్రీ. శ. ౧౫౬౮ మొదలు, క్రీ. శ. ౧౫౭౫ వఱకు నని వ్రాసియున్నాఁడు.[3] తిరుమలదేవరాయలు రాజ్యమున కెప్పుడు వచ్చెను? తిరుమలదేవరాయలకు పూర్వము విజయనగర సామ్రాజ్యమును బేరునకు మాత్రము పాలించిన సదాశివరాయలు ఎప్పుడు మృతినొందెను? సదాశివరాయల శాసనములు క్రీ. శ. ౧౫౭౦ వఱకును గాన్పించుచున్నవి.[4] తిరుమలదేవరాయలు క్రీ. శ. ౧౫౬౯ సంవత్సరమున విజయనగరమును బరిపాలించుచుండెనని నెల్లూరుజిల్లా శాసన సంపుటములం దున్నది.[5] కావున వసుచరిత్రము క్రీ. శ. ౧౫౬౯ సంవత్సరము తర్వాతను, క్రీ. శ. ౧౫౭౨ పూర్వమునను విరచింపఁ బడెనని చెప్పవచ్చును. ఇంకను మనము నిశ్చయింపఁగలిగినదేమని, వసుచరిత్రమునందే యీక్రింది యాధారములు కలవు. ప్రథమాశ్వాసములోని యవతారికలోని యీగద్యమును జూడుఁడు 'అంభోధివసన సంభాసమాన కుంభినీ వలయ సంభరణ దీక్షాసమారంభ సుభగం భావుక గంభీరభేరీ భాంకరణ దంభశుంభ దంభోళి గర్జాసముజ్జృంభణ సంభావితాత్మీయ పట్టాభిషేకసమయ సముత్తంభిత శాతకుంభ కుంభనిగుంభితాంభోవర్ష విద్రావిత క్షుద్రనృపోద్రవతాప భద్రద్రవద్రసానిత్యరసార్ద్రీతాన సంధాయక దైనందిన దానధారాప్రవాహ

2. Inscriptions of the Madras Presidency Vol. II, Page 1093, No. 374.

3. Sewell's Forgotten Empire, Page 214-215.

4. Nellore Inscriptions, Vol. II, Page 868-870. ఈశాసనము తేదీ ప్రమోదూత (శా.శ. ౧౪౯౨) సంవత్సర చైత్ర బహుళ ౭ సోమవారము. సదాశివరాయలు వజ్రసింహాసనస్థుఁడై బ్రతికియున్నట్లు తోఁచెడిని కాని యప్పటికే మృతినొందినట్లు ఇతరాధారములు కలవు.

5. Nellore Inscriptions Vol. III, 1328-1329, పుటలు. "శ్రీమద్రాజాధిరాజ పరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీవీరభుజబల తిరుమలదేవరాయలయ్యవారు వజ్రసింహాసనాసీనులై విద్యానగర మేలుచుండి......శా. శ. ౧౪౪౪". ఈ శా. శ. తప్పనియు, శా. శ. ౧౪౯౧ (?) గానోపుననియు శాసనపరిశోధకులు వ్రాసియున్నారు. 'విభవసంవత్సర శ్రావణ శు. ౧౩ లు' శాసనము తేదీ.

ను' అనియు, ప్రథమాశ్వాసము పదమూఁ
వ పద్యములో

'జీర్ణకర్ణాటలక్ష్మీపునస్సృష్టి నె
వ్వానిలోకేశ్వరత్వము వొసంగు'

నియుఁ దర్వాత 'అఖిలకర్ణాటరాజ్య పునరు
వనుండును' అనియు, ౬౨ వ పద్యములో

'......................
. గడిగికొనియె వసుంధరా కమలనయన
యార వీరప్రతాపరాజాధిరాజ
రాజదేవేంద్ర తిరుమలరాయచంద్ర
సాంద్ర పట్టాభిషేకాంబు సముదయమున'

నియు, షష్ఠ్యంతములలో

ధీరవివిధారిగిరి పవి
ధారికిఁ గర్ణాటకాంధ్ర ధరణీపునరు
ద్ధారికిఁ దిరుమలదేవమ
హారాయాగ్రణికి వితరణామరమణికిన్.

నియుఁ, గవి కృతిభర్తను ప్రశంసించెను. పైని దరింపఁబడిన పద్యగద్యములలో రెండు విషయములు గమనింపఁ దగినవి. తల్లికోటయుద్ధానంతరము తిరుమలదేవరాయలు జీర్ణకర్ణాటాంధ్రసామ్రాజ్యమును బునరుద్ధరించె ననుట యొకవిషయము. కవి తిరుమలదేవరాయలు పట్టాభిషేకకాలమునాఁటి వైభవము రెండు ర్యులు ప్రశంసించుట రెండవ విషయము. నా యభిప్రాయము వసుచరిత్ర తిరుమలదేవరాయల పట్టాభిషేకానంతరము కొలదిమాసములలో విరచింపఁబడెనని.

తిరుమలదేవరాయల పట్టాభిషేక మెప్పుడు జరిగెను? (శ్రీ) వేంకటరమణయ్యగారు 'విజయనగర సామ్రాజ్యము' అను గ్రంథము నుండి భారతిలోఁ గొన్ని భాగములు ప్రచురించియున్నారు[1]. దానిలో 'తిరుమల దేవరాయలు పెనుగొండలో పట్టము గట్టుకొని యేలినయేఁడు ౧' అని యున్నది. ఈసంవత్సరము ౧౫౬౯-౧౫౭౦ అయి యుండవచ్చును. శాసనములుగూడ యితఁడు పెనుగొండనుండి సామ్రాజ్యము నేలుచుండెనని తెలుపుచున్నవి[2].

మఱియొక విమర్శక శేఖరుని వ్రాత నీ సందర్భమున పరిశీలింపవలసి యున్నది.

శ్రీ చినసీతారామశాస్త్రులవారు తమ 'వసుచరిత్రవిమర్శన' మను గ్రంథమున వసుచరిత్ర రచనాకాలమును గూర్చి యీ క్రింది విధమున వ్రాసియున్నారు[3]. 'వసుచరిత్రము దిరుమలదేవరాయల కేసంవత్సరము కృతి యీయఁబడెనో, తిరుమలరా జెంతవఱకు జీవించెనో ? యను విషయములు నిర్ణయించుటకుఁ దగిన యాధారము లగుపడవు గాని, అదిల్ షాహా పెనుగొండమీఁదికి దండెత్తి వచ్చినప్పటి యుద్ధవిషయములు వసుచరిత్ర

1. భారతి, అక్టోబరు, ౧౯౩౯. పుట ౬౯౩.

2. Aravidu Dynasty of Vizayanagara, Page 251, Epigraphia Carnatica, Vol. VIII, . 55.

3. వసుచరిత్ర విమర్శనము, పుట ౧౩౬-౧౩౭.

మున వర్ణింపఁబడుటచే క్రీ. శ. ౧౫౭౭-వ సంవత్సరమునకుఁ బరమందే వసుచరిత్ర కృతి ప్రదానము జరిగెననియు, నాకాలమునకుఁ బైగాఁ దిరుమల దేవరాయలు జీవించెననియు గ్రహించుట కవకాశ మున్నది. మఱియు క్రీ. శ. ౧౫౮౦-వ సంవత్సరమున రాజ్యమునకు వచ్చిన మహమ్మదుకూలీ కుతుప్ పాహాను వీరు జయించిన విషయములు వసుచరిత్రమునందు వర్ణింపఁబడకుండుటచే నంతకుఁ బూర్వమే కృతిప్రదానకాల మనియుఁ దోఁచుచున్నది.'

వీరి యభిప్రాయము ప్రకారము వసుచరిత్ర క్రీ.శ. ౧౫౭౭-వ సంవత్సరము తర్వాతను, క్రీ. శ. ౧౫౮౦ సంవత్సరము పూర్వమునను విరచింపఁబడెనని—కాని యీ సుప్రసిద్ధ విమర్శకుని నిర్వచనమునం దొకకాలవిపర్యాస దోస మున్నది.

వసుచరిత్ర కృతిభర్త క్రీ. శ. ౧౫౭౦ సంవత్సర ప్రాంతమున కీర్తిశేషుఁడై, స్వర్గమలంకరించియుండఁగా, క్రీ. శ. ౧౫౭౭ సంవత్సరము తర్వాత, నతఁడు భూతలమున రామరాజభూషణునిచే నొక కావ్యమును గృతినొందుట పొసఁగదుగదా. అదియుఁగాక వసుచరిత్రములోని యీక్రిందిపద్యము ననుసరించి యందలి యుద్ధము క్రీ. శ. ౧౫౭౭ వ సంవత్సరమున జరిగినదని వ్రాసియున్నారు. అప్పటికప్పుడే తిరుమలదేవరాయలు దివంగతుఁడు కాఁగా, అతఁడెట్లు ౧౫౭౭ వ సంవత్సరమున మహమ్మదీయులతోఁ బోరాడెనో తెలియకున్నది.

చ. తిరుమలరాయశేఖరుని
ధీరచమూభటరాజి యాజిభీ
కర యవనేశ్వర ప్రహిత
ఖానబలంబులఁ జిక్కుసేయ ని
ద్ధరఁ బెనుగొండ కొండలు
మదద్విపచర్మకపాలమాలికా
పరికర భూషితంబులయి
బల్విడిఁ గాంచె గిరీశభావముక్.

కాని యీపద్యము తిరుమల దేవరాయలు బ్రతికియుండఁగనే క్రీ. శ. ౧౫౭ సంవత్సరమునకుఁ బూర్వమే జరిగిన కదనవృత్తాంతమును సూచించుచున్నట్లు మన చరిత్రాధారము లున్నవి[1]. ఈ శాసనః ప్రకారము కవి వర్ణించిన కదనవృత్తాంతః క్రీ. శ. ౧౫౬౮ వ సంవత్సరాంతమున కాని ౧౫౭౭ వ సంవత్సరమున కాదు.

వసుచరిత్రకృతిపతి తిరుమల దేవరాయ పట్టాభిషేకవర్ణనము గావించె ననఁగాఁ గా నిబంధనమును దత్కార్యమునకుఁ దర్వాత నడిచియుండవలెను.

1. No. 341 of 1901; Epigraphical Collections తిరుమలరాయని మంత్రియైన చెన్నప్పనాయఁడు మహమ్మదీయ సేనానియైన రంచికీసరుఖానుని పెనుగొండ సమీపమున ౧౫౬౮ డిసంబరునెలలో జయించెనని యుచున్నది. ఈచెన్నప్పనాయఁడే పెనుగొండకోటను వృద్ధిపరచెనని శాసనమునందున్నది. శాసనము సంవత్సర ౧౫౭౮. అందలియుద్ధము జరిగినది౧౫౬౮ సంవత్సరాంతము.

తిరుమలదేవరాయలు తన రాజధానినిఁ నుగొండకు ౧౫౬౭ సంవత్సరాంతమున ార్చెనని చరిత్ర వక్కాణించుచున్నది[2]. ల్గారిశాసనము ప్రకారము తిరుమలదేవరా లు క్రీ. శ. ౧౫౬౯ సంవత్సరమున విజయ ర సామ్రాజ్యమును బాలించుచుండె నని లియుచున్నది. ఈపరిపాలనము పెనుగొండ ండియే యని తెలిసికొన నగును. ఏలనన పోర్చుగీసుల వ్రాఁతలఁబట్టి ౧౫౬౭ సంవత్సర మధ్యమునఁగాని, అంత్యమునగాని తిరుమల రాయలు పెనుగొండకు రాజధానిని మార్చె ను. కావున వసుచరిత్రను రాయలు పట్టాభి షేకానంతరము పెనుగొండలో ౧౫౬౯ వ సంవత్సరమున కృతినందెననుటకు సందేహము లేదు.

ంధభిక్షువు

విశ్వనాథ సత్యనారాయణగారు, యం. ఏ.,

అతడు నే రైలులోఁ బోయినప్పుడెల్ల
నెక్కడో ఒక్కచోటఁ దానెక్కు—వాని
తనికూతురు నడిపించు చనుసరించు
తడు దాశరథీశతకాంతరస్థ
ైన యాపద్యమె పఠించు ననవరతము.

తని యాగొంతు కట్లనే—అతడు పూర్వ
న్మమందు నేనూతిలోననో చచ్చిపోవు
ంతపిలచిన వినువార లేని లేక
పిలుపు ప్రాణకంఠమధ్యములయందు
న్నవడి సన్నవడి నేటిజన్మ కతని
ుచు వెదకుచు వచ్చిచేరినదిగాక.

అతనికన్నులా బొత్తిలే—ఆసమయము
నందుఁ దన్నురక్షింప నేరైన వత్తు
రేమొ యని చూచిచూచి యట్లే నిలబడి
అతనిప్రాణాలు కనుగూళ్లయందు నిలచి
మరలఁ గనెగాక నేటిజన్మమున నతని.

అతనిపాడినయంత సేపల్ల, నట్టి
యతనికన్నులు చూచినయప్పుడల్ల
నూతిలో మున్గు నాతని తీతునంచు
వేగిరముపుట్టు నాదు హృద్వీథియందు.
అంతలో పాట నాపి తా నచట నచట
కానులడిగి కూతురు ముందుఁగా, వినిర్గ
మించు నాతడు—నే నందు మిగిలిపోదు.

---

2. Aravidu Dynasty. aPge 235.

భావశబలత

కీ. శే. కందుకూరు వీరేశలింగము గారు

మున్నంగి లక్ష్మీనృసింహశర్మ గారు

ప్రవేశిక :

శిల్పము ఇంద్రియరంజకము. లేఖనశిల్పము రూపశబలతయని, భావశబలతయని ద్వివిధము. రూపకల్పనము బహిఃప్రపంచమును బ్రకటించును. భావకల్పనము ఆంతరప్రవృత్తిని వ్యక్తీకరించును. శిల్పము కళ: అది కల్పనము- వ్యాజము- యుక్తి- కృత్రిమము- సహజము. రూపకల్పనము వర్ణచిత్రము- దర్శనీయము. భావశబలత శబ్దరచన- స్పృహణీయము. రెంటికిని భావసాక్షాత్కారము, ప్రసాదగుణము పొసఁగవలయును. రెండును జన్మవాసనా లబ్ధములు. రెంటికిని మనోహరత్వమే ప్రయోజనము. రూపకల్పనమునకు ఆంతర సంస్కారము బహిరుపకరణములు ఘటింపవలయును. రూపకల్పనమునకుఁ గాంతి చ్ఛాయలు (Light & Shade) ఎట్లో భావకల్పనమునకు గుణదోషయుగళ మట్లు. ఉచితమెఱిఁగి రచించినఁగాని మూర్తి సాక్షాత్కరింపదు. భావమే రసస్థాయి; జీవకళ. అదియ ప్రాణప్రతిష్ఠ! చైతన్యము. అది యదృష్టము; అనిర్వాచ్యము. చైతన్య మావేశించినప్పుడే కళ సార్థకమగును. ఇది విజ్ఞు లెఱుంగనిది కాదు.

కళానియమములు

ముదురు రంగులతో బింబమును వికారము చేయఁగూడదు. లేతరంగులువేసి కళావిహీనము చేయఁగూడదు. ఉచితము,స్థానము, చరిత్ర, ప్రయోజనము నేరక వ్యత్యయము చేయుటచే శిల్పము హింసాభాజన మగును. ఉన్నదున్నట్లు ఉట్టిపడ రచించుట సల్లక్షణము. ఆలక్షణము గలవాఁడు శిల్పి.

భావశబలతకు స్వభావజన్యజ్ఞాన మున్నఁ జాలదు. పరేంగితజ్ఞత అతిమాత్రముగ నుండవలయును. అంతమాత్రమే కాదు. అంతశ్శుద్ధియుఁ, దదనుగుణముగ శబ్దసిద్ధియు ఆవశ్యకములు. ఏతాదృశ భావకల్పనా శిక్షణమునకై శాంతినికేతన నికుంజములలో విహరింపనక్కఱ లేదు. అడయారు వాతావరణము విశ్వసింపఁబనిలేదు. కజిన్సుదొర సాహచర్యము గోరవలసినది లేదు. ఆనందకుమారస్వామి శుశ్రూష జరూరులేదు. ప్రమదకుమారబాబు అంతేవాసిత్వ మావశ్యకము కాదు. అభినవ కవికుమారుల నేస్త మవసరము కాదు. పరభాషా శబ్దద్వారమున "Sparks and Fumes" గ్రంథమున నిజభావశబలతా వైదగ్ధ్యముం బ్రయోగించిన కుందూరు ఈశ్వరదత్తు ఏకళాపరిషత్తునఁ బరిశ్రమ చేసెనో ఎఱుఁగను.

మాతృభాషాశబ్దసాహాయ్యమున నేను ఉక్తభావశబలత కెన్నఁడో ఉద్యోగించితిని. సందర్భశుద్ధిగా మచ్చునకు వీరేశలింగముగారి చిత్తమును చిత్రించితిని; సదస్యమునకు సమ

ర్పించితిని. గుణజ్ఞులు దోషభోగ్యులు అర్హతనుబట్టి సంభావింతురు గాక.

శ్రీ వీరేశలింగము గారు

ఈయన స్మృతజీవి; గణ్యుఁడు. పరమ లౌకికుఁడు; పక్కానియోగి. బహిరంతర ప్రవృత్తులయందు నీతికళాచణుఁడు. నైతిక తంత్రమును మనోధర్మము ననుసరించి నడపిన నిపుణుఁడు. ధర్మమునకు నీతి వికటించినపుడు నీతి నాశ్రయించి యుక్తిని బ్రయోగించువాఁడు.

పాండిత్యమునకన్న ప్రతిభ మిగిలినది. ప్రతిభను తలదన్నిన పట్టుదల. హాశమున బ్రాహ్మణుఁడు. సాహసమున క్షత్రియుఁడు. వర్తకసరళిలో వైశ్యుఁడు. కృషియందు కాఁపువాఁడు. పరహితకైంకర్యమున పాకివాఁడు. సహనమునకన్న సమయస్ఫూర్తి మేరలు దాఁటినది. అనుగుణానువర్తనమునకన్న అనుమానప్రమాణము మెండు. అంతకన్న అభిమానరతి నిండు. క్రోధమునకన్న క్రోధావేశము ముత్కటము. కర్మశీలతకన్న కార్యశూరత హెచ్చు. విధినిర్వహణమున సమయాసమయములు, సాధుతాసాధుతలు పాటింపలేదు. ప్రజ్ఞ గోల్పడలేదు. విమర్శించునెడ దాక్షిణ్యమునకుఁ దావీయలేదు. సన్నివేశమున కనుకూలమయిన పతకము వేసినాఁడు; చాతుర్యము బఱపినాఁడు. మిత్త్రగోష్ఠియందును మెలఁకువ గలిగి మెలఁగినాఁడు. చనవు మించనీయలేదు. అనుగ్రహము నాహ్వానింపలేదు. నిగ్రహమును లెక్కింపలేదు. పరిభవము లేని ప్రశస్తి గడించినాఁడు. పరేంగితయందు పండితుఁడు. పరహితానురక్తుఁడు. వ్యవహారదక్షుఁడు. సాధ్యసాధనముల గుర్తెఱిఁగిన సమగ్రుఁడు. తుష్టి గానని చిత్తము; తృష్ణ తీఱని వీక్షణము. స్వకార్యధురంధరత్వమున చాణక్యుఁడు; చెరుముకి—

పాదరసమువంటిబుద్ధి. ఆంగ్లము జదివినాఁడు. సంస్కృతమర్యాద ఎఱిఁగినాఁడు. ఆంధ్రము నభ్యసించినాఁడు. చదివి గడించిన విద్యకన్న జన్మవాసనాలబ్ధమైన దే ఈయనలో మిక్కిలి. కవనము జెప్పినాఁడు. కథ లల్లినాఁడు. నవలపాకము రుచిగొల్పినాఁడు. నాటకఫక్కిఁ ద్రొక్కినాఁడు. ప్రాచీనకావ్యధోరణి ననుకరించినాఁడు. ప్రహసనరీతులఁ బట్టినాఁడు. గద్యరచనయందు సారళ్యముం దేర్చి వైలక్షణ్యము సాధించినాఁడు. కాళిదాసాదులకుఁ దెలుఁగుపోకడలం గూర్చినాఁడు.

ఉపాధ్యాయవృత్తిని వరించినాఁడు. పండితపదము నందినాఁడు. వాఙ్మయప్రపంచమున గణుతి కెక్కినాఁడు. పరీక్షాపరిషత్సభ్యత సంపాదించినాఁడు. తన ఉపాధ్యాయోద్యోగమును తనపూనిన సంఘసంస్కరణాద్యుద్యమములకై వినియోగించినాఁడు. సంఘమునందలి యనర్థాచారములను బరిహసించి పరామర్శించినాఁడు. ఎదిరి అవగుణములను దూషించి స్వీయవాదములను భూషించి పోషించికొనినాఁడు. వ్యక్తుల వర్తనములందలి

కౌటిల్యమును రచ్చకెక్కించి రాపాడినాఁడు. స్థానీయప్రజాసంస్థలందలి వక్రతలను గర్హింపక వదలలేదు. ఉద్యోగుల మఱుఁగు బేరములను బజారునఁబెట్టి బద్దీచేయక విడువలేదు.

సనాతనాచారపరాయణులతో సవాల్ గొట్టి కుస్తీపట్టిన జెట్టి: కృత్రిమకులాచారదుర్గముల భేదించినబంటు. సంఘబహిష్కృతులకు జంకని దిట్ట. విరుద్ధవాదప్రవాహవేగమున కెదురీఁదిన గజయీఁతకాఁడు. కాసరోగము ఆతని కాయమును కార్శ్యమొందించెనే కాని కార్యకరణదీక్ష నాకట్టలేకపోయినది. ధైర్యము చెడని దక్షత; ఆలస్యములేని వ్యవసాయము. నిరాశచెందని నిశ్చయము; నిరోధమునకు వెఱవని నిర్ధారణము. వినోదము గోరని తీవ్రత; మితిమీఱిన తితిక్ష. కాలజ్ఞుఁడు. గడియ ఒకయుగముగ గణించినాఁడు; యుగము నొక గడియగ గడపినాఁడు. తనవెంట కాలమును నడపినాఁడు.

నిష్కారణమగు నేస్తములేదు; నిష్ప్రయోజనమగు పరిచయములేదు. ఉబుసుపోక కాలక్షేపములేదు. నిరవధిక స్వతంత్రుఁడు; నిర్దాక్షిణ్యచిత్తుఁడు; నిరంకుశుఁడు — ప్రాజ్ఞులలోఁ బామరుఁడు; పామరులలోఁ బ్రాజ్ఞుఁడు.

చిఱునగవును చిరాకు ముంచివేసెడిది. కనికరపు టూటలు కటూక్తిధారలలోఁ బడి చేదు గ్రమ్ముచుండెడివి. పెంకె బుఱ్ఱ; పెద్ద బుద్ధి; పెడసరపునోరు. అనుకొనిన పని ఐసాపైసా సాగవలయునే కాని అడ్డుమాటలు మగ్దూర్ పనికిరావు. చలపాదితనమున జలగ. కలఁతలతో, కటకటలతో, కష్టపరంపరలతోఁ గాలగతిఁ జెందినాఁడు. సుఖజాతకుఁడు గాఁడు.

* * * *

అనాథలను సనాథలనుగఁ జేసినపుణ్యము, ఆపన్నులకు శరణమిచ్చిన ఉపకృతి, నిమ్నజాతుల నుద్ధరించిన అనుకంపాయత వృత్తి, అవలంబించిన బ్రాహ్మధర్మము, హైస్కూలు నెలకొల్పిన విద్యాదాన ఫలము, గ్రంథాలయము బ్రసాదించిన వదాన్యత, తనఖ్యాతి—తన అర్థము—ప్రాణము—ఇల్లు వాఁకిలి—సర్వస్వము ఆంధ్రదేశమునకు, అందు ఈ రాజమహేంద్రవరమునకు నర్పించినాఁడు; ధన్యుఁడైనాఁడు. రాజమహేంద్రవరజీవనమున ఆయనజీవనము పాలలోని పంచదారమైనది.

పురుషకారమున ఘనుఁడు. విధ్యుక్తము నెడఁ గృతకృత్యుఁడు. ఆంధ్రదేశమున వేఁడంకురించి వికసించుచున్న సాంఘికాది సమస్యల కామహనీయుని చల్లినబీజములే కారణములు. దేశీయైతిహాసికదర్పణమున ఆతఁడు ప్రతిఫలించుచున్నాఁడు. ఆతనిఖ్యాతి దేశమున కమూల్యాభరణము.కీర్తిని వలచివలపించినాఁడు

* * * *

"బలము నీవ నాకు; భక్తుండ నీయెడ
ఆలు పిల్ల లేని యట్టివాఁడ
కావు నన్ను నధిక కారుణ్యమున; ఇమ్ము
నుజ్జ కమలదళమనోజ్ఞనయన"—

అని భీష్మ నిర్యాణముం దలపించి ప్రకృతిస్సాయుజ్య మందినాఁడు.

విలాసినీ!

కోడాలి ఆంజనేయులు గారు

మొట్టమొదట దేవుడు నిన్నే సృజించెను. ఆతని విజ్ఞానము నిన్ను సృజించుటకే వినియోగించెను. వాని కవిత్వములోని మొదటిపద్యము నీవే! వాని గానములోని మొదటి పాట నీవే! వాని చిత్రలేఖనమునకు వన్నెదెచ్చిన మొదటిప్రతిమ నీవు! సృష్టిలోని ప్రథమ సౌందర్యము చూచి, చూచి ఆతడు తనకుతానే మురిసి ముగ్ధుడైనాడు.

*　　　*　　　*

నీవిలాసమునకు వలచి రత్నాకరములోని ముత్యాలు కంఠాలింగనము చేయుచున్నవి. గనులలోని సువర్ణము పాదాక్రాంత మగుచున్నది.

*　　　*　　　*

నీవైశ్వర్యవంతురాలవు! అయిన నేమి! నిగర్వశిరోమణివి! నీహృదయము కోమలము కనుకనే ఎక్కడో అరణ్యములలో రాలినపూవులు నీకు మకుటాలంకారములు; అచటి ప్రశాంతలతాంత పల్లవచ్ఛాయలు నీవు వలచిన శయ్యాగారములు.

*　　　*　　　*

కవుల ఊహా సువర్ణకర్పూరమాలలలో లీనమైన నీ హృదయపరిమళమున, విజ్ఞాన ప్రపంచము పులకిత మగుచున్నది. గాయకుల గీతాలాపముల మేళవించు నీయనురాగ విపంచి జగత్తును సమ్మోహితము చేయుచున్నది.

*　　　*　　　*

నీరోషకషాయవీక్షణములను కుంకుమపూవుమొగ్గలని కళాభిజ్ఞు లానందించుచున్నారు. నీ దుఃఖాశ్రువులను, ముత్యాలదండలని రసజ్ఞశేఖరు లనువదించుచున్నారు.

*　　　*　　　*

కళావేదులహృదయములలో నీరూపము ప్రతిష్ఠితమైనది. వారిభావములు నీకు ప్రదక్షిణ ప్రణామము లొనర్చుచున్నవి. దేవుడు మఱుగుపడినాడు. విలాసినీ, నీవైననూ కృతజ్ఞురాలవై, నీ కీ అద్వితీయసౌందర్యసౌభాగ్యము నిచ్చిన దేవుని స్మరించి తరించుము.

ములకనాడు

ఎస్. శ్రీకంఠశాస్త్రి గారు, యం. ఏ.,

ఆంధ్రబ్రాహ్మణ సముదాయమునందు వెలనాడు, ఆఱువేలు ఇత్యాదితెగ లెన్నియో యున్నవి. అందు ములకనాడు ముఖ్యమయినది. ప్రాయః ములకనాటి వారు స్మార్తసంప్రదాయస్థులు. అయినను కడప, కర్నూలుజిల్లాలందు మాధ్వములకనాటివా రున్నారని తెలియవచ్చుచున్నది. బహుశః పదియాఱవ శతాబ్దమందు వీరు మాధ్వమతావలంబు లైరని యూహింపవచ్చును.

“ములక”యనుపదమున కాధునికపండితులు స్వకపోలకల్పితములయిన వ్యుత్పత్తి కల్పనచేసినారు. ఆర్షేయులగుటచే “మునికులనాడు” అనుపదమే మూలమని యొక్కరు. ఇంకొక్కరు నిజాముల్-ముల్క్-రాజ్యమునం దుండినవారు గావున ముల్క్-నాడని యుండి ములకనాడని మాఱెనని చెప్పుచున్నారు. ఇతరులు ములికి, ముర్గి ఇత్యాది విరూపములను గ్రహించి యపార్థములను గల్పించినారు. చారిత్రకదృష్టిచే జూచిన నివన్నియు నాదరణీయములు కావు. త్యాగరాజువంటి సుప్రసిద్ధభక్తాగ్రేసరులు, అభినవకాళిదాసువంటి కవితాచక్రవర్తులు, శృంగగిరి మఠాధీశులవలె వైరాగ్యసంపన్నులు ననేక విద్వద్వర్యులు, హైందవ సంస్కృతికి మహోపకారము జేసినవారందరు ములకనాటివారు గావున భారతీయ సాంఘికచరిత్రయందు ములకనాడు ముఖ్యపాత్రమును వహించియుండును. ఈ వ్యాసమునందు క్రీ. పూ. ౧ శతాబ్దము మొదలుగా ములకనాడు, తత్సంబంధములగు దేశముల విషయములను జర్చించెదను.

బౌద్ధజాతకములు, మత్స్య, వాయ్వాది పురాణములు, తదితరప్రాచీనశాసనములందు ములక యనుపదము “మూలక, మూషక, మూతిబ, మూసీక, పుషిక, మూచిప, మూరిప, ములీకా, మూలిక” ఇత్యాది విధములుగ గోచరమగుచున్నది. శాతవాహనరాజులు అమరావతీ ధాన్యకటక పూర్వశిలా మొదలగు కేంద్రస్థానములనుండి గోదావరీకూలమనుసరించి తన్నదీమూలప్రాంతమగు నాసిక పట్టణమును రాజధానిగా చేసికొనిరి. ఒక శతాబ్దము కడచినమీద పురస్త్య పాశ్చాత్య ఆంధ్ర శాతవాహనులకు పరస్పర సంబంధము తప్పిపోయెననియు, గౌతమీపుత్ర శాతకర్ణి పునః పూర్వదేశములను జయించెననియు నూహించుట కాధారము లున్నవి.

గోదావరీతీరమందే ములక, అశ్మక దేశము లుండెననుటకు నిదర్శనము లనేకముగా నున్నవి. ఈ రెండు దేశములు మొదట లొక్కటిగా నుండి కాలక్రమముగ వేఱాయెను. క్రీ. పూ. ౭-వ శతమానమునం దుండిన పాణిన్యాచార్యు డశ్మకదేశమును బేర్కొనెను.

“సాల్వావయవప్రత్యగ్రథకలకూటాశ్మకాదిఞ్”
(IV. ౧. ౧౭౩)

“తేతద్రాజాః” (IV. ౧. ౧౭౪)

ఇంచుమించుగా సమకాలీనములగు పాళీగ్రంథము లుత్తరభాగమును అశ్మకమనియు, దక్షిణభాగమును ములకమనియు వ్యక్తపఱచి అవి దంతిపురము రాజధానిగనుండిన కళింగదేశమునకు భిన్నమైనవని స్పష్టముగ చెప్పుచున్నవి. అశ్మకమునకు పోతన అథవా పోతలి రాజధానిగా నుండెననియు తెలియును (జాతక III. ౩. ౩౪). సుమారు క్రీ. పూ. ౪ శతాబ్దపు జాతకములందు అవంతిదేశము అశ్మక రాజ్యాంతర్భాగమై యుండెనని చెప్పబడినది (సోనసందజాతకము). సుత్తనిపాతము (౯౭౭) అశ్మకదేశము గోదావరీతీరమున “మహాజనపద”మునం దుండెనని తెలియజేయును. అంగుత్తరనికాయముమాత్రము అవంతి అశ్మకవిషయములో చేరియుండలేదని తెల్పును.

ములకదేశమునకు ముఖ్యమయిన పత్తిట్ఠాన (ప్రతిష్ఠాన-ఇప్పటి పైఠాన్) దక్షిణాపథమునకు బృహద్ద్వారముగ నుండెను. అది వాణిజ్యమునకు, విద్యాప్రచారమునకు కేంద్రస్థానము. బావరీ యను బ్రాహ్మణ విద్వాంసు డొకడు బుద్ధసందర్శనార్థియై శిష్యబృందసహితముగ

దక్షిణాపథమున గోదావరీ తీరమం దుండు అశ్మకదేశము నుండి వచ్చెనని చెప్పబడినది. ఆతడు ములకవిషయమునం దుండు పతిష్ఠానమునుంచి వెడలి మాహిస్సతి, ఉజ్జేని, గోనద్ధ, వెదిశ, వనసహ్వయ, కోసంబి, సావత్థి, సాకేత, సేతవ్య, కపిలవత్థు, కుశీనర, పావ, వెసాలి కడచి తుదకు బుద్ధుఁడు నివసించుచుండిన పసాణక చేతియమునకు వచ్చెను. ప్రతిష్ఠానము శాలివాహనునికి జన్మస్థలముగ నుండెననియు వరరుచి, శర్వవర్మ, గుణాఢ్యాది విద్వద్వర్యుల కావాసముగ నుండెననియు గాథ లనేకములుగ నున్నవి. ఐతరేయ బ్రాహ్మణమున “నాంధ్ర పుండ్ర శబర పుళింద మూతిబు” లు విశ్వామిత్రసంభవు లని యున్నది. సాంఖ్యాయన శ్రౌతసూత్రములందు మూతిబ, మూచిప, మూవిప, మూవకులు చెప్పబడియున్నారు.

వాయుపురాణము (౧౭౭-౮) అశ్మక, ములక రాజులు ఇక్ష్వాకుకులసంభవులని చెప్పుచున్నది. జాతకములందుఁగూడ అశ్మకవిషయరాజులు కొందరు చెప్పబడియున్నారు. పోతలి యొకమాఱు కాశిరాజు కధీనమై యుండెను (అశ్మకజాతకము, ౨౦౭). చుల్లకలింగజాతకము అశ్మకమునకు పోతలి రాజధానిగ నుండెననియు, అశ్మకరాజగు అరుణుఁడు, నాతనిమంత్రి నందిసేనుఁడు కళింగదేశమును జయించిరనియు చెప్పుచున్నది. మహాగోవిందసుత్తము అశ్మకరాజగు బ్రహ్మదత్తుడు కళింగసత్తబాహు, అవంతి వెస్సబాహు, సోవీరభరత, విదేహరేణు, అంగధకరత్థ, కాశీధకరత్థ- వీరిసమకాలీనుఁడగ నుండెనని తెలియ జేయును (Dialogues of the Buddha Vol, II). మహాభారతమునందు అశ్మకరాజుకు సంబంధించిన యొక్క కథ గలదు.

“అశ్మకో నామ రాజర్షిః పౌడన్యాం యో నివేశయేత్” (మ. భా. I. ౧౭౭. ౪౭)

పురాణకాలమందు ములకనాటివారు కాక ఇతరులు మ్లేచ్ఛయవనాదుల గోష్ఠిలో చేర్పఁబడిరనుటకు నిదర్శనము లున్నవి.

ఆంధ్రాః శకాః పుళిందాశ్చ చూలికా యవనా స్తథా
కైవ ర్తాభీర శబరా యే చాన్యే మ్లేచ్ఛసంభవాః

తేషాం పరే జనపదా దక్షిణాపథవాసినః
కారూషాశ్చ సహైషీకా ఆటభ్యాః శబరా స్తథా
పుళిందా వింధ్యపుషికా వైదభా౯ దండకై స్సహ.
(మత్స్యపురాణము)

ఆభీరా సహ చైషీకాః ఆటభ్యాః శబరాశ్చ యే
పులిందా వింధ్య ముళికా వైదభా౯ దండికైః సహ.
(వాయుపురాణము)

దక్షిణాపథజన్మానః సర్వే నరవరాంధ్రకాః
గుహాః పుళిందాః శబరా శ్చుచుకా మంద్రకై స్సహ.
(మ. భా. XII. ౨౦౭-౪౨)

ములకదేశము నందుండిన నాగరికజను లార్యమతముల నవలంబించి ములకనాటివా రయిరో లేక, ఆర్యులే యనాగరికస్థితిలో నుండిన ములకదేశమునకు వచ్చి, యాదేశమునందు నివసించి ములకనాటివారను నామము గ్రహించిరో తెలియదు. ప్రాయః రెండును సంభవించి యుండవచ్చును.

క్రీ. పూ. ౪ శతాబ్దమందు అలెక్సాండరు “అస్సెకినో” యను వారిని జయించెనని గ్రీకు చరిత్రకారులు చెప్పుచున్నారు. భగవాన్ లాల్ ఇంద్రాజీ యనుపండితుఁడు అశ్మకులు “అర్సకిడే” (Arsacidae) కావచ్చునని యూహించెను. సెనార్ట్ యను పాశ్చాత్య పండితుఁడు అశ్మకులు, అశ్వక అషకరిషిక ఇత్యాది నామాంతరములను గల్గియుండిరని చెప్పుచున్నాడు.

“కాంభోజ రిషికా యేచ పశ్చిమానూపకాశ్చయే”
(మ. భా. V. ౮. ౧)

ములకలు విష్ణుపురాణమందు శక తుబర జాతుల జతలో జేరిన “ముండకు” లను వారని ఇంద్రాజీ యభిప్రాయము.

“ములక” యను పదమునకు “మూషక” యను నామాంతర ముండునని సూచింపఁబడినది. సుమారు క్రీ. పూ. ౧౬౦ యం దుండిన ఖారవేలుఁ డను కళింగదేశాధీశుని శాసనమునందు “మూషకపుర”ము పేర్కొనబడినది. రెండవ సంవత్సరమందు ఖారవేలుడు పశ్చిమ

మం దుండిన సాతకర్ణిని జయించి మూషిక నగరము నాక్రమించెను.

"దితియే చవసే అచింతయితా సాతకణ్ణిం పఛిమదిసం హయ గజనర రధవహులం దండ పరాపయతి, కణ్హాపాణం బతియంచ సహాయే వితోపతి మూషిక నగరం......."(Journal of the Behar and Orissa Research Society ౧౯౧౭).

ఈ మూషకనగరము బహుశః పైఠాణదగ్గిర నుండెనని యూహింపవచ్చును. కాలము కడచినకొలది ఈ మూషక-మూలకు లుత్తర దేశమునుంచి వెడలి బృహచ్చరణాది ఇతర బ్రాహ్మణ సంఘములవలె దక్షిణాపథ ము నంతయు నాక్రమించిరి.

క్రీ. శ. ద్వితీయ శతాబ్దమందు ప్రసిద్ధుఁడయిన గౌతమీపుత్రశాతకర్ణి ములక-అస్సక దేశములను జయించెను.

"అసిక, అసక, ముళక, సురఠ, కుకు, రాపరాంత, అనూప, విదభ, ఆక, రావంతి రాజస."
(Epi. Ind. Vol VIII)

క్రీ. శ. ౧౫౦ యందు రాజ్యమేలిన రుద్రదాముఁడు "పూర్వాపరాకరావంతి అనూప నీవృదానర్త సురాష్ట్ర శ్వభ్రభరుకచ్ఛ సింధుభ సౌవీర కుకురాపరాంత నిషాదా"దుల జయించెను. నాలవ శతమానమందు సముద్రగుప్తునిచే జయింపఁబడిన దైవరాష్ట్రకమున ములక విషయ మొకటియై యుండవచ్చును.

క్రీ. శ. ౫౬౬-౫౯౭ వఱకు రాజ్యముచేసిన వాతాపి చాళుక్యుఁడగు ప్రథమ కీర్తివర్మ "వం,గాంగ, కళింగ, వట్టూర, మగధ, కేరళ, గంగ, మూషక, పాండ్య, ద్రమిళ, చోళీయ, ఆళుక, వైజయం"తుల జయించెనని మహాకూటశాసనము చెప్పుచున్నది (Ind. Ant. ౧౯౧౯) ఈ మూషిక దేశము ఇప్పటి తిరువాంకూరుండుస్థలమున, గంగ దేశమునకు చేరికగనుండెనని తెలియుచున్నది.


చోళరాజులు, రెడ్డినాయకులు విజయనగరము వారిక్రింద రాజమండ్రి మొదలుకొని ఉదయగిరి, గండికోటవఱకు నుండిన ప్రాంతమును ములకనాడని వ్యవహారమందుండెననిశాసనములుచెప్పుచున్నవి. కాకతీయద్వితీయ ప్రతాపరుద్రుఁడు క్రీ. శ. ౧౩౧౮ సంవత్సరమందు గండికోటను జయించి గొంకరెడ్డిని ముల్కినాటి కధికారిగాఁ జేసెను. చెర్మూరిసీమ, పోట్లదుర్తిసీమలు ములికినాటిలో చేరియుండెననియు, ములికినాడుదయగిరి రాజ్యమం దుండిన గండికోట సీమాంతభాగమయియుండెననియు ప్రొద్దుటూరితాలూకు రామేశ్వరమందుండు శాసనమందు చెప్పఁబడియున్నది.

"క్రీడాభిరామము" గ్రంథకర్తయు, శ్రీనాథుని కాశ్రయదాతయు నయిన వినుకొండ వల్లభామాత్యుఁడు విజయనగరచక్రవర్తి ఇమ్మడి దేవరాయని కధీనముగ ములికినాటి మోపూరునుండి వినుకొండరాజ్యమును పాలించుచుండెను (Ind. Ant. vol. LVii. ౧౯౨౮ p ౮౧). ఇట్లెందరో చిన్న రాజులు ములికినాటి కధిపతులయి యుండిరి.

ఈవిధముగ సుమారు మూఁడువేల సంవత్సరములకు పూర్వము ములకనాటి బ్రాహ్మణు లుత్తరాపథమునుంచి బయలుదేరి, కన్యాకుమారిపర్యంతము దక్షిణాపథము నంతయు కాలక్రమమున నాక్రమించిరి. అక్కడివారని వ్యవహరింపఁబడువారు గోదావరీప్రాంతమునందుండు అత్త యను గ్రామనామమును గ్రహించిరేకాని, కొందరనుకొనునట్లు - నల్లకుతలు, ఎఱ్ఱకుతలనుంచి కాదు. వెల్లాలకులమువారు తమిళుశాసనములందు కృషికర్మచే జీవనము చేయుచుండిరని చెప్పబడినది. సుప్రసిద్ధగాయకాగ్రణియు, భక్తాగ్రేసరుఁడు నయిన త్యాగరాజువంశీయులు కాకర్లవారనియు, చెఱుకూరువారనియు వ్యవహరింపఁబడుచున్నారు.

ఇట్లు సంక్షిప్తముగ సూచింపఁబడిన ములకనాటి చరిత్ర హైందవసంస్కృతి చరిత్రయందును, సాంఘికచరిత్రయందును ప్రాముఖ్యము వహించినది.

క్రీ. శ. సం. 2030 లో — . కుటుంబము.



రసపుత్రయుగము

యం. రామారావుగారు, బి. యే., (ఆనర్సు); యమ్. ఆర్. ఏ.

౧
రసపుత్రు లెవరు?

క్రీ. శ. ౯, ౧౦, ౧౧ శతాబ్దములు భారతచరిత్రమునం దపూర్వశోభావంతములుగ నుండినవి. పరపాలనాపీడ నెఱుంగక దేశము సద్వంశజులును స్వతంత్రులు నగు రాజపుంగవులచే పాలింపబడుచుండెను. హైందవసంఘమున జాతి మత వైషమ్య మించుకేనియు లేక యైకమత్యము ప్రబలముగ నుండెను. ఇట్టిసమయమునం దనేకము లగు రసపుత్రవంశములు తలయెత్తనొడంగినవి. కేవల ప్రాచీనతకే గాక శౌర్య ధైర్యములకును, నిరుపమానదేశభక్తినిగూడ నీవంశములు విశ్వవిఖ్యాతి గాంచినవి. నూతనమతావేశసంభరితమై మెసపొటేమియా, ఇరాక్, బెలూచిస్థాన్ మున్నగు దేశములను కబళించి, లంఘితసింధువై మధ్యదేశమునంతను కబళించు నుత్సాహముతో పైబడవచ్చుచుండిన తురుష్క జైత్రయాత్రా దావానలమును గుహిలోట్ రసపుత్రవీరులు తమప్రతాపాగ్నిచే ప్రతిఘటించి యుపశమింప జేసిరి. బప్పరావల్ మొదలగు మహావీరు లీయుత్పాతమును ప్రతిఘటించియుండనియెడ భారతవర్ష మంతయు యవనాక్రాంతమయి, వారాణశీవిద్యాపీఠములందును గంగాసైకతవేదికాస్థలములందును ఫకీరులును, మొల్లాలును మహమ్మదీయతత్త్వవ్యాసంగ మొనర్చుచుండియుందురు.

ఇట్టి క్లిష్టసమయమున యాదృచ్ఛికముగ రంగస్థలికి బయల్వెడలి తురుష్కవాహిని నడ్డగించి భారతస్వాతంత్ర్యమును స్వబాహుబలముచే మూడు నాలుగు శతాబ్దము లతిజాగరూకతతో సంరక్షించిన యీ రసపుత్రు లెవరు? వారి నివాస మెయ్యది? మహమ్మదీయు లీదేశముపై దాడివెడలునప్పు డొక్కుమ్మడిగ వీరు రంగమున కేతెంచుట కేమికారణము. ఈ విషయ[ము] చర్చించుటయే యీ వ్యాసముయొక్క ముఖ్యోద్దేశ[ము].

అత్యంత వివాద్యమగు నీ విషయమునం లనేకములగు నభిప్రాయముల నిచ్చియున్నారు. కొ[ందరు] చరిత్రకారులు, విశేషించి పాశ్చాత్యులు శక బాహ్లికాది విదేశీయజాతులే రసపుత్రులైరని ప్రాయపడుచున్నారు. కొందర గ్నికులీయ వ[ాదము] ననువదించుచున్నారు. మూడవది దేశీయవాదము.

విదేశీయవాదము

పాశ్చాత్య చరిత్రకారులును, కొందరు హై[ందవ] పండితులును ౯ వ శతాబ్దమున భారతరంగము రించిన యీ రసపుత్రులు విదేశములనుండి యీ దేశమునకు దండెత్తివచ్చిన శక, పార్థి వాది మ్లేచ్ఛజాతులకు వారని యభిప్రాయపడుచున్నారు. రాజస్థానమును ప్రకటించిన టాడ్ దొరగారీ విదేశీయవాదమునకు ప్రథమోపపాదకులు. పిమ్మట విన్సెంటు [స్మిత్] గారీ వాదమును బలపరచుచు నిట్లు వ్రాసియుండి[రి].

"రాజపుత్ర స్థానముపైనను గంగామైదానముపైనను దండెత్తివచ్చిన విదేశీయులలో నెల్లరును హవరాజులతో జరిగిన యుద్ధములలో సమసియుండ ఈ హతశేషులు దేశీయులలో లీనమై, హిందూ[మత]మును గల మహాద్భుత సర్వగ్రహణ శక్తికి లోనై, తమ నవలంబించిరి. అట్టివారిలో శౌర్య ధైర్యసన్నలగు నాయకులుగ నుండినవారలు హిందూ[పద్ధతి] క్షత్రియులుగ బరిగణింపబడుచుండిరి. అదే గాండ్లు, శబరులు, ఖర్వులు మున్నగు నడవిజాతులు రఠోడ్, ఘూర్వార్, చందేల్ మున్నగు రాజపుత్రవంశములుగ మార్పు జెందినవి".

జస్థాన కథావళిని ప్రథమమున ప్రకటించిన టాడ్ అనువారిట్లు వ్రాసియుండిరి.

"భారతదేశమునందలి విదేశీయగణములకును శక హూణాదుల జైత్రయాత్రలకును పరస్పర సంబంధము గలదనుట నిర్వివాదాంశము. గుప్తసామ్రాజ్య వినాశకులగు శ్వేతహూణులతో సంబంధముగల ఘూర్జరగణము హిందూమతము నవలంబించుటచేసి ముఖ్యములగు రసపుత్రవంశము లాగణమునుండియే బయల్వెడలినవి. మహారాష్ట్రులగు నీ విదేశీయులు వైదికధర్మము నవలంబించు సందర్భమున వారలకును, భారతరామాయణాదులలోని వీరాగ్రణులకును సంబంధము లేర్పరుపబడియెను."

అగ్నికులీయవాదము

ఈ వాదమునుగూడ పెక్కుచరిత్రకారు లంగీకరించుచున్నారు. ప్రపంచము మ్లేచ్ఛాక్రాంతమై యమిత పీడ ననుభవించుచుండగా తన్నివారణార్థమై వసిష్ఠమహాముని తన హోమకుండమునుండి పరమార, చాళుక్య, పరిహార, చాహమానాఖ్యులగు నల్వురు యోధాగ్రేసరులను సృష్టించెనట. ఈగాథ ప్రథమమున "పృథ్వీరాజ్ రాసో" యను గ్రంథమున చేర్కొనబడి ప్రజాదరమునకు పాత్రమై రసపుత్రులచేగూడ విశ్వసింప బడజొచ్చెను. కాని యీ వాదమునందు దోషములు పెక్కులు గలవు. సాధారణముగ రాజవంశములు సూర్యచంద్రవంశములుగ నున్నవి. ఈ వాద మంగీకరింపబడినయెడల ముఖ్యములగు రాజపుత్రవంశములు సూర్యచంద్రానుగతములు గాక, అగ్నివంశములు గావలసి యుండును. మఱియును అగ్నిజత్వము, వారి యన్యదేశీయోద్భవమును, బ్రాహ్మణులచే నగ్నిసంస్కారత్వ వ్యాజమున వారలకు క్షత్రియత్వ మాపాదింప బడెనను నంశమును స్పష్టపరచుచున్నది. ఈ రసపుత్రులు సూర్యచంద్రవంశీయు లనుటకు ప్రబలములగు శాసనప్రమాణము లున్నవి. ౧౦ వ శతాబ్దమునాటి గ్వాలియర్ భోజశాసనమున కాన్యకుబ్జాధీశ్వరులగు ప్రతీహార రాజపుత్రులు శ్రీరాముని తమ్ముడగు లక్ష్మణుని సంతతివారలని పేర్కొనబడియున్నది. అటులనే హర్షుని శిలాశాసనములును, హమ్మీర మహాకావ్యమును చాహమానవంశము సూర్యవంశమని చెప్పుచున్నవి. ౧౧ వ శతాబ్దమునాటి శాసనములు చాళుక్యవంశము వారలు భారద్వాజగోత్రులనియు చంద్రవంశీయులనియు దెలుపుచున్నవి. ఇట్టి ప్రబల ప్రాచీనప్రమాణములను ద్రోసిపుచ్చి యాధునికుడగు 'చంద్'యొక్క గ్రంథముపై నాధారపడి రసపుత్రుల నగ్నికులు లనుట సమంజసముగ గన్పడదు. ఈ గ్రంథము మహమ్మదీయుల జైత్రయాత్రలు జరుగుచుండినకాలమున శాసనములు విస్మృతములై యుండిన కాలమున కల్పింపబడి యుండవలెను. లేనియెడల నా గ్రంథమునందలి విషయము లనుచితరీతిని సమన్వయింపబడి యుండవలెను. కవి కావ్యోపయోగార్థ మొకగాథను కల్పింప నయ్యది వాస్తవముగ బరిగణింపబడెనని చెప్పవలసి యుండును. కవి తా నుపపాదించిన యీ గాథ కించుకేని చారిత్రకప్రాముఖ్యము గలదని విశ్వసించినచో సూర్యచంద్రవంశములతో నీ యగ్నికులమునుగూడ చేర్చియేయుండును. అతడటుల చెప్పియుండకపోవుటయే యీ గాథ కేవల కల్పితము నవిశ్వసనీయమునని స్పష్టీకరించుచున్నది.

భాండార్కరుగారి వాదము

వీరివాదము నూతనము గాకున్నను అగ్నికులవాదమువలె కాక నూతనవ్యక్తిత్వము నొనగూర్చుచున్నది. పైన పేర్కొనబడిన యగ్నికులులగు రసపుత్రులు హూణులతో సంబంధముగల గుజారులని యభిప్రాయపడుచు వీ రీక్రిందికారణముల నిచ్చుచున్నారు :

౧. "హైహయాదిక్షత్రియులు పురాణములలో నన్యదేశీయులతో చేర్చి చెప్పబడియుండుటచే వారలు గూడ విదేశీయులై యుండవలెను.

కాని యీవాద మంతసమంజసముగ గన్పడదు. బాణుడు తన హర్షచరిత్రమున ప్రతాపవర్ధనుడు విదేశీయులగు హూణులను గుజారులను జయించెనని వ్రాసియున్నాడు. అంతమాత్రమున గుజారులుగూడ నన్యదేశీయులనియు, హూణులతో గూడ నీదేశముపై దండెత్తివచ్చి రనియు నూహించుటయు నస

మంజసములు. అదియేగాక హరివంశము మున్నగు పురాణములెల్ల హైహయు లుత్తమరాజవంశమునకు జెందినవార లనియు, హూణులు విదేశీయులనియు నేకగ్రీవముగ జెప్పుచున్నవి.

౨ "అన్యదేశీయు లత్యద్భుతముగ హిందూసంఘములోని కాకర్షింపబడి సూర్యచంద్రవంశీయు లగు క్షత్రియులుగ బరిగణింపబడి" రనుట.

ఈ యంశముగూడ వివాద్యముగనే గన్పడుచున్నది. ఎనిమిదవ శతాబ్దమునాడుకూడ హిందూసంఘమున మతసాంకర్య మసహ్యముగ నుండెనని స్పష్టపడుచున్నది.

౩. గుజారులనువారు విదేశీయులు. ప్రతీహార వంశీయులు కొందరు ఘూర్జరప్రతీహారు లని పిలువబడియుండుటచే వారుగూడ గుజారులు. ఇదియైనను సరియైన కారణముగ గన్పడదు. మూలవంశమునకు ప్రతీహారనామమాత్రమే యుండుటచే, యీ ప్రతీహారవంశీయులు తమకు వ్యక్తిత్వ మేర్పడజేసికొనునుద్దేశ్యముతో, తమనివాసస్థానమునుండి ఘూర్జరప్రతీహారు లనునామమును స్వీకరించిరి.

౪. "రాష్ట్రకూటశాసనములందును అరేబియన్ యాత్రికుల వ్రాతలయందును ప్రతీహారవంశము గుజారువంశముగ జెప్పబడియున్నది."

ఈ హేతువైనను సరియైనదికాదు. హైందవులు మహమ్మదీయులను యవనులని పిలుచుచుండిరి. యవన శబ్దము గ్రీసుదేశీయులకు వర్తించును. అంతమాత్రమున మహమ్మదీయులు గ్రీసుదేశమునుండి హిందూదేశముపై దండెత్తివచ్చి రనజనదు. ౧౩-వ శతాబ్దమున రాజపుత్రులు మహమ్మదీయు లందరిని తురుష్కులని పిలచియుండిరి. అందువలననే, ఆఫ్గన్, పర్షియన్ వాచ్యులగు మహమ్మదీయు లందరు టర్కీదేశీయులని చెప్పదగదు.

౫. "గుజరాత్ దేశమున కానామము చాళుక్య పరిపాలనానంతరముగూడ నొప్పుచున్నది. చాళుక్యులు ఘూర్జరవంశీయులు గానియెడల నానామము యుండదు."

ఆహేతుకత్వ మిందు స్పష్టముగ గన్పడుచున్నది. గుజరాత్ అనుదేశనామము గుజరాతీభాషనుండి వచ్చినదిగాని, తన్నివాసులగు జనులనుండి గాదు. అదియునుగాక చాళుక్యపాలనాకాలమున నానామ ముండినంతమాత్రమున చాళుక్యులు గుజారులనుట హాస్యాస్పదముగ నుండును. ఆంగ్లదేశము ఆంగిల్, శాక్సన్, జూట్, అనువారిచే నాక్రమింపబడియుండినను దేశనామ మాంగిల్ అనువారినుండియె వచ్చినది. అంతమాత్రముచే నాదేశమంతయు నాంగిల్ అనువారిచేతనే నివసింపబడియుండె ననవగునా? నార్మనులు, డేనులు, ట్యూడరులు, హానోవరినులు మున్నగు ననేకు లాదేశమున స్థిరనివాసము లేర్పరచుకొనిన పిమ్మటగూడ నాదేశమునకు నాంగ్లదేశ మనునామమె యుండియున్నది. అట్లనే భాషనుబట్టి వచ్చిన నామము చాళుక్యులను గుజారులుగ జేయజాలదు.

దేశీయవాదము

ఈ వాదము నంగీకరించువారలు రాజపుత్రులార్య సంతతివారలని చెప్పుచున్నారు. ఈ వాదమునందలి ప్రథమాంశము రాజపుత్రులకు వేదోక్తములగు గోత్రప్రవర లుండినవనుట. అవియే శాసనములలో నుదహరింపబడుచుండినవి. కాని కొందరు "పురోహిత ప్రవరో రాజ్ఞామ్" అను వాక్యము ననుసరించి యీ విషయమును ఖండించుచు, రసపుత్రులకు స్వగోత్ర ప్రవరలు లేవనియు, పురోహిత ప్రవరలే స్వీకరింపబడినవనియు వాదించుచున్నారు. కాని యీ విమర్శనము ప్రమాదజనితము. శాసనములలోని గోత్ర ప్రచురణము దీనిని ఖండించుచున్నది. ఆకాలమున గోత్రములను బట్టియే వ్యక్తివిభేదము చేయబడుచుండెను. పురోహిత గోత్రములనే రాజులు గ్రహించుచుండినయెడల పురోహితులు మారినపుడు రాజగోత్రములుగూడ మారుచుండవలెను. ఇయ్యది ప్రత్యక్షశాసన ప్రమాణమునకు విరుద్ధముగ నున్నది. సి. వి. వైద్య, డాక్టరు కృష్ణస్వామి అయ్యంగారు మున్నగు పండితులు దీనిని బలపరచుచున్నారు.

రసపుత్రస్థానమున కార్యులు చాలకాలమునకు ముందే వచ్చియుండి రనుట యీ దేశీయవాదమునందలి రెండవయంశము. రసపుత్రు లన్యదేశీయులు గానియెడ మహమ్మదీయ దండయాత్రలకు పూర్వ మేమయియుం డిరి? మధ్యదేశ మసంఖ్యాకములగు విదేశీయ దండయా త్రలకు లోనయి కష్టపరంపరల ననుభవించుచుండుటచే, నీ యార్యక్షత్రియులు యథాసాధ్యమగు రీతి నీ యన్య వాహినుల నెదిర్చియు, విజయము దుర్లభమగుటచే, సుదూరమును, దుస్సాధ్యము నగు మరుదేశమునకు శాంతి కాంక్షచే వలసపోయియుండిరి. ఆ ప్రదేశ మప్పుడు జం గలదేశ మని పిలువబడుచుండెను. ఈ నూతన నివాస మున స్థిరపడి, తమ ప్రాచీనసంస్థలను ఆచారములను సం రక్షింప జేసికొనుచుండి యవనానలము ప్రజ్వరిల్లి హిం దూమత విధ్వంసనా దీక్షితమై బయల్వెడలినప్పుడు, చిర కాల సంరక్షితములగు స్వమతాచారముల నకాలవిధ్వం సము బారిపడకుండ జేసికొని యాత్మగౌరవమును కాపా డుకొనుటకై యీ సనాతనక్షత్రియ కుటుంబము లాధ్యా త్మికావేశముతో విజృంభించి, యొక్క పెట్టున రంగస్థల మునకు దుమికిరి. ఈమరుదేశమున కార్యసంపర్క ముండె ననుటకు పెక్కు నిదర్శనములు గలవు.

౧. జరాసంధునిచే పీడింపబడి శ్రీకృష్ణుడు మొదట ద్వారకకును, పిమ్మట ఘూర్జరమునకు ప్రతి నామమగు నానర్త దేశమునకును వలసపోయెను.

౨. ఉత్తంకుడను బ్రాహ్మణుడు నిర్జలమగు మరుదేశమున నొక యాశ్రమము నిర్మించుకొని శ్రీకృ ష్ణు నాశ్రయించి దానిని సజలము గావించెను. పిమ్మట నాతడు కువలాసుడను నయోధ్యాధిపునిచే దుంధుమారు డను రాక్షసుని నిహతుని గావింపజేసెను.

3. శ్రీమద్రామాయణమున శ్రీరాముడీనిర్జన ప్రదేశమును జూచి దయార్ద్రచిత్తుడై దీనిని జలవంతము గను, సస్యశ్యామలముగ నొనరించెనని చెప్పబడియున్నది.

౪. అజ్మీర్ దేశమునందలి పుష్కరమును మహాక్షేత్రము మహాభారతమున పేర్కొనబడియున్నది.

౫. వసిష్ఠు డర్బుదతీర్థపరిసరమున దనయాశ్రమ మును నిర్మించుకొనెనని గూడ నా గ్రంథముననే గలదు.

౬. కనోజ్పాలకులగు రాథోడ్ రాజపుత్రులు జయచంద్రుడు యవనులచే రణనిహతుడయిన పిమ్మట మరుదేశమునకు వలసపోయిరి.

౭. అలెగ్జాండరుతో పోరాడియుండిన మల్లాంయ్ అను జాతివార లీమరుదేశమునకు వచ్చినటుల నాణెముల నుండి తెలియుచున్నది.

౮. గౌర్ రాజపుత్రులు స్థానేశ్వరప్రాంతముల నుండి వచ్చిరి.

ఈ పై విషయములనుండి విదేశీయవాదము కేవల చారిత్రక ప్రమాదముపై నాధారపడి యున్నదనియు, దేశీయవాదము ప్రబలప్రమాణ సహితమైనదనియు స్పష్ట మగుచున్నది. విదేశీయులు హిందూమత మవలంబించి దేశీయులతో గలసియుండిన నుండవచ్చును. గాని యంత మాత్రమున వారికి జాతిగౌరవమును నిరుపమోత్కృష్ట తయు నవిమర్శితముగ నీయబడెననుట సహేతుక ముగ గన్పడదు. ఎన్నియుత్పాతము లేతెంచినను క్షత్రి యజాతియంతయు నంతరించెననుట యవిశ్వసనీయము. అటుల నాజాతు లుండియుండినప్పుడు తదీయములగు గౌరవాదులు కేవల మ్లేచ్ఛులును విదేశీయులు నగువారికి నచిరాగతులయినవారికి మతగ్రహణవ్యాజమున నాపా దింప బడిననుట హేతుదూరముగ నుండును. విధి ప్రతి కూలము మహాపురుషులకు గూడ దుర్లంఘ్యము. కాల వైపరీత్యమునుబట్టి యుత్తములును, ప్రబలులును గూడ ప్రచ్ఛన్నతను వహింపవలసివచ్చును. విధి యనుకూలించి నపుడును, ఆత్మగౌరవమును, ఆత్మసంస్థితియు గూడ సందే హాస్పదములగు నవస్థ వచ్చినప్పుడు నిర్వర్ణ్యమగు నుత్తే జము గల్గి శతాధికవిజృంభణము నొనగూర్చుట ప్రపం చానుభవమునకు విరుద్ధము గాదు. పాండవులు కాలవైముఖ్య మునం జేసి ప్రచ్ఛన్నత నంది యాత్మగౌరవమును నిల్పు కొనుటకై సత్యశౌర్యమును జూపి శత్రునిర్మూలన మొనర్చి యుండిరి గదా. అటులనే జైత్రయాత్రల యలజడి గాగలేక సనాతన క్షత్రియు లచిరకాలవిధిప్రసాదా

కాంక్షులై యాత్మరక్షణార్థము మధ్యదేశమునుండి మరుభూమికి వలసపోయి హైందవగౌరవమును హిందూమతస్థైర్యమును నిర్మూలింప బద్ధకంకణులై తురుష్కులీ దేశముపై దాడివెడలినప్పుడు ప్రాణాధికమగు నాత్మగౌరవమును స్వమతాచారములను రక్షించుకొనుటకై తమ ప్రచ్ఛన్ననివాసమునుండి నూతనోత్సాహముతో బయల్వెడలి, యార్యశౌర్యము రక్తనాళములలో సంక్షోభము నొనగూర్ప నిరుపమధైర్యసాహసములను జూపి మ్లేచ్ఛులను ప్రతిఘటించియుండిరని చెప్పుటలో నిర్హేతుకత్వమును యవిశ్వసనీయతయు నెంతమాత్రము నుండజాలవు. రసపుత్రు లార్యక్షత్రియుల సంతతివారలే. వారలు స్వరక్తప్రాణములను ధారవోసి సంరక్షించినది వైదికమును, సనాతనమునగు హిందూధర్మమునే యనుట నిర్వివాదాంశము.

౨

రాజపుత్రయుగమునందలి పరిస్థితులు

క్రీ. శ. ౬౫౦—౧౨౦౦

భాషలు

మత రాజకీయపరివర్తనములవలన దేశభాష లెక్కుడు ప్రాముఖ్యము నందినవి. ఇప్పటివరకు నుపయోగమునం దుండిన ప్రాకృతభాష లీకాలమున సంస్కృతసమ్మిశ్రితములై దేశభాషలుగ మారుచుండినవి.

సంఘము

ఈకాలమున జాతివిభేదము లిప్పటియంత సునిర్ణీతములై వివిధములగు నుపజాతులు కల్పింపబడియుండలేదు. బ్రాహ్మణులు దమ నివాసస్థానములచే గాక గోత్రప్రవరలచేతనే గుర్తింపబడుచుండిరి. క్షత్రియులలో రాజపుత్ర, క్షత్రి, బియాస్, మరాఠా మున్నగు విభేదములు లేకుండుటచే వారలలో నన్యోన్యసంబంధములు నైకమత్యమును ప్రబలియుండినవి. వైశ్యులలో పెక్కుమంది బౌద్ధమతమును విడనాడి హిందూమతమును తిరిగి స్వీకరించి విశేషముగ వైష్ణవసిద్ధాంతము ననుసరింపజొచ్చిరి. బ్రాహ్మణ క్షత్రియు లొకరివృత్తుల నింకొకరవలంబించుటకు స్వాతంత్ర్య మొసగినది. ప్రజాసామాన్యము కర్షకులుగ నుండి యారవవంతు రాజునకును, ఇరువదవవంతు బ్రాహ్మణులకును, ముప్పదవభాగము దేవతలకు నిచ్చుచుండిరి. బ్రాహ్మణ క్షత్రియులు వైశ్యవృత్తియగు కృషి నవలంబించుటచే వైశ్యులు శస్త్రాభ్యాసము చేయు నధికారము గల్గియుండిరి. ఎంతో యుపద్రవము గల్గినను బ్రాహ్మణునికి లవణ, తైల, మధు, సురా, మాంస, క్షీరవిక్రయము నిషేధింపబడెను. అహింస సామాన్యధర్మముగ నుండెను. వివిధజాతులలో సహపంక్తిభోజనము నిషేధింపబడియుండకుండుటయే గాక శూద్రులలో గొందరికికూడ బ్రాహ్మణులతో భోజనము చేయు నధికార మొసంగబడియుండెను. చక్కని సన్నబట్టలును కుండలాద్యాభరణములును ధరింపబడుచుండినవి. స్త్రీలు ఘోషాపద్ధతి నవలంబించుచుండినను ఉత్సవోపద్రవాది యసాధారణ సమయములలో దానిని త్రోసిపుచ్చుచుండిరి. ఈకాలముననే బాల్యవివాహము లాచరణలోనికి వచ్చియుండినవి.

మతము

జైనబౌద్ధ మతము లంతరించుటచే హిందూమతము ప్రబలుచుండెను. పురాణములు బహుసంకలనములకు లోనై ప్రధానదేవతాపరములుగ క్రోడీకరింపబడినవి. రాజులును ధనాధికులును పెక్కుదేవాలయములను నిర్మించుచుండిరి. విగ్రహారాధనమును, తత్సాధకము లగు నాగమాదిగ్రంథములును, యతి, సన్న్యాసి, తపస్విగణములు నభివృద్ధి నందుచుండినవి. వైదికధర్మము లింతవరకు నంతరించియుండలేదు. ఆత్మయందలి విశ్వాసమును పాపభీతియును, నైతికాధ్యాత్మికజిజ్ఞాసయు నాకాలపు హిందువులకు ప్రత్యేకముగ నలవడియుండినవి. శైవమతము మిక్కిలి ప్రబలముగ నుండెను. శంకరకుమారిలాదులు దానికి పునాదివైచిరి.

రాజకీయము

ఎల్లెడల నారాజులే స్వతంత్రముగ పరిపాలన మొనర్చుచుండినను, ప్రజలకుగూడ పాలనకార్యము

ంచుక స్వాతంత్ర్య ...డెను. రాజనియమము ప్రజాభి
ప్రాయము ననుసరించి యుండెను. క్రొత్తదేశములు
జయింపబడినప్పుడు నిర్జితరాజవంశమునందలి యొకని
ఆ దేశమునకు సామంతునిగ నియమించుట యాచార
మయియుండెను. సమ్రాట్టులు మారుచుండినను స్థానిక
ప్రభుత్వము యథాపూర్వముగనే సాగుచుండెను.
రాజులు సుశిక్షితములగు స్థానికబలముల నుంచుకొను
చుండిరి. రాజశాసనములు ధర్మశాస్త్రసంబద్ధములుగ
ప్రజాభిప్రాయానుకూలములుగ నుండెడివి. సస్యముల
పై సారవంతును, వాణిజ్యమున సుప్పదవవంతును
సుంకముగ గ్రహింపబడుచుండెను. దేశమునం దనేక
రాజ్యము లుండినవి. వానిలో గొన్ని యితరులనుండి
స్వప్నము గోనుచు సామ్రాజ్యములుగ నుండినవి. ఒక్కొక
రాజ్యమును భుక్తి, విషయ, మండల విభాగములకు
లోనై యుండెను. కొన్ని శాసనములనుండి యీ క్రింది
రాజకీయోద్యోగులు దెలియబడుచున్నారు:

రాజరాజానకులు=సామంతులు

రాజపుత్రులు=రాజకుటుంబములోనివారు

రాజామాత్య=మంత్రులు

మహాసంధివిగ్రహిక=అన్యరాష్ట్రములతో గల వ్యవ
హారములను బరిశీలించువాడు.

మహాక్షపటలిక=రాష్ట్రాదాయమును జూచువాతడు.

మహాసేనాధిపతి

మహాప్రతీహారి

మహాదండనాయక

ఈ క్రిందివారలు స్థానికోద్యోగులుగ గన్పడు
చున్నారు.

దశాపరాధిక=పదివిధములగు నపరాధులను దండించు
[వారు

చౌరోద్ధారణిక=దొంగలను పట్టువారు

శౌల్కికులు=సుంకము వసూలు చేయువారు

గౌల్మికులు=పోలీసుఠాణా అధికారులు

క్షేత్రపులు=వ్యవసాయమును పెంపొందించువారు

ప్రాంతపాలురు=పొలిమేర కాచువారు

కోష్ఠపాలురు=దుర్గములు గాచువారు

గ్రామములలో కరగ్రాహకులు వంశానుక్రమ
నిర్ణీతులైనను, భుక్తివిషయాధికారులు రాజుచేతనే
నియమింపబడుచుండిరి. పట్టణములు పురపాలకాధికారు
లచే పాలింపబడుచుండెడివి. వ్యక్తిత్వమును పలుకుబడి
యు గలవార లందరును మహాజనములను సంఘముగ
నేర్పడిరి. వారి నాయకునికి మావియ్యాకు డనిపేరు. బజా
రులను పరిచూచుట, దేవాలయములకై సుంకములను
విధించుట, సురావిక్రయశాలలనుండి ½ భాగమున
కరద్రమ్మము వంతున గైకొనుటయు నాతనికి కర్తవ్య
ములు. నివర్తన మనుమానముచేనైనను, బీజపరిమితి
ననుసరించియైనను భూములు కొల్వబడుచుండినవి. రాజ
భాగము ధాన్యరూపముననే పరిగ్రహింపబడి, గ్రామ
ములందే నిలువ చేయబడుచుండెను. క్రయవిక్రయా
దులు వస్తుపరివర్తనమూలముగనే జరుగుచుండెడివి.
ఆదివరాహ, విగ్రహపాలీయ ద్రమ్మములను ప్రధాన
నాణెములును, వింశోపక, కాకిని, కరాటక, కపర్దక
యను నితర నాణెములు నా కాలమున వాడుకలో
నుండినవి.

సైన్యములు

సామంతులు కొన్ని బలములను దమయేలికకు
పంపుచుండిరి. వానిలో గజతురగపదాతులు ప్రధాన
విభాగములుగ నుండినవి. వంగాధిపులగు పాలరాజులకు
నౌకాబలములు గూడ నుండినవి. సైన్యమునం దుద్యోగ
విభాగములును చారులును గూడ నుండిరి.

హైందవ చరిత్రమునందు తొమ్మిది పది శతాబ్ద
ములు శాంతిమయములుగ నుండినవి. మతవైమనస్యము
లేక దేశమంతయు నొకేమతము నవలంబించి యుండెను.
జైనబౌద్ధమతము లంతరించినవి. ఇస్లా మింకను పొడ
సూపలేదు. శైవ, వైష్ణవ, ద్వైతాద్వైత విశిష్టా
ద్వైతాది విభాగము లింకను వచ్చియుండలేదు. పర
పాలనము లేకుండుటచే దేశమునం దశాంతియు పీడనము
నించుకంతయు లేకుండినవి.

క్రీ. శ. ౧౦౧౦—౧౨౦౦

జాతి

ఈ కాలమున వివిధములగు జాతిభేదము లుద్భవించినవి. బ్రాహ్మణులలో నివాసములనుబట్టియు నింటిపేరులనుబట్టియు నుపజాతు లేర్పడసాగినవి. వంగ, కాయస్థ, ఓడ్ర, ఆంధ్ర, ద్రావిడాది విభజన మిట్టిదే. క్షత్రియులు యోధ, కర్షక, ఔత్తరాపథ, దాక్షిణాత్య యను భేదములను పాటింపదొడంగిరి. ఆ కాలమున పంచములలోగూడ ననిమిదిజాతు లేర్పడినవని అల్ బెరూనీ యను ప్రయాణికుడు వ్రాసియుంచెను. ద్విజులలో సంకీర్ణజాతీయ వివాహములు పోయి సజాతీయులతోడనే వివాహములు జరపు నాచారము వాడుకలోనికి వచ్చెను. బాల్యవివాహములు ప్రబలి విధవావివాహములు నిషేధింపబడినవి.

మతము

పశ్చిమోత్తరమున నిస్లాముమతము వ్యాప్తిలోనికి రా సాగెను. పంజాబునందు జైనమతము కొంచెము తలయెత్తసాగెను. దాన దిగంబర శ్వేతాంబర విభాగము లేర్పడినవి. దక్షిణమున దిగంబర జైనులు తత్సము సంస్కృతమును వాడుకచేసి దేశభాషలను పెంపొందించిరి. వంగదేశమున వైష్ణవమతము ప్రబలజొచ్చెను. బుద్ధుడు విష్ణువు నవతారముగ నంగీకరింపబడెను. కృష్ణభక్తియు, తదారాధనమును విస్తరింప, పెక్కుమంది బౌద్ధులు వైష్ణవు లగుచుండిరి. [illegible] తత్త్వమును దక్షిణమున వేదాంతము [illegible] నకు నూతనచ్ఛాయ నొసంగినవి. ద్రా[illegible] లో వైష్ణవమతమును, కర్ణాటకమున వీర[illegible] ముఖ్యము నందినవి. వేదాధ్యయనమునం [illegible] ట మగుటచే వసుకరుడను కాశ్మీరబ్రాహ్మ[illegible] వ్రాసిపెట్టెను. నిత్యాగ్నిహోత్రము పరిత్య[illegible] విగ్రహారాధనము గృహస్థుల యిండ్లలో [illegible] నాక్రమించెను. దేవాలయములు, మఠములు, [illegible] ములు తంత్రగ్రంథములు, మితాక్షరి బ్రహ్మ[illegible] యము మొదలగు గ్రంథములు నభివృద్ధిలో[illegible] డినవి. స్థలపురాణములు నుపపురాణములు [illegible] ననే రచియింపబడినవి.

భాషలు

ఈ కాలమునకు దేశభాషలు మిక్కిలి వృద్ధి[illegible] బడి, వాఙ్మయములు నిర్మింపబడుచుండినవి. [illegible] మాతృక, నాగరీ, అర్ధనాగరీ, సైంధవ, [illegible] దిర్వరీ, గారీ మున్నగులిపులు వాడుకలో [illegible] సంస్కృత గ్రంథములుకూడ పెక్కులు [illegible] చుండినవి. కాశ్మీరము, కాశీ, నడియా ([illegible]), తంజావూరు, కల్యాణి మున్నగునవి ప్రధాన విద్యా[illegible] లుగ నుండినవి. అలంకార, వేదాంత, ధర్మ[illegible] న్యాయ, వ్యాకరణ, జ్యోతిష, వైద్యాది [illegible] లన్నియు చక్కగ నభివృద్ధి నందియుండినవి.

ప్రాచీన తక్షశిలా విశ్వవిద్యాలయము

సామవేదం జానకిరామశర్మగారు (రామకృష్ణసమితి)

ప్రాచీనకాలమున తక్షశిలానగరము విశేష కీర్తిని వహించి యుండెను. భారతదేశము[illegible] పశ్చిమోత్తరముగ నున్న గాంధారదేశమునకు తక్షశిలానగరము రాజధానిగ నుండెడిది. ఇది వ్యాపారము[illegible] ముఖ్యకేంద్రస్థానమై యుండెను. రాజకీయముగను [illegible]ముగను తక్షశిలానగరము విశేషమహత్త్వము గలిగి [illegible]డెడిది. ఇది భారతదేశమునుండి పశ్చిమముగ మధ్య[illegible]కేగు బాటపై నుండెను. ఈ మార్గమునుండియే [illegible] వర్తకులును, శత్రువులును వచ్చుచుండిరి. ఏ [illegible]ను పశ్చిమోత్తరదిక్కునుండి భారతదేశము[illegible]యించుటకు సంకల్పించిన, అతని నడ్డగించుటకు [illegible] నున్న తక్షశిలానగరమే యుత్తర[illegible]. ఇట్లగుటచే తక్షశిలానగరము భారతదేశమునకు [illegible]పాలకుని వంటిదని చెప్పగలుగుచున్నాము. తక్ష[illegible]రము ప్రాచీనకాలమున సుప్రసిద్ధవిశ్వవిద్యాల[illegible]ముగకూడ నుండెను.

ప్రాచీనభారతదేశమును గూర్చి కొంతవఱకు [illegible]యుండుటచే తక్షశిలావిశ్వవిద్యాలయము ప్రాచీన[illegible]న భారతదేశమందు ప్రధానమును ప్రథమమును [illegible] విశ్వవిద్యాలయమని చెప్పగలుగుచున్నాము. [illegible]టె 6, 7, వందల సంవత్సరములకు పూర్వ[illegible]విద్యాలయము కేవలము స్థాపింపబడుటయేగాక, [illegible] యున్నతస్థితి నొందియుండెను. ఈవిద్యాల[illegible]యొక్క స్థాపనను గాని, అభివృద్ధిని గాని, పతన[illegible]గాని తెలియజేయు శిలాశాసన మొక్కటియు [illegible]పోవుట మిగుల విచారవిషయము. భారతదేశ[illegible] ప్రాచీనవిశ్వవిద్యాలయము లనేకములు బౌద్ధమ[illegible] స్థాపింపబడినపిదప నెలకొల్పబడినవి. కాశీ, నాలందా, విక్రమశిలా, వల్లభీపురములగు విశ్వవిద్యాలయ[illegible] [illegible] కానిపించుచున్నవి. కాని తక్షశిలా విశ్వవిద్యాలయస్థాపనము వీటికంటె పూర్వమై యుండెను. బౌద్ధజాతకకథలందు తక్షశిలానగరము యొక్క రాజకీయ, సాంఘిక, ఆర్థికావస్థలను దెలుపు సంగతులు దొరకగలవు. ఈ కథలవలన మనము విశ్వవిద్యాలయమును గూర్చి కొంత తెలిసికొనగలము. ప్రాచీనకాలమందలి యాత్రికులును ఇతిహాసకారులును, తక్షశిలానగరమును గూర్చి పలుమారులు వచించియున్నారు. దాని విద్యాలయమును గూర్చిన వర్ణనలు గూడ అచ్చటచ్చట గానబడుచున్నవి. నాలందా విశ్వవిద్యాలయముయొక్క స్థితి ఈత్సింగ్ [illegible] హ్యూయాన్‌చాంగ్‌లవలనను, విక్రమశిలా విశ్వవిద్యాలయము తారానాథునివలనను దెలియవచ్చినట్లు తక్షశిలావిశ్వవిద్యాలయమును గూర్చిన సంగతి యేభారతీయునివలన గాని, విదేశీయునివలనగాని లభించియుండలేదు.

ఇతిహాసకారుడగు [illegible] తక్షశిలానగరమును గూర్చి కొద్దిగ వ్రాసెను. గాని విశ్వవిద్యాలయమును గూర్చి మిక్కిలి తక్కువ. తక్షశిలానగర ఆర్థిక, సాంఘిక పరిస్థితులు ఇతర లేఖకులుగూడ విశ్వవిద్యాలయమున కుచితస్థానమీయ మఱచునట్లు జేసినవి. కాని విశ్వవిద్యాలయమందలి విద్వాంసులకీర్తి యెన్నటికిని దాగియుండజాలదు. వారివలన విద్యాలయముయొక్క అస్తిత్వమును మహత్త్వమును వెల్లడియైనది.

ప్రభుత్వముయొక్క ప్రాచీన తత్త్వశోధకులు గూడ మాకు తెలిసినదాని నభివృద్ధి పొందించుటకు యత్నించుచున్నారు. పంజాబునందు సైనికస్థానమైన రావల్‌పిండియను నొకపట్టణము గలదు. అచ్చటకు ౨౦ మైళ్ల దూరమున తక్షశిలానగరముండెను. సుప్రసిద్ధపండితుడగు సర్ జాన్ మార్షల్ మహాశయుడు [illegible] మతిపవిత్రమని నుడివెను. నేడు ప్రాచీనపట్టణముయొక్క పాడుబడిన

[illegible] కట్టడములు బయల్పడుచున్నవి. ప్రాచీన శాస్త్రవేత్తల ప్రయత్న ఫలితముగ తక్షశిలా నగర [illegible] సాక్ష్యము [illegible] !

బౌద్ధకాలమునకు ముందే తక్షశిలా విశ్వవిద్యాలయము స్థాపింపబడినదని చెప్పియుంటిమి. భారతదేశ మందలి పెక్కు విశ్వవిద్యాలయములు ఏదియో నొక ధర్మప్రచారము నాదర్శముగ నుంచుకొనియే స్థాపింపబడి యుండినవి. ఐనను విద్యాలయమందలి విద్యార్థుల శిక్షణమునకు మాత్రము లోటుగలిగెడిదికాదు. కాశీ హిందూ ధర్మములకు కేంద్రస్థానమై యుండెను. హిందూధర్మము అభివృద్ధిలో నున్నపుడు కాశీపట్టణమునకు ఖ్యాతి మెండాయెను. నాలందా, విక్రమశిలా విశ్వవిద్యాలయములు బౌద్ధధర్మములకు కేంద్రస్థానములై యుండెనుగాని, తక్షశిలావిషయమై యెట్టినిర్ధారణచేయుటకును వీలుకాదు. ఇచ్చట మొదటినుండియు జీవనమున కనువగు ముఖ్యవిషయముల నాదర్శముగ నుంచుకొని శిక్షింపుచువచ్చిరి.

ప్రాచీనకాలమున పలుసారులు విదేశీయులు భారతదేశము నాక్రమించుచువచ్చిరి. దీనికి ఫలితముగ భారతదేశమున భిన్న భిన్న మతములును, ఆదర్శములు, భాషాదికములు మిళితమైయున్నవి. ఐనను ఆర్యులు సంఘీభావముచే వాటిని జయించి ఆర్యధర్మముల కాపాడిరి. తక్షశిలా నగర మిట్టిసాంఘికమునకు కేంద్రము.

కనిష్కుని కాలమున భారతదేశమునకును, చీనా, రోము దేశములకు రాకపోకలుండెడివి. దీనికి ఫలితముగ చీనానుండి ధర్మములును, రోమకదేశమునుండి వ్యాపారసంబంధములును, [illegible] చిత్రకళలును [illegible] స్థాపింపబడినవి. ఇంతియేగాక, భారతీయవిద్యలకు గూడ గొప్పకేంద్రస్థానమై యుండెనని జాతకకథలవలన తెలియుచున్నది. కాశీ, మగధ, మిథిల, ఉజ్జయిని, సింధు మొదలగు ప్రాంతములనుండియు, ఇరాన్, మధ్య ఆసియాదేశములనుండియు కూడ విద్యార్థు లిట శిక్షణముబడయుటకు వచ్చుచుండెడివారు. విద్యాలయమందు బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యవిద్యార్థులకే [illegible] స్థానముండియుండెను. [illegible] [illegible] మును సమర్థులగు [illegible] వారు. [illegible] భవనము లుండెడివి. ఒకొక్క యుపాధ్యాయునికడ సుమారు అయిదు వందల మంది విద్యార్థు లుండెడి వారు. వీరికి తోడుగ నొక చిన్న యుపాధ్యాయుడు గూడ నుండెడివాడుగ గలదు. వేదము, శాస్త్రము, శిల్పము, ఆయుర్వేదము, చిత్రకళ, రాజనీతి, ధనుర్విద్య మొదలగునవి విద్యాలయమున నేర్పబడువానిలో ముఖ్యములుగ నుండెడివి. వ్యాకరణశాస్త్రమున భారతదేశమందు "పాణిని"తో సమానుడు పుట్టియుండలేదు. ఆయన వాసస్థానము తక్షశిలాప్రాంతమై యుండెను. పాణిని [illegible] చార్యు లీవిద్యాలయమున అధ్యాపకులుగ నుండుట సంభవించియుండవచ్చును.

ఇంతియేగాక తక్షశిలానగరము వైద్యశాస్త్రమునకు గూడ ప్రాముఖ్యము వహించియుండెను. విద్యాలయ మున్నంతకాలము ఆయుర్వేదమున నద్వితీయకీర్తి గాంచియుండెను. ఆత్రేయమహర్షి యిచట అధ్యాపకులుగ నుండియుండిరని చెప్పుచున్నారు. బుద్ధదేవుని [illegible] లీనుడును, మగధాధిపతియునగు బింబిసారుని [illegible] డగు జీవకుడిచ్చటనే వైద్యశాస్త్ర మభ్యసించియుండెను. ఆయుర్వేదమున సుప్రసిద్ధగ్రంథమును రచించిన [illegible] భిషగ్వరు లిచ్చటనే యుండిరి. జీవకు డిచట [illegible] ములు వైద్యశాస్త్ర మభ్యసించియుండెను. [illegible] ధ్యాయు లాతని బిలిచి "తక్షశిలానగరమున [illegible] కక్కరకురాని చిన్న మొక్కనుగాని, తీగెను గాని, [illegible] తెమ్మని" యాజ్ఞాపించెను, ఆతడు లక్ష్యముతో [illegible] కట్టి "నిరుపయోగవస్తువు గానరాకుండుటచే [illegible] తిరిగివచ్చెను. దీనిచే తక్షశిలానగరమున నెట్టి [illegible] యోగములగు వస్తువులుండెడివో, యచటి విద్యార్థు [illegible] వైద్యజ్ఞానము గలిగియుండెడివారో తెలుసుకొనగలుగు చున్నాము.

మరియు రాజనీతికిని [illegible] నచట [illegible] స్థానముండెను [illegible]

[illegible] దేశములనుండి చాలమంది రాజకుమారులు వచ్చుచుండెడివారని జాతకకథలయందు గలదు. వీరిసంఖ్య [illegible]కాధికముండెడిదట. దీనివలన నచట రాజకుమారులకు ప్రత్యేకశిక్షా విద్యాశాఖ గూడ గలదని తెల్లమగుచున్నది.

అర్థశాస్త్రనిపుణుడగు చాణక్యుడుకూడ ఇచ్చటనే నివసించుచుండెను. భారతదేశమును యవనుల నుండి రక్షించినట్టి చంద్రగుప్తుడీతని శిష్యుడు. దీనిని గూర్చి హావెల్ ఇట్లు పలుకుచున్నాడు. "సికిందర్ భారతదేశమునుండి సంవత్సరమున కేగుననగా, ఆతడు జయించినచోట్లయందే విద్రోహము ప్రారంభమాయెను. [illegible]విద్యాలయస్థానమగు తక్షశిలానగరమే దీనికి ముఖ్యస్థానము. ఇచట ఉన్నతరాజకీయవేత్తలలో [illegible] ఒకానొక బ్రాహ్మణుడుండెడివాడు. అత[illegible] యుద్ధవిద్యయందును బారంగ[illegible] అంభి సికిందర్‌తో గలసి [illegible]ని దేశద్రోహ మొనర్చెను. ఇట్లు దేశద్రోహ[illegible] ఆందోళనమే భారతీయులను [illegible]నుండి రక్షించెను. మఱియు దేశమందు సువ్యవ[illegible] సామ్రాజ్యమునుగూడ స్థాపింపజేసెను. దానికి చాణక్యుడును, చంద్రగుప్తుడును మంత్రిసామంతులు. [illegible] చాణక్యుడు తన తీక్ష్ణబుద్ధిచే తాత్కాలి[illegible] నూహించి, చంద్రగుప్తుని దేశోద్ధరణకు ప్రోత్సహించి, దీక్షవహించునట్లు చేసెను. ఆతడు చంద్రగుప్తుని యవనులను జయించుటయందును, విశాల సామ్రాజ్యస్థాపనమందును అత్యంతసాహాయ్య మొనర్చెను. [illegible] మనగా, తక్షశిలారాజభవనమే దేశద్రోహమునకు కారణమైనదైనను, తద్విశ్వవిద్యాలయము నుండియే దేశోద్ధారక విజయమంత్రము ఘోషింపబడియుండెను.

తక్షశిలా విశ్వవిద్యాలయము ఆర్యధర్మముల నాద[illegible] బౌద్ధకాలమునకు బూర్వమే స్థాపింపబడియుండినది. [illegible] అచటివిద్యార్థులకు బ్రహ్మచర్య వ్రతాచరణ [illegible]. [illegible] విద్యాలయమందలి విద్యార్థు లెట్లు జీవితమును గడపుచుండినదియు, ఎట్టిశిక్షణము నొందియుండినదియు సమగ్రము వర్ణించుట సాధ్యము గాకున్నను, తెలిసినంతవఱకు తత్ శిక్షణము మాత్రము మిగుల చిత్తాకర్షకమై ఆధునిక శిక్షణపద్ధతులను బోలియున్నట్లు తెలియనగును. విద్యాలయమందలి విద్యార్థులు మూడువిధములుగ నుండిరి.

౧. ధనికులగు విద్యార్థులు తమకగు వ్యయమును, గురుదక్షిణను ఇచ్చుచుండెడివారు. వీరెల్లరుదును గురుపుత్రులవలెనే వర్తించుచుండిరి. వీరికి ప్రత్యేకముగూడ శిక్షను పొందు నవకాశముండెడిది. విద్యాలయమందే [illegible]యునికియు, భోజనాదిసౌకర్యములను ఏర్పరుపబడియుండినవి. ఉపాధ్యాయులు వారిని పుత్రసములుగ భావించుచుండిరి. విశేషముగ నీశ్రేణియందు రాజకుమారులుండెడివారు.

౨. దరిద్రులుగనుండి విద్యాసక్తిగలవారికి గూడ నచట అవకాశముండెడిది. వారు పగలంతయు శ్రమయొనర్చి, దినవెచ్చమును సంపాదించెడువారు. రాత్రులందుమాత్రమే విద్యాభ్యాసమునకేతెంచెడివారు. చాలమంది విద్యార్థుల కుపాధ్యాయుల గృహములందును, విద్యాలయమునందును పని దొరకుచుండెడిది. వీరుమాత్రమే నగరమందుండెడివారు.

౩. విద్యాసక్తి గలిగి జీవితకాలమంతయు విద్యావ్యాసంగమునందే గడుపనిశ్చయించుకొనిన వారికి గూడ నచట స్థానముండెడిది. విద్యాభ్యాసమైనపిదప ఖర్చంతయు నీయగలవాడనని, గురునియెదుట సమ్మతించినచో, వారికి గురుఖర్చు లాచార్యు లొసంగుచుండువారు. వీరు ప్రథమశ్రేణియందలి విద్యార్థులవలె విద్యాలయమందే యుండెడివారు.

దీనివలన విద్యాలయమందలి విద్యార్థులకు స్వయంసాహాయ్యము ముఖ్యముగ నేర్పబడుచుండెడిదని తెలియవచ్చుచున్నది. అచట దృఢవ్రతులయి, పరిశ్రమయొనర్చుచుండువారికే స్థానమును, సహాయము జేయుటయు నుండెడిది. విద్యాలయమున ఆచారాదికములననుసరించి శిక్షగరపబడుచుండెడిది. నియమానుసారముగ [illegible]

[illegible] దండింపబడుచుండిరి. రాజకుమారుడగు బ్రహ్మదత్తు డొకపరి తిరుబండములు విద్యాలయమునకు దెచ్చుటచే దండింపబడెనట. విద్యార్థుల శిక్షావధి వారి విషయగ్రహణశక్తినిబట్టి యెక్కువ తక్కువ లగుచుండెడిది. విద్యాభ్యాసము ముగింపబడిన వెంటనే, యనుభవముకొరకు దేశయాత్రచేయుట యత్యావసరముగ బరిగణింపబడుచుండెడిది.

తక్షశిలానగరమున మహారాజగు అశోకునికాలము నుండియు బౌద్ధధర్మప్రచారము ప్రారంభ మాయెను. కనిష్కునికాలమునాటికది వృద్ధియై స్థిరరూపమును దాల్చెను. ఆవల కొంతకాలమునకు, బాహ్యప్రభావములచేతను, అంతరపరివర్తనములచేతను బౌద్ధధర్మమునకు క్రొత్తమార్పు గలిగెను. కనిష్కునికాలముననే యీ నూతనత్వమున కభివృద్ధియు, ఖ్యాతియుగల్గెను. ఉత్తరపశ్చిమోత్తరభారత దేశమం దీనూతన సాంప్రదాయ ప్రచారమునకచ్చటచ్చట కేంద్రస్థానములు స్థాపించబడియుండెను. తక్షశిలానగరము గూడ ముఖ్యమగు కేంద్రస్థాన మాయెను. తక్షశిలానగరము, విశ్వవిద్యాలయమును బౌద్ధధర్మమునకు ముఖ్య కేంద్రస్థానములాయెనని హేవెల్ నిర్ధారణ మొనర్చెను. ఇచట నాగార్జున, అశ్వఘోష, వసుమిత్రాది బౌద్ధపండితు లీసమయముననే యుండిరి. తక్షశిలావిశ్వవిద్యాలయము హిందూధర్మముల నాదర్శముగ గైకొని స్థాపించబడియుండెనుగాని, క్రీస్తుపూర్వము ౨వ శతాబ్దమందే యది బౌద్ధధర్మమునకు కేంద్రస్థానమాయెనని [illegible]చున్నది.

బౌద్ధమత మభివృద్ధిగ నున్న కాలమందే తక్షశిలావిశ్వవిద్యాలయము శిల్పకళకు ప్రధానస్థానమని పేరు గాంచెను. ఇచటనుండియే నూతనముగ "గాంధారశిల్ప" మను శిల్పకళాసంప్రదాయ మొకటి బయల్వెడలెను. కనిష్కుని రాజ్యకాలమందును, అంతకు వేయిసంవత్సరములకు పూర్వమునుండియు భారతదేశమునకును, గ్రీసు, రోమ్ దేశములకును సంబంధ ముండియుండెనని యిదివరకే చెప్పబడెను. భారతదేశమువలెనే యీదేశములుగూడ శిల్పకళ [illegible] వహించి యుండెను. దానిద్వారా శిల్పకళకు భారతదేశమున గౌరవము నొంది, అది [illegible] వ్యాపింపజొచ్చెను. పూర్వము తక్షశిలానగర [illegible] ప్రదేశమున నేటికూడ గాంధారశిల్పముల [illegible] లుగ చూడగలుగుచున్నాము. శిల్పము లతిసుందరములై మనోవికాసము గల్గించుచున్నవి. ప్రపంచమందలి శిల్పకళాకోవిదులలో నత్యుత్తముడు గూడ వాటిని ప్రశంసించకుండలేడు. నేడు, కలకత్తా, లండన్, [illegible], బెర్లిన్ మొదలగు పట్టణములందలి వస్తుప్రదర్శనశాలలం దీశిల్పము లుంచబడియున్నవి. ధర్మసంస్థలయం దుంచుట కీశిల్పము లెంతయు తగియున్నవి. వీని వలన తక్షశిలానగరమున కమరత్వము నేకూరినది.

కుషాన్ సామ్రాజ్యక్షైణ్యము ప్రారంభమైనది మొదలు తక్షశిలానగర ప్రాముఖ్యమును క్షీణింపజొచ్చెను. క్రీ. పూ. ౨౨౬ వ సంవత్సరము కుశాన్ సామ్రాజ్య క్షైణ్యమునకు మొదలు. అటుపిమ్మట ఉత్తరభారత దేశ మందంతయు అరాజకత ప్రారంభమాయెను. దేశమును శాంతిభద్రతలతో కాపాడుశక్తి సమర్థతలు గలవారెవరును లేకపోయిరి. ఇట్టిస్థితిలో బర్బరులువచ్చి భారతదేశము నాక్రమించిరి. అన్యోన్యకలహములుండుటచే భారతీయులాత్మరక్షణకు గడంగలేదు. కుషాన్ సామ్రాజ్యక్షీణత మొదలు గుప్తసామ్రాజ్యస్థాపనమువరకును గల మధ్యకాలము (౨౨౬-౩౨౦) భారతదేశచారిత్రమున అంధకారయుగ మని చెప్పవచ్చును. ఈకాలమందలి వృత్తాంతము లేవియు మనకు తెలియుటలేదు. ఈ సమయమున దేశమంతయు అశాంతియు, అస్థిరతయు నెలకొనియుండెను. ఇదియే తక్షశిలావిశ్వవిద్యాలయపతనమునకు కారణ [illegible] యూహింపబడుచున్నది. దేశమందు శాంతియు స్థిరత్వమును, నెలకొల్పబడిన పిదప మరల తక్షశిలానగర [illegible] యున్నతస్థితి నొందలేదు? దీనికి కొన్ని కారణములు గలవు.

నాలవశతాబ్దమందు గుప్తసామ్రాజ్య [illegible] క్యముగలిగినప్పుడు, సామ్రాజ్య కేంద్రస్థాన [illegible] నుండి తూర్పునకు [illegible] శిలానగరములకు దూరముగ [illegible]

[illegible] ప్రధానములాయెను. ఆ తర్వాత ప్రాబల్యమునకు వచ్చిన [illegible] వర్ణము హిందూ ధర్మములకు ప్రాముఖ్యము నొసగెను. బౌద్ధధర్మములకు క్షీణత ప్రారంభించెను. ఇదియే తక్షశిలా నగరమునకవసానదశా ప్రారంభము. హ్యూయాన్ త్సాంగ్ ౭ వ శతాబ్దమున భారతదేశము వచ్చినప్పుడు తక్షశిలానగరమును గూర్చి అతడు దానిని ప్రశంసించక [illegible] హీనస్థితికి వచ్చెను. పిమ్మట ౫ వ శతాబ్దమున [illegible] దీని నాక్రమించిరి. వీరికి బౌద్ధ ధర్మములన్న అసూయ మెండగుటచే ఉత్తర భారత దేశమునందలి కొన్ని విహారములను, కొన్ని పట్టణము లను సర్వనాశన మొనర్చి తమ [illegible] పఱచియుండిరి. ఈ కారణముచే తక్షశిలానగర పునరుద్ధరణమునకవకాశము లేకపోయెను. నేడది నామమాత్రావశిష్టముగ నున్నది. విశ్వవిద్యాలయమును నగరముతో పాటు నాశన మొందియుండవచ్చునుగాని, యేకాలమున నది పూర్తిగ నశించెనో తెలియదు.

(విశాలభారతినుండి)

తిలాకమల

ప్రభల రామబ్రహ్మానందం గారు (యువకవిమండలి)

౧

ఓ! కనికని ద్రవ్వుచుంటివి ఊహ సేయ
శక్తిసంపద సాధ్యాసాధ్యతలును
గాఢతమసపరివృత కాళరాత్రి
మధ్యమున నొక్క మిణుగురు మంతనమున
త్రవ్వుచున్నది విధియొ? విదాహమెత్తి
[illegible] ఖండమొ? యేమొ శోణితమ్ము
[illegible] సంశయమున గడ్డకట్టు
[illegible] తెల్లవారునేమొ?

౨

[illegible] నెత్తి నెత్తుర [illegible]
దాటి దట్టంపుకానలు దాటుకొనుచు
అమహోన్నత శైల శృంగాగ్రమందు
కదలు నీకు నేనందింపగావలెన టు!
మార్గమధ్యమ్మునందున మామకీన
భాండము వినిర్గతాంబువై పడెదునసూధు
నాశరీరము రక్తంపునదులు కట్టి
నాశిరసు బహుధా విభిన్నమ యగునట
ఎంత నిర్దయబుద్ధివో? యానిశార్ధ
భాగమున [illegible] భాండ మెత్తి!

ఆహార నియమము

పెద్దిభొట్ల వీరయ్యగారు, [illegible]

౧

ప్రపంచమునందలి జాతులలో హైందవులెక్కువ నియమబద్ధులని యెల్ల రంగీకరించు విషయము. నియమబద్ధులు కానివారు విశృంఖలవిధానము నవలంబించుట సహజము. ప్రతిసంఘమును, వ్యక్తియును ఆత్మసంరక్షణార్థము కొన్ని కట్టుబాట్లకు లోబడి సంచరించుచుండుట గల్లదు. నియమములకు లోబడుటకు నభ్యాసము బుద్ధివికాసము స్వార్థత్యాగము నవసరమై యున్నవి. అట్టివి మతనియమములు కావచ్చును. సాంఘికనియమములు కావచ్చును. చిరకాలాభ్యాసము నాచారమనెదరు. అందు కొన్ని దురాచారములుగ పరిణమించుటగాని, భావింపబడుటగాని తటస్థించుచుండును. దేశకాలపరిస్థితులనుబట్టి నియమములందు వ్యత్యాసము గలుగుచుండును. మతసాంఘికనియమముల సమ్మేళనము హిందూదేశమునందువలె నెచ్చటను లేదు. మతనియమములకు సాంఘికనియమములకు పరస్పరసంబంధము లేని పాశ్చాత్యదేశపద్ధతులు వన ఆంగ్లేయవిద్యాధికులలో గొందఱకు భ్రమ, వ్యామోహము గలిగించుచున్న సంగతి మన మనుదినము చూచుచున్నాము. పై ముఖ్యనియమములలో జేరి మనదేశముయొక్క ఉత్కృష్టతకు నాధారమగు ఆహారనియమమునుగురించి పాశ్చాత్యశాస్త్రజ్ఞులు వ్రాసిన యంశములను గొన్నిటిని జదువరులకు విశదపఱచుటకై మిత్రుల కోరిక ననుసరించి యీ వ్యాసమునకు గడంగుచున్నాను. వ్యక్తులయొక్కగాని, సంఘములయొక్కగాని లోపములను గురించి చర్చింపదలచలేదు. హైందవుల శాస్త్రములలోని సంగతులను చాలవరకు పాశ్చాత్యప్రకృతిశాస్త్రజ్ఞులు పరిశోధించి స్థిరపరచుచున్నను శాస్త్రములగొడవ నెత్తదలచలేదు. శాస్త్రములన్న గొందరికి కంటకముగనుండవచ్చును. ప్రకృతిశాస్త్రశోధనల ఫలితముల నిరాకరింప నెవరితరము కాదు. కాబట్టి నవనాగరికులకు సహితము వాదములేని విధంబున చర్చింపదలచిన విషయము ముఖ్యముగ నాంగ్లేయవిద్య నభ్యసించినవారి [illegible] ప్రార్థించుచున్నాను.

ఆహారము ముఖ్యముగ శాకాహారమని, [illegible]హారమని రెండువిధములుగ నున్నది. వీనిలో [illegible]రము ప్రశస్తమో నిర్ధారణ కావలసియున్న[illegible] జీవజంతువులకు నాహారావశ్యకత గలదు. గాలి [illegible] రము ప్రాణరక్షణకు ముఖ్యమైనవి. గాలి [illegible] కొన్ని నిమిషములకంటెను నీరు లేనియెడల [illegible] టలకంటెను, ఆహారము లేనియెడల కొన్ని [illegible] కంటెను ఎవరును జీవింపజాలరు. అన్నిటికన్న ప్ర[illegible] వాయువుయొక్క ప్రాశస్త్య మెక్కువయైనను [illegible] సంబంధించిన యోగమహిమలనుగురించి, దీర్ఘ [illegible] గురించి ప్రత్యేకముగ వ్రాయవలసియుండును. [illegible] వలెనే నీటియొక్క మాహాత్మ్యమును వేఱుగ [illegible] వలసి యున్నది. ప్రస్తుత మాహారమును గురించి వ్రాయు[illegible]టలో గొంతవరకు మనము పీల్చెడి గాలి, త్రాగెడి నీరు కూడ లెక్కకు రాగలవు. ఎందుకనగా ఆహారపదార్థములు త్రివిధములగు ఘనపదార్థములు, ద్రవప[illegible] వాయుపదార్థములునై యున్నవి. [illegible] సత్తువనిచ్చు ప్రోటీనులని, కండను గలిగించు [illegible]ర్థములని, చక్కెరపదార్థములని, లవణపదార్థములని, [illegible]పదార్థములని విభజింపబడుచున్నవి. ఈ వస్తువులలో [illegible] వివరములుగల పదార్థము లెంతవరకు గలవో [illegible] ప్రాణరక్షణకేవి యెంతవరకు నవసరమో [illegible] వలసి యున్నది. శాకాహారములలోను, మాంసాహారము[illegible]లోను కొన్నిపదార్థములు హెచ్చుగను కొన్ని [illegible]గను చిక్కగలవు. సామాన్యముగా మనుజునికి [illegible] ఆహారపదార్థములు పరిమితములై యున్నవి. [illegible] మించి భుజించిన అజీర్ణాదిరోగము [illegible] చే మనకు గావలసిన ముఖ్యపదార్థము [illegible] పనిలో బలహీనత యేర్పడి [illegible]

భోజనవిధానమున రెండుపద్ధతులు గలవు. ఏ పదార్థ మెంతకావలెనో తెలిసికొని భుజించుట యొకటి. చిరకాలాభ్యాసమననుసరించి పదార్థవిజ్ఞానము లేనప్పటికి భుజించుట మరియొకటి. పాశ్చాత్యశాస్త్ర పరిశోధన లేర్పడిన తర్వాత వస్తుతత్త్వములనుగురించి తెలిసికొనుట కెక్కువ అవకాశము గలిగినది. శాస్త్రజ్ఞుల కృషివల్ల ననేకవింతసంగతులు మనకు దెలియుచున్నవి. హైందవసంఘములో కొన్నివర్ణములవారు చిరకాలముగ వంశపారంపర్యముగ శాకాహారులై యున్నారు. మిగిలినవారు మాంసాహారులు. కాలక్రమమున సహవాసదోషము వల్ల నేమి, ఆహారనియమములను బాటించుటలో కొన్నిసంఘములందు లోపము లేర్పడుటచేత నేమి, ముఖ్యముగ నాంగ్లేయవిద్య నభ్యసించినవారిలో చెక్కుండకు పూర్వాచారములందు వైమనస్య మేర్పడి యట్టి యాచారముల మంచి చెడుగులను గురించి పరిశీలింపక నూతన పద్ధతుల నవలంబించుచున్నారు. అందువలన శాకాహారులు కొందరు ప్రత్యక్షముగనో పరోక్షముగనో రిఫ్రెషుమెంటు గదులయందో, లాడ్జిలందో మాంసాహారులగుచున్నారు. అంతటితో జాలక 'మద్యేన మాంసంవినా' అనిగాని 'మాంసేన మద్యం వినా' అని ఆ రెంటికి నవినాభావసంబంధము గలదని తెలియజేయుచున్నారు. మద్యము కాఫీ పొగాకు మొదలగు త్రాగుడుపదార్థముల యనర్థములను గురించి ప్రత్యేకముగ చర్చింపదగి యున్నది. ప్రస్తుతము శాకాహారనియమము గలవారికి తదితరులకు గల వ్యత్యాసములను గురించి పాశ్చాత్యశాస్త్రజ్ఞులు వ్రాసినసంగతులనిం దుదాహరించుచున్నాను. ఇంతవరకు నాహారశ్రేష్ఠత అందలి ముఖ్యపదార్థముల ననుసరించి యుండునని దెలిపియున్నాను.

శారీరశాస్త్రమును జదివినవారికి మనముభుజించు ఆహార మెవ్విధముగా రక్తముగా మారి దేహమునకు సత్తువకండరములం గలిగించుచున్నదో దేహమునందలి మాలిన్య మెటుల గలిగి వెలువరింపబడుచున్నదో తెలియుచున్నది. ఒకయంత్రమును పనిచేయింపవలె నన్న అందు బొగ్గో చమురో పొగయో విద్యుచ్ఛక్తియో ఎటుల అవసరమో మానవయంత్రమునకు గాలి నీరు నాహారము నటులే యవసరములు. దేహమునం దనుక్షణము మార్పు జెంది అట్టిమార్పువల్ల గలుగు లోటును నూతనాహారము వల్ల భర్తీపరచుటవల్ల మానవయంత్రము పనిచేయుచున్నది. ౧౫౪ పౌనుల బరువుగల మనుజుని శరీరములో నుండు ముఖ్యావయవముల బరువును దానికి కావలసిన ఆహారపదార్థముల పరిమితి పరిశోధించి సిద్ధపరచిన వివరముల నిట బొందుపరచుచున్నాను:

		పౌనులు
శారీరవివరములు	కండరములు	68
	అస్థిపంజరము	24
	చర్మము	10½
	కొవ్వు	28
	మెదడు	3
	హృదయభాగము	2½
	కడుపుభాగము	11
	రక్తము	7
	వెరశి	154 పౌనులు

	పౌనులు
ఘనపదార్థములు	66
నీరు	88
వెరశి	154

ఇప్పుడు ప్రతిదినము మనుజునకు శరీరావయవములవలన నెంతలోటు కలుగుచున్నదో తెలిసిన ఆలోటు మొత్తమెంత తిరిగి భర్తీ కావలసినది తెలిసికొనవచ్చును. ఆంగ్లేయభాషలోనున్న శాస్త్రసంబంధమైన పదములకు సరియగు తెలుగుమాటలు లేనందున సాధ్యమైనంతవరకు నాంగ్ల పదప్రయోగమునే తద్భవములుగ నుపయోగించుచున్నాను. మనకు ప్రతిదినము లోటు ముఖ్యముగ నూపిరితిత్తులనుండి, చర్మమునుండి, మూత్రసంబంధమైన కిడ్నీలనుండి, యితరముగ స్వేద మలమూత్రములు మొదలగునవి వెలువడుటవలన గలుగుచుండును. అట్టి లోటు 40 వేల గ్రెయినుల నీరు, 14500 గ్రెయినుల ఇతరపదార్థములు.

లోటు వివరములు	నీరు	ఇతరవస్తువులు		అంతర్భాగములు	
				నైట్రజను	కార్బను (బొగ్గుసంబంధమైనది)
ఊపిరితిత్తులవలన	5,000	12,000	గ్రెయినులు	...	3,300
కిడ్నీలవలన (మూత్రసంబంధమైనవి)	23,000	1000	,,	250	140
చర్మమువలన	10,000	700	,,	10	100
ఆసనమువలన	2,000	800	,,	40	460
వెరశి	40,000	14,500		300	4,000
రమారమి	(2 పౌనులు)	(6 పౌనులు)			(½ పౌను)

మనము నిత్యమును భుజించు పదార్థములవలన పీల్చుగాలి మొదలగువానివలన పైలోటును భర్తీచేయుచున్నాము.

భర్తీ వివరములు—			లోటు వివరము		
ఘనపదార్థములు	8,400	గ్రెయినులు			
ప్రాణవాయువు	10,000	,,	నీరు	40,000	గ్రెయినులు
నీరు	36,100	,,	ఇతరపదార్థములు	14,500	,,
వెరశి	54,500		వెరశి	54,500	,,

గ్రెయిను = వడ్లగింజ ఎత్తు

పైవిధముగ భర్తీచేయబడు ఘనపదార్థములలో నిదివరకు తెలియజేసిన ప్రకారము సత్తువ నిచ్చు ప్రొటీనులు చక్కెరపదార్థములు క్రొవ్వు లవణపదార్థములు గలవు.

ఘనపదార్థముల వివరములు—			అంతర్భాగములు	
			నైట్రజను	కార్బను
ప్రొటీనులు	2000		(300 +	1000)
చక్కెరపదార్థములు	4,500		(— +	1800)
క్రొవ్వు	1,500		(— +	1200)
లవణపదార్థములు	400		(— +	—)
నీరు	36,100			
వెరశి	44,500	గ్రెయినులు	(300 +	4,000)

మాదిరికి వేరువిధమగు ఆహారమువల్ల పై ఘనపదార్థము లెంతవరకు నేర్పడగలవో దిగువ కనపరచబడుచున్నవి. మన పప్పుదినుసులలో ప్రొటీను కొన్నిటియందు మాంసములోనున్న ప్రొటీనుకంటె హెచ్చుగను, కొన్నిటిలో దక్కువగను గలదు.

ప్రొటీనులు మొదలగునవేర్పడు వివరములు—

	గ్రెయినులు	ప్రొటీనులు		చక్కెరపదార్థములు	కొవ్వు
4,400	మాంసము గాని పప్పుదినుసులుగాని	1,100	గ్రెయినులు	—	—
4,000	గోధుమలు	600	,,	3,600	—
3,000	బంగాళాదుంపలు	60	,,	600	—
6000	పాలు	240	,,	300	240
1,260	కొవ్వు-వెన్న మొదలగునవి	—	,,	—	1260
36,100	నీరు	—	,,	—	—
400	లవణపదార్థములు	—	,,	—	—
	వెరశి	2,000		4,500	1,500

ఘనపదార్థముల వెరశి	8,400	గ్రెయినులు
నీరు	36,100	,,
వెరశి	44,500	,,

ఇక ముందు శాక మాంసాహారములలో నేవస్తువులవలన నెంత ప్రొటీను మొదలగు పదార్థములు సమకూడునో తెలిసికొనినపక్షమున జీవితమున కవసరమగు పదార్థములకై వేనిని భుజింపవలెనో తెలియగలదు.

ఆహారపదార్థములు - ప్రొటీనులు మొదలగు వివరములు — నూరు గ్రెయినుల మొత్తములలో ఏపదార్థ మెంతో కనపరచబడుచున్నది.

వస్తువు	ప్రొటీను	చక్కెర	కొవ్వు	లవణపదార్థములు	నీరు
బియ్యము నూటికి	7	సగటున 80 (70 మొదలు 90 వరకును)	2	—	—
గోధుమలు	11 ½	...	—	—	—
మొక్కజొన్నలు	9 ½	69	4½	3¾	—
జొన్నలు	8 ¾	...	—	—	—
పప్పుధాన్యములు	19 మొll 23 వరకు	53-55	2-4		
ఆకుకూరలు	3	8	—	—	93
పెండలం మొదలగు దుంప దినుసులు	2	15	—	—	83 79
వెలగకాయ		6	15		
పచ్చికొబ్బరి	5	22	60		
అరటికాయ	1	23	—		

వేరుసెనగ	30	16	49		
బాదంకాయ	21	17	49		
బఠానీ	24	64	1		
ఎండుమిరపకాయ	9	70	7		
పచ్చిమిరపకాయ	21	60	7	3	
ఉల్లిగడ్డ	1½	9	½	½	87½
గొఱ్ఱెమాంసము	24	—	—	—	—
చేపలు	17	—	5	—	—
కోడి	21	—	2	1	—
మజ్జిగ	6	10	1	—	80
పాలు	3¼	5	4	¾	87
మీగడ	2	5	18	1	74

ఇంతవరకు నేఆహారపదార్థములలో మనకు కావలసిన ప్రొటీను మొదలగున వెంతవరకు గలవో తెలిసికొని యున్నాము. వీనిలో కొన్ని జీర్ణమగుట కెక్కువకాలము పట్టును. కొన్ని చాల గంటలకాలమునకుగాని జీర్ణము కావు. 'అన్నం బర్ధ ఝాములో జీర్ణంబగును' అను భాగవతవచనము గలదు. సాధ్యమైనంతవరకు శీఘ్రకాలములో జీర్ణమగుపదార్థముల సామాన్యజను లాశించుట సహజము. దేహబలము తగినంత లేనిచో దీర్ఘకాలమునకుగాని జీర్ణముకాని పదార్థములను భుజించుట ఆరోగ్యకరముకాదు. అందువలన సులభముగా భుక్తిముక్తి దొరకినయెడల ప్రజల కనుకూలముగానుండును. ఆహారాది నియమములన్నియు ప్రజారోగ్యమునకై యేర్పడినవైనను నవీనకాలమున నియమవిచ్ఛేదమునకే ప్రజాభిలాష హెచ్చుగా నున్నది. హైందవశాస్త్ర నియమములగాకున్నను ప్రకృతిశాస్త్ర నియమములనైన ఆంగ్లవిద్యాధికులు మన్నించెదరను విశ్వాసముతో నున్నవాడను. అందుచేత పెక్కుమంది శాస్త్రజ్ఞులు వ్రాసినవిషయముల నొక్కచో క్రోడీకరింప సమకట్టినాను. ఇప్పుడు ముందు జీర్ణకాలపరిమితి తెలియగల పట్టీని గనబరచుచున్నాను. జర్మనీదేశమునందలి బర్లిను వాస్తవ్యులగు అర్నెస్టు రూమల్ శాస్త్రజ్ఞునియొక్క, బోనుంటునివాసియగు ప్రొఫెసరు బంజియొక్క పరిశోధన లిందు గలవు.

ఆహారపదార్థము	జీర్ణకాలపరిమితి గంటలు, నిమిషములు	ఆహారపదార్థము	జీర్ణకాలపరిమితి గంటలు, నిమిషములు
బియ్యం అన్నము	1	ఉల్లిగడ్డ	3–30
సగ్గుబియ్యం	1–35	జున్ను	3–30
రేగుపండ్లు	1–30	రొట్టె	3–30
పాలు	2	వెన్న	3–30
తోటకూర	2–30	కోడి	4
బంగాళాదుంపలు	2–30	పందిమాంసము	5–15
బఠానీలు	2–30	సారాయము	6
సీతాఫలము	2–45	గొడ్డుమాంసము	6
చిక్కుడుకాయలు	2–30		
యవలు (బార్లీ)	2		
దుంపలు	3–30		

వీనిలో నీటితో ఉడకబెట్టినవి జీర్ణమగుటకు రెండుగంటలైనను వేయించబడినయెడల 4 గంటలు పట్టును.

అట్టి మనుజుని శరీరములో ౩౩ పాళ్ల ఘన పదార్థములు, ౬౬ పాళ్ల నీరును గలవు.

శరీరారోగ్యమున కేర్పడిన ఆహారనియమములను పాటించువారు దీర్ఘజీవులగుటకు సుఖము ననుభవించు ...కు నెక్కువ అవకాశము గలదు. ఇటీవలి శాస్త్రపరిశోధనలవలన కాయగూరలు మొదలగువాని పొట్టు ...సాష్పారలలో నారోగ్యమునకు ముఖ్యాధారము లగు ...టమిను పదార్థములు గలవనియు నవిలేని మరబియ్యము మొదలగునవి హానికరములని నారింజపండ్లు, మొదలగు వానిలో విటమినులు విస్తరించియుండుటచే మిగుల ఆరోగ్యవంతములనియు స్పష్టమగుచున్నది. ఇదివరలో ప్రతివ్యాధికి సూక్ష్మ, విషజీవులు కారణములని పరిశో...ంచి యున్నారు. తర్వాత తగినంత ప్రొటీను మొద ...గునవి భుజింపనందున సరియైన ఆరోగ్యము లేదను ...నుండిరి. ఇప్పుడు విటమినుల సిద్ధాంతము రోగనివారణకు ...సాధనముగా నున్నది. సహజమైన పాలను వదలి డబ్బా ...పాలు మొదలగునవి ఉపయోగించుటవల్ల నెందరో శిశువు ...ంతము జెందుచున్నారు. డబ్బాపాలవల్ల పెరుగు శిశు ...వులలో మారకము నూటికి 95 వంతున గలదని శాస్త్ర ...జ్ఞులు దెలుపుచున్నారు. సారాయము గ్రోలువారి ...ామార్తెలకు సాధారణముగ సంతానమే గలుగునెడల ...ట్టివారలకు మాతృస్తన్యము కరువగును. మితిమీరి ...భుజించుటవలన గలుగు వ్యాధుల కుపవాసమే పరమౌ ...షధము. లవణములు మొదలైనవి మితముగా వాడుట ...లన రక్తమును ఘనీభవింపకుండ జేయును. శీతోష్ణస్థితి మొదలగువాని వ్యత్యాసములకు గమనించి సరియైన ఆహార ...యమము గలిగియుండుట కెల్లరును ప్రయత్నించుట ...ారికి విధియైయున్నది. ఇంతవఱకు గనబరచిన వివర ...ములవలన శాకాహారము ముఖ్యమని జనులు లూహింప ...లరు.

సృష్టిలో కొన్ని జంతువులు మాంసాహారమువల ...ను, కొన్ని శాకాహారమువలనను జీవించుట మనకు ...లిసియున్నది. అట్టి జంతువులకు స్వభావసిద్ధములగు భేద ...ములు గలవు. పులియు మేకయు నట్టిభేదములకు నిదర్శ ...నము. పులికి శాకాహారముగాని మేకకు మాంసాహారము గాని యయుండుటలేదు. మనుజులలో మాత్రము రెండు తెగలవారును గలరు. వారిలో కొంద రిప్పుడు తారుమారగుచున్నారు. శాకాహారము సాత్త్విక స్వభావమును, మాంసాహారము రాజసస్వభావమును వృద్ధిచేయును. మాంసము జీర్ణమగుటలో గొంత కష్టముగలదు. గర్భకోశమున జీర్ణము కాబడని పదార్థములవల్ల కొన్ని విషద్రవము లేర్పడి మనుజున కావేశాందోళనలను గలిగించును. వారికి తీవ్రము హెచ్చు. మాంసాహారులకు జీర్ణమగుటకే నరములశక్తి హెచ్చుగా వినియోగింపబడుటచేత మెదడునకు తగినంతశక్తి గలుగుట లేదు. శాకాహారుల దేహమాలిన్యమున 5 కోట్ల అణుజీవులుండగా మాంసాహారుల దేహమాలిన్యమునందు 25 లక్షల కోట్ల అణుజీవు లున్నటుల ప్రకృతి శాస్త్రవేత్తల పరిశోధనలవలన దెలియుచున్నది. అణుజీవుల సంఖ్యను మజ్జిగ తగ్గించగలదు. డాక్టరు పార్లో అనువారు దినమున కొకసారి గాని రెండుసార్లుగాని భుజించువారు మిక్కిలి ఆరోగ్యవంతులని వ్రాయుచున్నారు. పిండివంటల దినువారికన్న సామాన్యజను లెక్కువ ఆరోగ్యవంతులు. ప్రొఫెసరు చిట్టెండనుగారు 6 గురు దీశాలురను, ౨౦ మంది సైనికులను, ౬ గురు వస్తాదులను, ౬ మాసములు సగముభోజనముతో నుంచగా వారందరికి ఆరోగ్యము, బలము హెచ్చినటుల రుజువుపరచియున్నారు. బోనుహార్డను ప్రెంచి శాస్త్రజ్ఞుడు మాంసాహారము రోగాంకురములను హెచ్చుజేయునని నిరూపించియుండెను. వాన్‌సో మిరాను హారేసు ఫ్లెచ్చెరు అను శాస్త్రజ్ఞులు శారీరశాస్త్రజ్ఞుల సభలో శాకాహార మెటుల రోగాంకురములను తగ్గించునో నిరూపించియుండిరి. మనుజునకు కావలసిన శక్తికి ప్రొటీనులకు శాకాహారులకంటె మాంసాహారులకు ఖర్చు హెచ్చు. మాంసాహారమున కగు ఖర్చులో నూటికి ౫౮ వంతులకు నూటికి ముప్పదివంతుల ప్రొటీను 33 వంతుల శక్తి లభించుచుండ శాకాహారమునకగు ఖర్చులో నూటికి 3౫ వంతులకు నూటికి అరవదివంతుల ప్రొటీను నూటికి ౬౬ వంతుల శక్తి లభించునని తెలియుచున్నది. గొప్ప శాస్త్రజ్ఞుడగు ఎడిసను మాంసాహారమును మాని అట్టి మార్పువల్ల తనకు గలిగిన ఉత్సాహమును వర్ణించి యు...

డెను. మనదేశములో శాకాహారులలో బాల్యవివాహ నియమముండుటను మాంసాహారులకు రజస్వలానంతర వివాహముండుటను గాంచుచున్నాము — వివాదాంశములను జర్చించుటకుగాని, ఆహారనియమములకు సంబంధించిన ఈ వ్యాసములో వివాహవిషయమును గురించి విన్నవించుటకుగాని నేను సంకల్పించలేదు. పాశ్చాత్యదేశములలో నానాటికి మాంసాహారము తగ్గి శాకాహారము హెచ్చుచున్నది. అమెరికాలో ౧౮౪౧ సంవత్సరమునాటికి మనుజునకు సగటున దినమునకు ఒకపౌను మాంసము ఖర్చుపడెడిది. ఇప్పుడది అరపౌనుకు తగ్గినది. అటులనే పాతిక సంవత్సరములకు పూర్వము గోధుమలు మనుజునకు సాలుకు $4\frac{2}{3}$ బుషెల్లు (వారికొలపరిమాణము) ఖర్చుపడుచుండ ఇప్పుడు $5\frac{1}{2}$ బుషెల్లు ఖర్చు అగుచున్నవట. నూరుపౌనుల ధాన్యములుండి రాగల కండరశక్తి ౨౪౪ పౌనుల మాంసమువల్ల రాగలదు. లాయిాస్ గిల్బర్టు లనువారు ౨౧ పౌనుల శాకాహారమువల్ల ౧ పౌను మాంసము సిద్ధమగు ననుచున్నారు. ౨౨౪౦ పౌనుల గోధుమలనుండి ౧౮౧౦ పౌనుల నికరాహారము గలుగుచుండ ఆధాన్యము దానిగడ్డి పశువులకు మేపిన ౨౦౦ పౌనుల గొడ్డుమాంసము లభించును. అనగా ఒక యకరము పొలమువలన ౧౦ మంది శాకాహారులు జీవింపగలిగినదానిలోని పైరుపశువుల కుపయోగించిన ౧ మాంసాహారికి సరిపోవు గొడ్డుమాంసము లభింపగలదు. జేమ్సు అను శాస్త్రజ్ఞుడు చేసిన పరిశోధనలలో వ్రణవ్యాధి మాంసాహారులకు శాకాహారులకు ౧౨:౧ వంతున వ్యాపించునని కనుగొనినారు. బ్రన్టను అను శాస్త్రజ్ఞుడు ప్రపంచములో మిక్కిలి బలశాలురును పట్టుదలగలవారును శాకాహారులేయని చాటియున్నారు. గాటియర్ అను శాస్త్రజ్ఞుడు కొన్నిపందుల నొకచోటనుంచి వానికి శాకాహారమును, మరికొన్ని పందులను వేరుగనుంచి వానికిమాంసాహారమును కొన్నినెలలిచ్చి తుదకు రెండురకముల పందులను వదలగా శాకాహారము తిన్నపందులు నెమ్మదిగానుండ, మాంసాహారము తిన్నపందులు వెంటబడి కరవవచ్చినవని, మిక్కిలి తీవ్రస్వభావముగలవిగ నుండినవని వ్రాసియుండెను. మాంసాహారము తినని యస్కిమో జాతివారిలో నూటికి ఒకరికిని మన హిందువులలో నూటికి ౭ గురికిని చీనాలో నూటికి ౪౦ మందికిని యూరపుఖండములో నూటికి ౯౦ మందికి దంతముల బాధ గలదని తెలియుచున్నది. వివేకచిహ్నమగు దంతమొకటి ప్రతిమనుజునికి నుండును. దంతభంగమువలన వివేకశూన్యత ఏర్పడును.

డ్రెస్డెను పట్టణములో ౨౫౧ మంది దూరపు నడక పందెములో నడవగా నందు మొదటి నలుగురు శాకాహారులుగ నుండిరి. హిగ్గిన్సు అను శాస్త్రజ్ఞుడు కండరములకు గావలసిన ప్రాణవాయువుకంటె నరములకు ౪ రెట్లు హెచ్చుకావలెనని కనుగొనినాడు. మనము తీసికొను ప్రాణవాయువులో సగము మెదడునకే కావలెను. అట్టి ప్రాణవాయువు జీర్ణశక్తికి, కండరములకు యెక్కువగా వినియోగపడునెడల మెదడునకు దగినంత ప్రాణవాయువు ఉండజాలదు కాబట్టి బుద్ధిబలము హెచ్చిన దేహపాటవము తక్కువగ నుండును. అందుచేత వ్యాయామములందు దిరుగు విద్యార్థుల నేతరగతిలోనైనను మొదటి అయిదుగురు మేధావంతులలో సాధారణముగ గాంచము. అట్టివారిస్థానము తరచు చివర అయిదుగురిలో నుండుట గలదు—సయింటిఫికు అమెరికను అను పత్రికలో శాకాహారులే ఎక్కువ చురుకుగలవారని యొక్క శాస్త్రజ్ఞుని వ్యాసము కలదు. అంతమాత్రమున మాంసాహారులలో మేధావులు లేరనిగాని శాకాహారులందరు తెలివిగలవారని గాని తలంచరాదు. మాంసాహారులలో గల మేధావులు శాకాహారమునే గలిగియుండిన నింక నెక్కువ తెలివిగలవారుగ నుందురనిమాత్రము జెప్పవచ్చును. కొన్నిపదార్థములు అభక్ష్యములని కొన్ని పానీయములు వర్జింపదగినవని విద్యాధికులకు దెలిసియు జిహ్వాచాపల్యము గలిగి సంచరించుటచేత వారి శరీరము లుండవలసిన స్థితిలో లేవు. నియమములందు విశ్వాసముండి బాల్యమునుండి పెద్దలు నడచినమార్గమునే యవలంబించియున్నచో మనదేశమిట్టి యధోగతిలో నుండియుండదు. కాబట్టి దేశాభిమానముచేతనేమి దేహాభిమానముచేతనేమి ఆహారనియమముల ననుష్ఠించి హైందవదేశముయొక్క పేరు ప్రతిష్ఠలను నిలుపుటకై ముఖ్య

ముగ ఆంగ్లేయవిద్యాధికులను విద్యార్థులను గోరుచు నింతటితో విరమించుచున్నాను. వ్యాసము దీర్ఘమైనందులకు మన్నింప గోరుచున్నాను.

౨

ఇదివర కాహారనియమమును గురించి వ్రాయుటలో శాకాహార ప్రాశస్త్యమునుగురించి చాలవరకు తెలియజేసి యుంటిని. ఆహారావశ్యకత ప్రతిదినము గలుగులోటును భర్తీచేయుట కేర్పడినదని మాత్రము వ్రాసియుంటిని ఇప్పుడు శాస్త్రదృష్టితో సకారణమును గనుగొనగోరుచున్నాను. నష్టపడు జీవపదార్థమును తిరిగి యేర్పాటుచేయుపద్ధతిని తెలిసికొనవలెను. జీవపదార్థమునకు ప్రాణవాయువు అనబడు ఆక్సిజను, జలవాయువగు హైడ్రజను, కేవలవాయువునకు సంబంధించిన నైత్రజను, ఘనపదార్థమగు కార్బను అను నాలుగు ప్రాథమిక పదార్థములు కొన్నిపాళ్లుగ సమ్మేళన మగుటచేత నుత్పత్తి గలుగుచున్నదని శాస్త్రజ్ఞులు నిర్ధారణ జేసియున్నారు. పై ప్రాథమికపదార్థముల సమ్మేళనమువలన గాక మృతపదార్థముయొక్క సహాయముతో సహితము జీవపదార్థము నుత్పత్తిచేయ వీలుగలదు. కూరగాయలు చెట్లయందుండగను, మాంసము జంతువుల శరీరమందుండగను జీవపదార్థముగ నుండును. అవి వెలుపలకు దీయబడినప్పుడు మృతపదార్థము లగుచున్నవి. ఒకప్పుడవి జీవపదార్థములుగ నుండిన కారణమున కాయగూరలు మాంసము మొదలగు మృతపదార్థములను మనుజులు భుజించుటవలన వాని సహాయమున వారు జీవపదార్థమును శరీరమున భర్తీచేసికొన గలుగుచున్నారు. చెట్లు మొదలగునవి ప్రకృతిలోగల నీటివలన గాలివలన మన్నువలన తమకు గావలసిన పైనాలుగు ప్రాథమికపదార్థములను తగిన పాళ్లలో దీసికొని తమకు గావలసిన జీవపదార్థము నుత్పత్తి చేసికొన గలుగుచున్నవి. ప్రకృతిలో దొరకు ప్రాథమికపదార్థముల సహాయముతో జీవపదార్థమును నిర్మాణముచేసికొన శక్తి మనయందు నశించినట్లుల గన్పట్టుచున్నది. బార్తిలాట్ అను శాస్త్రజ్ఞుడు కొన్ని పరిశోధనలనుజేసి మనుజునకు దగిన జీవపదార్థము ప్రాథమిక పదార్థముల సమ్మేళనమువల్ల నేర్పాటుచేయుటకు వీలుగలదని సిద్ధపరచియుండెను. యోగాభ్యాసముచేయువారు చాలకాలము నిరాహారులై యుండుటలో వారికి గావలసిన జీవపదార్థము వారు ధారణచేయు ప్రాణవాయువు మొదలగు పదార్థములవలన గొంతవర కేర్పడుటచేతనే సాధ్యమగుచున్నదని దెలిసికొన వలసియున్నది. జీవపదార్థమును ప్రొటోప్లాస మందురు-అదియే ప్రాణాధారము. కాబట్టి ప్రాణరక్షణకై ప్రతిమనుజుడు జీవపదార్థమును నిర్మాణము చేసికొనకతప్పదు. అందుకై మృతజీవపదార్థములగు శాకాహార మాంసాహారముల యావశ్యకత యేర్పడుచున్నది.

శరీరమునందలి జీవపదార్థము నష్టపడుటవలన దానిని తిరిగి జీవపదార్థముతో భర్తీచేయవలసిన ప్రసక్తి గలుగుచున్నది. కాబట్టి జీవపదార్థ మెట్లుల నష్టపడుచున్నదో పరిశీలింపవచ్చును. పనిచేయు యంత్రమునకు బొగ్గు మొదలగున వెట్లులనో మనదేహమున కాహార మట్లు వంటిదని యిదివరకు వ్రాసియుంటిని. ఇతర యంత్రములకును మానవయంత్రమువంటి జీవయంత్రములకును ముఖ్యభేదముగలదు. ఇతరయంత్రములు పనిచేయక యుండవచ్చును. జీవయంత్రములందు ప్రాణమున్నంతవరకు నా యంత్రములు రాత్రింబవళ్లు విధివిరామము లేక పనిచేయుచునే యుండును. అందుకై గాలి నీరు ఆహారము ఉపయోగపడుచుండును. ఆహారసంబంధ మగునంతవరకే ప్రస్తుతము దెలియవలసియున్నది. మనము భుజించు ఆహారమును నోటిలో నములుటకు బూర్వము దంపుటవల్ల వండుటవల్ల గొంతవరకు సులభముగ జీర్ణమగు పద్ధతుల నవలంబించుచున్నాము. ఉమ్మిలో గొన్ని రసాయన ద్రవములుండి వానిసహాయమున గొంతవరకు గొన్ని ఆహారపదార్థములు నోటిలోనే జీర్ణమగుటకు ప్రారంభమగును. అన్నము మింగిన పిమ్మట కడుపునచేరి యచ్చట కొన్ని ద్రవపదార్థములతో మిళితమై చాలవరకు జీర్ణమగును. శేషించిన పదార్థములు పేగులనబడు ఇంటెస్టైనులకు జేరి యచ్చట జీర్ణమగును. ఇందు కొంతభాగము లివరు అను పైత్యకోశమునకు జేరి అచ్చటనుండి ఊపిరితిత్తుల సహాయమున ప్రాణవాయువుతో గలిసి నల్లని

రక్తముగ నేర్పడి యది గుండెనుండి పరిశుభ్రరక్తముగ దేహనాళములగుండా ప్రవహించి అన్ని అవయవములకు పుష్టిని గలిగించును. పేగులలో నిలిచియుండు వ్యర్థపదార్థము మలముగ వెలుపలపోవును. స్వేదమూత్రాదులు కార్బను మిశ్రమముగుగాలి పై మార్పులలో దేహము నుండి వెలువడును. కాళ్లు చేతులు మెదడు మొదలగు నవయవములు చేయు పనులవల్ల మాంసకండరములందలి నరములందలి జీవపదార్థము కొంత నష్టపడి వెలుపలకు బోవుటచేత మనము దీసికొను ఆహారము రక్తముగా మారి ఆయా యవయవములకు జీవపదార్థమును తిరిగి ఇచ్చుచుండును. నష్టపడిన జీవపదార్థము దేహములోనే నిలిచియుండిన కుళ్లి క్రిముల కాకరమగుట ప్రాణములు గలిగించుట యితరవిధమగు జాడ్యములను బుట్టించుట సంభవమగును. హితభుక్ మితభుక్ అనునటుల తగినంత సరియైన ఆహారమును నియమము ననుసరించి భుజించు వారికి ప్రమాదములు తక్కువగ నుండగలవు.

నియమ మెప్పుడు స్వేచ్ఛ నరికట్టును. హద్దుమీరి సంచరింపకుండుటకై వ్యక్తులును, సంఘములును ప్రజాక్షేమము నపేక్షించియే నియమము లేర్పరుచుచుందురని స్పష్టమగుచున్నది. ఆహారముపట్ల కాలనియమము పదార్థనియమము మొదలగునవి ఆవశ్యకములైయున్నవి. అటు గానిచో ఎప్పుడుపడిన నప్పుడు, ఎక్కడపడిన నక్కడ ఏదిపడిన నది ఎవరితోపడిన వారితో కాలాదినియమములు తప్పించి భుజించుటకు జనులు ప్రారంభించుచో దేహారోగ్యము చెడుటకు సందియము లేదు. వెంటవెంటనే భుజించుటగాని, మితిమీరి భుజించుటగాని కూడని పనులు. మాలినవస్త్రములు ధరించినవారితోగాని మాంసాహారులతోగాని శాకాహారులలో కొందరు భుజించుట కిష్టపడరు. ఒకక్రైస్తవుడు గోమాంసము తినువానితో తాను భుజింపజాలననెను. ఒకరి కసహ్యముగ దోచునది మరియొకరికి సహ్యముగ నుండును. అట్టి భేదభావము అభ్యాసమునుబట్టి కొంతవర కేర్పడుచున్నది. నవీనకాల విద్యార్థులలో కొందరు విందులకు ముందంజవేయుదురు. వారికి వేళపాళలతో పనిలేదు. నియమభంగమునకు వెరవరు. పర్యవసానమున నట్టివారి దేహారోగ్య మెట్లులుండునో వ్రాయవలసిన యవసరము లేదు. భోజనసమయమున మనస్సున కుల్లాసము లేనియెడల నజీర్ణమేర్పడునని శాస్త్రజ్ఞులు వ్రాయుచున్నారు. పిల్లలకు ముఖ్యముగ కోపముగాని యేడుపుగాని రప్పించక ఆహారమిచ్చుట అవసరమని శాస్త్రజ్ఞులు కొన్ని పరిశోధనలు చేసి వ్రాసియున్నారు. కోపము వచ్చునప్పుడు రక్తములో నొకవిధమగు విషపదార్థ మేర్పడునని కనుగొనిరి. అందుచేత కోపానురాగములు హెచ్చుగ నున్న విషజంతువుల కాటువలె తిరుగులేదనుచున్నారు. ఆకర్షణశక్తి అనగా మాగ్నటిజమునుగురించి పరిశోధించిన శాస్త్రజ్ఞులు కొందరిదృష్టికి గురియగు పిల్లలు ఆవులు మొదలగునవి అసూయాణువుల ప్రసరణమువల్ల మార్పు చెందునని కనుగొనియున్నారు. ఇట్టి ప్రకృతిశాస్త్రచిత్రము లెన్నియో గలవు. ఇందువల్ల దృష్టిదోషము, తెరలువేయుట మొదలగు విధానములలో శాస్త్రసంబంధమైన కారణములు గలవని స్పష్టమగుచున్నది. దృఢమనస్కులగువా రట్టివి పాటించకుండవచ్చును. అట్టి నియమముల నేర్పరుచుకొనువారిని గేలిచేయుట సమంజసము కాజాలదు. కొందరు తత్త్వములనుబట్టి యెట్టిదుర్గంధమునైనను లక్ష్యముచేయకుందురు. కొందరికి స్వల్పసంగతులనగా నొకరు చీదిన నసహ్యపడు స్వభావము గలదు. తేన్పువానిని మిక్కిలిగా నైరోపియను లేవగించెదరు. కాబట్టి ఆహారపద్ధతులలో కొన్ని నియమములుండుట ప్రయోజనకారి యని స్పష్టమగుచున్నది. స్వేచ్ఛాతంత్రులగు నవనాగరికులలో కొందరికి నియమములన్న కర్ణకఠోరములుగా నుండవచ్చును. లోకానుభవము ప్రకృతిశాస్త్రపరిశోధనలు నియమములను స్థిరపరచుచున్నవి.

ఆంధ్రదేశమునందలి ఆహారపద్ధతులకును ఇతర రాష్ట్రములందలి ఆహారపద్ధతులకును గొంతభేదము గలదు. ఆంధ్రులు కారమెక్కువగా నుపయోగించెదరు. ద్రావిడులు పుల్లనిపదార్థముల నెక్కువగ వాడెదరు. కొన్ని ప్రదేశములలో గోధుమరొట్టె హెచ్చుగా తినెదరు. మొత్తముమీద ఆహారక్రమములో ముందుగా ప్రొటీనులు చివర పుల్లనిపదార్థముల నుపయోగించుట

సామాన్యధర్మముగ నున్నది. పాశ్చాత్యశాస్త్రజ్ఞులు పుల్లని పదార్థములను ముందుగా నుపయోగించిన దేహములో సహజముగా నేర్పడు పుల్లని ద్రవపదార్థములు తగ్గి ప్రోటీనులకు సరియైన జీర్ణావకాశము గలుగుననుచున్నారు. ఎవరును ముందుగా మజ్జిగతో భుజించి చివరకు శాకములు, పప్పుపదార్థములు తినుటలేదు — ఇది చిరకాలముగా వచ్చుచున్న పద్ధతి — ఆంగ్లులు బియ్యము నుపయోగించెదరు. పల్లె ప్రదేశములలో గోధుమలు వాడెదరు. మొత్తముమీద ప్రపంచములో వరిపంట రెండువంతులును, గోధుమలు ఒకవంతును ఉపయోగపడుచున్నవి. కాఫీ తేయాకు మొదలగు పదార్థములలో విషవస్తువు గలదని అందువల్ల నవి ఆరోగ్యమునకు హానికరములని శాస్త్రజ్ఞులు తెలియజేయుచున్నారు — ఆహారములో ద్రవపదార్థముకంటె ఘనపదార్థములు శరీరమునకు బలము నిచ్చునవై యున్నవి. నారపదార్థము జీర్ణమునకు సహాయకారిగా నుండును. పండ్లలో పుల్లనిపదార్థము నార పదార్థము చక్కెరమిశ్రమమై యున్నవి — చిన్నవయసులో నున్నవారికి బలమునిచ్చునవి మధురపదార్థములే యని శాస్త్రజ్ఞులు కనుగొనినారు. అందువలనే కాబోలు పిల్లలకు మిఠాయికి సంబంధము హెచ్చుగా నుండును. యంత్రములకు క్రొవ్వుయొక్క ఆవశ్యకత ఎటులనో అటులనే మనకు చమురుపదార్థములు లోపలను వెలపలను వాడవలసిన ఆవశ్యకత హెచ్చుగా గలదు. పెద్దవాని బరువు పిల్లవానికంటె ౬ రెట్లు హెచ్చుగనున్నను చర్మ పరిమితి మాత్రము ద్విగుణముగ నుండును. అందుచేత తగినంత వేడి పిల్లల శరీరములోపల నుండుటకు తగినంత వేడిని కలిగించు చక్కెరపదార్థములు పిల్లల కవసరము. తైలాభ్యంగము అందుకే పెద్దవారికంటె చిన్నవారి కెక్కువ అవసరము.

కొన్ని ఆహారపదార్థము లుద్రేకవంతములు. అట్టివి త్యజింపబడవలెను. కాఫీ తేయాకు మొదలగునవి అట్టి తెగలో చేరును. ఉద్రేక మెప్పుడును నిస్సారమునకు కారణము. సారాయము మొదలగునవి సులభముగ జీర్ణము గాక పైత్యకోశమున జేరి యుపద్రవమును గలిగించును. శీతప్రదేశము మనుజునకు చురుకు గలిగించును. ఉష్ణప్రదేశము నిస్సారమును హెచ్చించును. దీనికి ప్రతిక్రియ శీతోదకస్నానము. అధికాహారము మత్తును గలిగించును. అందువల్ల నిద్రకు భంగము కలుగును. జబ్బుగా నున్నవారికి లఘుభోజన మవసరము. అప్పుడు సాధ్యమైనంతవరకు ద్రవపదార్థములను వాడుట యుక్తము. మాంసాహారము ఉద్రేకమును గలిగించును. మూత్రము నందలి విషపదార్థము శాకాహారులకంటె మాంసాహారులకు మూడురెట్లు హెచ్చుగా నుండును. సారాయము కాఫీ పొగాకు మొదలగు త్రాగుడుపదార్థములను గురించి ద్రవపదార్థములను నీటిని గాలిని గురించి వ్రాయవలసిన సందర్భములలో విపులముగా చర్చింపదలచి యట్టివి సంఘమునకు, వ్యక్తికి హానికరములనిమాత్ర మిచ్చట తెలియజేయుచున్నాను.

గాటియర్ అను శాస్త్రజ్ఞుడు మాంసాహారమును గురించి విపులముగ చర్చించియున్నాడు. ఆ యాహారము ఏ అవయవమున కెటుల బాధాకరమో ఏవిధముగ జాడ్యముల కది యాకరమో వర్ణించియున్నాడు. డాక్టరు హేగు అను శారీరకశాస్త్రజ్ఞుడు ౧౮ మంది మాంసాహారులను ౮ గురు శాకాహారులను ౭౦ మైళ్ల నడక పందెములో జేర్చగా శాకాహారు లందరును నియమితస్థానమును చేరినటులను, అందులో మొదటివాడు ౧౮½ గంటల కాలములో చేరినట్లును, చివరకు చేరిన శాకాహారునికి తర్వాత నొక మాంసాహారి మాత్రము అలసి సొలసి ఒకగంట పిమ్మట చేరగలిగినట్లును, మిగిలిన మాంసాహారులలో నెవరును ౩౫ వ మైలు చేర లేదనియు వ్రాయుచున్నాడు. శాకాహారము నిదానమునకు, స్థైర్యమునకు హేతువు. ఇంతటితో నాహారనియమములను గురించినచర్చ చాలించి త్రాగుడుపదార్థములనుగురించి వేరొకసారి చర్చింపదలచినాను.

౫

భ్రాతృసమరము

'సమగరు' యుద్ధశంఖధ్వానము లాగ్రానగరమునకు వినవచ్చెను. యుద్ధ మారంభమాయెనని స్పష్టమాయెను. పురజనులు భయవిహ్వలులైరి. దారా జయించునేని రాజధానికిఁ బ్రమాదము లేదు. మురాదౌరంగజేబులు పట్టువడకపోయినను, భగ్నప్రయత్నులై వెనుకకు మరలుదురు. విప్లవ మంతటితో నంతరించును. ఒకవేళ వారే జయింతురేని, వారి నెవరు వారింపఁగలరు? పాదుషా యధికారము ధిక్కరించి యువరాజు నోడించు రాజకుమారులు రాజధాని నెంత కలంతురో? తా మెట్టి దురవస్థకుఁ బాల్పడవలయునో యని పౌరులు పరిపరివిధముల చింతింపుచు మిక్కిలి సంక్షోభించిరి. యుద్ధభూమినుండి యురుదెంచు పాటుంబోతు లనేకగతులఁ బలుకుచు, వారిని మఱింత కలవరపఱచిరి.

యుద్ధమున నోటువడి యధిక పరిశ్రాంతుఁడైన యువరాజు స్వల్పపరివారముతోడ రేయి తొమ్మిది గంటలకు నాగ్రానగరము చేరుకొని, పురజనులు భయసంభ్రమపరవశులై హాహాకారము లొనరింపఁ దన మందిరము జొచ్చి, తలుపులు బంధించి బోరున విలపించెను. నాఁటి మహాపజయముచే నాతని హృదయము చూర్ణీకృతమాయెను.

ఆ దుర్వార్త షాజహానునకును దెలియవచ్చెను. ఆవృద్ధుని విషాద మపారము; అనిర్వచనీయము. దారా హితకారిణియగు జహానారాయును అత్యంత చింతాక్రాంత యాయెను. ఐనను అట్టి మహాకష్టసమయమునఁ గాలహరణము ప్రాణసంకటము. పాదుషా విషాదము దిగమ్రింగి, ప్రకృతకార్యనిర్ణయార్థము దారా తనచెంతకు రావలయునని కబురంపెను. కాని, మహాపజయ సంస్మరణమగ్నుఁడైన భాగ్యహీనునకుఁ బితృదర్శన మొనరించుటకు మోము చెల్లకపోయెను. మఱియు రెండహోరాత్రములు యెప్పవాల్పక, రణభూమియందొక్క క్షణము విశ్రాంతి గానక, ప్రథనశ్రమమునఁగూడ గీడ్పడి డీలువడిన దారా యొక గంటయైన యూఱట గొనవలయును. అధిక కాల మట విడియుటయు నసాధ్యము. యమభటులబోలు వైరులరుదేఱక మున్నె, యాఁతఁడు సురక్షితస్థానమునకుఁ బాఱవలయును. కావున యువరాజు తండ్రి సన్నిధికిఁ బోఁజాలక పోయెను.

దారా శీఘ్రముగ రాజధాని వీడవలయును. కావున షాజహాను తత్క్షణము తదుచితప్రయత్నము లొనరించెను. తన ధనాగారమునుండి ధనరాశి దీయించి యాతని కంపుటయేగాక, దారాకు సర్వ సదుపాయము లొనరించి యాతని యాజ్ఞానువర్తియై మెలఁగవలయునని ఢిల్లీ దుర్గపాలకునకు వర్తమాన మంపెను. దారా యొకజాము విశ్రమించి యుండును. అమూల్యాభరణాదివస్తుచయముమాత్రము గొని, పదిమంది భటులు వెంట నరుగ, తన భార్యా పుత్ర పౌత్రులతోడ షాజహాను సర్వశ్రేష్ఠ జ్యేష్ఠకుమారుఁడు ముచ్చువలె రేయి మూడవజామున ఢిల్లీనగరమునకుఁ బ్రయాణమాయెను.

ఔరంగజేబు రెండుదినములలో నాగ్రానగరము సమీపించి, పదిదినము లొకతోపునందు విడిసియుండెను. ఆతని సేన యనుదినము వర్ధిల్లుచుండెను. సాధారణ సైనికులును సాధారణోద్యోగులేగాక, మయస్తఖానాది ప్రముఖులుగూడ నాతని యొద్ద జేరిరి. ఔరంగజేబునకుఁ బెన్నిధివలె దొరకిన మీర్జుమ్లాయొక్క కుమారుఁడు అమీనుఖా నాతని బహిరంగముగా నాశ్రయించెను. నూతనాగతులను యథాక్రమంబున సంభావించుచు, దన సేనవలన రాజధానికిఁ గష్టములు ఘటిల్లకుండ చూచుచు నౌరంగజేబప్రమత్తుఁడై యుండెను.

ఆతఁడింతవఱకు షాజహానును బహిరంగముగా ధిక్కరింపలేదు. షూజా, మురాదులవలె నాతఁడు నిజరాజత్వప్రకటనాది యవివేకకార్యము లొనరింపలేదు. *పాదుషాయాజ్ఞకు విరుద్ధముగ మీర్జుమ్లాను దనచెం

నుంచుకొనినపుడును, తాను మహాసేనాసమేతుఁడై మురాదుతోడ బయలుదేఱినపుడును, ధర్మాతుయుద్ధము నందు యశవంతసింహమహారాజును గొట్టి విజయము గాంచినపుడును, తుదను 'సముగరు' యుద్ధమునందు దారాను భంజించి మహావిజయము జూరఁగొనినపుడును గూడ దన విస్పష్టకర్తవ్యాల నెట్టులో యాతఁడు స్మరించుకొనుచుండెను. పితృసందర్శనార్థము తానరుదెంచుచుండ, నాఁడు యశవంతునివలె, నేఁడు దారాయును మార్గనిరోధ మొనరింపఁబూనుటచేతనే, నాఁటివలె నేఁడును దాను రణాచరింపవలసి వచ్చెనని యౌరంగజేబు సముగరు యుద్ధానంతరము షాజహానునకు వ్రాసెను. అందులకుఁ బ్రత్యుత్తరముగాఁ దనఁ కుమారునిఁ జూడఁగోరి షాజహాను వాత్సల్యపూరితమగు సందేశ మంపెను. అనంతర మట్టి సందేశమే గాక, 'ఆలంగీరు' (—విశ్వవిజయి) అను ప్రసిద్ధఖడ్గమును మఱి యనేక బహుమానముల గూడ నాతఁ డంపెను. పితృదర్శన మొనరించుటకు మొదట సమ్మతించియు నౌరంగజేబు మఱునాఁడు నిరాకరించెను. తండ్రి కుమారులు కలసి పరస్పర సంభాషణము లొనరించి వ్యవహారము పరిష్కరించుకొనుట వాంఛనీయమే యైనను, దారాపక్షపాతియగు జనకుఁడు తన్ను బంధింపవచ్చునని యౌరంగజే బనుమానించుట యనుచితము గాదు.

ఆగ్రాదుర్గ మాక్రమించుటకు నౌరంగజేబు సంసిద్ధుడాయెను. అరక్షితమగు నగరము సులువుగా నాతని యధీనమాయెను. ఇఁకదుర్గ మాక్రమింపవలయును. ఔరంగజేబు తదుచితసన్నాహము లొనరించెను. షాజహాను సన్నద్ధుఁడై, తనదుర్గరక్షణ మొనరించుకొనఁ గృతనిశ్చయుఁడై, సముచితప్రయత్నములు శీఘ్రముగ నొనరించెను. ఈ సందర్భమున నొక విషయము గమనింపవలయును. ఔరంగజేబు పలుసలు పాటించుమేని, అఁడు దారాపై నుగ్రము వైరము వహించియుండెను. తండ్రితోడ నట్టి వైరభావము లేకుండుటయేగాక, పితృవాత్సల్యము నపుఁ గొంత లేనట్టులే యాతఁడు మెలంగుచువచ్చెను; కాని దారా యిపు డాగ్రానగరమున లేఁడుగదా! దారా యందు లేకున్నను, దుర్గాక్రమణ మొనరింపనున్న యౌరంగజేబు యథాతథ్య మిపుడు పూర్తిగ వ్యక్తమాయెను. భ్రాతృసమర నాటకమున నందియది తృతీయాంకము.

పదునైదునందల బాణిసైన్యమున్నాత్రము దుర్గము నందుండెను. వారందఱు నన్యదేశస్థులైనను విశ్వాసనీయులు. సేన యల్పమైనను దుర్గము దృఢప్రాకార పరిరక్షితమై, విశాలపరిఖాపరివృతమై, బహుశస్త్రాస్త్రసమృద్ధమై సుశిక్షితమై యుండెను. ఔరంగజేబు ఫిరంగులు ప్రభేదనమొనరింపఁజాలక పోయెను. సొరంగములు తీసి, మందు నింపి, గోడలు నిర్భిన్న మొనరించుటయు నసాధ్యము. కష్టసాధ్యమగు పరిఖాతరణ మొనరించి గోడల కెగఁబ్రాకఁగ జూచిన సాహసులు శాస్త్రవాగ్ని గోళములచే దగ్ధమైరి. కావున బలవదాక్రమణ మసాధ్యమాయెను. ముట్టడియే శరణ్యము కాని యది దీర్ఘకాలమునను. అంతఃఅయినను దారాను వీడి యాతని సేనసంహరము మొనరింప నిచ్చుట యవివేకము. అట్టిక్లిష్టసమయమునందు ధీమంతుఁడగు నౌరంగజేబు తన మంత్రులతోడ మంతన మొనరించి, యొకసూక్ష్మోపాయమున నామహాదుర్గము సులువుగా సాధించెను. అనేకరాజకుటుంబపాలకుఁడగు షాజహాను మహాగ్రతనాత్రముననే దనపుత్రునకరిగాపాయెను. యమునానదీనీరము గొంపోవుటకు దుర్గమునం దొకద్వార మేర్పడియుండెను. ఔరంగజేబు సైనికులు సమయము గనిపట్టి యాకస్మికముగా నాద్వారమాక్రమించిరి. ఆభటులు సురక్షితముగా దాగియుండి, యావంక కరుదెంచువారిని బడఁగొట్టుటకు వీలు గానుండెను. ఆకారణమున నిర్మలనదీనీరము దుర్గమునకుఁ గట్టువడెను. ప్రక్కను యమునానది యుండుటవలన దుర్గస్థకూపము లుపయోగింపమి నయ్యవి పాడువడెను. నిర్మలహిమాంబువుల్రావు శ్రీమంతులకు, నన్యతోద్యోగులకును ఆ దుర్జలంబులు దుస్సహములాయెను. వారలేగాక, మహోన్నైశ్వర్యాక్రాంతుఁడు షాజహాను సహితము నికృష్టకూపజలపాన మొనరింపవలసినవాఁ డాయెను. అట్టి యపూర్వబాధాకరావసరమున నాతఁ డౌరంగజేబునకు వ్రాసి పంపిన పద్యభావము స్మరణీయము.—

"కుమారా! శూరుఁడా! సర్వము దైవాజ్ఞాబద్ధము: నా క్రూరావస్థకు నేను విధి నేల నిందింపవలయు?

నన్నిటికలకు సహస్ర సహస్రసేనాధినాథుఁడై రాజిల్లిన రారాజునకు నేఁడు గిన్నెఁడు జలము కరవాయెను!

హిందువులు ధన్యాత్ములు. వారు తమ పితృదేవతలకు నిరంతర జలతర్పణము లర్పింతురు: కుమారా! నీవో! నేను జీవించియుండగనే, జలమీయక బాధించుచున్నావు: నీవు వింత మహాత్ముఁడవు!

కుమారా! నీ వర్తమానభాగ్యము దలంచి గర్వపడకుము. ఈ ప్రపంచము విశ్వాసశూన్యము గర్వాంధుఁడవై ప్రమత్తుఁడవు గావలదు. అనిత్యమగు నీజగము తమోలోకమునకుఁ గొంపోవు మార్గము మాత్రమే యని యెఱుంగుము. దైవచింతానిమగ్నుఁడవై మానవ దయాపరతంత్రుఁడవై మనుదేని, నీకు నిత్యైశ్వర్యము ప్రాపించును."

కాని, కార్యశూరుఁడగు నౌరంగజేబు తమ్మాత్రమున మెత్తపడలేదు. షాజహాను నగల స్థైర్య మంతకంతకు క్షీణించుచుండెను. తన కుమారుని కాఠిన్య మెట్టిదైనఁ దొలఁగించి ప్రసన్నుఁ జేసికొన వలయునని యా వృద్ధరాజు నగుడ నొకదీనసందేశ మంపెను. ఔరంగజేబు తన ప్రవర్తనము సమర్థించుకొనుచు, నిట్లు ప్రతిసందేశము బంపెను. "కొన్ని కారణములచేత భవదీయ దివ్యసన్నిధిని నమస్కరింపఁజాలక పోతిని. దుర్గద్వార ప్రవేశమునకు మా కనుజ్ఞ దయచేయుదువేని నా యనుమానము పాయును: అప్పుడు నీ సన్నిధి కరుదెంచి, నీ వేమి పంచిన నట్లు చేయుదును. నీ కపాయము వొరయనేరదు."

షాజహాను దుర్గద్వారము తీయించెను. ఔరంగజేబు సైనికులు వెంటనే యందుఁ జొచ్చి, యాద్వారమునేగాక, దుర్గమంతయుఁగూడ స్వాధీనపఱచికొనిరి. సంఖ్యాతీతధనసమృద్ధమగు నా మహాదుర్గ మౌరంగజేబునకు సులువుగాఁ జిక్కెను. ఆతని విశ్వసించిన షాజహాను—మహాసామ్రాజ్యము శాసించిన మహానేత తనరాజధానియందే, తనగృహమునందే బంధితుఁడైపోయెను.

ఔరంగజేబు తనమాట పాటించునేమోయని జహానారా యాతనిచెంత కేగెను. ఆ సోదరి దారాపక్షపాతియైనను ఔరంగజేబు కృతజ్ఞతాభిమానములకుఁ బాత్రయై మాననీయయై యుండెను.

ఆలనాఁ డాకోమల హేమగాత్రి యనలదగ్ధయై మృతప్రాయయై పోగులునప్పు డితరసోదరులవలె నౌరంగజేబుకూడ సోదరీవీక్షణార్థ మత్యాతురమున వెడలియుండెనుగదా ఆతఁడాసమయమునను దోషరహితుఁడగుటయు, కరుణాసముద్రయగు జహానారాయొక్క సాహాయ్యమున నాతఁడుద్యోగమునఁ బునఃప్రతిష్ఠితుఁడగుటయు మొదటి వ్యాసమునఁ గాంచియుంటిమి. ఔరంగజేబు తనరెండవ దక్కను ప్రతినిధిత్వమునందు జనకుఁ డకారణముగఁ దనపై గినిసి యనుమానించి మిక్కిలి యవమానించుచుండెనని విలపించుచు జహానారాకే తన హృదయారాటము దెలిపియుండెను. అట్టి జహానారా యిపు డౌరంగజేబును గాంచి సోదరప్రేమపురస్సరయై యాతనికి హిత ముపదేశించెను. కేవలహితోపదేశమేకాక, యాతనికిఁ గడు లాభకరమగుపగిది సామ్రాజ్యవిభాగముగూడ సూచించెను. పంజాబు, బంగాళా, గుజరాతు రాష్ట్రములు వరుసగా దారా షూజా మురాదులకును, దక్కను రాష్ట్రము ఔరంగజేబు కుమారునకును బంచియిచ్చి, ఔరంగజేబు యువరాజబిరుదధుర్యుఁడై తక్కుంగల దేశము పాలింపవలయునని బలికి, వృద్ధజనకుని దర్శింపవలయునని జహానారా ప్రబోధించెను. దారా హైందవమతాభిమానియై నీతిబాహ్యుఁడాయెఁ గావున వానిం బట్టి వధింపుమనుటకుఁ దాను పితృవర్జ్య మొనరింపనని యౌరంగజేబు బదులాడెను. ఐనను, సుగుణరాశియగు జహానారామాట ద్రోసివేయఁజాలక యాతఁడు జనకునిఁ గాంచుట కియ్యకొనెను.

కాని ఔరంగజేబు దారాను వధింపవలయును; షాజహాను నధికారరహితునిగ, స్వాతంత్ర్యరహితునిగనే యుంచవలయును; రాజ్యము నిశ్శత్రవము, నిష్కంటకము గాకుండ రాజత్వము నిరాఘాటముగా సాగనేరదు. కావున, తాను బంధించిన జనకుని గాంచుట నిరర్థకము, అయుక్తము, రాజనీతి విరుద్ధము. ఐనను, ఆతఁడు లోకానుభవముగల మహాలౌక్యుఁడగుటచేత, పితృసన్నిధికిఁ బోవువానివలె గజారూఢుఁడై వైభవముతోడ దుర్గమునకుఁ బ్రయాణమాయెను. ఆసమయమున వయిత్తఖాను హయారూఢుఁడై పరుగునవచ్చి, అంతఃపురము ప్రవేశించునంతనే షాజహానుయొక్క తార్తారుజాతిస్త్రీభటు

లాతని వధింతురని వెఱపించి యాతని వారించెను. ఆసమయముననే, షాజహానుబానిస యఱుదెంచి, యొకజాబౌరంగజేబున కందిచ్చెను. అయ్యది పాదుషా దారాకు వ్రాసెనట. అంతలి సమాచారము గమనింతము—"దారా! నీవు ఢిల్లీయందే యుండుము. నీకుఁ గావలయు ధనము సేనయునందుఁ గలవు. ఇచటివ్యవహారము నేనే పరిష్కరింతును. నీవు స్థిరచిత్తుఁడవై యచటనే భద్రముగ నుండుము." జనకుని ఘాతుకస్వభావము స్పష్టమాయెఁగదా! ఇఁక నాతనిఁ జూడఁబోవుట యసంబద్ధము! ఔరంగజేబు గ్రక్కునఁ దిరిగి దారానందిరమున విడిసెను. షాజహానునిర్బంధము కఠినతరమాయెను!

ఔరంగజేబు యుక్తి యపూర్వము, అమోఘము. ఆతఁడు పితృసందర్శనార్థము పురప్రవేశ మొనరించుట, ఆతఁడు దుర్గము సమీపించునపుడు పయిస్తఖాను ప్రత్యక్షమై యట్లు వారించుట, అదేసమయమునకు విశ్వాసఘాతకుఁడగు షాజహాను బానిస దారా కీయవలసిన పత్రి మౌరంగజేబున కందిచ్చుట—తాదృశ సమయసంఘటనము కాకతాళీయముకంటె విశేషవ్యాయామముగఁ గాన్పించును. ఔరంగజే బిట్టి యుపాయము లనేకము లు ప్రయోగించెను. అయ్యవి మున్ముందుఁ దెలియఁ గలవు.

రాజధాని స్వాధీనమాయెను. పాదుషా బందీకృతుఁడాయెను. ఔరంగజేబు ప్రతిష్ఠ దశాధికమాయెను. ఆతఁడే యిఁక భావిసమ్రాట్టని స్పష్టమాయెను. ఐనను వెంటనే కిరీటధారణ మొనరింపక యాతఁడు ప్రభుత్వము మాత్రము వహించి, గొప్పదర్బారు గావించి, తను నాశ్రయింపఁగోరిన వజీరుమొదలగు సామ్రాజ్యోన్నతోద్యోగులను సముచితముగ సంభావించెను. రెండుదినములలో వలయు నేర్పాటులన్నియు నొనరించి, దారాను వెన్నాడుటకై యాతఁడు 13 తారీకున బయలుదేఱెను.

దారా షూజాలఁ జిక్కినఁ గాని యౌరంగజేబు రాజత్వము స్థిరపడనేరదు. ఆకారణమున నామహాశూరుఁడు విశ్రాంతి కాశింపక శీఘ్రముగఁ దదుగ్రశత్రుని మట్టుఁడై క్రమముగాఁ గృతకృత్యుఁ డాయెను.

కాని, దారా షూజాలు గాక మురాదే భ్రాతృక్రోధాగ్నికిఁ బ్రథమేంధన మాయెను. మురాదు వివేకవంతుఁడై వేచియుండినచో నేమాయెడివో చెప్పఁజాలము కాని యాకనిష్ఠసోదరుఁ డనలపన్నిహితమగు శలభముమాడ్కి తనకుచేటు దెచ్చుకొనినవాఁడాయెను.

మురాదుస్వభావము పూర్వ మెఱిఁగియుంటిమి. పాదుషా వ్యాధిపీడితుఁ డాయెనని తెలిసినంతనే యాతఁ డమితోత్సాహమునఁ గిరీటధారణ మొనరించిన విషయము గాంచియేయుంటిమి. కాని యాతఁ డౌరంగజేబుతోడఁ గలసినంతనే యాతని నాయకత్వమున కొడఁబడి తదనుగుణముగఁ బ్రవర్తించెను. ఔరంగజేబొకప్పుడు కేవలనిస్సంగునివలెను, నీతిబాహ్యుఁడగు దారాను దండించు నిష్కామకర్మ మొనరి పయిబూనినవానివలెను వర్తించెను. మురాదున కర్ధసామ్రాజ్యమిత్తునని యొకసారి చెప్పెను. సముగరు యుద్ధానంతరము తనసోదరుని యద్వితీయపరాక్రమము సముచితముగఁ బ్రశంసించి, యాతని రాజత్వము నాఁటినుండియుఁ బ్రారంభమాయెనని యాతఁడు కడు ప్రీతికరముగఁ బలికెను. మురాదు హర్షాబ్ధి నోలలాడెను.

కాని సముగరుయుద్ధముతోడ నౌరంగజేబు ప్రతిష్ఠాభివృద్ధిఁ డాయెను. రాజనామము లేదు కాని తదధికార మాతని యధీనమాయెను. మురాదు క్రోధప్రకంపితుఁ డాయెను. తనతోడి సోదరుఁడు, తనసహాయమున విజయములు గాంచిన సోదరుఁడు, తన కర్ధసామ్రాజ్యమిచ్చెదనని యొడఁబడిన సోదరుడు తనకుసామ్రాజ్య మంతయుఁ బట్టముగట్టునట్లు భ్రమగొల్పిన యౌరంగజేబిపుడు పితృనిర్బంధకుఁడై, తన్మహాధికారవైభవాక్రాంతుఁడై, సర్వజనవంద్యుఁడాయెను. తను బ్రశంసించువా రెవ్వరు లేరు. మురాదుచిత్త మీర్ష్యానలతప్తమాయెను. అసూయయేగాక యనుమానముగూడ నాతని గలంచెను. తానింక నుపేక్షించినచోఁ దనకర్ధరాజ్యమైనఁ జిక్కదని భీతిల్లి స్తుతిపరాయణులవలన గ్రాంటి యామార్గమున రాజ్యసంపాదన ప్రయత్నము లొనరించెను.

మురాదు తనసైన్యము పెంపుజేసెను. ఔరంగజేబు నాశ్రయించిన సైనికులకు నధికవేతన మిత్తునని కొందఱి నాతఁ డాకర్షించెను. ఔరంగజేబు కఠినపాలనమున

నుండఁజాలక మఱికొందఱు మురాదును జేరిరి. అతని సేన క్రమముగా నిరువదివేలాయెను. ఔరంగజేబువలె నాతఁడుగూడ దర్బారు గావించి, తనవారలను బిరుదము లొసంగెను. తుద కాతఁ డౌరంగజేబును దర్శించుటగూడ మానివైచెను.

కాని యౌరంగజేబుతోఁ బాటు మురాదు గూడ బయలుదేఱెను. అతనిశిబిరము ప్రత్యేకముగ దవ్వున నుండెను. అతని సేన యంతయు నాతనితోడనే యుండెను. మురాదు సేనాపాలన మెఱుఁగని కారణమున నాతని సైనికులు నిశ్చయముగా నత్యాచారము లొనరించుచుఁ బ్రజాపీడన మాచరింపఁ దొడఁగిరి. ఔరంగజేబు వారిని వారింపఁజాలక పోయెను. దారాను వెన్నాడు సేనాని యట్టి యాగడము లెట్లు సహించును? మురాదు సేనయందలి యశిక్షితులఁటు రోగతులవలెఁ దన సేనకుగూడ సోఁకవచ్చును. మఱియుఁ దనయున్నతి సహింపక తనవెంటనే మహాసైన్యముతోడ నంటియుండు సోదరుఁడు సమయముజూచి యాతని నెదిరింపవచ్చును. అట్టివాని యునికి యపాయకరము. కావున ననంత మేధాసంపన్నుఁడగు నౌరంగజేబు భయంకరమాతృక్రోపాయమున నా భ్రాతృకంటకమును సులువుగాఁ దొలఁగించెను.

ధనము చాలదని మురాదు చీకాకు పడుచుండెను. తోడనే యౌరంగజేబు ౨౦ ౩ యశ్వములను, ౨౦ లక్షల రూప్యములను బంపెను. యుద్ధానంతర మలవడు శాత్రవధనంబులలోని మూడవపాలిత్తునని గూడ నాతఁడు సమయ మొనరించినంతనే మురాదు సంకుచితమానస మొక్కసారి యుప్పొంగెను. అతని క్రోధాభిమానములు సమసెను. హృదయము యథాభ్రాతృప్రేమప్రపూర్ణ మాయెను. ఔరంగజేబాతని నొకనాఁడు విందునకుఁ బిలిచెను. అనుమానమునలననో యనుచరుల హితములననో యాతఁ డుపేక్షింప, నౌరంగజేబు మఱలమఱల నాహ్వానించెను. ఒకనాఁడు మురాదు వేఁటకుఁబోయి, తదనంతరము విధిప్రేరణమున నప్రయత్నముగా భ్రాతృశిబిరము ప్రవేశించెను. ఔరంగజేబానందపరవశుఁడై యాతనిఁ దనయభ్యంతర మందిరమునకుఁ గొంపోయి, సుఖాసీను నొనరించి, కుశల మడిగి యాతని నెంతయేని గౌరవించెను. ఆమందభాగ్యుఁ డనంతరము భోజన మారగించి, తనయుల సట పాయునట్లు మధురసము ద్రావి త్రావి శయ్యాగతుఁడాయెను. ఒకకోమలి యూరుసంవాహన మొనరింపఁ నాతఁడు గాఢ నిద్రాపరుఁడాయెను. మురాదు కనువిచ్చి చూచునప్పటికి ఆకాంత లేదు; ఆతని యాయుధములు లేవు. సాయుధులగు నౌరంగజేబు భటులనుఁ గాంచి యాతఁడు భయభ్రాంతుఁడై, ప్రబోధితుఁడై, నిరాశాజనితక్రోధావేశమునఁ దన యన్నను దూషింపఁ దొడఁగెను. అతఁ డాచాటుననే యుండి యిట్లు బదులాడెను—"తమ్ముఁడా! నీవు అవివేకివై గర్వాతిరేకమున నొడలెఱుఁగక ప్రజాపీడన మొనరించుచుంటివి. నీకతమున దేశశాంతి భంగపడును. ప్రజలు ప్రభుత్వవిముఖు లగుదురు. కావున నీవు కొన్ని దినములు నిశ్చింతగ, నిర్వ్యాకులముగ, హాయిగ నొకమూల నొదిగి యుందువేని, నేఁ జేయవలసిన కార్యము తీఱిన యనంతరము నీవు రాజ్యారూఢుఁడవు కాఁగలవు. అన్యథా తలంపకుము. పరమాత్మునితోడు! నీ కపాయము దలపెట్టువాఁడఁ గాను. దైవమును విశ్వసింపుము. వివేకవంతుఁడవు గమ్ము. భయవిచారములు డక్కియుండుము.

మురాదునకు సువర్ణనిగళము దగిలించి, యేనుఁగు మీఁద మూసిన పల్లకియందుఁ గూర్చుండఁబెట్టి, విశాల సేనతోడ నౌరంగజేబాతని సలీమగరు దుర్గమునకంపి యందు బంధించెను. మురాదుపరివారమంతయు నౌరంగజేబుశిబిరమున నాతనికొఱకుఁ నిరీక్షించుచుండెను. మురాదారోహించిన గజముతోఁ బాటు మఱియుఁ గొంతసేని గూడ నాసమయముననే ఆయత్తపఱచి, వానిని మిగిలిన మూఁడు దిక్కులకు బంపెను. ఆయుపాయముచేత మురాదెటుబోయెనో యెవ్వరికిఁ దెలియకుండెను.

మఱునాఁడు మురాదు సేన యంతయు నౌరంగజేబు నాశ్రయించెను. తమస్వామిపతనమునకుఁ దోడ్పడిన విశ్వాసఘాతకులు బహుమానములు వడసిరి. ఔరంగజేబు నిశ్చలచిత్తుఁడై దారాను వెంటాడెను.

* ౧౬౫౮ జూను ౫ తారీఖున దారా ఢిల్లీనగరము జేరెను. మార్గమధ్యమునఁ గూడుచు వచ్చిన సేన ౫౦౦౦

ఆయెను. ఆ రాజధానియందుండి సేనలు సమకూర్చుకొని షూజాపై దాడివెడలిన తన కుమారుఁడు సులేమాను అరుదెంచువఱకు వేచియుండి, యప్పు డౌరంగజేబును దాఁకవలయునని యాతఁ డేర్పఱచుకొనెను. దారా తదుచితప్రయత్నము లొనరించెను.

కాని ఔరంగజేబుతోడి వ్యవహార మసాధారణమైనది. అంత శీఘ్రముగ నాగ్రానగర మాతని యధీనమగునని దారా యనుకొనలేదు. ఆ వార్త తెలిసినంతనే భయభ్రాంతుఁడై యాతఁడు తదనసరకార్యాలోచన మొనరించెను. ఆతని సేన యల్పముగుటచేత నపుడే యౌరంగజేబును నిరోధింపఁగడంగుట యసంబద్ధము, అసంభవము. కాని, దారాకుమారుఁడగు సులేమాను షూజాను జయించి ౨౨౦౦౧ సేనతోడఁ దూర్పున నుండెను. కాన నటుఁ బాటి దుర్భేద్యమగు నల్హాబాదు దుర్గమున విడిసి, షూజాసాహాయ్య మపేక్షించి యౌరంగజేబును దాఁకవలయునా? కాని, షూజా దారా శత్రువు; ఆతని పుత్త్రునిచే నోటువడిన షూజా ద్విగుణీకృతక్రోధముతోడ ఘూర్ణిలుచుండును. అట్టివాఁడు ఔరంగజేబునకుఁ దోడ్పడుట సహజము. కావున దాను పంజాబుదేశమునకుఁ బోవుట వాంఛనీయమని యెంచి, యౌరంగజేబును దప్పించుకొని తను లాహోరు నగరమునఁ గలియవలయునని తనకుమారునకు దారా వ్రాసెను. పంజా బాతని రాష్ట్రము: తత్పాలకుఁడు విశ్వసనీయుఁడు: లాహోరు దుర్గమునందుఁ గోటిరూప్యములును, రణోపకరణము లధికముగను గూడఁ గలవు. ఆ భూమి యోధజనావాసమగుటవలన సేనాసంగ్రహము గూడ సులభము. కాని వర్షము లారంభమగుచేని ప్రయాణ మసాధ్యమగును కావున, నొకవారముదినములుమాత్రము ఢిల్లీయందుండి, పాదుషా జ్యేష్ఠకుమారుఁడు పదివేలసైన్యముతోడఁ బంఝాబునకుఁ బలాయన మొనరించెను.

ఔరంగజేబు ౧౩-వ తారీఖున నాగ్రానగరము నుండి బయలుదేఱెఁగదా. దారా ఢిల్లీనగరము వీడిన వార్త రెండుమూఁడు దినములలోఁ దెలియవచ్చెను. తదనంతరమే మురాదు బంధీకృతుఁడాయెను. దాను దారానే వెన్నాడవలసిన యవసరము లేదని యెంచి, బహదూరుఖాను అనువాని నందులకు నియోగించెను. ప్రసిద్ధమగు నల్హాబాదు దుర్గాక్రమణమునకు వేఱొకని నంపెను. మిగిలిన సేనయంతయుఁ గొంతకాలము విశ్రాంతి గాంచెను.

అట్టివిశ్రాంతి యౌరంగజేబునకుఁ గడునవసరమైయుండెను. ప్రభుత్వనిర్వహణము సులభసాధ్యము కాదు. షాజహానుతోఁ బాటు నాతని ప్రభుత్వమును శిథిలమాయెను. ఔరంగజేబు నూతనప్రభుత్వనిర్మాణ మొనరింపవలయును. లేదేని దేశమంతట నరాజకము ప్రబలును. ఆతఁడు ప్రజావిశ్వాసమూరుఁడగును. కాన నాతఁడు రాజ్యాధికారము బ్రత్యక్షముగ వహించి యథారాజ్యపాలన మొనరింపవలయును. తాను షాజహానును బంధించి, యింకను వ్యాజరహితముగ మెలంగఁజూచుట యసంబద్ధము. ఔరంగజేబు శీఘ్రముగఁ గిరీటధారణ మొనరించి సామ్రాజ్యపాలన మొనరించుటయే యిఁక నవశ్యకర్తవ్యము *.

కార్యశూరుఁడగు నౌరంగజేబు ఆడంబర మపేక్షింపఁడు. అప్పు డవకాశముకూడను లేదు. కావున జ్యోతిష్కులేర్పఱచిన సుముహూర్తమున ఢిల్లీనగరసమీపమున నా మహాశూరుఁడు నిరాడంబరముగా సింహాసన మారోహించి అలంగీరు పాదుషా, గాజీయను బిరుదములు దాల్చెను.

---

*Cf. "At last the time had come for Aurangazib to throw away the mask and openly realise his long-cherished ambition. The gaoler of Shah Jahan could not pretend that he was only conductnig the administration as that Emperor's faithful servant and obedient agent........"

J. N. SARKAR.

ప్లీడరు దగ్గిరికి ఎందుకైనా సలహాకి వెడితే ఏదో ఒక కేసు కల్పించి కొన్ని కాలాలపాటు ఆకేసు నడిపించి డబ్బులాగుతాడు.

డాక్టరు దగ్గిరికి ఎందుకైనా సలహాకి వెడితే ఏదో ఒక జబ్బు కనిపెట్టి ఆజబ్బు ఆధారంగా అతడు కొంత కాలం జీవితయాత్ర నడుపుతాడు. నాడబ్బుతో ఏవృత్తిలో ఉన్నవాడైనాసరే సలహాకిగానీ వెళ్లినట్లయితే డబ్బులాగక మానడు. ఈసంగతి నాకు అనుభవైకవేద్యమైనా సంగతి. తలచుకొని వాళ్లతో పోల్చి చూచుకొని గట్టిగా ఆలోచించడం మొదలుపెట్టాను. నేను మాత్రం ఎందుకు డబ్బు గడించకూడ దనుకొన్నాను. అయితే మంచీ చెడ్డా అక్కర్లేదా, ధర్మం అధర్మం లేదా అనుకొన్నాను. పాశ్చాత్యనాగరిక వైభవంతో మెరుస్తూన్న ఈకాలంలో అటువంటి కుతర్కాలు పెట్టుకోవడం మూర్ఖం అనిపించింది.

ఇంకనేను డబ్బుసంపాదించే మార్గాలేమిటా అని ఆలోచించాను. కవులు చాలామంది నాస్నేహితులు. వాళ్లు తప్పకుండా వాళ్లు వ్రాసిన పద్యాలను నాదగ్గిరికి తీసుకువచ్చి "చూడండి ఇదికొంచెం చదివి మీఅభిప్రాయం తెలియజెయ్యాలి. కొంచెం తొందరగా వ్రాయడంవల్ల అక్కడక్కడ దోషాలుకూడా పడివుంటాయి. కొంచెం జాగ్రత్తగా చదివి అక్కడక్కడ తప్పులున్నచోట మార్కులు పెట్టండి" అని అంటాడు.

ఎవరోకవి ఏదో పద్యం రాస్తే నేనెందుకు చదవాలి? నేనెందుకు అభిప్రాయం ఇవ్వాలి? నేనెందుకు తప్పులు చూపించాలి? ఈశ్రమఅంతా నేను పడవలె మెందుకు? డాక్టరుగారిదగ్గిరికి వెళ్లి "చూడండి డాక్టరుగారూ నేనోజబ్బు సంపాదించాను. కొంచం జాగ్రత్తగా పరీక్షచేసి ఏదైనామందు ఇప్పించండి" అంటే ఊరికే ఇస్తారా మందు? నేనుమాత్రం ఊరికే ఎందుకు చెయ్యాలి? అందుచేత ఈపనికి నేనుకూడా కొంతఫీజు ఛార్జీ చెయ్యాలి అని ఒకరూపాయిఫీజు ఏర్పాటు చేస్తానుకొంటి. అప్పుడు ప్లీడర్లకి డాక్టర్లకి అడిగిన డబ్బు అడిగినంతలో తెచ్చి ఇచ్చినట్లు నాకు ఈరూపాయి మహాద్భాగ్యం ఇస్తాడా! ఇయ్యడు. ఇయ్యక అంటాడుగదా "న్యాయమేనా మహాశయా, ఇటువంటి పనులు చెయ్యడం? మిమ్మల్ని అభిప్రాయం అడిగితే ఆదో గౌరవంకింద భావించుకోక శిక్షకింద భావించి డబ్బు అడుగుతా రండీ? నాపద్యంమీద అభిప్రాయం ఇచ్చినట్లయితే ఆ అభిప్రాయం నేను పుస్తకం చివర అచ్చువేస్తానే! దానివల్ల మీకెంత ఘనత మీ అభిప్రాయం అచ్చువేసినందుకు నేనొక దమ్మిడీ అయినా మిమ్మల్ని అడగనే! ఆమాత్రం కృతజ్ఞత అక్కర్లేదా? నేను మీదగ్గిర అభిప్రాయం పుచ్చుకొని ప్రకటించేనంటే రేపటినుంచి ఎంతమంది మీ అభిప్రాయంకోసం ఉత్తరాలు వ్రాస్తారు? అచిరకాలంలో మీకీర్తి దిగంతవిశ్రాంతం కాదా! ఇప్పుడు అభిప్రాయం అడిగితేనే డబ్బుకావా లంటున్నారు. ముందు వచ్చే లాభాలు మీ రాలోచించడం లేదు. మీరు అభిప్రాయాలు రాయడం క్రమక్రమంగా అలవాటుపడ్డట్లయితే గ్రంథకర్తలు ముందుముందు మీచేత ఉపోద్ఘాతాలు, పీఠికలు ముందుమాటలు, మున్నుడులు మొదలైనవి ఎన్నైనా వ్రాయించుకొంటారు. ఉపోద్ఘాతాదులు వ్రాయడ పరిపాటిగా జరిగిందంటే కొంతకాలంపాటు—మీరు పండితులైనట్లేగదా! ఈలోపుగా మీరు వ్యావహారిక భావన తిట్టి చులాగ్గా పరిమత్సభ్యులు కావచ్చునుకూడాను. ఆ వంతసంగతి ఆలోచించండి. మీరు ట్రయినింగు పరీక్షల మొదలు బి ఏ. పరీక్షలవరకూ పరీక్షపత్రాలు ఇవ్వవచ్చు యూనివర్సిటీలో సెనేటు సభ్యులు కావచ్చు. దోసిళ్లా డబ్బు సంపాదించవచ్చు. ఇదివరకు రూపాయికోసం ఇప్పుడు కక్కుర్తిపడకూడదండీ రానుందీ ఈఅదృష్టమంతా అని

ంచుకోకుండా?"అని చిన్న ఉపన్యాసం ఇస్తాడు. ఒకమాటు సంకల్పించుకొన్నాక ఆసంకల్పం మార్చుకోవడం బుద్ధిమంతుడిలక్షణం కాదనుకొని నేను అడిగిన రూపాయి ఇస్తేనేకాని పద్యం చదవడం అభిప్రాయం ఇవ్వడం జరగదంటాను. అప్పుడతగాడు, "ఏదో పెద్ద మనిషిగదా అని అభిప్రాయం అడగవస్తే తీరి కూచుని రూపాయి ఇవ్వమంటున్నావు ఇదేంతిచేసు ఇకడి అభిప్రాయం ంతిచేసు. కావలిస్తే ఏపుస్తకంమీదనైనా, ఎటువంటి అభిప్రాయమైనా లక్షలాది అడిగిన తక్షణం ఇచ్చేవాళ్లు లక్షలాది ఉంటూండగా తన్ను అడిగిందే గొప్పనంకింద భావించుకోక ఫీజు కావాలంటున్నాడు. ఆంధ్రదేశం గొడ్డుబోయిందనుకొన్నాడు కాబోలు. సాహిత్యం మీద అభిప్రాయాలు ఆంధ్రదేశం నాలుగు దిక్కులనుంచీ తెప్పించి "అభిప్రాయ మణిమంజరి" అని పేరుపెట్టి ఒక గ్రంథం అచ్చువెయ్యాలనని ఎరగడు కాబోలు. శాస్త్ర ఆశ్రయించాలసిన వాళ్లని ఆశ్రయించి నా "అభిప్రాయ మణిమంజరి" ఏ స్కూలుఫైనలుకో టెక్స్టని ఖచ్చితంగా పెట్టించుకోలేనను కొంటున్నాడు కాబోలు. పోనీ అని అభిప్రాయం అడిగితే ఇంత తెగనీలుగా అని తిట్టుతూ వెళ్లిపోతాడు. ఇటువంటి సందర్భాల్లో డబ్బు సంపాదించడం ఎట్లా? ఊహ ఎంతకీ తెగిందికాదు. మొట్టమొదట కొత్తగా ఉండడం వల్ల డబ్బు ఇవ్వడానికి సంకోచించినా క్రమక్రమంగా డబ్బు ఇవ్వడం గ్రంథకర్తలు నేర్చుకోవచ్చ ననుకొన్నాను. కాగితాలక, అచ్చుకనీ, బైండింగుకనీ డబ్బు తగలబెట్టి పుస్తకాలు యించుకొని ఇళ్లల్లో దాచుకోవడంలేదూ గ్రంథకర్తలు. లాభం వస్తుందనే చేస్తున్నారా ఇదంతా? చ్చులో ఖర్చు అభిప్రాయాలకోసం పది రూపాయల మ్మ ఖర్చుపెట్టలేరా? అనుకొని అలాటు అయితే ళ్లే ఖర్చుపెడతారనుకొని సమాధానపెట్టుకొన్నాను. పుస్తకాలకి అభిప్రాయాలివ్వడమే కాకుండా కొన్ని పుస్తకాలు చదివినందుకూ, కొందరితో మాట్లాడినందుకూడా ఫీజు పుచ్చుకోవచ్చును. ఈమధ్య నాస్నేహితుడొకడు ఒక పుస్తకం చదివాడు. అందులో రెండు ప్రేమకథ లున్నాయి. ఆ పుస్తకంఖరీదు అర్ధ రూపాయి. మొదటికథ చదివి అది వేడ చేస్తుందన్నాడు. రెండో కథ చదివి పావలా తనకి వస్తుందన్నాడు. బాలెన్సు వేడ గ్రంథకర్త నాస్నేహితుడికి బాకీపడ్డాడు.—గ్రంథం ఖరీదుసంగతి అలావుండగా లోకంలో న్యాయమే ఉన్నట్లయితే, ప్రజలకష్టసుఖాలు ప్రభుత్వమువారు కనిపెట్టి చూస్తూ ఉన్నట్లయితే నాస్నేహితుడికి వేడ రావలసినదే. కాని వస్తోందా? కలికాలంలో న్యాయం ఆశించడం తప్పు కదదే. ఇటువంటిగ్రంథాలు చదవవలసిన దురవస్థ మన కెందరికి పట్టడంలేదు! చదివినందుకు తగినఫీజు మనకు ఎప్పటికప్పుడు ముట్టుతూ ఉన్నట్లయితే మనకంత కష్టముగా ఉండకపోవచ్చును. కాని ప్రతిఫలం ఇచ్చేవాడేడీ? ఇక మాట్లాడినందుకు ఫీజు పుచ్చుకో దగ్గ మనుష్యుల్ని గురించి మనవిచేస్తాను. కొందరు పెద్దమనుష్యులు మొహం ఎరికవాళ్లందరితోనూ స్నేహంకలుపుకొని వేళాపాళాలేకుండా వాళ్లని చూడడానికనీ వాళ్లతో మాట్లాడడానికనీ—బాతాఖానీ అనే పారిభాషిక పదం వాడతారు. ఈ సందర్భంలో—ఇళ్లకి వస్తూఉంటారు. వచ్చి వాళ్లు చేసేదేమిటి? ఒకటి: నీవు చేసుకొనే పని చెడగొట్టడం. రెండు: నీకు ఏమాత్రమూ ఇష్టములేని విషయాలనిగురించి ప్రసంగిస్తూ అది విని సమాధానంచెప్పడానికి నిన్న మొహమాటపెట్టడం. మూడు: నిద్రపోతూన్న నీపిల్లల్ని లేపి లేనిప్రేమ ఉన్నట్లు నటించి వాళ్లని ముద్దుపెట్టుకొని, నవ్వించి, పరిగెత్తించి ఏడ్పించి, చివరకు వాళ్ల ఏడ్పు తగ్గకముందే లేచిపోవడం. నాలుగు: దాహములేనిదే మంచినీళ్లు తెప్పించుకొని పరిశీలించిచూచి సగం త్రాగి మిగిలినవి పారబొయ్యడం. అయిదు: నీతాలూకు వక్కపొడో, పొడుమో, సిగరెట్లో పూర్తిగా ఖర్చుపెట్టడం. ఆరు: నీవు ఏభాండాగారం నుంచో చదువుకోడానికి తెచ్చుకొన్న పుస్తకం తీసుకుపోయి పారెయ్యడం. ఆపుస్తకం ఖరీదు నీవు ఇచ్చుకోవడం ఇత్యాది.

ఇటువంటి మనుష్యులు నీతోమాట్లాడడానికివచ్చినప్పుడు వాళ్లదగ్గరనుంచి అయిటం ఒక్కంటికి రూపాయి చొప్పున ఫీజు పుచ్చుకోవాలని నీకు ఉండదూ? ఎందుకు?

పుచ్చుకోకూడదూ? నాగరికం నాగరికం అంటారే. ఈమాత్రం ఫీజు ఏర్పాటులేని నాగరికం ఏమి నాగరికం? ఈ కాలంలో దేనివల్ల డబ్బు వస్తుందో అదే పనికివచ్చేపని. డబ్బులేని పని వ్యర్థం. అందుచేత మనము చేసే పనులన్నింటినుంచీ డబ్బురాబట్టడానికి మనం ప్రయత్నం చేస్తూఉండాలి.

ఎట్లాగంటే,

"శాస్త్రులుగారూ! ఏకాదశి ఎప్పుడండీ" అంటే ఫీజు "అర్ధణా"

"తేలు కుట్టింది పంతులుగారు! మందు ఉందా" అంటే ఫీజు "పావలా"

"వంకాయలు వీశె ఏలా పుచ్చుకొన్నారు బజారులో" అంటే ఫీజు "కాని"

"టైమెంతయిందండీ" అంటే "అర్ధణా"

"రైలుస్టేషనుకు దారి ఇదేనా" అంటే ఫీజు "అణా"

"ఈవేళ విశేషాలేమిటండీ" అంటే ఫీజు "అర్ధరూపాయి"

"ఈవేళ మీటింగు ఎప్పుడండీ" అంటే "అణా" ఫీజు.

"అంతా బాగున్నారా" అంటే ఫీజు "బేడ"

ఈవిధంగా ఫీజు ఏర్పాటుచేసుకొని పుచ్చుకోవడం మంచిది. "విరోచనాలకి ఒకమాత్ర ఇవ్వండి డాక్టరుగారూ" అంటే ఆయన తాహతునుసరించి అణో, బేడో, పావలో మాత్రకు పుచ్చుకొంటూన్నట్లే మనమూ పుచ్చుకోవచ్చును. ఇందులో ఇంకో రహస్యం ఉంది. కొందరు బుద్ధిమంతులు సర్వసాధారణముగా అందరికీ తెలిసిన, తెలియవలసిన విషయాలనుగురించి ప్రశ్నలు వేస్తూఉంటారు. అటువంటి ప్రశ్నలకు సమాధానం చెప్పవలసివస్తే ఫీజు ఎక్కువగా పుచ్చుకోవడం సమంజసమే అని చెప్పనక్కరలేదు.

"అమృతాంజనం తలనొప్పికి మంచిమందేనా" అంటే ఫీజు "పదిరూపాయలు"

"కవిత్వం చేసేవాళ్లకి ఉద్యోగాలు ఎందుకు దొరకవండీ" అంటే ఫీజు "అయిదురూపాయలు"

"ఇంగ్లీషు చదువుకొన్నవాళ్లకి ఇంగితజ్ఞానం ఉండదా" అంటే ఫీజు "ఇరవైరూపాయలు." "మీరు సిగరెట్టు కాలుస్తారా" అంటే ఫీజు పాతికరూపాయలు.

అయితే కొందరికి తమకు తెలిసిన విషయాలు ఇతరులకు అమ్మడం అధర్మంగా తోచవచ్చును. ఈ కాలంలో ప్లీడర్లు డాక్టర్లు ఉపాధ్యాయులు, సంగీతపాటకులు, నాటకాలవాళ్లు, చిత్రలేఖకులు ఇత్యాది అందరూ ఈ వ్యాపారమే చేస్తున్నారు కాబట్టి ఇందులో తప్పేమిలేదు.

ఇదిగాక మనపాలకులయిన ఇంగ్లీషువాళ్లు మనకు అనుకరణప్రాయులు కాబట్టి వాళ్లు ఇటువంటి పనులు బాహాటంగా చేస్తున్నారు కాబట్టి మనమూ వాళ్లను చూచి నేర్చుకోవచ్చునుగదా! యథా రాజా తథా ప్రజా అనే ఆర్యోక్తి ఉండనే ఉంది!

ఇక ఓట్లు ఇచ్చినందుకు తాహతునుసరించి ఉప్మా, ఇడ్డెనులు మొదలుకొని వందలకొద్ది రూపాయలు ఫీజు పుచ్చుకొనడము దేశాభ్యుదయమునకు సూచకమని వేరే చెప్పనక్కరలేదు.

ఆదాయము వృద్ధిచేసుకోవడమే పరమావధిగా పెట్టుకొన్న గవర్నమెంటువారికి రివిన్యూ వృద్ధిచెందే మార్గాలు సూచిస్తున్నాను. ఇటువంటి పరమోపకారం గవర్నమెంటువారికి నేను చేస్తూఉన్నందుకు నాకు ఒక రావుబహదరో దివాన్‌బహదరో బిరుదు వారు దయచేస్తారని ఆశించుకొని ఉండడం అత్యాశ కాదని బుద్ధిమంతు లూహించుకొందురు గాక! ఒకవేళ అటువంటి బిరుదులు ఇటువంటి సందర్భాల్లో ఇవ్వడం సమంజసం కాదని వారికి తోచినట్లయితే అధమపక్షం ఒక కంచుపతకమేనా దయచేస్తారని అనుకొంటున్నాను. తరువాత వారి చిత్తం నా భాగ్యం. ఇక నేను సూచించే మార్గాలేమిటంటే:

౯. దేశములో ఈ కాలములో కవులూ, నవలాకారులూ, కథకులూ మొదలైన గ్రంథకర్తలున్నూ, చెప్పిన పుస్తకాలు మాత్రమే వ్రాసే గ్రంథకర్తలున్నూ అపరిమితంగా వృద్ధి పొందుతున్నారు. వారి పుస్తకాలు ప్రకటించడానికి ప్రత్యేకంగా కొన్ని కంపెనీలు ఏర్పడ్డాయి. ఆకంపెనీల దగ్గరనుంచిన్నీ, గ్రంథకర్తల దగ్గరనుంచిన్నీ సుళభముగా పన్ను వసూలుచేయవచ్చు. తద్వారా రివిన్యూ వృద్ధిచేసుకోవచ్చు.

౨. నల్లమందు, కల్లు, సారాయి, గంజాయి మొదలైన వస్తువుల తయారు, అమ్మకము విషయమై గవర్నమెంటువారు పన్నులు విధిస్తున్నారు. సంఘమునకు వీటివల్ల అపకారం కలుగుననీ, పన్నులు విధించి కట్టుదిట్టముగా పనిచేసినట్లయితే ఉపద్రవము శాంతించుననీ ప్రజలు బాగుపడుదురనీ వారు అనుకోవడము సమంజసముగానే ఉన్నది.

ఈ విధముగానే సంఘమునకు ఉపద్రవము కలిగించే ఇంకో సమస్య వారు పరిష్కరించి రివిన్యూ వృద్ధి చేసుకోవచ్చు. మనదేశములో ఇప్పుడు ఏదేశములోనూ లేనంతమంది బిచ్చగాళ్లు ఉన్నారు. ఇంటింటికీ తిరిగే అన్నిజాతుల బిచ్చగాళ్లేగాక రైళ్లను ఆశ్రయించుకు బదికేవాళ్లూ, తీర్థాలను ఆశ్రయించుకు బదికేవాళ్లూ, మోటారు బస్సుల నాశ్రయించుకు బతికేవాళ్లూ అనేకమంది ఉంటున్నారు. ఇదిగాక తమ అంధత్వమునో తమ కుంటితనో, తమ కురూపమునో జీవనాధారముగా పెట్టుకొని బదికేవాళ్లున్నూ, అనాదిగా వంశపరంపరగా బిచ్చమెత్తడమే వృత్తిగా గలవాళ్లున్నూ, శకునాలు చెప్పడము సోదెచెప్పడము మొదలైన తమ విద్యలను జీవనాధారముగా పెట్టుకొని బిచ్చమెత్తేవాళ్లున్నూ లక్షలాది గలరు. వీరుగాక కొందరు బిచ్చగాళ్లు తమకు సేవచేయుటకుగాను కొందరు నౌకరులను ఏర్పాటు చేసుకొని, తాము ఏ బండిలోనో కూర్చుని తమ నౌకరులచేత ఆ బండి లాగించుకొంటూ ఊరూరూ తిరిగి బిచ్చమెత్తుకొంటూ తమ నౌకరులకు ఒప్పన్నమైన జీతాలిస్తూ కాలక్షేపం చెయ్యడం కూడా కద్దు.

ఇంతమంది బిచ్చగాళ్లు మనదేశంలో ఉండి దాతలకు పుణ్యము సంపాదించిపెట్టుతూ స్వర్గద్వారకవాటాలు వదలిస్తూ ఉండగా వీరినిగురించి ఇంతవరకూ ఎవరూ పరిశోధనలు జరుపకుండడము చాలా శోచనీయమైన విషయము. తత్కాలింకాన్ని బాపుకొనడముకుగాను ముమ్ముందు ఈబిచ్చగాళ్లయొక్క ఆదాయవ్యయాదులనుగురించి లెక్కలు తయారుచేయవలసిఉన్నది. ఈ కార్యమును డబ్బులేని పరిశోధకులు పూనుకొని పనిచేయడము కష్టసాధ్యము కాబట్టి దొరతనమువారు ఒక కమీషన్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఆకమీషన్‌ను ఇంగ్లాండు దొరలు పదిమందిన్నీ, ఇండియాలో ఒక బ్రాహ్మణుడూ, అయిదుగురు బ్రాహ్మణేతరులూ, ఒక మహమ్మదీయుడూ, ఒక క్రైస్తవుడూ, ఒక సోదరీమణీ ఉంటే బాగుంటుందని తోస్తుంది. ఈకమిషన్‌కు చైరుమనుగా ఒక ఇంగ్లాండు దొరను ఏర్పాటుచేయవచ్చును. ఇందుకుగాను నాలుగులక్షలరూపాయలు గవర్నమెంటువారు బడ్జెటులోనుంచి శాంక్షనుచేస్తారని నమ్మకము. ఈ కమీషన్‌కు గవర్నమెంటువారు అన్ని సహాయాలూ చెయ్యాలెను. పౌరులు వీరికి సహాయము చెయ్యాలెను. రైల్వేకంపెనీవారు ప్రత్యేకముగా వీరికోసం కొన్ని బళ్లు నడిపించవలెను. వీరు హిందూదేశం ఆసేతుహిమాచలమూ సంచరించి అందరు బిచ్చగాళ్ల సాక్ష్యమూ పుచ్చుకొని, తరువాత వారందరూ సంప్రతించుకొని ఒక స్టేటుమెంటు ప్రకటించవలసి ఉన్నది. దానిలో ముఖ్యముగా బిచ్చగాళ్ల ఆదాయవ్యయపట్టికలూ, వారివారివర్ణాదులు, వారివారివిద్యలూ, జబ్బులూ, వారినివాసములు మొదలైనవిషయము లుండవలెను.

తరువాత గవర్నమెంటువారు ఈవిషయమున్నీ పరీక్షించి బిచ్చగాళ్లమీద పన్ను విధించవలసి ఉన్నది. పన్ను విధించేటప్పుడు మాత్రం గవర్నమెంటువారు బ్రాహ్మణాబ్రాహ్మణసమస్యా, హిందూమహమ్మదీయ సమస్యా నిమ్నజాత్యుద్ధరణ సమస్యా మొదలైన సమస్యలు మనస్సులో పెట్టుకొని బ్రాహ్మణులకు ఎక్కువగానూ, బ్రాహ్మణేతరులకు తక్కువగాను, నిమ్నజాతులకు మరీ తక్కువగానూ పన్ను విధించ

వలసి ఉంటుంది. హిందూసన్యాసులకీ, మహమ్మదీయ పకీర్లకీ పేచీరాకుండా ఒకకమిటీ ఏర్పాటుచేసి ఆకమిటీ నిర్ణయప్రకారం వారికి పన్నువిధిస్తే బాగుంటుంది. ఇట్లా బిచ్చగాళ్లమీద పన్నువిధించడంవల్ల తప్పకుండా చాలా డబ్బువస్తుంది. ఆడబ్బుతో గవర్నమెంటువారు సైన్యపు ఖర్చు హెచ్చుచేస్యానైనా చెయ్యవచ్చును. లేదా బిచ్చగాళ్లమీద అధికారం చలాయించడానికి ఒక తెల్లదొరను కమీషనరుగా ఏర్పాటుచెయ్యనైనా చెయ్యవచ్చును. ఆదొరకింద ఇద్దరు ముగ్గురు నల్లవాళ్లని సుమాస్తాలుగాకూడా ఏర్పాటుచేయవచ్చును.


పైనిసూచించిన విధముగా పీఠాధిపతులు మొదలుకొని సాధారణభిక్షుకులవరకూ ఉన్న బిచ్చగాండ్ర మీద పన్నువిధించినట్లయితే అపరిమితంగా దివిన్యూ వృద్ధి అయి భారతదేశము ఎక్కువ వైభవముతో వెలగగలదు. తన్మూలమున లోకకల్యాణముకూడా చేకూరగలదు.

3. ఇంకోసూచనచేసి ఇంతటితో విరమిస్తున్నాను.

పత్రికలు నడపడం ముఖ్యము — చందాదారుల సంఖ్య వృద్ధిచేసుకొని తద్వారా డబ్బు సంపాదించుకోవడానికే గదా! గవర్నమెంటువారుకూడా కొన్ని పత్రికలు నడుపుతున్నారుగాని వారు చందాదారులసంఖ్య వృద్ధిపొందించడానికి తగిన ప్రయత్నాలు జరపడము లేదు. జిల్లాగెజట్లు, ఫోర్టుసెంటుజార్జిగెజట్టు ఇవి దొరతనము వారి పత్రికలు. ఇవి కొందరు ఉద్యోగస్థులే చదువుతారుగాని అందరూ చదవరు. నిజానికి ఇవి అందరూ చదవవలసిన పత్రికలే. వీటిని అందరిచేతా చదివించడానికి మార్గం ఇతరపత్రికలవలె ఇవికూడా ప్రజలను ఆకర్షించేటట్లు చేయడం. అందుకోసమై ప్రతిసంచికలోనూ, బొమ్మలూ, చిన్నకథలూ, నాటకాలూ, హాస్యాలూ ప్రచురించడం చాలా లాభకరమైన విషయము. ఇందుకోసం వారు ప్రత్యేకంగా వ్యాసకర్తలను వెదుక్కోవలసిన అవసరము లేదు. చేతినిండా పనిలేని గవర్నమెంటు ఉద్యోగస్థులు అన్నిశాఖలలోనూ అనేకమంది ఉన్నారు. వారిసందరినీ వ్యాసాదులు వ్రాయమంటే తప్పకుండా వ్రాస్తారు. అందువల్ల పత్రికలు బాగుంటాయి. ప్రజలను ఆకర్షిస్తాయి. చందాదారులసంఖ్య వృద్ధి అవుతుంది. డబ్బుకూడా చాలావస్తుంది. సులభముగా ప్రజలను సంతోషపెట్టి డబ్బుసంపాదించగలిగిన ఈమార్గమును తప్పకుండా పాలకులు అనుసరిస్తారనిమనవి.

ప్రజలు డబ్బు సంపాదించడానికి ఫీజులు వసూలు చేసే సందర్భాలు అనేకం ఇదివరలో చెప్పిఉన్నాను. అవిగాక ఇంకా ఎవరిబుద్ధికి తోచినట్లు వారు ఫీజులు వసూలు చేసుకోవచ్చు. ప్రజలను ఈవిధంగా దయచేస్తూ ఒకశాసనముకూడా శాసనసభలవారు అమలులో పెట్టినట్లయితే చాలా బాగుంటుంది.

ఇటువంటి అమూల్యమైన వ్యాసం వ్రాసి లోకోపకారం చేసినందుకు ప్రజలు నాకు ఎంత ఫీజు ఇవ్వవలసి ఉంటుందో!



సంచుల యల్లిక

కో. నరసింహాచారిగారు


౨

(శుక్ల సం. మాఘమాస భారతియందలి వ్యాసముయొక్క తరువాయి)

ముందటి వ్యాసమున సంచుల కుపయోగించుటకు మూడువిధము లగు పిడులను అల్లుటను గురించి వివరించి యుంటిని. ఇకను సంచుల నల్లుటనుగురించి యిచ్చట వివరించెదను.

సంచుల నల్లుటకు రెండు కొయ్యముక్కలు చిత్రము ఖ యందు జూపబడినట్టివి కావలెను ఇందు పైనుండు సాధారణపు ముక్కకు బద్ద యందురు దీని పొడవు 5, 6 అంగుళములును వెడల్పు ½ అంగుళమును, లావు ¼ అంగుళమును ఉండిన జాలును. బద్ద లావునందు గాని, వెడల్పునందు గాని ఎక్కువగా నున్నయెడల సంచియందలి కండ్లు పెద్దవిగా నేర్పడును. వెడల్పునందు గాని, లావునందు గాని తక్కువయైనయెడల చిన్న కండ్లు వచ్చును. చిత్రమున నుండు ముక్కలలో క్రింద నుండు రెండవముక్కకు సూదియందురు. సూదియొక్క రెండుకొనలయందును రెండుపల్లములు చెక్కబడియున్నవి. ఆ పల్లములలో సంచి నల్లుటకు గావలసిన నూలును చుట్టుకొనవలెను. సూదియొక్క వెడల్పును, లావును బద్దకున్నట్టే యుండవలెను. పొడవునందు సూది యెంత యెక్కువగా నున్నయెడల, నంత యెక్కువ నూలును దాని పైన చుట్టుకొనవచ్చును.

ముందు చెప్పబడిన మూడువిధము లగు పిడులలో నేదైన నొకవిధపు పిడులను రెంటిని అల్లుకొనవలెను. ఆ రెండు పిడులనుచేర్చి యొకనూలున గట్టిగాకట్టి, యొక స్తంభమునకుగాని, మేజాబల్ల కాలికి గాని చిత్రము క యందు చూపినరీతిని కట్టవలెను. సూదియందు మూడు నాలుగుబారల నూలును చుట్టుకొని, నూలుకొనను పిడులలో నొకదానియందు యెడమ ప్రక్కనుండు నాలుగు వలయములలో నొకదానికి ముడి వేయవలెను. ఒక్కొక్క పిడియందును కొనకు నాలుగు వంతున నెనిమిది వలయములగును. రెండుపిడులకును పదునారు వలయములు కలవు. వలయము లన్నియు చిత్రము క యందు ౧ మొదలు ౧౬ సంఖ్యవఱకు గుర్తింపబడి యున్నవి. సూదియందలి నూలును పిడి యందలి వలయమునకు గట్టవలసిన మార్గము చిత్రము గ యందలి ప, బ, వ, యందు జూపబడి యున్నది. నూలు పోవలసిన మార్గక్రమము ౧ మొదలు ౮ వఱకు గల ఈ కెరటములతో జూపబడియున్నది ముడిని బిగించి నప్పుడు బద్దయుండురీతిని ముడి యేర్పడును. సూది యందలి నూలుతో తక్కిన వలయము లన్నిటిని చేర్చి కట్టు



వివరము చిత్రములు జ, ఘ, చ, భ, ల యందు జూపబడి యున్నది. చిత్రములను చక్కగా గమనించి అల్లికను నేర్చుకొనవలెను. వాక్యరూపములగు వర్ణనల కన్న చిత్రములు ఎక్కువ సహాయకారులు.

వలయము ౧ కి, సూదియందలి నూలును కట్టిన తర్వాత, నూలున కడుగున బద్దను మడి కొనించి పట్టుకొని, నూలును ఆ వలయమునందు దూర్చి మరల బద్దకు పైన నూలువచ్చునట్లు పెట్టుకొనవలెను. చిత్రము ఝ

ఘ లను చూడుడు. వలయము ౧ నుండి ౨ నకు నూలు పోవునపుడు బద్దను చుట్టిపోవలెను. వలయము ౨ నందు నూలును దూర్చి బద్దకు పైతట్టుగా బిగించి లాగిపట్టుకొనినయెడల, వలయము ౨ యొక్క మ, న అను భుజములలో మ పైతట్టుగను, న అడుగుతట్టుగను నుండును. చిత్రము ఘ యందు నూలుపోవు మార్గక్రమము 1, 2, 3 ఈ వెలతో గుర్తింపబడి యున్నది.

పైతట్టుగనుండు మ అను భుజమును క్రింది తట్టుగ నుండు న అను భుజమునకు క్రిందుగా కుడిప్రక్కకు దీసికొని చూపుడు వ్రేలిపైకి వేసికొని, న భుజమును వ్రేలిక్రిందికి పెట్టుకొనవలెను (చిత్రము చ ను చూడుడు). పిమ్మట సూదియందలి నూలును ఎక్కువగా వదలుకొని యెడమప్రక్కగా నొక పెద్దవలయమును వేసికొని, సూదిని మ,న లకు మధ్యదూర్చి వెలుపలికి లాగి ముడివేయవలెను. ముడిని బిగించునపుడు బద్దపై నుండు నూలు నడిమి పట్టియుండు బొట్టనవ్రేలిని వెంటనే తీయరాదు. అట్లు తీసినయెడల బద్దను చుట్టియుండు నూలు భాగము పొడవై కన్ను పెద్దదగును. అందువలన సంచి యందలి కండ్లు భేదపడి సంచియొక్క యందము చెడును.

వలయము 2 ను కట్టిన తర్వాత వరుసగా తక్కిన వలయములన్నిటి నదే విధముగ గట్టవలెను. ఒక పిడియందలి యెడమకొనలోని నాలుగు వలయములను చేర్చుకొని కట్టిన తర్వాత నదే పిడియందలి కుడికొనయందలి నాలుగు వలయములను వరుసగా గట్టవలెను. చిత్రము ఛ ను చూడుడు. పిమ్మట రెండవ పిడియందలి కుడికొనలోని నాలుగు వలయములను కడపట యెడమకొన యందలి నాలుగు వలయములను కట్టవలెను. అప్పటికి సంచి యందు ఒకచుట్టు పూర్తియగును. 16 వ వలయమును అనగా రెండవ పిడియందలి నాలుగవ వలయమును కట్టిన తర్వాత సూదిని 1, 2 వలయములను చేర్చు అడ్డముగనుండు నూలుకు పైన ర, ల, చిత్రము ఛ నా రెండు వలయములమధ్య దూర్చి తీసికొనవలెను. అప్పుడు కూడ బద్దను చుట్టియే నూలుపోవలెను. (చిత్రము జ చూడుడు) మరల నూలు నొక పెద్దవలయముగా వేసికొని రెండవవలయము క్రిందినుండి పైకి దూర్చుకొని, పెద్ద వలయములో నుండి లాగి బిగించవలెను. ఈ రీతిగ పూర్వపు వలయములకు మధ్య సందులయందు నూలును దూర్చుచు ముడివేయుచు వచ్చినయెడల సంచి యేర్పడుచువచ్చును. సూదియందు నూలు అయిపోయిన యెడల క్రొత్తనూలును పురి లేక మెలికలు దీసి సూదియందు చుట్టి అల్లికను సాగించవలెను.

ఇట్లు అల్లుచు పోయినయెడల సంచియొక్క లోతు వృద్ధియగుచు పోవును. కావలసినంత లోతు వచ్చిన తర్వాత వడుగుననుండు సందును మూసివేయవలెను. పిడులు రెండును చేరుచోట నేర్పడు మూలలకు సరిగా అడుగునను మూలలను గుర్తించుకొని సంచియడుగున నుండు వలయములను చేర్చి చిత్రము ట యందు జూపిన రీతిని పైయంచు అడుగుఅంచులను చుక్కలగీతలో చూపిన విధమున కట్టినయెడల సంచియడుగు మూయబడును.

పాణిని: బౌద్ధసన్న్యాసినులు

కీ. శే. కోమర్రాజు లక్ష్మణరావుగారు

ఆంధ్రవిజ్ఞానసర్వస్వమునకు అష్టాధ్యాయిని గుఱించి వ్యాసము వ్రాయుచుండ "పాణిని" లోని ఒకసూత్రము నాదృష్టి నాకర్షించెను. రెండవ అష్టకమున "కుమారశ్రమణాదిభిః" అను సూత్రము [II.1-70] కలదు. కుమారపదము శ్రమణాదిగణముతో చేరి తత్పురుష సమాసమున సమస్తమగును అని యాసూత్రమున కర్థ మని చెప్పుటలో భాష్యకారు లందఱు ఏకీభవించుచున్నారు. శ్రమణా, ప్రవ్రజితా, కులటా, గర్భిణీ, తాపసీ, దాసీ, బంధకీ, అధ్యాపక, అభిరూపక, పండిత, పటు, మృద, కుశల, చపల, నిపుణపదములు శ్రమణాదిగణములోనివి[1]. ఈపదము లన్నియు పండ్రెండవశతాబ్దినాటి వర్ధమానుని "గుణరత్నమహోదధి"లోను, ఏడవశతాబ్దినాటి "కాశికావృత్తి"లోను పేర్కొనబడినవి. ప్రాయికముగ తొమ్మిదవశతాబ్దినాటిది కాదగు "శాకటాయనవ్యాకరణము"నను, క్రీ. శ. అయిదవ శతాబ్దికి తరువాతిది కాజాలని "జైనేంద్ర వ్యాకరణము"నను ఈపాణినిసూత్రమువంటిదే యొకసూత్రము కలదు. వృత్తియందును, మహాభాష్యమునను ఈసూత్రమునకు వ్యాఖ్యానము లేదు; అందువలన కాత్యాయన, పతంజలులప్రకారము ఈసూత్రార్థ మేదో తెలిసికొన వీలుకాకయున్నది.

సాధారణముగా ఈసూత్రముక్రింద నీయబడు ఉదాహరణము లివి: కుమారీశ్రమణా కుమారశ్రమణా (కాశికా); కుమారీ చాసౌ శ్రమణాచ కుమారశ్రమణా, కుమారప్రవ్రజితా (గుణరత్నమహోదధి).

ఇప్పుడు శ్రమణాదిగణములో గనబడు పదములు దాదాపుగ అన్నియు గుణరత్న

1. శ్రమణాదిగణమున ఇప్పుడు గనబడు పదునైదుపదములలో మొదటి ఏడును స్త్రీలింగపదములు; మిగిలినవి పుంలింగపదములు. కుమారపదము స్త్రీలింగపదములతో జేరి స్త్రీలింగపదముగను, పుంలింగపదములతో జేరి ఉభయముగను (అనగా స్త్రీ, పుంలింగపదముగను) సమస్తమగును. "యేఽత్ర స్త్రీలింగాః పఠ్యంతే శ్రమణా ప్రవ్రజితా కులటేత్యేవ మాదయ స్తైః సహ స్త్రీలింగ ఏవ కుమారశబ్దః సమస్యతే, యేతు పుంలింగాః అధ్యాపకోఽభిరూపకః పండిత ఇతి తై రుభయథా ప్రాతిపదికగ్రహణే లింగవిశిష్టస్యాపి గ్రహణ మితి" అని "కాశికా వృత్తి" అనగా కుమారపండితః, కుమారపండితా, కుమారాధ్యాపకః, కుమారాధ్యాపికా అను సమాసము లంగీకృతములైనను కుమారశ్రమణః, కుమారప్రవ్రజితః, కుమారతాపసః అను సమాసములు అంగీకరింపబడవని యర్థము. అభయనంది "జైనేంద్రవ్యాకరణము" (Pandit Edition) లోని ఇటువంటిదే యొకసూత్రము [III. 65] ను గుఱించి వ్యాఖ్యానము చేయుచు ఆదేవిధముగా వివరించుచున్నాడు: స్త్రీలింగై రుత్తరపదైః స్త్రీలింగః, అధ్యాపకాదిభి రుభయథా సమస్యతే". కుమారపదము ఇటువంటిసందర్భములలో మొదటిపదముగవచ్చునని స్పష్టముగ జూపుటయే ఆసూత్రముయొక్క ఉద్దేశము. "కుమారశబ్దస్య పూర్వనిపాత నియమార్థం వచనం" అని పదమంజరి.

మహోదధి, కాశికావృత్తులలో చెప్పబడినప్పటికిని పాణిన్యాచార్యులవారు ఈసూత్రము వ్రాసినప్పుడు ఆపదమునైదుపదములుకూడ ఆ గణములోని కెక్కినట్లు నిశ్చయముగ జెప్ప లేమని కొందర అనవచ్చును: ఎట్లయినను మొదటి మూడునాలుగుపదములయినను అప్పుడాగణములోని కెక్కియుండుననుటకు సంశయింప బనిలేదు; కావున పాణిన్యాచార్యులవారు ఆసూత్రమును వ్రాయునప్పటికే శ్రమణా, ప్రవ్రజితా పదములు ఆగణమున కెక్కియుండు ననకతీరదు.

వివాహము కానిపిల్లనుగాని లేక బాలికనుగాని సంస్కృతమున కుమారి యందురు. అందువలన కుమారశ్రమణ, కుమారప్రవ్రజిత యనగా అవివాహితయై బ్రహ్మచారిణిగ నుండు సన్న్యాసిని యనికాని, చాల చిన్నతనముననే సన్న్యాసాశ్రమమును స్వీకరించిన బాలిక యనికాని యర్థము. హిందూబాలిక లవివాహితలై యుండుట అరుదు. వారి కెచ్చటను సన్న్యాసము విధింపబడలేదు. అందువలన హిందూశాస్త్రములప్రకారము హిందూబాలిక సన్న్యాసాశ్రమము స్వీకరించుట కవకాశము లేదు. చాలకాల మవివాహితలుగ నుండిన బ్రహ్మచారిణులు కొందఱు ఉపనిషత్తులవలన దెలియవత్తురు కాని ప్రవ్రజనదీక్ష పొందిన స్త్రీలనుగుఱించి యనము. వినము.

చాల చిన్నవారుగ నుండగనే ప్రవ్రజితా (పాలి—పబ్బజితా) సంఘమున జేరిన యీకన్యాయోగినులు,'బాలభిక్షుణులు', బాల సన్న్యాసినులు — ఈకుమారశ్రమణలు, కుమారప్రవ్రజితలు ఎవరు? వీరు బౌద్ధ'భిక్షుణులు' కాక మఱింకెవ రగుదురు? స్త్రీలకు, శూద్రులకు హిందూమతము సన్న్యాసము నంగీకరింపదు. మొట్టమొదటిమాఱు స్త్రీలకు సన్న్యాసాశ్రమపద్ధతిని స్థాపించినవాడు బుద్ధుడే. కావున బౌద్ధవాఙ్మయమున "త్రిపిటకములు"నుండి నేటికాలపు గ్రంథములవఱకు భిక్షుణులు, సమణలు, పబ్బజితలు, భిక్కుణీమఠములు—వీటికి సంబంధించిన సూచనలు గానవచ్చును. నాసిక, కార్లి, అమరావతి శాసనములలో బౌద్ధసన్న్యాసినులీపదములతోనె పేర్కొనబడియున్నారు. తలిదండ్రుల యనుమతితో ఏడుసంవత్సరముల యీడుగల బాలికా, బాలకులు 'శ్రమణేరులు'గ (శ్రమణులుగ తయారుకావలసినవారు) స్వీకరింపబడుచుండినట్లు బౌద్ధగ్రంథములలో గలదు.[2] ఈబాలయోగినులు కుమారశ్రమణ లనబరగిరి. ఇందువలననే పాణినిలో ఒకప్రత్యేక సూత్ర మవసరమయ్యెననుటలో ఆశ్చర్యము లేదు.

హిందూమతము స్త్రీశ్రమణలను, ప్రవ్రజితలను అంగీకరింప దనునావాదమున కుండగల కొన్నియాక్షేపములనుగుఱించి విచా

2. Manual of Buddhism by H. Kern P. 77.

రించెదను. శ్రమణపదము (పుంలింగరూపమున నైనేమి, బౌద్ధభిక్షువునకు రూఢిమైనది. అందువలన నప్పు డాపదమునకు బౌద్ధసన్న్యాసి యనియే యర్థము. కాని చాల అరుదుగ నైనప్పటికి ప్రాయికముగ బుద్ధునికి పూర్వము కూడ హిందూమతవాఙ్మయమున సన్న్యాసి యనుసాధారణార్థమున ఆపదమునకు ప్రయోగము కలదని నాకు దెలియును. "శతపథబ్రాహ్మణమున" చండాలాః అచండాలాః, శ్రమణాః అశ్రమణాః తాపసః అతాపసః" అని కలదు.[3] "బృహదారణ్యకము"నగూడ ఇట్టిదే యొకవాక్యము కలదు.[4] "వాతరశనా హవా ఋషయః శ్రమణా ఊర్ధ్వమంథినో" అని తైత్తిరీయారణ్యకమున గలదు.[5] ఈపైవాక్యములలో (పుంలింగరూపమున) శ్రమణశబ్దార్థమునుబట్టికూడ ఆశబ్దమునకు హిందువుల దృష్టిలో నీచార్థము రాకపూర్వము అది బౌద్ధశ్రమణులనే సూచించునని చెప్పువారు కొందఱుండవచ్చును. ఈసందర్భమున పాణినికి ఆరణ్యకములు తెలియవనియు, అవి పాణిని, కాత్యాయనులకు నడుమనుండు కాలముననే పుట్టినవనియు కీ. శే. ప్రొఫెసరు గోల్డుస్టకరు అభిప్రాయమని పాఠకులకు జ్ఞాపకము చేయుచున్నాను. కాని (స్త్రీలింగరూపము) శ్రమణ లేక శ్రమణి పదము బుద్ధునికి పూర్వముగల హిందూవాఙ్మయమునకు దెలియరానిది.

రామాయణమున శ్రమణిని పేర్కొన్న సందర్భము కలదని మనకు దెలియును[6]. అచ్చట ఆశ్రమణి శంసితవ్రత, తపోధన, తాపసి, సిద్ధ, సిద్ధసమ్మతయని పేర్కొనబడినది. ఆమె శబరజాతిస్త్రీగ దెలుపబడినది. సన్న్యాసిన్యాశ్రమమును స్వీకరించిన అగ్రజాతి స్త్రీ యను సాంకేతికార్థమున శ్రమణిశబ్దమును ప్రయోగింపలేదని ఆమెజాతియే స్పష్టముగ దెలుపుచున్నది. స్త్రీలు సన్న్యాసినులు, ప్రవ్రజితలు అగుటకు ప్రాచీనకాలమున హిందూమత మంగీకరించెడిదని వాదించువారైనను శూద్రులలోని పురుషులకే సన్న్యాసులగుటకధికారము లేనప్పుడు హిందూమతబాహ్యలైనస్త్రీలుసన్న్యాసినులు, శ్రమణలు, ప్రవ్రజితలు, తాపసులు కావచ్చునని నిశ్చితముగ జెప్పనీలులేదు. ఇందుకు నేను ప్రమాణములను జూపవలసిన యవసరములేదనుకొందును. రామాయణమునందలి శంబుకకథయే నేజెప్పు నంశమును విశదపఱుచును. కావున అడవిజాతిస్త్రీ యొకతె శ్రమణియు, తాపసియు నయ్యెనన అది బౌద్ధమత ప్రభావమువలననే యైయుండవలెను.

అదియునుంగాక రామాయణ రచనకాల మెప్పుడో మనకు నిశ్చయముగ దెలియదు. మూలపాఠము చాల పురాతనమైనదే, బుద్ధునికి పూర్వపుదే కావచ్చును; కాని దానిలో ప్రక్షిప్తము లనేకము లున్నవి: అవి బుద్ధునికి తరువాతికాలపువని మన మెఱు

3. Satapatha Brahmana, XIV. 6, 122.
4. Brihadaranyaka, IV, 3, 22.
5. Ramayana, Aranynkanda, Sarga 73.
6. Ramayana, Ayodhyakanda, 109, 34.

గుదుము. తథాగత, నాస్తికనామములు బరగు బుద్ధునిపేరే రామాయణమున గలదు. ఇటువంటివే కొన్ని ప్రక్షిప్తములు మహాభారతమున గూడ గలవు.

ప్రవ్రజితపదము మనుధర్మశాస్త్రము నను[7], వాత్స్యాయన కామసూత్రములందును[8], కౌటిల్యుని అర్థశాస్త్రమునందును[9] గలదు. ఈయన్ని సందర్భములందును ఈ యోగినులను తిరస్కారపూర్వకముగ పేర్కొన్న విధమునుబట్టి చూడగా వారు ఎల్లరును సహించుకొను బౌద్ధప్రవ్రజితలేయని స్పష్టపడును.[10] వేగు, చౌర్యము నడుపునిమిత్తము సాధారణముగ వీరిని అయోగ్యలైన స్త్రీలతోపాటు పేర్కొనుచుందురు. స్త్రీలు సన్న్యాసిన్యాశ్రమము స్వీకరించుట తమ కపరిచితమైన నూతన విషయమగుటవలనను, ఈ 'భిక్షుణుల'లో గొందఱైనను సందేహాస్పద ప్రవర్తనము కలవారని తెలియవచ్చియుండుట వలనను హిందువులు వీరిని ఏవగించుకొనజొచ్చిరి. ఈ కారణమున హిందువులు వీరిని గౌరవముగ జూడకపోవుట సహజమే. కాలక్రమమున శ్రమణపదమునకు బిచ్చమెత్తునది, అయోగ్యమైన స్త్రీ, శీలములేని యందకత్తె యని యర్థము కలిగినది. శ్రమణ శబ్దమునకు వేలువేలు సంస్కృత నిఘంటువులలో నిచ్చినయర్థములలో ఇవి కొన్ని.

కావున పాణిని సూత్రమునందును, గణపాఠమునందును పేర్కొనబడిన శ్రమణా, ప్రవ్రజితలు బౌద్ధసమణలు, పబ్బజితలే యగుదురని నా యభిప్రాయము.


---

7. Manu, VIII, 363.

8. Vatsyayana's Kamasutra, V.P. 69; XXI, P. 234, XXVII, P. 290.

9. Arthasastra of Kautilya (1, 10; 1, 12.)

10 ఎవ్వడైన గృహస్థుడు నొక పరివ్రాజితో మాటాడిన అది మనువు ప్రకారము గొప్ప నేరము కాదు; కానిస్త్రీతో మాటాడిన నెంతనేరమో ఇదియు అంతే నేరము. ఇటువంటి నేరములకు శిక్ష చిన్నజరిమానాయే (VIII. 363). ప్రవ్రజితశబ్దమును గురించి వ్యాఖ్యానము చేయుచు వ్యాఖ్యాతలందఱు దానికి బౌద్ధసన్న్యాసిని యనియే యర్థమని వివరించియున్నారు. యోగ్యలైన స్త్రీలప్రవర్తనము చెఱచుటకు ప్రవ్రజితలుపయోగపడుదురని వాత్స్యాయనుడు తెలుపుచున్నాడు. వారిటువంటి దుష్టురాని గాంతడు తెలుపుమన్నను భవభూతి విరచిత మాలతీమాధవనాటకము ననుసరించి ఉదారమైనట్టియు, నిష్కళంకమైనట్టియు ప్రేమగల గుణవంతులగు 'ప్రేమికుల'ను సంధానపఱుచుటలో ఈ 'భిక్షుణులు' ఎంతో యౌదార్యముతోను, త్యాగబుద్ధితోను ప్రవర్తించుచుండినట్లు తెలియును. ప్రవ్రజితలను రాజకీయకార్యములనిమిత్తము గూఢచారిణులుగ నుపయోగింపవలెనని కౌటిల్యుని మతము.



ఎవరు పెద్దమనిషి ?

ప్రపంచమున నాగరికత హెచ్చినకొలదిని మోసము హెచ్చినది. మానవుడు నేటి నాగరికతారథారోహణము చేయకపూర్వము దేవతలు వానితో కలసిమెలసి తిరుగుచు ఇష్టాగోష్ఠి సలుపుచుండిరని మనపురాణములును, గ్రీకు పురాణములును సమస్తమును వేనోళ్ల చాటుచున్నవి. నేడుగూడ మహాత్మాగాంధి, టాగూరు, రోమేను రోలాండువంటి పురుషోత్తములు సత్ప్రవర్తనావశ్యకతను గూర్చి పదేపదే చెప్పుచు ఒకవు ఒచ్చెములేని తమ జీవితముల నాదర్శముగ నిచ్చుచున్నను అందరును వానిని అనుసరింప యత్నించుటలేదు. ఈవిషయమున మన యాంధ్రులుగూడ వెనుకబడి యున్నారు. మానమె ప్రాణముగా నెంచి, మానముకొరకు ప్రాణములను సైతము తృణప్రాయముగ వీడిన సత్పురుషులకును, సాధ్వీమతల్లులకును నాటపట్టయినది ఆంధ్రభూమి. అట్టి జననిబిడ్డలగు తెలుగువారెల్లరును సత్ప్రవర్తనలో పేరుపొందినవారై, కార్యదక్షులై, బుద్ధికుశలురై మనవలెనన్న పెద్దమనిషి యనుటకు వలయు గుణసంపత్తి యెట్టిదో తెలిసికొనుట అవసరము. దానినిగూర్చి విపులముగ చెప్పబడ్డవియును, ఇప్పుడు మనలో నిష్కళంక వర్తనులగు కొందరి యభిప్రాయములను పాశ్చాత్యులు కొంద రీవిషయమై యిచ్చిన యుద్దేశముల నిక్రింద బొందుపరచెదను.

పాశ్చాత్యుల యభిప్రాయములు

౧. ఉత్తమవీరుడు పెద్దమనిషి యనదగినవాడు.

౨. మనుష్యోచితమగు ప్రవర్తన నెమ్మది కలిగియుండి యీరెండునుగూడ తనయొద్ద నున్నవను చైతన్యమే లేనివాడు.

౩. ఎట్టి యున్నత పదవియందున్నను మర్యాద తెలిసి ప్రవర్తించువాడు.

౪. తానెత్తినది మానవజన్మ యన్నమాట మరువక వర్తించువాడు.

౫. తనధనాగారములకన్న విశాలమగు హృదంతరాళము గలవాడు.

౬. ధర్మాచరణమున నిర్భయుడై, ఆత్మవంచన చేయక ఋజుమార్గవర్తనుడై, గౌరవనీయుడగు వాడు. పిల్లలను, వృద్ధులను మర్యాదచేసి దయతో చూచువాడు.

౭. స్త్రీలనందరను గౌరవించువాడును పేదసాదలనందరను సమానముగ మర్యాదచేయువాడును, తన లోపములను గుర్తెరింగి ఇతరులయందాలోపములను చూచినపుడు వానిని బయల్పరుపక ఊరకొనువాడును.

౮. ధర్మసంరక్షణమున ముందంజయును, తల్లాభములను బొందుటకు వెనుకంజయును వేయువాడు.

౯. నేను మనుష్యుడనని పిలిపించుకొన యత్నించువాడు.

౧౦. ఉపకారముచేసి మరచువాడును, ఉపకారముపొంది మరువనివాడును.

౧౧. ఎవనినిజూచి అతడు నేనున్నట్లులేడు, నేనుండవలసినట్లున్నవాడు అనగలమో అతడు పెద్దమనిషి.

౧౨. వీనివలన ఉపకారము ఎందుకు పొందితిమి రాయని విచారింపనవసరము లేనివాడు.

౧౩. ఎవ డందరితోడను కలసిమెలసియుండి యం దరిని తనయొద్ద చనవిచ్చునో వాడు.

తిక్కనసోమయాజి

క. ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తనమనంబున కగు తా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథములకెల్లన్.

తే. చెల్లియుండియు సైరణసేయునతడు
పేదవడియును నరికి ప్రియముతోడ
తనకు గలభంగి నిచ్చునతండు పుణ్య
పురుషులని చెప్పిరార్యులు బుధవరేణ్య.

వే మ న

ఆ. సాధు సజ్జనులను సంతోరించినవాడు
ప్రజల సంతసంబు పరచువాడు
కదిసి శాస్త్రములను కడకు జూచినవాడు
పాదుకొన్న ముక్తిపరుడు వేమ.

"సు మ తీ" శ త క ము

క. వినదగు నెవ్వరు సెప్పిన
వినినంతనె వేగపడక వివరింపదగున్
కని కల్ల నిజము తెలిసిన
మనుజుడెపో నీతిపరుడు మహిలో సుమతీ.

౦.........................
....
అపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ.

భ ర్తృ హ రి

క. ఆపదలందు ధైర్యగుణ
మంచితసంపదలందు తాల్మియున్
భూప సభాంతరాళమున
పుష్కలవాక్చతురత్వ మాజి బా
హా పటుశక్తియున్ యశము
నందనుకక్తియు విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్ ప్రకృతి
సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

కూచి నరసింహం పంతులుగారు

మితభాషియు, ప్రియభాషియు,
హితభాషియు, సత్యవాది యితరంబగు జీ
వతతి కుపకార మొనరుచు
మతిగల మానవుడు యోగ్యమనుజుడనదగున్.

శేషాద్రిరమణకవులు

మానవధర్మము తొలఁకగ
పూనికయును, బాపభీతి, భూతహితంబున్,
మానక పశ్చాత్తాపము
నూనిన మనుజుండు పరమయోగ్యుఁడు సఖా!

చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు

తిక్కన చెప్పిన రెండు పద్యములతోను నేను పూర్తిగా ఏకీభవించుచున్నాను.

రాయసం వేంకటశివుడు పంతులుగారు

పూజనీయమగు పెద్దతనము, వంశము, ప్రాయము, చదువుసాములు, అర్థనాధికారములు మొదలగు పరిస్థితులవలన ప్రాప్తించునది కాదు. సౌశీల్య సౌజన్యములచే పెంపుగాంచినదియే పెద్దతనము. సత్యమును వచించి, ధర్మమున జరించుట కలవాటుపడినవాడె పెద్ద మనుష్యుఁడు. అతడు మనోవాక్కాయ కర్మలయందు పవిత్రత గలిగి, నియమ పూర్వక జీవితమున నొప్పుచుండు వాడు. జనుల యాగ్రహానుగ్రహములకై తాను నమ్మిన సత్యమునుండియు, తా ననుసరించు న్యాయమునుండియు వీసమైన వీడువాడు కాడు. వాని విశుద్ధ సంకల్పములె వాని సత్కార్యములకు నిదాన

ములు. పలికెడి పలుకునకును, చేసెడి చేతకును, ఆవంతయైన వ్యత్యాసములేక మెలంగగలధీరుడు. ఎవ్వనిమనసు దయకును, వాక్కు సత్యమునకును, కార్యము ధర్మమునకును ప్రమాణముగను, ప్రబలదృష్టాంతముగను పరిగణింపబడునో అతడే పెద్దమనుష్యుడు. అతని వినిర్మలచరితము ఐహికజీవితసారము. ఆముష్మికమార్గ ప్రకాశకమునుగాక!

నిడమర్తి సత్యనారాయణమూర్తి

టాల్‌స్టాయి 'కౌంటు' అయినవిధము

విఖ్యాతచక్రవర్తియగు పీటరుకాలములో టాల్‌స్టాయి వంశమునకు 'కౌంటు' బిరుదము వచ్చినవిధమునుం గూర్చి రష్యాపత్రికయొకటి ఈ విచిత్రకథ నుదాహరించుచున్నది.

జారు (చక్రవర్తిగారి) యంతఃపురద్వారమున ప్రతీహారియొకడు నిలచియుండెను. గొప్ప వంశస్థుడొకడు లోపలికి ప్రవేశింపబోగా, ప్రతీహారి "వీలుగాదు. ఎవ్వరినైనను లోపలికి రానీయకు"మని చిన్నతండ్రిగారి యాజ్ఞ" అని అడ్డుపలికెను.

"నేను ప్రభువును. దారితీయుము" అని రోషముతో నా గొప్పవంశస్థుడు ఘట్టించెను.

"నాపేరు టాల్‌స్టాయి; నేను సోల్జరును. ఆజ్ఞల నిర్వహించువాడను"అని ప్రతీహారి ప్రత్యుత్తరమిచ్చెను.

ఆప్రభువంత కొరడాతో సోల్జరును క్రూరముగా కొట్టెను. ప్రతీహారి దుస్తు రక్తముతో ముద్దయయ్యెను.

"సరే మీయిష్టముచొప్పున నన్ను కొట్టుడు; ప్రవేశము మాత్రము మీకు కలుగదు," అని సోల్జరు చెప్పివేసెను ప్రభువు దూషించుటకు ప్రారంభించి, తలుపున నెట్టుకొనిపోవుటకు బెదరించుచుండగా పీటరు చక్రవర్తి అచటి కేతెంచెను.

"ఎందు కింతరవ్వ" అని చక్రవర్తి విచారించెను సోల్జరు చక్రవర్తికెఱిగెను. ప్రభువుకూడ పీటరునకు నమస్కరించి విషయమును తెలియజెప్పెను.

అంతట చక్రవర్తి "ఈ ప్రభువు నీవు నాయాజ్ఞ నిర్వర్తించినందులకై నిన్ను కొట్టినాడు. నాకర్రను పుచ్చుకొని పగతీర్చుకొనుము" అని ప్రతీహారిని ప్రోత్సహించెను.

"చక్రవర్తిగారు విపరీతము పల్కుచున్నారు. ఈమానిసి తుచ్ఛసైనికుడు" అని ప్రభువు ఆక్షేపించెను.

"సరే నేనతనిని జెనరలు చేయుచున్నాను" అని పీటరుచెప్పెను.

"చక్రవర్తిగారు పరిహాసము చేయుచున్నారు, నేను గొప్పవంశస్థుడను. ఇతడొక సేద్యగాడు" అని ప్రభువు మరల యాక్షేపించెను.

"నేనతనిని కౌంటు(ప్రభువు)చేయుచున్నా"నని చెప్పుచు పీటరు ప్రతీహారివంక తిరిగెను.

"ఇక పని కానిమ్ము; అతడు నడువలేనట్లుగా మోదుము. నీసమానుని కొట్టుచున్నావు సుమా!"

సోల్జరు చక్రవర్తిగారి యాజ్ఞను నిర్వహించెను మరుసటిదినము అతని సైన్యములో జెనరలుగా నియమించినట్లును, కౌంటుబిరుదము ననుగ్రహించినట్లున ప్రకటన అతనిహస్తములం దుంచబడెను. అతని సంతతివాడును ప్రసిద్ధ పురుషుడునునగు లియో టాల్‌స్టాయి ఆ కౌంటు బిరుదమును వదలించుకొనుటకు తన శక్తికొలది పాటుపడెను.

గు. వెం. సు.





ఆమి జాన్సన్ కన్య

ఈమె ఇంగ్లాండునుండి ఆస్ట్రేలియాకు—9500 మైళ్లదూరము—ఒక్కతగ విమానముపై ప్రయాణించిన ఆంగ్లయువతి.

కీ, శే. ఆదంట సత్యనారాయణ గారు

వీరు బి. యే. పరీక్షయందు త్తీర్ణులయి యమ్. బి. వైద్యవిద్య నభ్యసించుచు, ౧౯౨౦-౧౯౨౧లో సహాయ నిరాకరణోద్యమము రాగానే దేశాభిమానపూరితులై చదువుమానివేసి ఉద్యమమున ప్రవేశించి, కొంతకాలము ప్రచారముచేసి రాజకీయగ్రంథాదులు ప్రకటించి చివరకు ఖద్దరులోనికి దిగిరి. కనిగిరి, కందుకూరు తాలూకా గ్రామములలో ఖద్దరుపరిశ్రమను కట్టుదిట్టపఱుచు నుద్దేశముతో కందుకూరులో స్థిరపడి ఖద్దరువ్యాపారముసాగించి, తనుసర్వస్వమునే కాక నిరాడంబరమైన ఆదేశసేవలో తుదకు తనప్రాణమునుగూడ ఆహుతిగ నిచ్చిరి.

వి ర హి ణి

గోపకుఁడు (కవితాసమితి)

నవనవోన్మేష సంధ్యారాగ విస్ఫూర్తి
  కాళయామినిలోన కలిసిపోపుచునుండె
విహగసీమంతినీ విమలగీతరుతమ్ము
నిశ్శబ్దతమసాన నీరవించుచునుండె.

నాసుధానిధి వచ్చునా
ఈరేయి
నాజీవితము నిల్చునా?

ఈనీలిసౌధాన ఈమొయిలు తెరలోన
ఒరులు చేరరాని ఈసరసప్రదేశాన
తనకోసరమెపుట్టి తనకోసరమె మెరసి
చిక్కనైన ఈచిరుతారక నొకింత

కరముకరమున జేర్చునా
నారాజు
కౌగిలింతల దేల్చునా?



'ఆంధ్ర నట ప్రపితామహు'లు శ్రీయుత తాళ్లూరి నరసింగ రావుపంతులుగారు



తాళ్లూరి నరసింగరావు పంతులుగారు

ఆంధ్రదేశములో నాటకకళ తలసూపినది మొదలు నరసింగరావుగారు దీక్షతో నాటకకళోపాసన చేయుచున్నారు. ఆంధ్రదేశమునందు నటులలో వీరి నెరుగనివారులేరు. ఆంధ్రనాటకకళకంటె వీరివయస్సు ఎక్కువయగుటచేత గాబోలు వీరిని జనులు 'దాదాజీ' యని ప్రేమతో బిలుచుచుందురు. వీరినాటకకళానుభవము ఒ అర్థశతాబ్దము దాటియున్నది. వీరి నటనాభినయముల నాటకకళానుభవము గాంచి అచ్చెరువంది స్వర్గస్థులయి మహామహోపాధ్యాయ వేదము వేంకటరాయశాస్త్రిలవా 'ఆంధ్రనటప్రపితామహ!' అని బిరుదముతో సమ్మానించినారు.

నరసింగరావుపంతులుగారికి తొలుత బల్లారినగ ము నివాసము. ప్రస్తుతము రాజమహేంద్రవరము. వీ ఆరువేల నియోగి బ్రాహ్మణులు, హిందీ, కర్ణాటములంద మంచి సాహిత్యముగలవారు. ప్రస్తుతకాలమున ఆంధ్ర దేశమందు వ్యాపించియున్న నాటకమువంటిది ఆం దేశమున జన్మించక పూర్వము, సుమారిప్పటికి ఏబ యేండ్లక్రితము, నరసింగరావుగారు కర్ణాటభాషయంద 'అట్టదాట'అని పిలువబడు వీథినాటకములందు పాల్గొ చుండిరి. మొదటినుండియు వీరికి నాటకమునందుగల అ మానమే వీరిని ఆబాల్యము నాటకకళోపాసకులుగా నొ రించినది. ఈ 'అట్టదాట' ప్రదర్శనములందు పౌరాణి కథలను ప్రయోగించుచుండిరి. ఆశైలికిని యిప్పటి నాట శైలికిని ఎంతో భేద మున్నది. ఆవీథినాటకములందు న సింగరావుగారు వీర రౌద్రరస ప్రధానములయిన భీ సేనుడు, కంసుడు, మహిషాసురుడు, రావణుడు, బాణ సురుడు మున్నగువారి పాత్రములను ధరించుచుండిరి దీర్ఘమై, బలిష్ఠమైన వీరిదేహము, చూపరులకు భయమ గొలుపుదృష్టి యీ పాత్రధారణ కనుకూలములై యొప్ప చుండెను. ఈ 'అట్టదాట'లందు, పాత్రలు ఇప్పటివ

...హాజవై ఖరితో కాక, 'తైతక్క' నృత్యముతో నొకవిధ
...న నాట్యముతో నడచుచుండిరి. తైతక్క నృత్యము,
...ాట్యముతో కూడిన నడక చూపరులకు మనోహరముగా
...ంకును. కాని సౌందర్యము నుపాసింపగలశక్తి చచ్చిన
...యా నాటి ఆంధ్రలోకము ఆతైతక్క నృత్యమును, నాట్య
...ుతో కూడిన నడకను చూచిన ఆనందము ననుభవింప
...ాలరు. తైతక్క నృత్యము చేసి గంతువైచి, కీచియొ
...ంకు నాట్యముతో నడచి వాచకము పలుకునపుడు నరసింగ
...ావుగారి వేషము చూచితీరవలయును. నరసింగరావు
గారు పూర్వపు అలవాటు ఇంకను మరచిపోజాలక
...పోవుటవలన నీకాలపు రంగస్థలమున వీరరసపూరితమైన
పాత్ర నభినయింపవలసినపుడు కీచియొలుకు పూర్వపు
నాట్యపు నడక నడచుచుందురు. ఈ విషయము చాల
...ుంది గ్రహింపజాలరు.

ధార్వాడ్, జమఖండిమున్నగు ప్రాంతములనుండి హిందీభాషా నాటకములను ప్రదర్శించు సమాజములు వచ్చి ఆంధ్ర కర్ణాటదేశములందు సంచారముచేసినపుడు ఆంధ్రనాటకములను హిందీనాటకరీతిని రచియింపజేసి ప్రదర్శించవలెనని నరసింగరావుగారికి కోర్కెపుట్టెను. మొదటలో వీరికోరిక హిందీనాటకములను ప్రయోగించుటతో నారంభమయి, రానురాను ఆంధ్రనాటక ప్రయోగములలోనికి మారిపోయెను. ఈకాలమువనే వీరికి అపారమైన హిందీభాషాపాండిత్య మలవడెను. హిందీ నాటకములను ఆంధ్రదేశమున ప్రదర్శించి ప్రేక్షకుల హృదయములను కరగించి రసోన్మత్తులను జేసి, జగద్విఖ్యాతిగాంచిన స్వర్గీయులయిన ఈమని లక్ష్మణస్వామిగారికి మన నరసింగరావుగారు సమకాలికులు. ఉభయులు నొకపోలిక పండితులు, నటులు కాని లక్ష్మణస్వామిగారి సుందరవిగ్రహము నరసింగరావుగారికి లేదు. అదియొక్కటే వీరియందు లోపము. వీ రిరువురును మిత్రులు. బందరునగరమున వీరు లక్ష్మణస్వామిగారితో కలిసి అపుడపుడు శివాజీ, రసపుత్రవిజయము, విజయనగర
...నాశము, పీష్వా నారాయణరావువధ, విశ్వామిత్ర
...పోభంగము మున్నగు హిందీనాటకములందు పాల్గొను
...ుండువారు. వీటిలో ప్రధానపాత్రములను ఉభయులు ధరించుచుండిరి. లక్ష్మణస్వామిగారును వీరును గలిసి హిందీనాటకములను ప్రదర్శించుచు ఆంధ్రదేశమంతయును సంచారముచేసి మెప్పువడసి యుండిరి. వీరి సుమేరుసింగు, రఘునాథరావు పీష్వా, విశ్వామిత్రుడు, ఛత్రపతిశివాజీ, అథఫ్ జుల్ ఖాన్, పాత్రలనిర్వహణము లక్ష్మణస్వామి నటన కెంతమాత్రము దీసిపోవదు. వీరు శివాజీవేషమున నశ్వముపై నెక్కియుండగా చిత్రింపబడిన చిత్రపటము ఇప్పటికిని నిడదవోలులో నొకమిత్రునింట నున్నది.

నరసింగరావుగారు గవర్నమెంటు ఉద్యోగమునుండి విరమించినతరువాత బల్లారి విడిచి నాటకకళ వ్యాపింపజేయుటకు, నెల్లూరు వచ్చి అక్కడ కొంత కాలముండి యచ్చట సుజనమనోరంజనీ నాటకసమాజమును నెలకొల్పి, అచటనుండి బయలుదేరి వరుసగా ఒంగోలు, తెనాలి, గుంటూరు, బందరు, బెజవాడ, ఏలూరు రాజమహేంద్రవరము, విశాఖపట్నము వరకు అరిగి, అక్కడక్కడ హిందూనాటక సమాజములను స్థాపించి జనులకు నాటకములం దభిరుచి గలిగించినారు. నిజముగా నీ నటశ్రేష్ఠుని నాటకకళాభిమానము అనుపమానము, అద్వితీయము. చిత్రనళీయకారులును, ఆంధ్ర నాటక పితామహులును అగు కీర్తిశేషులయిన ధర్మవరం కృష్ణమాచార్యులగారిని ప్రోత్సహించి ప్రథమమున ఆంధ్రనాటకరచనకు, ఆంధ్రనాటకప్రయోగమునకు పురికొల్పినవారు మన నరసింగరావు పంతులుగారు. వీరి ప్రోత్సాహకారణమున ఒంగోలునందు అపుడు హెడ్మాష్టరుగానున్న ఇమ్మానేని హనుమంతరావు నాయడుగారు నాటకసమాజమును స్థాపించిరి. వీరితోకలసి శ్రీ నాయుడుగారును, మ రా. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారును ఆనాడు నాటకములు ప్రదర్శించుచుండిరి. ఆంధ్రనట పితామహుడని ప్రఖ్యాతిగాంచిన హరిప్రసాదరావుగారు వీరికడ బాలవేషమును ధరించి యుండిరి.

నరసింగరావుగారికి అన్నిరసములకంటె, వీరరౌద్రరసములు ప్రదర్శించుటయందు పాటవము మెండు, వీరి

నటనసామర్థ్యమునందు మెచ్చదగిన సంగతులు ఒకటి రెండుగలవు. వీరినటనాభినయములు ఆంధ్రనాటకము నందుకంటె హిందీ నాటకరంగమందు రసస్ఫూర్తి నొందియుండును. అందులకు గారణము ఆంధ్రమునందు కేవలము వీరరసప్రధానములయిన నాటకములు అరిదిగానున్నవి. తెలుగునాటకములన్నింటిలో బొబ్బిలినాటకమునందు వీరి హైదరుజంగు పాత్ర కడు నింపుగొలుపుచుండును. ఎనుబదియూడువర్షములు దాటి, ముదిమివచ్చి, వ్యాధిచే పలుమారు పీడితులయి, దేహపాటవముచెడిన యీనాడే రంగస్థలముపై కురికినపుడు నరసింగరావు మిక్కిలి మనోజ్ఞముగా అభినయింపగలిగినపుడు, నిండు జవ్వనమున-వయఃపరిపాకమున నెట్లుండెనో యూహించుకొనవలసినదేకాని వ్రాయనలవికాదు. హైదరుజంగుపాత్రనువీరివలె నెవరును ప్రదర్శింపజాలరని నాటివీరిబిరుదము. అందుచేతనేకాబోలు 'దాదాజీ' యను పదముతోపాటు నరసింగరావుగారికి 'హైదరుజంగు' నామము రంగస్థలి వీడినతరువాతగూడ అన్వర్థనామమై యొప్పుచున్నది. వయసు గడిచినపిమ్మటగూడ వీరికి నాటకకళపై అభిమానము పన్నిగలక నిగ్గులుతేలుచున్నది ఇప్పటికిని వీరి రౌద్రవీరరసప్రయోగములు మనోహరములయి దర్శనీయములయి యుండును. ఈ మహనీయు డిప్పటికి సహస్రమాసజీవి. వీరికింకను భగవంతుడు పూర్ణ ఆయురారోగ్యములను, ఐశ్వర్యమును ప్రసాదించి కాపాడుగాక.

భావరాజు వేంకటకృష్ణరావు

శీకరసేవ


కాళ్లూరి వెంకటనరసింగరావు గారు (కవితాసమితి)

పండువెన్నెలలో మెలపారనవ్వ
ఓరగా బోరగిలి విరబారుతరగ,
నీలిలావణ్యముల నిగనిగల గులుకు
వలపునెఱజాణయై గానముల గరంగు.

ఇష్ట డఖిలేశ్వరుని ప్రణయేచ్ఛ ప్రాకు
నీలికడలినవ్వుల కావిశాలతార
కాలయహృదంతజ్యోతిస్సుధాలహరికి
స్నేహసాభాగ్యమే నిశ్వసించుబయలు.

వెన్నెలవెలంది, ప్రేమైక విశ్వలక్ష్మి
అలలవీధి విచ్చేయు స్మేరాలసగతి,
తీరముల జారు తెలిమబ్బు చీరచెరగు
లొరసి విరిసెడు నీపాలనురగపొరలు.

స్నేహశీకరసేవా సుశీలలయిన
మధురకల్లోలమార్గరమ ల్గరంగి,
స్మేరమోహినులయి యాత్మ పారవశ్య
శైత్యముల హృదయార్పణ సలుపుదురదె!





శ్రీయుతులు దువ్వూరి రామిరెడ్డిగారు. 'కవికోకిల' బిరుదాంచితులు. కడచిన ఆంధ్ర మహాసభవారు వీరి కీబిరుదము నొసంగిరి. వీ రభినవాంధ్రవాఙ్మయప్రపంచమున పేరుగన్న విశిఖామణి. నెల్లూరుమండలము వీరి జన్మస్థానము. వీరు రచియించిన రసవత్ఖండ కావ్య ములు పెక్కు ఆంధ్రభాషాయోష కలంకారములుగ వెలసినవి.





శ్రీమతి ఆనందరావు సతి గారు

చెన్నపురమున గౌరవన్యాయాధికారిణిగ నియమింపబడెను. వ్యవసాయశాఖలో డిప్యూటీ డైరెక్టరుగ నున్న రా. బ., డి. ఆనందరావుగారి సతి యీమె.



శ్రీమతి వెంకటరమణమ్మ గారు

శ్రీయుతులు హరి సుబ్బారావుగారి కూతురు. సంక్షిప్తలేఖనము నభ్యసించి పేరుకెక్కిన మొదటి ఆంధ్రయువతి. స్కూలుఫైనలువరకు ఇంగ్లీషు చదివెను. హిందీ సంస్కృతముల చక్కనిజ్ఞానమును సంపాదించెను. కుట్టుపనిలోను ఈమెకు మంచి సామర్థ్యము గలదు.

క్రీ. త. సం. 2030 లో— ౧. వేషము

ఏమండీ? వీరిలాగున్నారు!

పల్లెటూరి వారయి ఉంటారు

మ్యూజియము

క్రీ. త. సం. 1930 లో మనుష్యులు

అమ్మోయి! ఎలాగున్నారో!

దూది పుల్లులు లాగున్నారు

అంత బరువు ఎల్లాగు మోసేవారో?

అక్కడ చూపిన కోక శీ బాగున్నది

తలిశెట్టి రామారావు



పునర్విమర్శనము

మనుచరిత్ర రచనాకాలము

యస్. వెంకటరమణయ్యగారు

'శ్రీకాళహస్తి శాసనకాలమైన ౧౧-౨-౧౫౧౯ తేదీ తర్వాతను, అన్నూరు శాసనకాలమైన ౬-౧౧-౧౫౧౯ పూర్వమునను (పెద్దన) మనుచరిత్ర రచించి రాయల కంకిత మిచ్చియుండును." అని శ్రీ కుందూరి ఈశ్వరదత్తుగారు ప్రమోదూత సంవత్సరాదిసంచికయందు వ్రాసియున్నారు. ఈ సిద్ధాంతమును నిలుపుటకు వారు చూపిన కారణములు రెండు: (౧) "మనుచరిత్రరచనాకాలము నాటికి కళింగదిగ్విజయము పూర్తి కావింపబడెను." పై దిగ్విజయము ౧౧-౨-౧౫౧౯ తో పూర్తికావింపబడెను. (౨) "మనుచరిత్రగ్రంథ చొప్పున పెద్దనకు ఆంధ్ర కవితాపితామహయన్న బిరుదుకూడ లభించియుండెను" "ఆయన కాబిరుదు మనుచరిత్ర రచియించిన తరువాతనే వచ్చియుండునేకాని తత్పూర్వము కానేరదు." కోకట శాసనములలో పెద్దనగారి కాబిరు దున్నట్లు చెప్పబడలేదు. ఇందులో రెండవశాసనము తేదీ ౩౧-౧౦-౧౫౧౭. ఇతని కీబిరుదు ౬-౧౧-౧౫౧౯ నాటి అన్నూరు శాసనమునం దున్నది. కావున మనుచరిత్ర అన్నూరుశాసన కాలమునకు పూర్వమునను కళింగదిగ్విజయము ముగిసిన వెనుకను వ్రాయబడెను అని వారనుచున్నారు.

ఈకాలనిర్ణయము సరియైనది కాదు: ఏలనగా, మనుచరిత్రలో కృష్ణరాయల కళింగదిగ్విజయము మేగాక ఇతర దిగ్విజయములు గూడ వర్ణింపబడి యున్నవి. చూడుడు:

ద్వితీయాశ్వాసాంతమున,

> ప్రళయఘనాఘనఘోష జయానక భాంకృతి భీమ చపేటలుఠ-త్కలబరగీ కటకక్షితిరత్కక కన్నడరాజ్య గమారమణా.

అనియు, తృతీయాశ్వాసాంతమున,

> "............యవనక్షోణీధరస్థాపనా, మందీభూత కృపాకటాక్షయసకృన్మాద్యత్కళింగాంగనా బందీగ్రాహవిగాహితోత్తరకకుబ్ధాటీ సమాటీకనా"

అనియు, పీఠికయందు,

> "ఆవాడపతి శకంధర సింధురాధ్యక్షు లరిగాపులెవ్వానిఖరతరాసి, కాపంచగౌడధాత్రీపదం బెవ్వాని కసివాసుగా నేగునట్టిబయలు"

అనియు వ్రాయబడియున్నది. కావున శ్రీ ఈశ్వరదత్తుగారనుకొన్నట్లు మనుచరిత్రలో రాయల కళింగ దిగ్విజయము మాత్రమేగాక యితరదిగ్విజయములు సయితము వర్ణింపబడినవనుట స్పష్టము. ఈదిగ్విజయములన్నియు క్రీ. శ. ౧౫౨౦ సం. పూర్వము ముగిసినవో లేదో విచారింతము.

కలుబరిగెను రాయలు జయించినట్లు మనుచరిత్రలో వ్రాయబడియున్నది. ఈ విషయము కృష్ణరాయవిజయమందునుగలదు. రాయవాచకమున కల్యాణ, కలుబరిగెలను రెండు కోటలను ఒక్కదండయాత్రయందే రాయలు జయించినట్లు వ్రాయబడి యున్నది. కలుబరిగె కోట అదిల్‌షాహసుల్తానులది. కల్యాణదుర్గము నిజాముషాహోవారిది. ఈతురకరాజుల నోడించి వారి రాజ్యములపై దాడివెడలినప్పుడే పైకోటలను రాయలుపట్టుకొనియుండవలెను.

పై తురకరాజులను రాయలు కళింగదిగ్విజయమునకుపూర్వ మొక్కపర్యాయము కృష్ణగట్టున నోడించినట్లు కృష్ణరాయవిజయము, రాయవాచకము లనుగ్రంథ

ములవల్ల తెలియుచున్నది*, అసలు కలుబరిగెకోటముట్టడి కళింగ దిగ్విజయానంతరమే జరిగినట్లు పై గ్రంథముల వలననే తెలియవచ్చును.

అదిల్ షాహు, నిజాముషాహులను కృష్ణదేవరాయలు జయించినది ౧౫౧౩లో నని చరిత్రకారులు నిర్ధారణ చేసియున్నను కలుబరిగె కోటముట్టడి అటుతరువాత జరిగెననుటకే యవకాశము కలదు. ఏలయన కల్యాణ, కలుబరిగెకోటలు కృష్ణ కుత్తరమున నున్నవి. కృష్ణరాయలు కళింగదండయాత్రకు పూర్వము కృష్ణను దాటనేలేదు. ౧౫౧౩లో రాయలు కృష్ణను దాటుట క్షేమకరము కాదని, నదిని దాటు తలంపు విరమించి గజపతివారి రాజ్యముపైకి నడచినట్లు కృ. రా. విజయములోను రాయవాచకములోను స్పష్టముగా వ్రాయబడియున్నది. కావున కలుబరిగెముట్టడి కళింగదిగ్విజయానంతరము, అనగా, ౧౫౨౦కి తరువాతనే నడచెననుట సమంజసము. కృష్ణరాయలు విజాపురసుల్తానగు అదిల్షాను పరాజితునిజేసి కృష్ణాతుంగభద్రలకు మధ్యనున్న రాష్ట్రమును స్వాధీనము జేసుకొని, తరువాత కొంతకాలమునకు కలుబరిగెను ముట్టడివేసి వశపఱచుకొన్నట్లు పోర్చుగీసు చరిత్రకారుడగు న్యూనిజు వ్రాసియున్నాడు. న్యూనిజ్ చెప్పిన యీ అదిల్షా పరాజయము ౧౯-౫-౧౫౨౧లో నని సూయల్ గారు నిర్ధారణ చేసియున్నారు. కాబట్టి కృష్ణరాయలు కలుబరిగెను ౧౫౨౧లోనో, తరువాతనో ముట్టడించి యుండవలయును. ఈ విజయమును పేర్కొను పెద్దన్నగారు తమ మనుచరిత్రను రాయలకు ౧౫౨౧లోనో అటుతరువాతనో అంకిత మిచ్చియుండవలయును.

మనుచరిత్రలో వర్ణింపబడిన యీ చరిత్రాంశములవల్లనైనను ఆగ్రంథము అంకితకాలమే కాని—అది యైనను సూక్ష్మముగ కాదు—తద్రచనాకాలము నిర్ణయించుటకు వీలుపడదు.

ఇక, మనుచరిత్ర వ్రాయుటవల్ల పెద్దనకు "ఆంధ్రకవితాపితామహ" యన్న బిరుదువచ్చె ననుట నిరాధారమైనవ్రాత. పెద్దనగారు సంస్కృతములోను తెలుగులోను పెక్కుగ్రంథములు వ్రాసినట్లు తెలియుచున్నది. రాధామాధవమును వ్రాసినందుకు సంతసించి, యల్లయకవికి 'రాధామాధవుడ'ను బిరుదునిచ్చినట్లు రాయలు పెద్దన్నగారికి మనుచరిత్రము వ్రాసినందుకు "ఆంధ్రకవితా పితామహు" డన్న బిరుదు నిచ్చినట్లు కానరాదు. "మనుచరిత్రం బందుకొనువేళ పురమేగఁ బల్లకి దనకేల బట్టియెత్తె" అని గొప్పగా చెప్పుకొన్న పెద్దన్న తద్గ్రంథరచనమునకు సంతసించి రాయలు తన కాంధ్రకవితాపితామహా యన్నబిరు దిచ్చినట్లు చెప్పుకొనలేదు. ఎల్లప్పుడును తన్ను 'ఆంధ్రకవితాపితామహా' యని రాయలు పిలుచెడివాడని మాత్రమే చెప్పుకొన్నాడు. కావున "ఆంధ్రకవితాపితామహ" యను బిరుదు మనుచరిత్ర రచనాకాల నిర్ణయమున కంతగా తోడ్పడదు.

* ఈ విజయానంతరమే రాయలు కలుబరిగెను జయించెనని యింతకు పూర్వము నేను వ్రాసియుంటిని. అది తప్పు.



షేక్స్పియర్సు ఒథెల్లో అను
విషాద విజయ సేన

ఇది విషాదాంతమగు నయిదంకముల నాటకము. ఆంగ్ల భాషయందు సుప్రసిద్ధమగు 'ఒథెల్లో'యను నాటకమున కిది యాంధ్రానువాదము. గ్రంథకర్త వీరు భట్ల సదాశివరావుగారు. గ్రంథము డెమ్మీ సైజున ౧౨౩ పుటలు. వెల ఒకరూపాయి. ఇందలి నాందీప్రస్తావనయందు గ్రంథకర్త సూత్రధారునిచేతతన్నుగూర్చి 'నాట్యకౌశలార్జవకై బాల్యమునుండియు శ్రమింపుచు రంగస్థల పరిచయము కలవాడనియు' 'నాటకవాఙ్మయమునం దీకృతికర్తపేరిది నటికెటుకబడకుండుట కిదియే ప్రథమ ప్రయత్న'మనియు చెప్పించుకొనెను. దీనికి విరుద్ధముగా గ్రంథకర్తగారు పుస్తకముతుదనుంగల తమ 'విజ్ఞాపన'లో సీతాకళ్యాణమను నాటకమొకటి ౧౯౨౩ సంవత్సరమున వ్రాసితినని చెప్పుకొనుచు 'ఇదియే నాకుం గల నాటకరచనయందలి ప్రథమప్రయత్నము' అని వ్రాసికొనిరి. ప్రస్తావనబట్టి యీవిషాదవిజయసేనమే వీరి ప్రథమ యత్నమో, విజ్ఞాపనను బట్టి యంతకన్న ప్రథమప్రయత్నము సీతాకళ్యాణమొకటి యున్నదో, కాక యీరెండు నాటకములనుగూడ తమ ప్రథమ ప్రయత్నములుగా పాఠకలోకము భావింపవచ్చునని గ్రంథకర్తగారి యభిప్రాయమో! విషాదాంతనాటకము లాంధ్రవాఙ్మయమున మిక్కిలి తక్కువగా నున్నవనియు ఆకొఱంతను చాలవఱకీవిషాదవిజయసేనము తీర్చుచున్న చున్నదనియు "నటభూషణ" బిరుదాంచితులగు నొక నాటకకళాభిమాని కవిగారిని మిక్కిలి ప్రశంసించుచు యీ నాటకమునకు దీర్ఘమగు నుపోద్ఘాతమొకటి వ్రాసిరి.

"అనువాదమొనర్చు కవి మూలగ్రంథమందలి కథను ప్రధానవిషయములను, పాత్రపోషణమును దీసికొని దేశకాలపాత్రముల ననుసరించి తాను వ్రాయుగ్రంథమున నెట్టి మార్పులైన జేయ స్వతంత్రుడు. * * * ఒథెల్లో పోల్కిగలట్టి కథావిధంబు నేగైకొని, మూలమందలి కథ పాశ్చాత్యనాగరికతాచారముల గలిగినదగుటచే నట్టి యాచారముల దెల్పు విషయములందు మిగుల నేర్పుమై మార్పుల గలిగించి హిందూదేశ సాంప్రదాయముల కనుగుణంబుగ గథ యుండునటుల వీరి యనువాదము గావించిరి. కావున వీరినాటకము 'అవలంబనము' (Adaptation) అగునుగాని 'భాషాంతరీకరణము' (Translation) కానేరదు." అని యుపోద్ఘాతమున గలదు. వారు సెలవిచ్చినట్లు గ్రంథకర్త యీ గ్రంథమును రచించియుండినయెడల నదిమిక్కిలి శ్లాఘాపాత్రమేకద! అట్లయినయెడల 'షేక్స్పియర్సు ఒథెల్లో' అను పేరునుగూడ నీ గ్రంథమున కుంచుటేలనో? పట్టియుజాగిలి స్తనసమానమైన యీ గ్రంథనామము కేవలాలంకారమాత్రముగా నుండవచ్చునని మీరు భావింతురా? ఆంగ్లగ్రంథమున గల 'అయాగో' అను వానిని 'అయాగుడు' అని వక్కికి మక్కిగా హైందవ సాంప్రదాయ విరుద్ధమైన రూపమునందే కొనివచ్చుటెందులకు? 'అయాగుడ'న్న పేరు గలవాడీ విశాలభూగర్భమున నేకాలమందైన నెక్కడైన నుండుట కవకాశమున్నదని మీరు చెప్పగలరా? ఇక పాత్రపోషణమును గమనింపబోయినచో నిందలి పాత్రలన్నియు దేశకాలపాత్రముల బట్టి రూపభేదములను ధరించిన సుప్రసిద్ధవ్యక్తులగుటకు మారు ఆంగ్లశార్దూలముల జూచి వాతలు వేసికొన్న తెలంగాణ నక్కలవలె యసహ్యపు పోలికలబొంది

దున్న వికద! అనువాదకుఁడు కథను పాత్రలను దీసికొని మెట్టిమార్పులైనఁజేయ స్వతంత్రుఁడని యూహించి గాబోలు నీగ్రంథకర్త ఆంగ్లగ్రంథమునలేని విచిత్ర సన్నివేశములను, క్రొత్తక్రొత్త రంగములను నాటకమునందు లుచోట్ల సంఘటింపజేసెను. ప్రథమాంకము నందలి ప్రథమరంగమున కథానాయకుఁడగు విజయసేనునకు రాజు (The Duke of Venice in Othello) తన కృపాణమును బహుమానమిచ్చి సత్కరించునఁట! అతఁడు విజయసేనునిగూర్చి ప్రశంసించి

"సభ్యులెవ్వరైన నీసన్మానవిషయమై యేమేని యుచ్చటింపఁదలఁచినచో సభ వేగమే ముగియును గావున మాటలాడవచ్చును." అని పల్కెనట! ఇది యెంత భావశూన్యముగ, నసంబద్ధముగ నున్నదో చూడుడు! కథానాయకున కిచ్చు సన్మానవిషయమై సభ్యులు యుచ్చటించుచు గూర్చున్న యెడల సభ వేగమే ముగియుటెట్లు? గ్రంథమున మూలమునందు లేక నమవు వడుమ దెచ్చిపెట్టిన పాత్రల సంభాషణ లైశిరు న్నియు ఇదేరీతినున్నవి. గ్రంథకర్తగారీయనువాదమున సర్వతంత్ర స్వాతంత్ర్యమును దీసికొని పూర్వాపర సందర్భవిరహితముగా మూలగ్రంథము నందలి యుత్కృష్టకథావిధానమును చేజేతుల భగ్నమొనర్చియు, పాడుచేసియు, కడతేర్చియు ఆంధ్రుల నేటి భాషావిషయిక పరివర్తనములు పరశురామప్రీత్యర్థములని కొందఱు విద్యార్థిసు లాడుకొను పల్కులు సత్యము గావించిరి. ద్వితీయరంగమున కథానాయిక మన్మథాజ్ఞాపరతంత్రయై తన మనోహరునియందలి విపరీత మోహమున మన్మథదూషణమును, చంద్రాద్యుపాలంభనమును జేయుచు కొంతసేపాడుచు, కొంతసేపుపాడుచు నిట్టూర్పులు నిడుచును మదపుఁబిచ్చియెత్తినదానివలె రంగస్థలమున తాండవించును. ఆమె యొక చెట్టును విజయసేనుఁడని భ్రమించునట!

"మనోరమణా! నీకేల కరుణ కల్గదు? మానసగా! ఏల దరికిరావు? ఇంతకువచ్చి నభ్రూడేటి పరిహాసము? ఇప్పుడేల యీ పరోక్షమ్ము?" (ఒక చెట్టును విజయసేనుఁడని భ్రమించి, కౌగిలించి, పారవశ్యమునఁ గ్రిందఁబడును.)

ఈ మన్మథభూతావేశ కథనమున రంగస్థలమున నైన మహోత్పాతము మూలగ్రంథమున నెచ్చటను లేదు. మూలగ్రంథమును చదివినవారికి ఆంగ్లసారస్వతాకాశమున నప్రమేయదేదీప్యమానగుణసంపన్నయు, నిరుపమానదివ్యతేజోభిరామయునగు 'డెస్‌డిమోనా'కును పట్టి కామాతురచిత్తగా మొదట రంగస్థలమునకు తేబడిన యీ శీలవతికిని గల భేదము విశదము కాగలదు. ఆంగ్లనాటకమున దోచు 'డెస్‌డిమోనా' మన్మథోన్మాదమున శీలవతివలె ప్రవర్తించిన నది యనంతరశౌర్యఘటన కెంత రసాభాసమో విజ్ఞులూహించెదరు గాక! సుప్రసిద్ధకవిసార్వభౌముఁడగు షేక్సుపియరు కృతియైన నాటకరాజము లన్నియు మన భాషకు బరివర్తనమొందవలసి యున్నవి. ఉభయభాషాప్రవీణులగు విద్వత్కవు లట్టి పనికి బూనుకొని ఉదాత్తరసాన్వితమైన యేతత్కవి కృతిగ్రంథముల పండితపామరజనరంజకముగా, హృదయాహ్లాదకరముగా, శ్లాఘాపాత్రముగా మన భాషకు దీసికొని రావలెను. ఆంగ్లపదార్థమోహమున పిడుచకట్టి నడుసువారిన కొందఱి నాలుకలకు ఆంగ్లకబ్బములయందలి పదార్థము లేయే రసముల నేయే పాకమునను్న, ఆయారీతుల నవి పరిరింప బడిననే గాని రుచించుటలేదు. ఆంగ్లమునుండి ఆంధ్రభాషకే పదార్థమైన గొనితెచ్చుటయందు గల కష్టనిష్ఠురములం దాటితేరిన యనువాదకుఁడు ఆంగ్లమున నున్నదెల్ల మక్కికి మక్కిగా భాషాంతరీకరించుట కొప్పుకొనుచుండుట లేదు. ఉభయభాషలయందును భావార్థప్రకటనమునగల నైసర్గికవైరుధ్యమే యిందుకు మూలహేతువు. ఇక చరిత్రమునకు ఆచారవ్యవహారములకు దేశకాలపాత్రములకు మూలగ్రంథమునందలి కథాకలాపమును పాత్రోచితవైఖరులను లెస్సగనను సంధించుచు శ్రీనాథునకువలె "అశేషము నీషిహృదయంగమంబుగా శబ్దంబనుసరించియు, నభిప్రాయంబు గుఱించియు, భావంబుపలక్షించియు, రసంబుపోషించియు, నలంకారంబు భూషించియు, నౌచిత్యం బాద

రించియు, వస్త్రాదిక్యంబు పరిహరించియు మాతృకాను సారంబుగా" మనభాషయందు జెప్పవలెను. ఏతత్కాల శాశోవిదులైన పండితకవు లీపనికి బూనుకొని ఆంగ్లవాఙ్మయ క్షేత్రమున బుట్టి మహాజ్యోతిర్మంతమై లోక విస్మయ మొనర్చుచున్న గ్రంథమణి భూషణముల నన్నిటిని కొనివచ్చి మనభాషామతల్లి నలంకరింపవలెను. పూర్వకవులిట్టి ఘక్కనే సంస్కృతగ్రంథరత్నముల నుండి విస్మయావహములగు కాంతిపుంజముల వెల్వరించి మనభాష మిక్కిలి ప్రకాశింపజేసి కృతకృత్యులైరి. మూలగ్రంథమునం దనువాదకుఁ డేచేని మార్పులకేసిన యెడల నది పూర్వోత్తర విరోధములేకుండ, హర్షదాయకమై శ్లాఘాపాత్రమై రసాభాసమునకు దావీయకుండ నుండవలెను. ఈవిషాదవిజయసేనమను వ్రాసిన వారీసందర్భమున మిక్కిలి యవివేకమైన మార్పులను జేసిరి. వీరీగ్రంథానువాదమునం దొనర్చిన యనౌచిత్య పరంపరలకు, అనర్థకథాప్రసంగములకు అసంబద్ధార్థ జనితప్రమాదములకు పరిమితి లేదు. కొన్నిఘట్టములందు వీరుపయోగించిన భాష తలవెండ్రుకల చిక్కువలె నట్టి యగమ్యగోచరమై యున్నది. ఆంగ్లభాష నెఱుంగని యాంధ్రులకు పఠించుటకు, ప్రదర్శించుటకు, పరిగ్రహించుటకు మిక్కిలి దివ్యమైన మహావిఖ్యాతనాటకము మనవారికిక నరంటి పండొలిచి చేతికి నిచ్చినట్లీ యనువాదమున లభించినదని పైయట్టను జూచి కొంత భ్రాంతిపడితిమి కాని పుస్తకమును దెఱచి యిక్కడ నక్కడ చదివి చూచుసరికి గ్రంథము మిక్కిలి రసాభాసముగా మూల విరుద్ధముగా, మీదు మిక్కిలి విపరీతపు బోకడలతో గాన వచ్చినది. మేమందులకు గడునక్కజపడి గ్రంథమంతయు సావధానముగాఁ బరిశీలించి చూచితిమి. "షేక్స్పియర్సు ఒథెల్లో అను విషాద విజయసేన" యను గొప్ప పేరున గానవచ్చు నీ గ్రంథము నట్టితప్పుల తడిక. మూలగ్రంథమగు 'నొథెల్లో' ఎట్టి యనవద్యమైన గ్రంథరాజమో దాని యాంధ్రాను వాదమని ప్రచురింపబడిన యీగ్రంథమంత పేలవముగా నీరసముగా నుండుటయే కాక నాటకమున ముఖ్యముగా గోచరింపవలసిన జీవకళ యనునది దెచ్చుటను గానరాకుండ నున్నది. విస్తరభీతిచే నీనాటకానువాదమున పాఠకులకు వెంటనే స్ఫురించు గుణావగుణములమాత్ర మిందుఁ జేర్చకుంటిమి. (పశేషము)

దివాకరుల సోమసుందరరావు

చక్రపాణి

గ్రంథకర్త: చెలికాని సత్యనారాయణగారు.

ఇదియొక చిన్న నిరూపకనవల. ఒకానొక ఆంగ్ల కథననుసరించి వ్రాయబడినది. అపరాధిగాని, పరిశోధకుడుగాని అద్భుతమైన ప్రజ్ఞగలవారుకారు. సాహసకార్యము లిందేవియు లేవు.

ఇట్టి నవలలకు ఒకేరకమైన పాత్రలు పూర్వమే తయారైనటులున్నది. అందుచే నిరూపకనవలలు పెల్లుగ నుప్పతిల్లుచున్నను పాత్రలందు వైచిత్రి మచ్చునకైనను కానరాదు. గ్రంథకర్తలదృష్టి లోకముపై లేదు. ఏఆంగ్లేయుడో రచించిన నవలయందు నిమగ్నమై యుండును.

తెనుగున వెలువడునిరూపకనవలలు పెక్కింటిలో కలకత్తా కార్యరంగము. ఇది కలకత్తా దురదృష్టమనవలయును; ఏలన, యిట్టినవలలను ముఖ్యముగా చదువుబాలురకు కలకత్తా యన అపరాధములకు కేంద్రమని తోపక మానదు.

'చక్రపాణి'కి పీఠిక వ్రాయుచూ, పూడిపెద్దివేంకటరమణయ్యగారు, శ్రీకృష్ణుడు తిరోహితుడైనపుడు గోపికలా బృందావన సంచారి నన్వేషించు భాగవతపు పట్టును ప్రస్తావించినారు. వారి యుద్దేశ్యము స్పష్టముగా లేదు. దానికిని, నిరూపకనవలలకును ముడివెట్టుట యని తలంపవచ్చును. ఇది విచిత్రములలో విచిత్రము!

(గు. వెం. సు.)

చారుమతీ మోహానము

శ్రీదొంగ లక్ష్మీనరసింహము గారు రచియించిన అయిదంకముల సాంఘికనాటకము. ఈనాటకము వలన నాటకకళకు, సంఘమునకు, భాషకు గలుగు మేలున

కంటె కీడు అధికమనుట సాహసము కాదు. ఎవరేని చదువుకొనవలసినదశలో గ్రంథములను రచియింపబూనుట కడుసాహసము. అందును నాటకముల విషయము చెప్ప బనిలేదు.

ఈ క్రిందిపద్యమును చూడుడు.

గీ. "వసుధ విశ్వేశ్వరాఖ్యపురవాస్తవ్యుడు
తెల్కపల్లిముని గోత్రజుండును దీనజనుల
శ్రేయమునెగోరు లక్ష్మీనృసింహసుకవి
వాటముగ రచియించె నీనాటకంబు."

ఇది యీనాటకప్రస్తావనలోనిదే. ఈకవికి గల కవితాసామర్థ్యమునకు, పాండిత్యమునకు నీయుదాహరణ మొకటియే చాలును. 'X'

వేమన

సర్ ఆర్. వేంకటరత్నము నాయడుగారిచే పోషింపబడి శ్రీరాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారిచే చేయబడిన ఏడుపన్యాసముల కూర్పు ఈగ్రంథము. ఆంధ్రవిశ్వకళాపరిషద్గ్రంథమాలలోని రెండవ ప్రచురణముగ ఆంధ్రవిశ్వకళాపరిషత్తుచే ప్రకటింపబడినది. వెల రు. 1-8-0

ఈగ్రంథమున ఏడుపన్యాసములు కలవు. మొదటిది ఉపోద్ఘాతరూపకమైనది. రెండవది వేమన దేశకాలములను గురించినది. మూడు, నాలుగు, అయిదు ఉపన్యాసములందు వేమన సంసారస్థితిగతులు వేమన యోగసిద్ధి, మతప్రచారములు అభివర్ణితములైనవి. తక్కిన రెండుపన్యాసములందును వేమనవంటివారిని గూర్చియు, వేమనకవిత్వము, హాస్యము, నీతులనుగూర్చియు తెలుపబడినది. వేమనసూక్తి రత్నాకరము, వేదాంతసిద్ధాంతము, వేమనపద్యములు (వావిళ్లవారి ప్రతి), బ్రౌనుదొరగార్కి వేమనపద్యములు, ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారములోని వేమనపద్యముల ప్రతులు- ఇట్లు వేమనపద్యములు ముద్రితాముద్రిత గ్రంథములను, వేమనపద్యములకుగల వ్యాఖ్యలు, టీకలు అయిన (౧) వేమనపద్యసహస్రార్థ తాత్పర్యబోధిని (౨) తత్త్వార్థబోధిని, (3) వావిళ్లవారి (వేమనపద్యములకు) ఆంధ్రతాత్పర్యగ్రంథము (౪) వేమనాఖ్యాని పద్యపద శబ్దార్థము (౫) బ్రౌనుదొరగారి ఆంగ్లేయపరివర్తనము—ఈ మొదలయిన గ్రంథములను పరిశోధించి వేమననుగురించిన యీ యుపన్యాసములను చేసిరి. వేమనజీవితమునకును, కవిత్వమునకును సంబంధించిన వివిధ సిద్ధాంతములను జేయుటకు పూర్వము శ్రీ శర్మగారు ప్రథమోపన్యాసమున అసలు వేమనపద్యము లేవి, అతనివికాని వేవి అను విషయమునుగురించి యించుక మాచ్చటించి 'గుజిలీ' ప్రతులకన్న 'పరిశోధించి' వేసిన నవనాగరకుల ముద్రణముల"లో "వేమన స్వభావము, మతము, కవిత్వధర్మము, భాష మొదలగువాని నేమియు గమనింపక, వ్రాతప్రతుల పాఠములను విచారింపక, అర్థభావములకు వచ్చు ననర్థమును లక్ష్యపెట్టక, తిద్ది ముద్రించిన పాఠముల"ను కొన్నింటి నెత్తిచూపి, వేమన పద్యసంఖ్యనుగురించియు, "విశ్వదాభిరామ వినుర వేమ" అను మకుటమునకు వేలువేలు వ్యాఖ్యలలోను టీకలలోను చెప్పబడిన అర్థమునుగురించియు ఇంచుక చర్చించి తుదకిట్లు హెచ్చరించుచున్నారు: "సరియైన విమర్శముతోఁ జేసిన ముద్రణము ఒకటైనను ఈవఱకు బైలుపడలేదు. వేమన్నపద్యము లిట్లున్న మేలని తలచినవారేకాని యెట్లుండి యుండవచ్చునని విమర్శించినవారు లేరు. అర్థము తెలియనివారు, అర్థములేని సంప్రదాయములకుఁ జేరినవారు, అనర్థకరమగు అభిమానముకలవారు ఈపద్యములను తలయొకదిక్కుగా నీడ్చి చెఱచినారు. ఇతరులభావములును, రచనలును మనకెంత యసహ్యముగా నున్నను వానిని దిద్దు నధికారము మనకు లేదని తలఁచుట మనవారకేకు లింకను నేర్వనివిద్య. కావుననే, అందందు కొన్ని యనావశ్యకమైన సవరణలున్నను, చిన్నదైనను ఇప్పటికిని బ్రౌనుదొర ముద్రణమే సర్వోత్తమమని చెప్పుటకు సిగ్గగుచున్నది. అతఁడు మనకుఁ జేసిన మహోపకారము నరగంట చూచుచున్నానని తలఁపకుఁడు. చెన్నపట్టణములోని ప్రాచ్యపుస్తకశాలలోని వ్రాతప్రతుల నొకమారైనను చూచినవారికితప్ప తక్కినవారి కామహనీయుని యప్పు తెలియదు. కాని యతఁడు దోసిలినిండఁ బెట్టినను,

పెట్టినదెంత మంచివస్తువైనను అది బిచ్చమే. అతని యౌదార్యమున కతనిని పొగడుదము. కాని మనదారిద్ర్యమునకు సిగ్గుపడవలదా? ఇందఱు తిండిదండుగ తెలుఁగువారుండి వేమనవంటివాని విషయమైకూడ ఇంకను తెల్లదొరగారి తిరిపెమునకే యొడిఁ బట్టవలసినందు కేడ్వవలదా?"

ఈ యుపోద్ఘాత ప్రకరణముననే మున్ముందు "ఇదివఱకెవరును తృప్తికరముగా సమాధాన మిచ్చియుండ"ని ఆంధ్రులలోఁగల "కొన్ని విచిత్రములను" పేర్కొనుచున్నారు. అవి యివి: "భరతఖండమున ప్రసిద్ధములగు నన్ని భాషలలోను ప్రవేశించి అసంఖ్యగ్రంథములను వ్రాసిన జైనులు మనభాషలో గ్రంథములు రచించినట్లే కానరాకపోవుట యొకటి; ఆంధ్రభాష ద్రావిడశాఖనుండి చాలనాళ్ళక్రిందనే చీలి వేఱుపడినదని స్పష్టముగా నూహింప వీలున్నను పదునొకండవశతాబ్దికి వెనుక సారస్వతవ్యాపారమే యందులో జరిగినట్లు తెలియకపోవుట వేఱొకటి. సంస్కృతవాఙ్మయములో చక్కని నాటకరచన రెండువేలయేండ్లకు ముందునుండి జరిగివచ్చుచున్నను ఆవాఙ్మయమునే ఆధారముగాఁ గొని శబ్దము, అర్థము, భావముకూడ అనువాదముచేయుచువచ్చిన యాంధ్రులలో ఒక్కనికైన మొన్నటివఱకు అట్టినాటకములను తెనుఁగునఁగూడ వ్రాయవలయునను నాశ జనించినట్లే తోఁపకపోవుట మఱియొకటి! ఈయన్నిటికంటె విచిత్రమైన విషయము సుప్రసిద్ధమతస్థాపకు లెవరును ఆంధ్రులై పుట్టి ఆంధ్రదేశమున మతబోధ చేయకపోవుట." ఇందుకు "మతమనునది, యొకడు తానెఱిఁగినదియొకనికిఁ జెప్పి, యతఁడు వినకున్న నీయిష్టమని వెడలిపోవుటకాక, యొకవ్యక్తి యొకసంఘమునకే తత్వమును దెలిపి దాని నాశ్రయించినందుకు గుఱుతుగా వేషము, భాష, ఆచారము మొదలగువానియందు ఆ సంఘమునకంతయు మార్పును గలిగించునదియగుటచే, సహజముగా స్వాతంత్ర్యరక్తియు, స్వాభిమానమును బలముగాఁగల యాంధ్రజాతిని గొఱ్ఱెలమందవలె నొకమతపుదొడ్డిలోఁ దోలుట కేతత్త్వజ్ఞానికిని సాధ్యము గాకపోయెనేమో" యనికడపటిదానికిమాత్రము వీరు ప్రత్యుత్తర మిచ్చుచున్నారు. తుదకు "ఆంధ్రులలో మతప్రచారకు లందం దపురూపముగా గలరు కాని మతకర్తలు లే"రనియు, ఆ మతప్రచారకులైనను "చాలవఱకు తత్త్వబలముచేఁగాక తామాశ్రయించిన రాజులశక్తిబలముచే స్వకార్యమును సాధించి"రనియు వీరు తేల్చుచున్నారు. ఈ విధమున పెనవేసికొనియున్న పెక్కు సమస్యలతో నుపోద్ఘాతప్రకరణము హృదయాకర్షకమై, పాఠకుని తీవ్రాలోచనాపరునిగ దిద్దుచున్నది.

రెండవ యుపన్యాసమున వేమన కాలదేశములను గుఱించి చెప్పవలసివచ్చి చరిత్రకారుని బాధ్యత వీరిపై కొంతపడిన సందర్భమున ఆధునికచరిత్రపరిశోధన, చరిత్రపరిశోధకులు-ప్రాచీనులకు ఆధునికులకుగల వ్యత్యాసము-వీటినిగుఱించి శ్రోతలును, పాఠకులును 'నయముతో డిసవ్వను' కఱచినట్లు సొగసుగ అతిచాతుర్యముతో అయిదుపుటల హాస్యరసగ్రంథమును వినిపించియున్నారు. గ్రంథమంతటిలోను హాస్యరసమున దీనిని మించిన పట్టు వేఱొకటి లేనేలేదేమో. "వేమనజీవితమును దెలిసికొనవలెనన్నప్పుడు" వారికి "కలుగుకష్టము"ను చెప్పుటకైనను అంతటిగ్రంథమును వ్రాయవలయుట అప్రస్తుతమేమో. గేలికాకరమైన ఆధునికచరిత్రపరిశోధన ఎంతటి కష్టప్రదమైనదైనను దానిలో వీరిది అందెవేసినచేయి యన్నట్లుగ వేమన జీవితకథను "చెక్కితీర్చిన చరిత్రకారుని"వలె తీర్చిదిద్దిన వీరినేర్పరితనము కొనియాడదగినది. వేమనపద్యముల నన్నిటిని జదివి, వాటి నాతడు ఏవో కొన్ని ప్రత్యేకసందర్భములలో అనుభవము మీదగాని వ్రాసియుండడని నిశ్చయించి జీవితానుభవపు కూర్పున కూర్పదగిన యా యాపద్యములకు సార్థకతను కల్పించుచు తదాధారమున వీరు వేమనజీవితమును మెఱవడితో చిత్రించియున్నారు. వేమన సంసారస్థితిగతులను మూడవ యుపన్యాసములోని విషయమిదే. వేమనదేశనిర్ణయము విషయమున గల వాదోపవాదములు, భేదాభిప్రాయములు పాఠకు లెఱుఁగనే యెఱుఁగుదురు. అతడు సంచరించిన దేశమును గూర్చియు, సమాధినందిన స్థలమును గూర్చియుకూడ చాల కట్టుకథలును భేదాభిప్రాయములును గలవు. వీటినన్నిటిని విమర్శించి తుదకు ఆతడు "దత్తమండలముల" వాడని యూహించుచున్నారు.

అట్లూహించుటకు వారికి "అతడట్టివాడుగా గానవచ్చుటయే తప్ప వేరుకారణ మేదియు లేదు." గండికోట నితడు పేర్కొనుట, నందిదుర్గము నితడు చూచుట, కడప జిల్లా, జమ్మలమడుగు తాలూకా ముడియమను గ్రామములో వేమనశిష్యులుపీఠ ముండుట, ఇట్టి మఠము గండికోటలో నొకటియుండుట– ఇవి యన్నియు కూడ వేమన దత్తమండలమువా డనుటకు వారికి సాధనములు. అదికాక "దత్తమండలములలో వేమన కున్నంత ప్రచారము తక్కినచోట్ల నున్నట్లు కానరాదు. ఇప్పటికిని వేమన్న యను పేరుగలవా రీదేశమం దెందరో కలరు" అని వ్రాయుచున్నారు వేమన తన పద్యములలో వాడిన మంకు, తారాడు, సంబళము, పొద్దు, కళవళము, కూయు, చాడీ, తాళిక, బిత్తిరి మొదలైన "కన్నడసీమకు సమీపమగు తెలుగుదేశమందే వాడుకలో"గలట్టియు, ఆకు, వక్క, బైసి, పలికి, ఒక్కపొద్దు, పీకు, కుళ్లు, పోడు మొదలగు "నల్లమల కీవలి వారికి తప్ప ఆవల వారి కర్థముగునాయని" వారు సందేహించునట్టియు పదములుకూడ వారు తమ నిర్ణయమునకు తోడ్పడగలవను చున్నారు. వేమన బసివిరాం డ్రను పలుమాఱు పేర్కొనుటయు, రాయలసీమలో తప్ప ఇతరాంధ్రదేశములలో వారిపేరు వినరాకపోవుటయు వేమన రాయలసీమవాడని చెప్పుటకు మఱియొక కారణము. "ఇకనేయితర స్థలము లందుఁగాని వేమన నివసించినట్లు ఇంతకంటె ప్రబలమైన సాధనము లుండెనేని" యని వారికి "తెలిసిన వెంటనే, అవశ్యముగా మీయూరికి విచ్చేయుమని వేమన్నను పల్లకీలో మోసి యక్కడికి సాగనంపుటకు నేను మొదటిబోయీగా నిలుతును" అని వీ రనుచున్నారు. కావున వీరితో ఈ విషయమున తగాదా పెట్టుకొనుట మంచిది కాదు. వీరి యభిప్రాయ ప్రకారము వేమన్న ౧౬-వ శతాబ్దియాదియం దుండెను. ఈసందర్భమున వీరిట్లు వ్రాయుచున్నారు. "తాటాకుల పుస్తకముల వయస్సు నిర్ణయించుట కష్టము. గజపతుల కథ, ముత్తమంత్రి మరణము మొదలగునవి వినియైనను వ్రాయవచ్చును. కాని ౧౭౮౦ లో జనించిన కటార్లపల్లె పుల్లారెడ్డి తాను వేమన యపరావతారమని చెప్పుకొనుటకును, ప్రజలు, అందును వ్రాఁతచదువులు రానివారు దానిని నమ్ముటకును వేమన మఱుఁగుపడి చాల సంవత్సరములైయుండిన సాధ్యము కాదు. కావున ఆ వేమన్న సమాధికాలమును, ఈ వేమన్న జననకాలమును ఎంత సమీపమందున్న నంత మేలు. కాని, వంగూరు సుబ్బారావుగారు వేమన నెంతపైని కీడ్చిరో నేనంత క్రింది కీడ్చుచున్నానేమో యనుభయము నాకు లేకపోలేదు. ఐనను మనచరిత్రములెల్ల చాలవరకు ఊహాప్రపంచమునకు చేరినవే కాన, ఇన్ని యూహలజాలలో నాదియు నొకయూహయైయుండిన నంతేమి బరువుకాదనుకొనుచున్నాను"

మూడవ యుపన్యాసమున వేమన సంసారస్థితిగతులు, అతని కొన్ని పద్యములనుబట్టి ఇదివఱలో నుడివినట్లు వాటికి సార్థకత గల్పించుచు "చెక్కన చక్కదనముతో" చిత్రించుచున్నారు. వేమన సంగీతాభిరుచి, గణికాలోలత్వము, గృహస్థధర్మము, భార్యను దండించుట, భార్యయం దితనికి గలిగిన సంతానముకూడ సుఖకరముగ బరిణమింపకపోవుట, ఇతని అన్నదానపరత, అతిథిపూజ, దారిద్ర్యము రసవాద విద్యాభ్యాస ప్రయత్నము, యోగులతోడి సాంగత్యము, లంబికాశివయోగి శుశ్రూష – ఈ మొదలైనవి వేమనజీవిత ప్రధాన విషయములలో గొన్ని. వేమన వేశ్యాలోలత్వమును గుఱించి వ్రాయుసందర్భమున మనకవులను గుఱించి యిట్లనుచున్నారు. "శ్రీనాథుని నైషధము పంచకావ్యములలో పరిగణించినవారే అతడు స్త్రీలోలుడనియు నెఱుగుదురు. ఇవన్నియు న్యాయములని నేఁ జెప్పరాలేదు. అది వేఱుమాట. మరి గొప్పవారందరను అన్నివిధములను గొప్పవారేయని భావించుట, వారియెడ దోషము అసంభవమని యనుకొనుట మన యవివేకమునే వెల్లడించునని యే నామతము. దోషములుండిన నష్టమేమి? అందువలన కష్టము లనుభవించినవారు వారు. మనము వారి గుణములచేత, మహత్త్వముచేత మేలు పొందవలసినవారము. వేమన పరనారీసహోదరుడై శుకమహర్షి యపరావతారమైయుండి, ఒకపద్యమును వ్రాయక, ఏమూలలోనో ముక్కుపట్టుకొని మురిగియుండిన మనము

సంతోషించుచుంటిమా? మన్నించుచుంటిమా? నన్నడిగిన వేమనవలె పద్యములు వ్రాయఁగలవాఁ డెవఁడైన నేడు లభించునేని అతనికి గావలసియున్న మన మందఱము చందాలెత్తి వేయిమంది వేశ్యలను సంపాదింప వచ్చును."

నాలుగవ యుపన్యాసమున వేమనకాలమందలి మత ధర్మముల స్థితిని గుఱించియు, అయిదవ యుపన్యాసమున వేమనయోగసిద్ధి, మతప్రచారమును గుఱించియు వివరింపబడినవి. మతధర్మములను గుఱించి వీరు వ్రాసినయదంతయు చాలహృదయాకర్షకముగ నున్నది. ద్వైతాద్వైతములు, సగుణనిర్గుణవాదములు మొదలగు సహజముగ క్లిష్టములుగ నుండు విషయములను వీరు అరటిపండు ఒలిచిపెట్టినట్లు తేటతెల్లముగ వివరించియున్నారు. వేమనకాలమునాటికి మతములు, తద్విషయకములైన విద్యాసంస్థలు ఎట్లు నీరసిల్లి సంఘానర్థకరములుగ బరిణమించినవో చక్కఁగ తెలిపియున్నారు. ఆఱవ యుపన్యాసము 'వేమనవంటివారి'ని గుఱించి తెలుపుచున్నది. కర్ణాటములో సర్వజ్ఞమూర్తియు, అరవవారిలో తిరువళ్లువరును అట్టివారిలో ముఖ్యులు. శర్మగారికి చక్కని కర్ణాటభాషా పరిచయముండుటచే గావచ్చును సర్వజ్ఞమూర్తిని గుఱించి ఎక్కువగను, చక్కగను వ్రాసియున్నారు. వేమన్నకితఁడు "అచ్చుపు ప్రతిబింబ"మట. సర్వజ్ఞుని త్రిపదులు (వేమన ఆటవెలదివంటి పద్యములు) సందర్భానుసారముగ నుదాహృతములైనవి. వేమనవంటివారుగ వర్ణితులైనవారు తెలుగువారిలో (౧) పోతులూరి వీరబ్రహ్మము (౨) ఆనంద వరదరాజయోగి (3) ముత్యాల నారసింహయోగులు. వీరుకాక తెలుగువారిలో ఏగంటివారిని గుఱించియు, కర్ణాటమున కన్నడవచనకారులను గుఱించియు కొంత తెలిపియున్నారు.

వేమనకవిత్వము, హాస్యము, నీతులు మొదలగు వానిని గుఱించి ఏడవ యుపన్యాసము వివరించుచున్నది. వేమనభాషా కవిత్వములను గుఱించి వీరి యభిప్రాయములివి:—

"అనేకపద్యములందు ఆటవెలది నడకకును సీసపు నడకకును భేదమే యితఁడు గమనించినట్లు తోఁపదు. భాషావిషయమందును శుద్ధమైన శబ్దప్రయోగమునకుఁ గాని, సంధులను చక్కఁగ కలుపుటకుగాని యితఁడు ప్రత్యేకముగ పరిశ్రమించినట్లే తోఁపదు. అచ్చులకును వకార యకారములకును గలభేదమును పలుమాఱితఁడు గమనింపలేదు. 'నమశివ యనవచ్చు నారాయణనవచ్చు' ఇత్యాది నిరర్గళ ప్రయోగములు పెక్కులు గలవు. ఇక అసభ్యములగు పదములు, అర్థములు లెక్కలేనివి".

"వేమన కవిత్వమందలి యసాధారణ గుణములలో ముఖ్యమైనది భావముల తీవ్రత. అవి యంత తీవ్రముగా నుండుటకు కారణము ఆ భావము లతనివే కాని యితరుల వి కాకపోవుట".

"తెలుగు ఛందస్సులలో నెల్ల చిన్నది యగు ఆటవెలఁది నితఁడు పరిగ్రహించె ననవచ్చును. కందములు, తేటగీత మొదలగు పద్యములుకూడ నితఁడు వాడినాఁడు గాని వానిలో చాలవఱకు ఈముద్దు, ఈచెక్కిన చక్కఁదనము, ఈ బిగువు, ఈలయవు లేదు. దీనిలో ఇతఁడు యతికిచ్చిన మర్యాద, అందము అద్భుతమైనది".

"ఇతని కవిత్వమునకు కొంత మఱుఁగుపెట్టి దానిని దుర్వార బలముగల దానినిగాఁ జేసినది హాస్యము."

"వేమన్నయు గొప్ప బోధకుఁడును, సంస్కర్తయుఁ గావున అతనియందును హాస్యరసము కలుషితమైయున్నను, అందందు సహజముగా అసభ్యరచనలు చేసినను తెగిన గాలిపటమువంటి స్వతంత్ర బుద్ధికలవాడు కావున ఒకొక్కమాఱు తనపని తాను మఱచి స్వచ్ఛమైన హాస్యముతో తృప్తి కలిగించుకొనును".

ఇట్టి వింకను అనేకములు కలవు.

వేమన గొప్పసంఘసంస్కర్త. సంఘదోష,దురాచారముల నితనివలె నిర్భయముగ ఖండించిన కవి తెలుగువారిలో అరుదు. ఇతని కొన్ని యభిప్రాయములు నేటికాలమునకుగూడ సరిపోవుచున్నవి.

ఒడలు బడలఁజేసి యోగుల మనువారు
మనసుకల్మషంబు మాన్పలేరు
పుట్టమీఁదఁగొట్ట భుజగంబు చచ్చునా?

చదువులందు పాడి మొదవులందును స్త్రీల
పెదవులందు రాజ్యపదవులందు
ఆశ లుడిగినట్టి యయ్యలు ముక్తులు
రాతిబొమ్మ కేల రంగైన వలువలు
గుళ్లుగోపురములు కుంభములును
కూడుఁ గుడ్డఁ దాను గోరునా దేవుఁడు

సత్కార్యాచరణముగురించి వేమన యభిప్రాయములు చాల చిత్రముగను, తీవ్రముగను నున్నవి. "సన్మార్గమునపరార్థముగ వెచ్చింపని ధనవంతునిధనమును" "సత్కార్యమునకై సేవ చేసినను పాపము లే"దని వేమన నమ్మెననుటకు ఈ క్రింది పద్యము లుదాహృతములు:

తనదు సొమ్ముచూడ దాన మియ్యగవచ్చు
నవని దొడ్డగా దదేరికైన
నదరు బెదరు లేక అన్యుల సొమ్ముల
దాన మిచ్చువాడు దాత వేమ !

ద్రోహబుద్ధినైన దొంగతీకమునైన
నటులనైన సాహసమున నైన
సంపదధికులవలన సాధించి ధనమును
బడుగునకు నొసంగ బాగు వేమ !

దోసకారియైన దూసరికాడైన
పగతుఁడైన వేదబాహ్యుఁడైన
పట్టిలేని పేదవాని కీఁదగు నీవి
ధనికునకు నొసంగదగదు వేమ !

అనంతకృష్ణశర్మగారి 'వేమన' కడుహృదయంగమమై, చదువ జదువ నింపులునింపుచున్నది. వీరిశైలి చాల సత్త్వముకలది. మనసుమీద ముద్రపడునట్లు చెప్పగలశక్తి దానికి కలదు; రసవంతమై యది నిండుజీవముతో తొణుకులాడుచుండును: నయముతోడి హాస్యమును, ఛలోక్తియు వీరిసొమ్ము. రచనలో ఈ లక్షణమే యస్పష్టముగ ప్రధానముగ వ్యక్తమగును.

ఆంధ్రవిశ్వవిద్యాలయము వా రిట్టిగ్రంథమును ప్రచురించినందుకు అభినందింపదగియున్నారు. కాని యీపుస్తకము "బైండింగు" మాత్రము విశ్వవిద్యాలయగౌరవమునకుగాని, ఆంధ్రవిశ్వవిద్యాలయ గౌరవమునకుగాని తగినట్టు లుండలేదని చెప్పవలసివచ్చినందుకు విచారించెదము.

మ. సో. శర్మ

భక్త కుచేల

ఇది అప్పల వీరవెంకట జోగయ్యశాస్త్రిగారు రచియించిన ఆఱంకముల నాటకము. పేరునుబట్టి యిందలి యితివృత్తమును తెలుసుకొననగును. భక్తశిఖామణియగు కుచేలుని చరిత్రమగుటయే యీనాటకమునకు గొప్ప. ఇందలి కవితారసము నించుకపాఠకులు చవి చూడ దగుదురు:

సీ. సతతంబు నీపాద సరసిజంబులనొత్త
లేమ యా శ్రీయెట్టి నోముఁజేసె
నిరతంబు తననోట నిన్నె స్మరింపఁగ
నారదుండెట్టి పుణ్యంబుఁజేసె
నిత్యంబు తనమేను నీకు పాన్పుగఁజేయ
భుజగరా జేమేమి పూజఁజేసె
సర్వవేళల తన స్కంధంబుపై నిన్నె
దాల్పఁగ ఖగుఁడేమి తపముఁజేసె
గీ. ధ్రువుఁడు, ప్రహ్లాదుఁడును, బలి యెట్టివ్రతము
సల్పి వారలు నీను దర్శనముఁ జేయ?
నహహ పక్షితురంగ! దయాంతరంగ!
విమలసద్భక్త హృత్పద్మభృంగ! రంగ !!

(ముందుకు నడచును.)

ఉ. భూరిగభీరమై జలధి
పోల ననంత మగాధమౌచు భూ
భారము నెల్ల బంధురము
భంగి శిరంబునఁ దాల్చు నాదిశే
షోరగుఁడైనఁ గుంతియు న
హో! ధరియింపఁగఁ జాలనట్టి సం
సారము నెత్తిపైఁ బడిన
శీఘ్రమె కాంతలకున్ భరింపఁగా!

మఱియు నిందు కుచేలుడు 'అర్భకుడని కలదు. పెక్కుస్థలముల 'అయిదుగురు పిల్లలతండ్రి'నిగా నిందులో కవి కుచేలుని వర్ణించెను.

'నలినీలోచనుడు', 'గురుబుధము', 'సద్గోష్ఠి', 'అలక లల్లిన అనుమానము'(అలకలన్న ముంగురులుకదా, ముంగురుల నల్లుకొనుగురా ?, 'తమ్మిచిలుతుము', 'మహాత్మ్యము', 'బువ్వ యొండిపెట్టెదఁ' ఇట్టివి చాలగలవు. అనావశ్యకము లగు పాత్రములు కొన్ని నాటకమున నెక్కినవి.

ఇట్టి నాటకముల యుత్పత్తి యనల్పన్యాయ ప్రయాసమూలకమె యగునుగాక, ప్రయోజన మల్పమే; తిరుచు అభావముకూడ నగును నాటకప్రసంగము నీరసనాటకములతో నిండి కళాహీనమగుచుండుట విచారకరము.

గండికోట

శ్రీ బాలభారతీ గ్రంథనిలయములోని మొదటి యనుబంధగ్రంథము. కర్త: జే. సుబ్బయ్యగారు, ప్రొద్దుటూరు, కడపజిల్లా. వెల రు. ౦-౪-౦ లు క్రౌను సైజు, అసలు పుస్తకము ౧౬ పుటలు.

గ్రంథకర్తగారు గండికోట క్షేత్రమును దర్శించినపుడు వారికి గలిగిన భావములకూర్పే యీగండికోట. గండికోట పూర్వవైభవమును స్మరించుకొని వ్రాసిన గీతమాలిక. సరసకథాకథనోచితమైన ఆఖ్యానశైలి కలదుగాని భావౌన్నత్యముగాని, రసనావైదగ్ధ్యముగాని ఇందు కనరాదు. "ఆడుచుండిరి కాలము పాడుసేయ" అని యొక పాదము కలదు. అనగా కాలము గడపుట అని కవిగారి యభిప్రాయమై యుండవచ్చును. చరిత్రాత్మకములైన కథానకములు వ్రాసి గ్రంథకర్త పేరు గాంచునని మా యాశయము.

మ. సో. శ.

ముప్పదియిద్దరు మంత్రులచరిత్రము

గ్రంథకర్త: కనుపర్తి మార్కండేయశర్మగారు:— స్వధర్మప్రకాశినీ పత్రికాసంపాదకులు, బృందావనం, కీల్పాకు, మద్రాసు; వెల రు ౦-౧౨-౦ క్రౌను సైజు, ౧౨౧ పుటలు.

ఇందు గోపరాజు రామప్రధాని, రాయనిమంత్రి భాస్కరుడు మొదలైన ముప్పదియిద్దరుమంత్రుల చరిత్రములు వివరింపబడినవి. ఆయా మంత్రులను గుఱించిన చాటువులును, వారినిగుఱించి పరంపరగ తరతరముల నుండి వినవచ్చు కథలును ఇందు పొందుపఱుపబడియున్నవి. చక్కని పద్యములతోను, ఇంపయిన కథలతోను పుస్తకము చదువ గుతూహలము కలిగించును. శైలి సులభము. అందందు కొన్నిచోట్ల ముందుండిన మంత్రుల చరిత్రములు వెనుక, వెనుకనుండిన మంత్రుల చరిత్రములు ముందు పడినట్లు కాన్పించును. మనుమసిద్ధిభూపాలుని సైన్యాధిపతిగనుండిన గణతిక్కనచరిత్రము ౨౦ వ పుటలోను, అనవేమమహీపాలుని కాలముననుండిన రాయని మంత్రిభాస్కరుని చరిత్రము మొట్టమొదటను గలదు. శక వర్షము ౧౦౬౭ నాటివాడని తెలియవచ్చు గోపరాజు రామప్రధాని చరిత్రము ౨౭ వ పుటలో కలదు. ఇట్టివే యింకను గలవు. ఇది చరిత్రగ్రంథము కాకపోవుటచేతి నీ వ్యత్యాసము లంత పాటింపదగినవి కావు కాని తెలిసినంతవఱకు కాలక్రమము ననుసరించియే యీ చరిత్రములను పొందుపఱుచుచువచ్చిన చాల ఉపయోగముగ నుండెడిది. ఈ సందర్భమున నొక విషయము చెప్ప వలసియున్నది. ఈ చరిత్రము ౧౮౨౨ వ సంవత్సరపు ప్రథమసంస్కరణము పీఠికలో కృతజ్ఞతాభివందనము లొనరించుపట్టున నుండిన—

"మంత్రుల కాలనిర్ణయమును వ్రాసియిచ్చిన శ్రీయుత కొమర్రాజు వెంకట లక్ష్మణరావు గారియందు చాలకృతజ్ఞుడను"

అను వాక్యము ఈ ౧౮౩౦ వ సంవత్సరపు ద్వితీయముద్రణమున లోపించిపోయినది. ఇది యసమంజసము.

మ. సో. శ.

గంగావతరణము

'పార్వతీ గర్వభంగము' అను నామాంతరముగల యేడంకముల యీనాటకమును శ్రీ సోమరాజు రామానుజ రావుగారు రచియించినారు. వీరు దీనిని రచియించుటకు పూర్వము పెక్కునాటకములను రచియించినట్లు నాటక ముఖపత్రమున గలదు. ఈ నాటకము రంగూను ఆంధ్రజాతీయ నాటకసభకై రచియింపబడినది. లౌకికమగు చక్కనియితివృత్తము గలిగి, పాత్రౌచితి గలిగి, రసపుష్టిగలిగి, సత్కవి ప్రణీతమయి వెలసిన నాటకము వాఙ్మయమున కలంకారమయి, సంఘమున కుపదేశకమయి, నాటకకళకు వికాసమును గలిగించును. ఇట్టి నాటకము లాంధ్రవాఙ్మయమున చాలకొలది. 'కోటి విద్యలు కూటికొఱ' కన్నట్లు ఉదరపోషణార్థమో, పేరు కొఱకో పుట్టిన నాటకసమాజముల కూతికట్టలుగా జన్మించి తద్దనయితలకు యథోచితముగ జీవనాధారములగుచున్న నాటకములుమాత్రము వందలకొలదిగ నున్నవి. ఈ నాటక మట్టివానిలోనిదే. ఇట్టి నాటకపరంపర యందలి ఇతివృత్తమును, పాత్రౌచితిని, భావమును, రసమును, కవితనుగూర్చి చర్చించుట పనికిమాలినపని; ధనార్జనోపాయముగ పరిణమించిన యీనాటకవర్తకము నరికట్టుట దుస్సాధ్యము. విద్యాధికు లిట్టినాటకములను లెక్కచేయరు. వీని కిట్టిమర్యాదయే యుచితము.

గ్రంథస్వీకారము

జడగంటలు

(పద్మనాయక గ్రంథమాలా ద్వితీయకుసుమము.)

క్రౌనుసైజున ౭౬ ఫుటలు. వెల ౦-౮-౦

మంచి కాగితములు ముద్దులొలుకు అచ్చు.

గ్రంథకర్త: చెలికాని సత్యనారాయణగారు. లభించువారు:- మేనేజరు, పద్మనాయక గ్రంథమాల, పింటనాగులవల్స, రాజాం (విశాఖపట్టణము జిల్లా) అని వ్రాయవలయును.

౧. ఆయుర్వేదౌషధ రత్నాకరము

(ఆంధ్రతాత్పర్యసహితము)

డిమ్మీసైజు. ౩౨౪ ఫుటలు. వెల రు. ౩-౦-౦

గ్రంథకర్త: శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.

౨. భస్మప్రకాశిక

(ఆంధ్రతాత్పర్యసహితము)

డిమ్మీసైజు, ౮౬ ఫుటలు, వెల రు. ౧-౦-౦

గ్రంథకర్త: శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.

౩. ఆంధ్రభైషజ్య రత్నావళి

(సాంధ్రతాత్పర్యము)

డిమ్మీసైజు, ౧౬౩ ఫుటలు, వెల రు. ౨-౦-౦

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి విరచితము. పైమూడు గ్రంథములు వలయువారు డాక్టరు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు, బెజవాడ, అని వ్రాయవలయును.

శ్రీ ధవళేశ్వరచరిత్రము

క్రౌనుసైజున ౨౮ ఫుటలు, వెల రు. ౦-౮-౧

గ్రంథకర్త:—వైద్యభూషణ, బొడ్డుపల్లి వెంకటరత్నశర్మగారు, ధవళేశ్వరము.

దృఢవిశ్వాసము

క్రౌను, ౧౪ ఫుటలు. వెల తెలియదు. రచయిత: హరి లక్ష్మీనరసింహారావుగారు, కొవ్వూరు.

పంచములచరిత్రము

ఫుటలు ౬౪, వెల రు. ౦-౪-౦.

గ్రంథకర్త: శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్య జి. యస్. బి. సరస్వతీస్వాములవారు.

విలాసము: మేనేజరు, గోలకొండపత్రిక, త్రూపు బజారు, హైద్రాబాదు.

హరిహరతారతమ్యం

క్రౌను సైజున పుటలు ౩౧, వెల రు. ౦-౪-౦.

శ్రీ హరదత్త శివాచార్య విరచితము.

విలాసము:—ఎడిటర్, ఆదిశైవ, శ్రీగురుకులాశ్రమము. చిరుమూరు, అనంతపురం పోస్టు.

గూఢార్థ సంగ్రహసహిత శ్రీభగవద్గీతాశాస్త్రము

క్రౌను సైజున ౬౭౦ పుటలు, కాలికో బైండు. వెల రు. ౨ ౪-౦.

శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వర విరచితము. చిరునామా:—శ్రీ సచ్చిదానందర్ అండు కంపెనీ, పెరంబూరు బారక్సు పోస్టు, చెన్నపురి.

ప్రభాతము

సాహిత్యసరస్వతి, వావిలాల గోపాలకృష్ణయ్యగారిచే విరచితము.

క్రౌను, ౫౬ పుటలు, వెల రు. ౦-౬-౦

ప్రకాశకులు:—భారతీగ్రంథమండలి, సత్తెనపల్లి.

శరీరదేవాలయరహస్యార్థ పారిజాతము

శ్రీపరమహంససచ్చిదానంద యోగీశ్వరవిరచితము. క్రౌనుసైజు, పుటలు ౮౦, వెల, రు. ౦-౬-౦

దొరకుచోటు:—శ్రీ సచ్చిదానందర్ అండు కంపెనీ, పెరంబూరు, బారక్సుపోస్టు, చెన్నపురి.

సమీరసందేశము

సోమంచి వాసుదేవరాయకృతము

క్రౌనుసైజున ౩౭ పుటలు, వెల రు. ౦-౪-౦.

వలయువారు గ్రంథకర్తపేర శ్రీకాకుళము, గం జాముజిల్లా అని వ్రాయవలయును.

ఛందస్సు

'కళాప్రపూర్ణ' 'మహోపాధ్యాయ' వేదము వేంకటరాయశాస్త్రిగారిచే రచింపబడినది.

క్రౌనుసైజున ౩౭ పుటలు, వెల రు. ౦-౩-౦.

విలాసము: నెం. ౪. మల్లికేశ్వరవీథి, జార్జిటౌను, మదరాసు.

ఉపదేశామృతము

పుటలు 76, వెల రు. ౦-౪-౦

రచయిత: శ్రీ మలయాళస్వాములవారు. ప్రకాశకులు:—టం. రామస్వామయ్యగారు: శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాల, చెన్నపురి.

గ్రామపునర్నిర్మాణము

డిమ్మీసైజు, పుటలు 71, వెల తెలియదు.

సంపాదకుడు: శనివారపు సుబ్బారావుగారు. చిరునామా—కొవ్వూరు, పశ్చిమగోదావరిజిల్లా.

అక్షరమాలిక

వెల రు. ౦-౧-౦

రచయిత: సాయం వరదదాసుగారు. ప్రకాశకులు: టం. రామస్వామయ్యగారు, నెం. ౫౧, క్రిష్టప్పనాయ

ఉని అగ్రహారం వీధి, మింటు బిల్డింగు పోస్టు, మదరాసు.

భూగోళములు

(మొదటి రెండు పుస్తకములు)

మొదటి రెండుఫారము విద్యార్థుల కుపయోగించునవి.

గ్రంథకర్త: గిడుగు వెంకటసీతాపతి పంతులుగారు, బి. ఏ., యల్. టి.

దొరకు చోటు:—ది ఇండియన్ పబ్లిషింగు హౌసు లిమిటెడ్, ౫. సుంకురామచెట్టి వీధి, మదరాసు

భానుమతి

(సాంఘిక నవల)

డిమ్మీసైజు, పుటలు ౩౩౧, వెల రు. ౧-౮-౦

గ్రంథకర్త: యం. వి పాపన్నగుప్తగారు. వలయువారు మదనపల్లెకు గ్రంథకర్తగారికి పేర వ్రాసిన బడయగలరు.

పత్రికా పరిచయము

సుధ

(౧-౪ సంచికలు)

సంవత్సరచందా ఒకరూపాయ. సంపాదకులు: శ్రీ వ. కుటుంబరావుగారు; ప్రకాశకులు: శ్రీ డి. దేశికాచార్యులుగారు; 'సుధ' కార్యాలయము, తపాలపెట్టె నెం. ౨౦౭, మదరాసు.

ఆనందబోధిని

(౧-౨ సంచికలు)

సంవత్సర చందా రు. ౧-౧-౧; సింగపూరు, పినాంగ్, మలేరియా ప్రాంతములందుండు వారలకు రు. ౧-౪-౦. ప్రకాశకులు:— యస్. మునుస్వామి మొదలియారుగారు; ఆనందబోధినీ కార్యాలయము. సావుకార్ పేట, మదరాసు.

పూలతోట

ప్రతిమాసము వెలువడుపత్రిక. సంవత్సరచందా రు. ౧-౮-౦.

విలాసము, మేనేజరు, పుష్పతోట గ్రంథమాల, నయాంనగర్, హనుమకొండ.

Printed and Published by G, Subbaramayya, at the Andhra Patrika Press, No.7,ThambuChettySt., Madras



పుట్టింటికి

చిత్రకారుఁడు : మంత్రిప్రగడ రామారావుగారు.